

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



epaper.vaartha.com WWW.VAARTHA.COM హైదరాబాద్ సిటీ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

11-2-2018 ఆదివారం సంపుటి : 24 సంచిక : 11 పేజీలు :16 వెల : 6.00



'గులాబీ' పార్టీలో 'పెద్దల' పోటీ!

కావటి వెంకట్ యాదవ్ / హైదరాబాద్

మూడింటిలో యాదవ, ఒసి, ఎస్సీ వర్గాల సీనియర్ నేతలకు అవకాశం?

సిఎం బంధువు సంతోష్‌కుమార్, పారిశ్రామికవేత్త రాజం, కృష్ణయ్యకు ఛాన్స్?.. ఈ నెలలోనే రాజ్యసభ ఎన్నికలకు నోటిఫికేషన్

అధికార టిఆర్ఎస్ పార్టీకి దక్కే మూడు రాజ్యసభ స్థానాల కోసం పలువురు సీనియర్ నేతలు పోటాపోటీ పడుతోన్నారు. వచ్చేనెలలో ఎన్నిక జరుగనున్న ఈ 'పెద్దల సభ'కు ఈనెలాఖరు లోపు నోటిఫికేషన్ రానుందని భావిస్తున్నారు. ఈనేపథ్యంలో.. రాష్ట్రంలోని బలమైన సామాజికవర్గంగా ఉన్న యాదవులకు ఈసారి ఒక రాజ్యసభ సీటు అవకాశం కల్పిస్తానని ఇటీవల కాలంగా పలు సభల్లో ముఖ్యమంత్రి కెసిఆర్ బహిరంగంగా ప్రకటించారు. దీంతో ఆ సామాజికవర్గం నుంచి ప్రధానంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఆదిలాబాద్ జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యే అరికెల నాగేశ్వర్‌రావు, నల్గొండ జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య, వరంగల్ జిల్లాకు చెందిన ప్రస్తుత గొర్రెల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ కన్నెబోయిన రాజ్య యాదవ్‌ల పేర్లను టిఆర్ఎస్ అధినాయకత్వం సీరియస్‌గా పరిశీలిస్తోందని జోరుగా ప్రచారం 'సాగు'తోంది. ఇదిపోను మిగిలిన రెండు రాజ్యసభ సీట్లలో ఒకటి ఓసి సామాజికవర్గానికి, మరొకటి ఎస్సీలకు కేటాయించే యోచనలో వారు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఓసి సామాజికవర్గ కోటాలో సిఎం కెసిఆర్ సమీప బంధువు, టిఆర్ఎస్ ప్రస్తుత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోగినిపల్లి సంతోష్‌కుమార్, ప్రముఖ పారిశ్రామికవేత్త సిఎల్. రాజం



పేర్లు కూడా ప్రచారంలో ఉన్నాయి. ఇక ఎస్సీ వర్గం నుంచి సీనియర్‌నేత, మాజీ ఎంపి మందా జగన్నాథంతో పాటు.. మరికొందరు పేర్లను సిఎం కెసిఆర్ పరిశీలిస్తున్నట్లు సమాచారం.

అయితే మార్చిలో జరిగే ఈ రాజ్యసభ ఎన్నికల సమయానికి వీరే కాకుండా మరికొందరు బయటి పార్టీలతోపాటు.. సొంత పార్టీలోని నేతల పేర్లను కూడా అనూహ్యంగా తెరపైకి రావచ్చునే రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ఇందులో భాగంగా ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలోకి రప్పించుకునేందుకు ఆపార్టీ అగ్రనేతలు ప్రయత్నిస్తున్న టిడిపి ఎమ్మెల్యే, బిసి ఉద్యమ నేత ఆర్.కృష్ణయ్యకు రాజ్యసభ సీటు ఇవ్వాలని టిఆర్ఎస్ పెద్దలు యోచిస్తున్నారనే ప్రచారం గత కొంతకాలంగా ప్రచారం 'సాగు'తూనే ఉంది. తద్వారా కృష్ణయ్య కాంగ్రెస్ వైపు పోకుండా ఆపడమేమ కాక.. బిసి వర్గాల సమస్యలపై నాలుగు దశాబ్దాలుగా కృషి చేస్తున్న ఆయన్ను గౌరవించినట్లు అవుతుందని దీంతో రాష్ట్రంలోని 52 శాతానికి పైగా ఉన్న బలహీనవర్గాల ఆదరణను పొందవచ్చని.. రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపుకు నల్లేరుపై నడకగా మారతుందని వారు అంచనా వేస్తున్నట్లు కూడా పార్టీవర్గాల్లో అభిప్రాయం

≫2



శనివారం హైదరాబాద్‌లో కెఇఎఫ్ సంస్థ ప్రతినిధులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్

రాష్ట్రంలో 600 కోట్ల పెట్టుబడులు

ముందుకొచ్చిన కెఇఎఫ్

10వేల మందికి ఉపాధి: పరిశ్రమల మంత్రి కెటిఆర్

హైదరాబాద్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: దేశంలోనే మొట్టమెదటి సారిగా తెలంగాణ భవన నిర్మాణ, మెటిరియల్‌కు సంబంధించి తయారీకి సంబంధించిన పార్కును ఏర్పాటు చేసేందుకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు చెందిన కెఈఎఫ్ ఇన్‌ఫ్రా ముందుకు వచ్చిందని పరిశ్రమల శాఖ మంత్రి కె.తారకరామారావు పేర్కొన్నారు. నగరంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి

≫2

ప్రధాని నరేంద్రమోడీకి

'గ్రాండ్ కాలర్'

పాలస్తీనా అత్యున్నత పురస్కారం ప్రదానం



శనివారం రమల్లాలో ప్రధాని మోడీకి 'గ్రాండ్ కాలర్' పురస్కారాన్ని ప్రదానం చేస్తున్న పాలస్తీనా అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్

2లో

రాష్ట్రంలో ఇంజినీరింగ్‌కు పెద్దపీట

సాంకేతిక విద్యను పటిష్టం చేస్తున్నాం.. ప్రమాణాలు పెంచుతున్నాం..

వర్సిటీల బలోపేతానికి రూ.420 కోట్లు..1551 పోస్టుల భర్తీకి అనుమతి

టిఆర్టీ పరీక్షలను వాయిదా వేయం.. విద్యార్థులు ఎవరి మాటలు నమ్మొద్దు

బాసర ఐఐఐటి స్నాతకోత్సవంలో డిప్యూటీ సిఎం కడియం శ్రీహరి

బాసర, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: రాష్ట్రంలో ఇంజనీరింగ్ విద్యను పటిష్టం చేస్తున్నామని..ప్రయాణాలు పెంచుతున్నామని ఉపముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి ప్రకటించారు. రాష్ట్రానికి 50వేల ఇంజనీరింగ్ సీట్లు ఉంచే చాలునని ఆయన వెల్లడించారు. బాసర ఐఐఐటిలో శనివారం జరిగిన స్నాతకోత్సవంలో ముఖ్యఅతిథిగా హాజరైన కడియం విద్యార్థులకు డిగ్రీలు అందించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో శ్రీహరి మాట్లాడుతూ

≫2



శనివారం బాసర ఐఐటి స్నాతకోత్సవంలో పాల్గొన్న డిప్యూటీ సిఎం కడియం



శనివారం కాళేశ్వరం ప్రాజెక్టు పనులను పరిశీలిస్తున్న 15వ ఆర్థిక సంఘం సభ్యులు, సిఎస్ జోషి తదితరులు

దేశ చరిత్రలోనే కాళేశ్వరం ఓ నమూనా

సాగు, తాగు నీటి ప్రాజెక్టుల్లో నంబర్ వన్

నిధుల వినియోగంపై సంతృప్తి.. 15వ ఆర్థిక సంఘం

హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: దేశ చరిత్రలోనే కాళేశ్వరం సాగు నీటి ప్రాజెక్టు ఒక నమూనాగా నిలుస్తుందని 15వ ఆర్థిక సంఘం వ్యాఖ్యానించింది. అలాగే తెలంగాణ రాష్ట్రంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల కోసం నిధులు వెచ్చిస్తున్న తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణపు పనుల వేగాన్ని చూసి అద్భుతమని ప్రశంసించింది. కాలేశ్వరం పనులను 15వ ఆర్థిక సంఘం శనివారం క్షేత్ర స్థాయిలో పరిశీలించింది. సిద్దిపేట్ సమీపంలో నిర్మాణంలో ఉన్న కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన 11వ ప్యాకేజీ రంగనాయకి సాగర్ పనులు, అన్నారం బ్యారేజీలను ఆయన

≫2

వార్తాఫలం

మేషం: వ్యాపారంలో లాభం పెరుగుతుంది. శుభకార్యప్రాప్తి. కుటుంబ సౌఖ్యాన్ని పొందుతారు.

వృషభం: వాహనయోగం, బంధుమిత్రులను కలిసి, ఆనందం పొందుతారు. కొత్త స్నేహాలు కలుగుతాయి.

మిథునం: వ్యాపారస్థులకు, ప్రభుత్వాలు పొందుతారు. కొన్ని కార్యాల్లో సమస్యలు కలగ అవకాశం ఉంది.

కర్కాటకం: స్త్రీ మూలకంగా సంపద చేస్తారు. ఉద్యోగులు ధనలాభాలు పొందుతారు. ప్రమోషన్స్ పొందుతారు.

సింహం: ప్రతీయంది సౌమ్య విజయాలను పొందుతారు. కార్యసిద్ధి యోగ్యతలు, వృత్తిలో రాణిస్తారు.

కన్య: ప్రతీయంది సౌమ్య విజయాలను పొందుతారు. బంధువులతో కలహాలు. భోజనసౌఖ్యాలతో ఆనందం పొందుతారు.

తుల: గౌరవమర్యాదలతో ఉంటారు. ఉద్యోగంలో ప్రమోషన్స్‌కు అవకాశం. సంతోషాన్ని అనుభవిస్తారు.

వృశ్చికం: ప్రయాణాలు అధికం. శరీర ఆరోగ్యాలకు ఇబ్బందులు. కార్యాల్లో జాగ్రత్త అవసరం.

ధనుస్సు: సీజంలో, కుటుంబంలో కలహాలకు అవకాశం. కొన్ని సమస్యలు కలగ అవకాశం. విద్యార్థులకు ఉన్నత విద్యలో అవకాశం.

మకరం: ఉద్యోగంలో సుఖం, మీ వృత్తియోగాలతో విజయాన్ని పొందుతారు. వృత్తి ఉద్యోగాల్లో అభివృద్ధి.


కుంభం: వృత్తివ్యాపారాల్లో సౌమ్యమైన ధనలాభాలను పొందుతారు. ఉద్యోగస్తులకు ప్రమోషన్స్‌కు అవకాశం.

మీనం: బంధుమిత్ర ద్వేషానికి అవకాశం. స్థానచలనం. కార్యసిద్ధి. మానసిక ఆందోళనలకు అవకాశం.

- **పాలకుర్తి సంతోష శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

'గులాబీ'లో 'పెద్దల' పోటీ!

≫ వ్యక్తం అవుతోంది. కృష్ణయ్యను టిడిపి అధినేత చంద్రబాబునాయుడు గత ఎన్నికల్లో ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించి బిసి వర్గాల ఓట్లకు గాలం వేశారని.. ఇప్పుడు ఆయనను రాష్ట్రంలోనే ఉపయోగించుకుంటే పార్టీకి 2019 ఎన్నికల్లో ప్రయోజనకరంగా ఉంటుందనే మరో వాదన కూడా పార్టీ నేతలు వ్యక్తం చేస్తున్నారు. ఇక ఒసి వర్గానికి ఇవ్వాలనుకుంటున్న పరిస్థితుల్లో తెలంగాణ ప్రస్తుత మంత్రివర్గంలో పెద్దన్నగా ఉన్న సీనియర్ నేతను రాజ్యసభకు పంపాలని.. ఆస్థానంలో మెదక్ జిల్లాకు చెందిన సీనియర్ మహిళా ఎమ్మెల్యేకు మంత్రివర్గంలోకి తీసుకోవాలనే ప్రతిపాదనను పార్టీ నాయకత్వం పరిశీలించింది. దీంతో మంత్రివర్గంలో మహిళా లేదనే ప్రతిపక్షాల విమర్శలను అడ్డుకట్ట వేయవచ్చని భావించారు. ఈవిషయాన్ని కూడా తుది ఎంపిక సమయంలో పరిశీలించవచ్చనే పార్టీ వర్గాలు చెబుతున్నాయి. వీటితోపాటు యాదవులకు ఇవ్వాలన్న రాజ్యసభ సీటుకు ప్రస్తుతం ఆ వర్గం నుంచి ప్రస్తుతం క్యాబినెట్‌లో ప్రాతినిధ్యం వహిస్తున్న సీనియర్ నేతను పంపాలని అనుకుంటున్నారని కానీ.. ఆయనను రాజ్యసభకు పంపితే ఇంకా ఏడాదికి పైగా కాలపరిమితి ఉన్న ఆస్థానంలో మళ్లీ ఎన్నిక జరపాల్సి ఉంటుందని అదంతా పెద్ద ఇబ్బందికర పరిస్థితి అని విరమించుకున్నారనే వాదన వినిపిస్తోంది. దీంతో ప్రస్తుతం ఎమ్మెల్యే.. ఎమ్మెల్సీగా ఉన్న వారిని ఎవరినైనా రాజ్యసభకు ఎంపిక చేస్తే మళ్లీ ఆస్థానంలో ఆరు నెల్లలోపు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుందని.. ఆ తర్వాత మరో ఆరు నెలల్లోనే సార్వత్రిక ఎన్నికలు వస్తున్నందున ఆచితూచి వ్యవహరించాలని పార్టీలో అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఇది కాకుండా పార్టీలోని దళిత వర్గానికి చెందిన ఒకసీనియర్ నాయకుడిని ఈసారి రాజ్యసభకు పంపి.. ఇటీవల కాలంగా మంద కృష్ణమాదిగ ఉదంతంలో ప్రభుత్వానికి వచ్చిన అప్రతిష్టను తుడిచి వేసుకునేందుకు వ్యూహాత్మకంగా ఈ మేరకు నిర్ణయం తీసుకోనున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం టిఆర్‌ఎస్ పార్టీకి ఉన్న ఎమ్మెల్యేల సంఖ్య ప్రకారం దక్కే మూడు రాజ్య సభ స్థానాల్లో రాష్ట్రంలో వచ్చే ఏడాదిలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీకి బలమైన ఓటు బ్యాంక్‌గా ఉన్న సామాజికవర్గాలకు అవకాశం కల్పించనున్నారనే చర్చ పార్టీలో జోరుగా జరుగుతోంది. తద్వారా ఆయా వర్గాల ఆదరణ పొందాలని పార్టీ అగ్రనేతలు భావిస్తున్నారు. ఈ వ్యూహంలో భాగంగానే ఇటీవల కాలంగా బిసి వర్గాల సంక్షేమానికి అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోంది. ముఖ్యంగా బిసిల్లో మెజారిటీ సంఖ్యలో ఉన్నయాదవ, కురుమలకు గొర్రెల పంపిణీ, మత్స్యకారులు, గంగపుత్రులకు ఉచిత చేపల పంపిణీ లాంటి కార్యక్రమాలు ఈ ఏడాది నుంచే అమలు చేస్తున్నారు. మిగతా బిసి, ఇతర సామాజిక వర్గాలకు ప్రయోజనం కలిగించే కొత్త పథకాలను రూపొందించి అమలు చేస్తున్నారు. ఈ ఏడాదిలో మరో ఎన్నికలు లేనందున..ఇప్పుడు ఒక్క అవకాశం మార్చిలో పార్టీకి లభించే మూడు రాజ్యసభ స్థానాలను ఊతంగా చేసుకొని..వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి దోహదపడే అందరి ఆమోదం పొందిన, పార్టీ కోసం పాటుపడిన సీనియర్ నేతలకు అవకాశం కల్పించేందుకు పార్టీ అగ్ర నాయకత్వం పక్కా వ్యూహం రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది.




మూలకణాలతో కిడ్నీలు!

ప్రపంచంలో మొదటి స్టెమ్‌సెల్స్ కిడ్నీలు?

భవిష్యత్తులో అవయవ మార్పిడులు ఉండవు?

వార్త, హెల్త్‌డెస్క్: రామరావణ యుద్ధంలో రాముడు ఎన్నిసార్లు రావణాసురుడి తలలను తెగగొట్టినా వెంటనే మళ్లీ పుట్టుకు వచ్చేవట. చాలా ఆశ్చర్యపోయిన రాముడు అసలు విషయాన్ని మహర్షుల ద్వారా తెలుసుకొని తగిన విధంగా యుద్ధంచేసి విజయం సాధించారు. సరిగ్గా అలా కాదు కానీ.. భవిష్యత్తులో మనం కూడా మన శరీర కణాల నుండే కణ చికిత్స చేసుకొని మనకు నచ్చిన కొత్త రూపాన్ని పొందవచ్చని శాస్త్రవేత్తలు నిరూపిస్తున్నారు. మానవ శరీరంలోని వివిధ మూల కణాలను సేకరించి అవయవాలను తయారు చేస్తున్నారు. తాజాగా ఇంగ్లండ్‌లోని జీవకణ శాస్త్రవేత్తలు అలాంటి కిడ్నీలను తయారుచేశారు. అవి అచ్చు మన కిడ్నీల లానే పనిచేస్తాయట. మొదట ఆరోగ్యంగా ఉన్న ఒక మనిషిలోని మూలకణం (స్టెమ్‌సెల్)ను సేకరించి, కిడ్నీలలో ఉండే ఫ్లూయిడ్స్, లిక్విడ్, జెల్లీలు లాంటివి అన్నీ కృత్రిమంగా తయారు చేసి ఆ వాతావరణంలో ఆ మూలకణం పెరిగేలా ఏర్పాటుచేశారు. సగటున మూడు నెలలలో ఆమూలకణం కాస్తా కిడ్నీలలాగా తయారయ్యాయట. అత్యున్నతమైన సెల్‌బయాలజీ పద్ధతులలో మరెన్ని పరిశోధనలు చేసి త్వరలో ఆ విధానాన్ని లేదా కొత్త కిడ్నీల పనితీరును మనిషిమీద ప్రయోగించి చూస్తారట. ఒకవేళ విజయ వంతం అయితే కిడ్నీ జబ్బులు ఒక్క ఇంజెక్షన్‌తో సరి లేదా కణ ఔషధాలతో సరి అంటున్నారు శాస్త్రవేత్తలు. ఇక భవిష్యత్తులో అవయవ మార్పిడులు మాయమై కణ చికిత్స రంగంమీదకు వస్తున్నదన్నమాట. ఎందు లోనైనా మార్పు సహజం విజ్ఞానంతో సదుపాయం సుఖం లభిస్తుంది. కాకపోతే మనిషి బుద్ధే రావణా సురిడిలాగా వెర్రితలలు వేయకూడదు.



ప్రధాని నరేంద్రమోడీకి 'గ్రాండ్ కాలర్'

పాలస్తీనా అత్యున్నత పురస్కారం ప్రదానం

రమామల్లా,(పాలస్తీనా),ఫిబ్రవరి 10: పాలస్తీన ప్రభుత్వ అత్యున్నత పురస్కారం గ్రాండ్ కాలర్‌తో భారత ప్రధాని నరేంద్రమోడీని సత్కరించింది. పాలస్తీనాలో అత్యంత ఉన్నతస్థాయి పురస్కారంగాచెపుతున్న గ్రాండ్ కాలర్ విదేశీ ప్రముఖులు, రాజులు, ప్రభుత్వాల అధిపతులకు మాత్రమే ఇచ్చే పురస్కారం పాలస్తీనాలో శాంతి సామరస్య వాతావరణం నెలకొల్పేందుకు పాలస్తీనా వాసులకు భారత ప్రభుత్వం చేసిన కృషికి గుర్తుగా ఈ పురస్కారం మోడీని వరించింది. పాలస్తీనా అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్ అధ్యక్షభవనంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో మోడీకి ఈ పురస్కారం అందచేసారు. భారత పాలస్తీనాలమధ్య సంబంధాలు పెంపొందించేందుకు మోడీ చేసిన కృషికి చిహ్నంగా ఈ పురస్కారం ఇస్తున్నట్లు ఆయన ప్రకటించారు. తనకు లభించిన గౌరవం 120 కోట్ల భారతీయులకు అందిన గౌరవంగా భావిస్తున్నట్లు ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. పాలస్తీనాకు సంపూర్ణ మద్దతునిస్తుందని, వివిధ రంగాల్లో భారత్ పాలస్తీనాకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. జోర్డాన్ రాజధాని అమ్మన్‌నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో పాలస్తీనాలోని రమల్లాకు చేరుకున్న భారత ప్రధాని ముందు పాలస్తీనా విముక్తియోధుడు యాసర్ ఆరాఫత్ స్మృతివనం సందర్శించి అక్కడ నివాళులర్పించారు. ఆ తర్వాత ఆరాఫత్ మ్యూజియంను సందర్శించారు. అక్కడినుంచి అధ్యక్షభవనానికి వెళ్లేముందు సాయుధ దళాల గౌరవం వందనంస్వీకరించి అధ్యక్షుడు మొహమూద్ అబ్బాస్‌తో అధ్యక్షభవనంలో చర్చలుజరిపారు. ఇజ్రాయిల్, పాలస్తీనా దేశాలు రెండూ పరస్పరం శాంతియుత సహజీనంతో కొనసాగాలని మోడీ ఆకాంక్షించారు. పాలస్తీనా వాసులు తూర్పుజెరూసలెంను తమభవిష్యత్ రాజధానిగాఎంచుకున్నారు. ఈసందర్భంగా భారత్ పాలస్తీనాల మధ్య 50 మిలియన్ డాలర్ల ఒప్పందాలు జరిగాయి.బీట్‌షెహార్‌లో సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం, మహిళల సాధికారతకోసం ఐదు మిలియన్‌డాలర్లతో ఒక కేంద్రం నిర్మాణం వంటివి ఉన్నాయి. అలాగే విద్యారంగంలో కూడా ఐదు మిలియన్ డాలర్ల విలువైన ఒప్పందం జరిగింది. జాతీయ ముద్రణా కేంద్రానికిగాను యంత్రసామగ్రి సరఫరా కాంట్రాక్టు కూడా వీటిలోభాగమే.

వారం - వర్జ్యం

11-2-2018 ఆదివారం
హేవళంబి నామ సంవత్సరం ఉత్తరాయణం
మాఘమాసం కృష్ణపక్షం
ఏకాదశి సా. 5.24
మూల రా. 11.00
రా. సా. 4.30-6.00
యమ. మ. 12.00-1.30
వ రా. 9.11-11.00

కేంద్రం మాటలు నమ్మం

విజయవాడ ఎంపి కేశినేని

విజయవాడ సిటీ, ఫిబ్రవరి10, ప్రభాతవార్త: కేంద్రం మాటలను, హామీలను నమ్మేది లేదని విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని నాని అన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రానికి చేతల్లో నిధులు కేటాయించాలి కానీ హామీలను నమ్మబోమని స్పష్టం చేశారు.



శనివారం కర్ణాటకలోని శ్రావణబెళగొళలో బాహుబలి గోమతేశ్వరుని మహామస్తకాభిషేక మహోత్సవంలో పాల్గొన్న ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

విశాఖ రైల్వేజోన్ కూత

ముక్కలు కానున్న వాల్తేర్ డివిజన్.. ఒడిశా ప్రయోజనాల రక్షణకే పెద్ద పీట!

పది పదిహేను రోజుల్లో ప్రకటన.. మొత్తబడిన ఒడిశా నాయకులు

విశాఖపట్నం, ప్రతినిధి, ప్రభాతవార్త: విశాఖ కేంద్రంగా రైల్వేజోన ఏర్పాటుచేయడానికి కేంద్రం రంగం సిద్దం చేస్తోంది. పది పదిహేనురోజుల్లో జోన్ ఏర్పాటుపై స్పష్టత వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆంధ్ర ప్రదేశ్ నుంచివస్తున్న వత్తిడి నుంచి బయట పడుతూనే ఒడిషా ప్రయోజనాలను రక్షించే విధంగా రైల్వేజోన్ ఏర్పాటుచేయాలన్న ప్రతిపాదనలను కేంద్రం తీవ్రంగా పరిశీలిస్తోంది. తాజాగా వచ్చిన ప్రతిపాదనల ప్రకారం విశాఖ రైల్వేజోన్ బౌగోళిక పరిస్థితుల ఆధారంగా ఏర్పాటు కానుంది. ఒడిషా నుంచి వస్తున్న వ్యతిరేకతను తగ్గించుకొని ఆంధ్రా నాయకులను సంతృప్తి పరచే విధంగా జోన్ ఏర్పాటుచేయానికి కసరత్తు ప్రారంభించాలని కేంద్ర రైల్వేమంత్రి ఉన్నతాధికారులను ఆదేశించారు. కొత్త ప్రతిపాదనలు కార్యరూపం దాల్చితే విశాఖ రైల్వే డివిజన్‌లో ఎక్కువ ఆదాయాన్ని ఆర్జిస్తున్న కెకె లైన్, కెఆర్ లైన్లు పూర్తిగా తూర్పు కోస్తా రైల్వేజోన్‌లో చేరుతాయి. ప్రస్తుతం విశాఖ పట్నం రైల్వే డివిజన్‌కు సంబంధించి వివాదం తలెత్తడంతో జోన్ ఏర్పాటు సందిగ్ధంలో పడింది. ఏడాదికి దాదాపు 6653 కోట్ల రూపాయల ఆదాయాన్ని ఆర్జిస్తున్న వాల్తేరు డివిజన్ను ఎట్టిపరిస్థితుల్లోనూ వదులు కునేది లేదని ఒడిషా ప్రభుత్వం ఆ రాష్ట్రానికి చెందిన పార్లమెంటు సభ్యులు తెగేసి చెప్పారు. వాల్తేరు డివిజన్ సమస్య పరిష్కారం అయితేనే నూతన జోన్ ఏర్పాటు కాదన్న వాస్తవాన్ని గుర్తించిన కేంద్రం ఈ దిశలో ప్రయత్నాలు ప్రారంభించింది. కొత్తగాతెరపైకి వచ్చిన ప్రతిపాదనలప్రకారం వాల్తేరుడివిజన్ను ముక్కలుగా విడగొట్టి ఎపి, ఒడిషా రాష్ట్రాల్లో ఉండే జోన్లకు కేటాయించాలని కేంద్రం నిర్ణయించింది. కెకె లైన్‌గా గుర్తింపు పొందిన కొత్తవలస, కిరండోల్ రైల్వే మార్గం 446 కిలో మీటర్ల పొడవున ఉంది. దీనిలో 103 కి.మీ. మాత్రమే ఆంధ్రాలో ఉండగా మిగిలిన మార్గం అంతా ఒడిషా, ఛతీష్‌ఘడ్‌రాష్ట్రాల్లో ఉంది. ఇనుప కనిజం రవాణా ద్వారా కెకె లైన్ తూర్పు కోస్తాజోన్‌కు అత్యధిక ఆదాయాన్ని ఆర్జించి పెడుతోంది. వాల్తేరు డివిజన్ వార్షిక ఆదాయం 6653 కోట్ల రూపాయలు ఉండగా దీనిలో 6159 కోట్ల రూపాయలు సరుకుల రవాణా ద్వారా వస్తోంది. సరుకు రవాణాలో ఇనుప కనిజం రవాణాదే సింహభాగం అని రైల్వే వర్గాలు చెప్తున్నాయి. ఇంత భారీ ఆదాయాన్ని వదులు కోవడానికి సిద్ధంగా లేని ఒడిషా విశాఖ రైల్వేజోన్ ఏర్పాటుకు అడ్డుపడుతూ వస్తోంది. ఈ అడ్డం తొలగించుకోవడానికి కెకె లైన్ నౌపడ, గుణుపూర్ రైల్వే మార్గాలను తూర్పు కోస్తా జోన్‌ల్లోనే ఉంచాలని కేంద్రం ప్రతిపాదిస్తోంది.

రాష్ట్రంలో 600 కోట్ల పెట్టుబడులు

≫ కెటిఆర్ కెఈఎఫ్ సంస్థ రాష్ట్రంలో పెట్టుబడుల గురించి వివరించారు. తెలంగాణ ప్రభుత్వం, కెఈఎఫ్ హోర్డింగ్ సంయుక్తంగా బిల్డింగ్ మెటిరియల్ మ్యాన్యుఫాక్చరింగ్ పార్కును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కొత్త పరిశ్రమ కారణంగా 10వేల మందికి యువతకు ఉపాధి లభిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో రూ.600కోట్లు కెఈఎఫ్ సంస్త పెట్టుబడులు పెట్టతుందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ దేశంలో మొట్టమెదటి సారిగా ఇలాంటి పార్కును ఏర్పాటు చేస్తున్నారన్నారు. సుమారు 250ఎకరాల్లో కన్‌స్ట్రక్షన్, బిల్డింగ్ మాన్యుఫ్యాక్చరింగ్ పార్కు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రధానంగా ఈ పార్కు ఏర్పాటు చేయడంతో స్థానిక యువతకు అవకాశాలు లభించే అవకాశాలు ఉన్నాయనన్నారు.
హైదరాబాద్ సమీపంలో నాలుగు ప్రదేశాలను పరిశీలిస్తున్నామని తెలిపారు. కేవలం సంపద సృష్టించడమే కాదు, ముఖ్యమంత్రి కెసిఆర్ అనుకున్న విధంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. హైదరాబాద్‌ను చూసిన కొన్ని గంటలలోనే ఇక్కడ వ్యాపారంలో పెట్టుబడులు పెట్టాలని కెఈఎఫ్ సంస్థ గొప్ప నిర్ణయం తీసుకుందని ప్రశంసించారు. హైదరాబాద్‌లో ఉన్న వసతులను చూసి ఇక్కడ పెట్టుబడులు పెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. కెఈఎఫ్ సంస్త అనేక రంగాలలో త్వరితగతిన నిర్మాణాలు చేపడుతున్నారు. కెఈఎఫ్ హోల్డింగ్ ఫౌండర్, చైర్మన్‌ఫైజల్ ఈ కొక్కిటోలన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంతో సంయుక్తంగా ఈ పరిశ్రమను నెలకొల్పుతున్నట్లు తెలిపారు. ఇక్కడ పలు రకాల పరిశ్రమలు నెలకొల్పే విషయంలో ఎంతో అవకాశాలు ఉన్నాయన్నారు.

SINGAM KUIL WHITE SATURDAY
Draw No:139 DrawDate on:10/02/18

SINGAM SERIES
1st Prize Rs.50,000/- 521638
2nd Prize Rs.7,000/- 21210
3rd Prize Rs.3,500/-
04010 11381 30340 31177 61600
71575 81977 88177 90214 95621
4th Prize Rs.200/-
0480 2046 2571 4806 5001 5049 5441
6885 7122 7669
5th Prize Rs.100/-
2983 3069 3308 3774 4883 5195 5599
6671 7099 8831
6th Prize Rs.50/-
0038 1038 3367 4848 6255 7817 9227
0318 1079 3393 4877 6315 7840 9341
0420 1705 3567 4897 6359 7947 9351
0539 1796 3608 4906 6436 7982 9457
0646 1856 3629 4936 6582 8000 9581
0664 2019 3648 5159 6907 8021 9582
0693 2083 3727 5167 6964 8223 9630
0754 2226 4008 5188 7078 8352 9679
0764 2403 4100 5525 7337 8510 9767
0766 2453 4248 5702 7362 8661 9929
0801 2768 4267 5750 7393 8782
0818 2935 4289 5870 7593 8880
0976 2992 4675 6205 7643 9059
1004 3296 4779 6211 7694 9094
1033 3331 4827 6228 7747 9108

KUIL SERIES
1st Prize Rs.50,000/- 118928
2nd Prize Rs.7,000/- 85486
3rd Prize Rs.3,500/-
04356 10924 11586 17473 42809
48445 52185 61200 71161 96249
4th Prize Rs.200/-
0079 0503 1852 2035 3688 3931 4011
6363 6955 8486
5th Prize Rs.100/-
1641 1750 2064 2978 4401 4914 5727
5769 7154 7355
6th Prize Rs.50/-
0064 1226 3353 4957 6416 7472 9240
0099 1327 3488 5178 6742 7557 9411
0123 1493 3561 5251 6805 7788 9446
0255 1724 3628 5267 6827 7808 9517
0386 1969 3680 5360 6855 7949 9597
0459 2140 4089 5433 6862 8025 9716
0474 2175 4134 5562 6896 8145 9833
0620 2203 4182 5672 6897 8337 9875
0692 2378 4194 5991 7027 8373 9907
0720 2465 4196 6072 7029 8408 9940
0734 2507 4220 6180 7147 8432
0839 2919 4340 6299 7290 8471
0993 2982 4679 6332 7303 8522
1062 3160 4686 6379 7401 8862
1143 3200 4796 6380 7426 8914

ROSA DEER DIAMOND SATURDAY
Draw No:139 DrawDate on:10/02/18

ROSA SERIES
1st Prize Rs.50,000/- 596556
2nd Prize Rs.7,000/- 40699
3rd Prize Rs.3,500/-
07237 15712 20313 34793 44112
62419 65662 88780 90120 92174
4th Prize Rs.200/-
0429 1759 2536 4962 5439 5814 6714
7918 9007 9472
5th Prize Rs.100/-
0866 1760 1863 2444 2681 3880 8254
8426 8628 8868
6th Prize Rs.50/-
0073 1416 2843 4086 5397 7009 8754
0274 1564 3078 4125 5488 7105 8876
0361 1565 3138 4160 5751 7183 8926
0374 1570 3277 4217 5783 7544 9242
0390 1585 3374 4516 5808 7559 9422
0553 1595 3481 4608 5824 7699 9504
0728 1828 3527 4693 5884 7771 9569
0858 1942 3743 4755 5937 8048 9832
0888 2190 3748 4823 6093 8271 9852
1000 2343 3773 4881 6114 8469 9910
1130 2379 3811 4932 6476 8526
1150 2458 3912 4988 6487 8588
1250 2490 3960 4993 6507 8697
1261 2554 4063 5373 6553 8699
1395 2656 4079 5381 6819 8736

DEER SERIES
1st Prize Rs.50,000/- 151438
2nd Prize Rs.7,000/- 04626
3rd Prize Rs.3,500/-
15020 22299 28348 42538 47652
65736 71676 72413 90211 92775
4th Prize Rs.200/-
0321 1342 2045 2747 3453 4786 7286
7710 8845 9013
5th Prize Rs.100/-
0525 2397 2491 3602 4166 4561 8119
9114 9512 9991
6th Prize Rs.50/-
0229 1793 4097 5531 7287 8696 9655
0425 1913 4153 5555 7302 8763 9684
0508 1922 4169 5583 7510 8833 9740
0523 1932 4302 5607 7534 8846 9786
0750 2004 4372 5645 7537 8889 9857
0917 2020 4420 5789 7600 8892 9933
1055 2204 4493 5904 7685 8949 9936
1191 2390 4791 5927 7844 8973 9938
1196 2427 4844 6156 7901 8997 9971
1206 2469 4860 6369 7904 9228 9997
1314 3056 4999 6409 8018 9243
1367 3098 5068 6561 8169 9275
1446 3310 5204 6853 8463 9354
1558 3804 5252 7191 8483 9399
1694 4092 5359 7222 8678 9612

THANGAM NALLANERAM SKILL SATURDAY
Draw No:139 DrawDate on:10/02/18

THANGAM SERIES
1st Prize Rs.50,000/- 339042
2nd Prize Rs.7,000/- 12428
3rd Prize Rs.3,500/-
04565 06451 09326 10200 27532
50645 54970 63411 73533 74686
4th Prize Rs.200/-
1362 1740 1870 1872 2234 3182 4646
6736 7335 8300
5th Prize Rs.100/-
1990 2636 2987 3019 3105 3653 5329
5656 8411 8419
6th Prize Rs.50/-
0037 1002 1921 3721 5447 7538 9250
0148 1010 1994 3948 5491 7709 9368
0235 1031 2081 3962 5620 7802 9458
0299 1084 2098 3963 5680 7967 9544
0442 1101 2404 4019 5761 8070 9622
0493 1325 2611 4072 6147 8316 9733
0579 1418 2675 4087 6160 8353 9758
0658 1452 2788 4101 6441 8392 9859
0716 1581 2790 4250 6715 8527 9990
0740 1674 2832 4607 6962 8600 9998
0778 1680 3083 4758 7109 8713
0779 1687 3487 4954 7200 8743
0786 1719 3490 5198 7339 8857
0851 1730 3654 5364 7345 9040
0981 1915 3694 5369 7381 9145

NALLANERAM SERIES
1st Prize Rs.50,000/- 122680
2nd Prize Rs.7,000/- 30484
3rd Prize Rs.3,500/-
17882 21831 27138 43250 49287
50751 52973 59211 60524 89493
4th Prize Rs.200/-
0605 1069 3707 3981 4017 4022 5283
5520 6057 9375
5th Prize Rs.100/-
0139 0974 1450 1597 2165 2389 3015
3698 6142 6860
6th Prize Rs.50/-
0031 1496 2662 3823 5601 6763 8749
0056 1498 2666 3850 5683 6914 8821
0115 1576 2718 4068 5776 6945 8922
0288 1758 2774 4261 5929 7045 9098
0309 1773 2823 4422 5959 7246 9188
0415 2158 2855 4486 6001 7251 9311
0504 2163 2894 4515 6116 7762 9345
0705 2181 3109 4569 6335 8236 9528
0916 2304 3180 4574 6396 8305 9590
1118 2387 3220 4800 6432 8325 9900
1300 2417 3227 5197 6471 8332
1302 2457 3312 5392 6570 8358
1307 2559 3313 5453 6681 8386
1438 2621 3646 5507 6682 8637
1458 2645 3765 5550 6722 8703

KUMARAN VISHNU WAVE SATURDAY
Draw No:139 DrawDate on:10/02/18

KUMARAN SERIES
1st Prize Rs.50,000/- 192439
2nd Prize Rs.7,000/- 12107
3rd Prize Rs.3,500/-
10354 28913 34181 42772 53833
56078 63088 70953 73385 83055
4th Prize Rs.200/-
0803 0929 2926 4416 6219 6238 6785
6859 8911 9127
5th Prize Rs.100/-
1201 2031 4309 4388 4689 7216 7221
7404 8370 9877
6th Prize Rs.50/-
0311 2130 3169 4113 5112 6608 8257
0774 2154 3289 4308 5230 6636 8454
1068 2233 3347 4375 5361 6659 8502
1207 2312 3389 4413 5452 6832 8718
1337 2370 3503 4517 5535 6919 8883
1415 2380 3592 4650 5615 7143 8983
1419 2481 3766 4726 5648 7151 9156
1573 2674 3837 4750 5788 7366 9309
1727 2821 3856 4787 5958 7509 9843
1748 2847 3871 4870 6105 7619 9870
1948 2906 3932 4879 6227 7843
1956 2929 3976 4911 6242 7978
1970 2956 3999 4922 6345 8097
2040 3020 4005 4929 6460 8116
2050 3089 4016 4951 6494 8132

VISHNU SERIES
1st Prize Rs.50,000/- 715773
2nd Prize Rs.7,000/- 12779
3rd Prize Rs.3,500/-
00381 01551 06844 18622 27217
50783 68393 76348 85138 90674
4th Prize Rs.200/-
0003 1914 3013 3025 3397 3593 6619
7035 7294 8934
5th Prize Rs.100/-
0407 0672 1485 2461 2782 3630 5827
6022 8996 9109
6th Prize Rs.50/-
0105 2187 3302 5284 7199 8289 9538
0150 2188 3434 5427 7249 8497 9563
0153 2364 3550 5541 7485 8568 9580
0439 2384 3555 5578 7493 8676 9657
0511 2535 3725 5617 7513 8712 9673
0567 2557 3955 5659 7561 8716 9728
0685 2588 4004 5670 7674 8963 9775
0726 2759 4070 5675 7727 9134 9801
0782 2819 4232 5681 7751 9178 9844
0883 2866 4765 6277 7759 9337 9949
0935 2959 5023 6373 7860 9367
1315 2981 5088 6452 7920 9413
1637 3062 5097 6593 8008 9433
1785 3070 5107 7092 8020 9450
1928 3224 5206 7184 8158 9515

ఇంజినీరింగ్‌కు పెద్దపీట

≫ భారతదేశం మొత్తం బాసర ఐఐటి వైపు చూసేలా అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. బాసర ఐఐటి విద్యార్థులంటే ఏ కంపెనీ అయినా వెంటనే ఉద్యోగంలోకి తీసుకునేలా వారిని తీర్చిదిద్దాలని వారికి సూచించారు. గతంలో రాష్ట్రంలో 1,75,000 ఉండే ఇంజనీరింగ్ సీట్లను..98,000 తీసుకొచ్చామని.. ఇంకా నియంత్రిస్తామని ఆయన స్పష్టం చేశారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో తెలంగాణ విద్యార్థి పోటీపడేలా విద్యను తీర్చిదిద్దుతున్నామన్నారు. గతంలో విద్యను భ్రష్టు పట్టించిన వారు నేడు తమపై విమర్శలు చేయడం శోచనీయమని శ్రీహరి మండిపడ్డారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విద్యను భ్రష్టు పట్టించారని అనడం విడ్డూరంగా ఉందని కడియం పేర్కొన్నారు. ఉద్యోగాలు భర్తీ చేయడం లేదని ఒకవైపు అంటూ మరోవైపు అడ్డుకునే ప్రయత్నం చేసి నీచ రాజకీయాలు కాంగ్రెస్ నాయకులు చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలనే ప్రొఫెసర్ కోదండరామ్‌ను టిఆర్‌టిని వాయిదా వేయాలనే సభకు వెళ్తున్నట్లు సమాచారం ఉందన్నారు. టిఆర్‌టికి పరీక్షల షెడ్యూల్ ఇచ్చామని, ఎస్‌సిటి ఈ నిబంధనల మేరకు ఈ పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు. కొంతమంది రాజకీయ కారణాలతో నిర్వహించే ఈ సభల వల్ల పరీక్షలు వాయిదా వేయమని డిప్యూటీ సిఎం స్పష్టం చేశారు. నిర్ణయించినట్లు ఈపరీక్షలు జరుగుతాయని వెల్లడించారు. విద్యార్థులు ఎవరి మాటలు విని మోసపోకుండా పరీక్షలను ప్రిపేర్ కావాలని విద్యార్థులను ఆయన కోరారు. 2008లో బాసర ఐఐటి ప్రారంభం అయితే..రెగ్యులర్ నియామకాలు చేయలేదని కడియం పేర్కొన్నారు.
యూనివర్సిటీలను బలోపేతం చేసేందుకు 2017-18 బడ్జెట్‌లె సిఎం కేసిఆర్ 420 కోట్ల రూపాయలను కేటాయించారని కడియం గుర్తు చేశారు. దీంతోపాటు యూనివర్సిటీల్లో 1551 పోస్టులు భర్తీ చేసేందుకు అనుమతినిచ్చారన్నారు. బాసర ఐఐటిలో వంద పోస్టులు భర్తీ అవుతాయన్నారు. ఐఐటి బాసరకు వచ్చే విద్యార్థులు అత్యంత ప్రతిభావంతులు..వీరిని కొద్దిగా మెరుగు పరిస్తే అత్యున్నత స్థాయికి వెళుతారని శ్రీహరి అభిప్రాయపడ్డారు. నిబంధనల మేరకే యూనివర్సిటీల్లో అధ్యాపకుల నియామకాలు ఉంటాయన్నారు. అధ్యాపకుల భర్తీపై పూర్తి స్వేచ్ఛ యూనివర్సిటీలకు ఉందని, వాటి స్వయం ప్రతిపత్తిలో తాము జోక్యం చేసుకోవమని కడియం స్పష్టం చేశారు. త్వరలోనే ఐఐటి బాసరకు పూర్తి స్థాయి విసిని నియమిస్తామని డిప్యూటీ సిఎం శ్రీహరి ప్రకటించారు. ఈకార్యక్రమంలో బాసర ఐఐటి విసి ఏ అశోక్ (ఐఎఎస్), ఐఐటి హైదరాబాద్ డైరెక్టర్ ఉదయ్‌కుమార్ బి. దేశాయ్, యూనివర్సిటీ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కాళేశ్వరం ఓ నమూనా

≫ సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్థిక సంఘం కార్యదర్శి అరవింద్ మెహతా మాట్లాడుతూ రైతులకు సాగునీరు, ప్రజలకు సురక్షిత తాగునీటిని అందించే ప్రభుత్వ సంకల్పం గొప్పదని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్న తీరు పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అతి తక్కువ వ్యవధిలో ఇంత అద్భుతంగా పనులు జరుగుతున్నాయని సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యారు. మరో నాలుగు నెలల్లో 15వ ఆర్థిక సంఘం ప్రతినిధులందరమూ వస్తామని చెప్పారు. రంగనాయకి టన్నెల పనులు జరుగుతున్న తీరు తెన్నులను గూర్చి సంతోషం వ్యక్తం చేశారు. సంఢ్లాపూర్లోని రంగనాయక సాగర్ వద్ద ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిసన్, కాళేశ్వరం ప్రాజెక్టు మ్యాప్‌ల ద్వారా కాళేశ్వరం ప్రాజెక్టు గూర్చి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జెషీ, రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు వివరించారు. కాళేశ్వరం నిర్మాణం దానికి అవసరమైన నిధులు, ఖర్చు వివరాలను గూర్చి తెలిపారు. రంగనాయక సాగర్ టన్నెల్, కాలువల నిర్మాణం, ప్రాజెక్టు నిర్మాణం జరుగుతున్న పనులపై అరవింద్ మెహతా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పట్టుదల, రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి హరీష్‌రావు కృషితో దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతోందని జోషీ చెప్పారు. ఈ ప్రాజెక్టును షెడ్యూల్ ప్రకారం పూర్తి చేసేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నట్లు ఆయన చెప్పారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ద్వారానే వ్యవసాయం అభివృద్ధి చెందుతుందని, తద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతి సాధ్యమవుతుందని అరవింద్ మెహతా అభిప్రాయం వ్యక్తం చేశారు. కేంద్ర ఆర్థిక సంఘం ముఖ్య ఉద్దేశ్యం కూడా సమగ్ర గ్రామీణాభివృద్దని తెలిపారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణ రంగంలో జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాల రీత్యా కూడా కాళేశ్వరం ప్రాజెక్టుకు ఎన్నో ప్రత్యేకతలు ఉన్నట్లు ఆయన అన్నారు. స్ట్రక్చర్ల నిర్మాణం , ప్రణాళిక పనుల వేగం, పనులు జరుగుతున్న తీరు తమను ఆకట్టుకున్నాయని వెల్లడించారు. రేయింబవళ్లు మూడు షిప్టులలో భారీగా జరుగుతున్న పనుల వేగాన్ని బట్టి వచ్చే వానాకాలం నాటికల్లా కాళేశ్వరం ప్రాజెక్టు మొదటి మైలు రాయి దాటుతుందనే విషయంలో తనకు సందేహం లేదన్నారు. ఈ తరహా వేగవంతమైన పనులు దేశంలోనే ఎక్కడా చూడలేదని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, 18 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించడంతోపాటు మరో 18 లక్షల ఎకరాలకు కొత్తగా సాగునీటిని అందించే బృహత్తర ప్రాజెక్టు అని ఆయన ప్రశంసలతో ముంచెత్తారు. సకాలంలో కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి అయితే ప్రాజెక్టు వ్యయం పెరగదన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఒక సవాల్‌గా తీసుకున్నట్లు తమ పరిశీలనలో తేలిందని పేర్కొన్నారు. జాతీయ అభివృద్ధిలో కాళేశ్వరంను నిర్ణీత గడువులోగా పూర్తయ్యేలా ప్రణాళికా బద్దంగా ఎలా పని చేస్తున్నదో, సిఎం, ఇరిగేషన్ మంత్రి ఎలా సమీక్షిస్తున్నారో సిఎస్ జోషి ఆయనకు వివరించారు. రాష్ట్రాల్లో నిధుల వినియోగంపై ఫైనాన్స్ కమిషన్ తనిఖీలో భాగంగా తెలంగాణలో పర్యటిస్తున్నట్లు ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. తెలంగాణ రాష్ట్రం అవతరించి మూడున్నరేళ్లే అయినా ఎంతో సాహసంతో సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టుల నిర్మాణ పనులు చూసి ఫైనాన్స్ కమిషన్ సంతోషాన్ని వ్యక్తం చేసిందని వివరించారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను అత్యంత వేగంగా అమలు చేసేందుకే అప్పులు చేస్తున్నట్లు చెప్పారు. మిగులుబడ్జెట్‌తోనే తెలంగాణ ప్రభుత్వం ఉన్నట్లు ఆయన వెల్లడించారు. అభివృద్ధి కార్యక్రమాల ద్వారా అందనున్న ఫలాలను బేరీజు వేసిన తర్వాతే నిదులు ఆచితూచి ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల కోసం నిధుల సేకరణ వాటిని ఖర్చు చేస్తున్న తీరుపట్ల ఆర్థిక సంఘం సంతృప్తి వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు. ఆర్థిక సంఘం కార్యదర్శి వెంట కలెక్టర్ వెంకట్రామరెడ్డి, జెసి అమేయ కుమార్, పద్మాకర్, కాళేశ్వరం సిఈలు హరిరామ్, వెంకటేశ్వర్లు, సుధాకర్‌రెడ్డి, వేణు, ఈఈ ఆనంద్‌లు ఉన్నారు.

సచివాలయం ఎదుట భూగర్భ పైప్‌లైన్‌కోసం తవ్వకం

గోతిలోపడ్డ మోటార్ సైకిలిస్టు

హెల్మెట్ ఉండడంతో తృటిలో తప్పిన ప్రమాదం



హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: హైదరాబాద్‌లో రోడ్ల పరిస్థితి దైవాదీనంగా మారుతున్నాయి. ఎక్కడ గోతులు వుంటాయో...?.ఎక్కడ సవ్యంగా వుండవనే విషయం అందరికి తెలిసిందే. అప్పుడప్పుడు వాటర్ వర్క్స్ అధికారులు, ఇతర విభాగాల అధికారులు తవ్వుతున్న గోతులు వెంటనే పూడ్చక పోవడం, ఒకవేళ పనులు అసంపూర్తిగా వుంటే ఆయా ప్రాంతాలలో హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయక పోవడం వల్ల వాహనదారులు ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ఇంతకు ముందు అనేక మంది వాహనదారులు ఇలాంటి గోతుల్లో పడి ప్రాణాలు కోల్పోడవడమో...? తీవ్రంగా గాయపడడమో జరిగిన ఉదంతాలు జంట నగరాల్లో అనేక చోట్ల జరిగాయి. ఇటువంటి ఘటన గురువారంనాడు ఎపి సచివాలయం ఎదుట జరిగింది. ఈ ఘటనలో ఓ యువకుడు తలకు హెల్మెట్ పెట్టుకోవడంతో 20 అడుగుల లోతులో పడినప్పటికీ తృటిలో ప్రాణాలు దక్కించుకున్నాడు. ఎపి సచివాలయం ఎదుట కొద్ది రోజులుగా భూగర్బ డ్రైనేజి పైపులైన్ నిర్మాణం జరుగుతోంది. గురువారం ఉదయం వేళ ఆ మార్గంలో వేగంగా వచ్చిన ఓ మోటార్ సైకిలిస్టు అదుపుతప్పి ఒక్కసారిగా గోతిలో పడ్డాడు. ఆ సమయంలో అక్కడ పనులు కూడా జరుగుతున్నాయి. అయితే గోతిలో పడ్డ మోటారు సైకిలిస్టు తలకు హెల్మెట్ పెట్టుకోవడంతో పాటు అక్కడ కార్మికులు వుండడంతో సురక్షితంగా బయటపడ్డాడు. గోతిలో పడ్డ వాహనదారుడిని కార్మికులు వెంటనే బయటకు తీసి సపర్యలు చేయడంతో అతను వెంటనే తేరుకుని అక్కడి నుంచి వెళ్లిపోయాడు. అయితే ఆ వాహనదారుడు ఎవరనేది తెలియరాలేదు. కాగా ఈ ఘటనను ఆ సమయంలో చూసిన కొందరు సెల్‌ఫోన్‌లో చిత్రీకరించి వాట్సాప్‌లో పెట్టడంతో ఇది శనివారం నాడు సోషల్ మీడియాలో హల్‌చల్ చేసింది. దీనిపై పోలీసులు విచారణ చేయగా ఈ ఘటన శనివారం జరిగింది కాదని, గురువారం నాటిదని తేలడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఏది ఏమైనా సచివాలయం లాంటి ముఖ్యమైన ప్రాంతంలో గల ప్రధాన రహదారిపై భూగర్భ డ్రైనేజి పనుల కోసం గోతులు తీస్తున్నపుడు పటిష్టమైన రక్షణ చర్యలు తీసుకోవాల్సి వున్నా ఈ విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వుండడంపై వాహనదారులతో పాటు నెటిజన్లు విమర్శలు చేయసాగారు.

ప్రత్యేక హోదాపై టిడిపి నిర్ణయం ప్రకటించాలి: బొత్స



హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: ప్రత్యేక హోదాపై టిడిపి తన నిర్ణయాన్ని ప్రకటించాలని వైఎస్సార్సీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై అన్ని పక్షాలు బంద్ చేశాయని, అయినా కేంద్ర ప్రభుత్వ వైఖరిలో మార్పు రాలేదన్నారు. శుక్రవారం రాజ్యసభలోనే పాతపాటే పాడారన్నారు. శనివారం వైఎస్సార్సీ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇప్పటికైనా మాటాలు కట్టిపెట్టి విభజన చట్టం ప్రకారం రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన హామీల సాధన కోసం పోరాడాలన్నారు. బడ్జెట్ తొలిదశ పార్లమెంట్ సమావేశాలు పూర్తికావడంతో అనుకూల ప్రచార సాధనాలను అడ్డుపెట్టుకుని టిడిపి కొత్త నాటకాలకు తెరతీసిందన్నారు. రేపు స్టీల్ ప్లాంటు గురించి, ఆ తరువాత విశాఖ రైల్వే జోన్ గురించి ప్రకటిస్తారని, పోలవరం నిధుల్ని నాబార్డు ద్వారా వచ్చేలా చేస్తారంటూ లీకులు ఇవ్వడంపై ఆయన మండిపడ్డారు. విభజన చట్టంలోని అంశాలను ఎప్పటిలోగా పూర్తిచేస్తారో ప్రజలకు టిడిపి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రం ఏర్పాటు చేస్తామంటున్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు అన్ని రాష్ట్రాల్లో ఉన్నవే, కొత్తగా విభజన చట్టంలో ఉన్న హామీల ప్రకారం దక్కింది ఏమిటని ప్రశ్నించారు. వెనుబడిని రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు పట్టించుకున్న పాపాన పోవడం లేదని, ఏడు జిల్లాలకు కలిపి నాలుగు సంవత్సరాలలో వెయ్యి కోట్లు కూడా సాధించలేకపోయారని, దీనికి చంద్రబాబే అవినీతి కారణమన్నారు. విభజన చట్టంలోని అంశాలను ఎలా పూర్తి చేస్తారో, ఏయే సంస్థలు ఎప్పుడు ప్రారంభిస్తారో, బిజెపి, టిడిపిలు ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం అడుగుతుంటే రాష్ట్రం ఎందుకు మౌనంగా ఉందని, రాజకీయ అవసరాలు పక్కన పెట్టి రాష్ట్ర ప్రయోజనాల కోసం పార్టీలు కృషి చేయాలని పిలిపునిచ్చారు. ప్రత్యేక హోదాపై టిడిపి వైఖరి ప్రకటించాలని బొత్స సత్యనారాయణ డిమాండ్ చేశారు.

ఫిర్యాదులకోసం అబ్కారీశాఖ యాప్ ఆవిష్కరణ



అబ్కారీశాఖ రూపొందించిన యాప్‌ను ఆవిష్కరించిన తెలంగాణ ఎక్సైజ్ మంత్రి పద్మారావు చిత్రంలో అబ్కారీశాఖ కమిషనర్ సోమేశ్వరరావు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ డాక్టర్ అకున్ సబర్వాల్

హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: తెలంగాణలో మద్యం బాటిళ్ల ధరలను తెలుసుకునేందుకు, కల్తీ మద్యంపై, ఇతరత్రా అంశాలపై ఫిర్యాదు చేసేందుకు అబ్కారీ శాఖ కొత్తగా యాప్‌ను ఆవిష్కరించింది. ఈ యాప్‌ను అబ్కారీ శాఖ మంత్రి పద్మారావు గౌడ్ శనివారం సచివాలయంలోని తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ యాప్ వల్ల వినియోగదారులు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో మద్యం ధరలను తెలుసుకునేందుకు వీలుంటుంది. ఇదే సమయంలో కల్తీ మద్యం ఎవరైనా అమ్మినట్లయి తే, సమయం దాటిన తరువాత అమ్మకాలు జరిపితే, పర్మిట్ రూం ఉల్లంఘన, పాత స్టాక్ అమ్మకాలు, ఇతరత్రా ఫిర్యాదులు చేయదలిస్తే వాట్సాప్ ద్వారా 7989111222, ఉచిత ఫోన్ ద్వారా 18004252523కు తెలపవచ్చని మంత్రి పద్మారావు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మద్యం దుకాణాల్లో రెండు సిసి కెమెరాలు కచ్చితంగా ఏర్పాటు చేయాలని ఈ విషయంలో మద్యం దుకాణాదారులు నిర్లక్ష్యం వహిస్తే ఫిర్యాదు చేయవచ్చని ఆయన తెలిపారు. ఏ ఏ ప్రాంతంలో ఏ ఏ బ్రాండు మద్యం ఎక్కువగా అమ్మకాలు జరుగుతాయో కూడా ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు. ప్రతీ మద్యం దుకాణంలో మద్యం బాటిళ్ల ధరల వివరాలను తెలిపే బోర్డులు పెద్దదిగా వుండేలా చూడాలని పద్మారావు తెలిపారు. యాప్ ద్వారా 880 బ్రాండ్ మద్యం ధరలను తెలుసుకోవచ్చని ఆయన వెల్లడించారు. మద్యం దుకాణాల్లో అక్రమాలు జరిగితే వినియోగదారులు వెంటనే ఫిర్యాదు చేయవచ్చని, ఈ ఫిర్యాదు ఆధారంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ కమిషనర్ సోమేశ్వరరావు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ డాక్టర్ అకున్ సబర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

దోచుకున్న డబ్బుల్ని దాచుకునేందుకే

చంద్రబాబు విదేశ ప్రయాణాలు: జగన్

నెల్లూరు (దగదర్తి), ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: దోచుకున్న డబ్బులను దాచుకునేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విదేశీ ప్రయాణాలు చేస్తున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ప్రతిపక్ష నేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి విమర్శించారు. పెట్టుబడుల పేరుతో కపట నాటకాలు ఆడుతూ ప్రత్యేక విమానాలలో విదేశాలలో చక్కర్లు కొడుతున్నారన్నారు. ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా శనివారం శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం దగదర్తి మండలం దుండిగం, మనుబోలుపాడు, బోడిగుడిపాడులలో ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బోడిగుడిపాడులో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. సింగపూర్, పలు దేశాలలో పెట్టుబడులు రాబట్టేందుకని మభ్యపెడుతూ దోచుకున్న డబ్బుల్ని దాచుకునేందుకే దేశాలు చుట్టూ తిరుగుతున్నారని ఆయన దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం చివరి సారిగా బడ్జెట్ ప్రవేశపెడుతుంటే రాష్ట్రానికి నిధులు ఇవ్వలేదంటూ చంద్రబాబు ఇప్పుడు కపట నాటకాలు ఆడుతున్నాడని దుయ్యబట్టారు. గత నాలుగు బడ్జెట్‌లలో రావాల్సిన దానికంటే ఎక్కువ నిధులే సాధించామని పత్రికలకు, ఛానళ్ళకు ఇచ్చిన ప్రకటనలను గుర్తు చేసుకోవాలని ఎద్దేవ చేశారు. వైఎస్ ఆర్‌సిపి మొదటి నుండి ప్రత్యేక హోదా కోసం పోరాడుతుందన్నారు. అందుకోసం సభలు, సమావేశాలు, ధర్నాలు నిరసనలు చేస్తుంటే కొత్త రాష్ట్రంలో నిరసనలు, ధర్నాలు ఏమిటని చంద్రబాబు అన్న మాటలు ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. రాష్ట్రానికి నిధులు కేటాయించలేదంటూ ఎంపిలను పార్లమెంటులో పోరాడాలంటూ చంద్రబాబు మాత్రం ప్రత్యేక విమానాలలో విహారాలు చేస్తుంటాడని ఎద్దేవ చేశారు. రైతులు, మహిళలను చంద్రబాబు మోసం చేశారన్నారు. రుణమాఫీ అని ప్రకటించి నేటికీ ఆ కార్యక్రమాన్ని పూర్తి చేయలేదన్నారు. కేంద్రం బడ్జెట్ ప్రవేశపెట్టే సమయంలో బడ్జెట్ కంటే ముందుగా మంత్రులందరి ఆమోదం తీసుకున్న తర్వాతే పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెడతారన్నారు. టిడిపికి చెందిన ఇద్దరు ఎంపిలు మంత్రులుగా వ్యవహరిస్తున్నా బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత రాష్ట్రానికి అన్యాయం జరుగుతుందంటూ, జరిగిపోయిందంటూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. బాబు వస్తే జాబు వస్తుందని ఎన్నికల సమయంలో ప్రకటించారని గుర్తు చేశారు. టిడిపి ప్రభుత్వం ఏర్పడే నాటికి లక్షా 40 వేల ఉద్యోగాలు ఖాళీగా వున్నట్లు రికార్డులు చెబుతున్నాయన్నారు. నేటికీ ఒక్క ఉద్యోగం కూడా భర్తీ చేయలేదన్నారు. సంవత్సరానికి ఒకసారి పెట్టుబడుల సదస్సులు అంటూ లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వెల్లువెతుతున్నాయని అంటున్నారే గాని సంవత్సరానికి 4 వేల నుండి 4500 కోట్ల రూపాయలు మాత్రమే పెట్టుబడులు వస్తున్నాయని సంగతి ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. ప్రత్యేక హోదా కంటే ప్యాకేజియే మేలంటూ ప్యాకేజి పేరుతో రాష్ట్రాన్ని ఢిల్లీ పెద్దలకు కుదవ పెట్టారన్నారు. నెల్లూరు జిల్లాలో ఎయిర్‌పోర్టు, దుగరాజపట్నం పోర్టు, రామాయపట్నం పోర్టు, జువ్వలదిన్నెలో ఫిషింగ్ హార్బర్ అంటూ నాలుగు సంవత్సరాల నుంచి ఆర్భాటం చేస్తున్నారే తప్ప నేటికీ ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. తెలుగుదేశం పార్టీ జన్మభూమి కమిటీలను ఏర్పాటు చేసి రేషన్‌కార్డు కావాలన్నా, పింఛను కావాలన్నా, మరుగుదొడ్లు కావాలన్నా లంచాల పేరుతో దోచుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో ఇసుక మాఫియా, మైనింగ్ మాఫియా, ఇరిగేషన్ ప్రాజెక్టులలో అవినీతి, కరెంట్ కొనుగోళ్లు, అమ్మకాలలో కమీషన్లతో కాలం వెళ్ళబుచ్చుతున్నారన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి గ్రామంలో సచివాలయం ఏర్పాటు చేసి గ్రామానికి పది మందికి ఉద్యోగాలు కల్పిస్తామన్నారు.తద్వారా లక్షా 50ల ఉద్యోగాలు వస్తాయన్నారు. ఇప్పటికే ఖాళీగా వున్న లక్షా 42 వేల ఉద్యోగాలను ఎపిపిఎస్‌సి ద్వారా వెంటనే భర్తీ చేస్తామన్నారు. రాష్ట్రంలో సెజ్‌ల పేరుతో భూములను సేకరిస్తున్నారని, వాటిలో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల వారికి ఉద్యోగాలు కట్టబెడుతున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే చట్టసభలలో తీర్మానాలు చేసి పరిశ్రమలలో 75 శాతం ఉద్యోగాలు స్థానికులకే దక్కేలా చట్టం తీసుకువస్తామన్నారు. జిల్లాలో పెన్నా బ్యారేజి, సంగం బ్యారేజి రాజశేఖర్‌రెడ్డి హయాంలోనే 85 శాతం పనులు పూర్తి కాగా గత నాలుగేళ్లుగా 20 శాతం పనులను పూర్తి చేయక తెలుగుదేశం ప్రభుత్వం రైతులను ఇబ్బందులను పెడుతుందన్నారు. జిల్లాలోని 12 మండలాలలో మత్స్యకారులు వున్నారని పోర్టుల నిర్మాణం కారణంగా వారు చేపల వేటకు దూరమై ఇతర ప్రాంతాలకు వలసలకు వెళ్లే పరిస్థితి ఏర్పడిందన్నారు. అప్పట్లో రాజశేఖర్‌రెడ్డి జువ్వలదిన్నెలో ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు చేస్తామంటూ ప్రకటించారని దురదృష్టవశాత్తు ఆయన మరణించారని అప్పటి నుంచి నేటికీ అది అమలు కాలేదన్నారు. ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబునాయుడు 23 మంది శాసనసభ్యులను, తమ పార్టీ ఎంపిలను వందల కోట్లు వెచ్చించి సంతలో పశువులు మాదిరిగా కొన్నారని ఎద్దేవ చేశారు. రాబోయే ఎన్నికలలో 20 మంది ఎంపిలను గెలిపించి ఢిల్లీ స్థాయిలో జగన్మోహన్‌రెడ్డిని కీలక నాయకుడుగా నిలబెడతామన్నారు. జగన్‌నుముఖ్యమంత్రిగా చేయాల్సిన బాధ్యత మనందరిపై వుందన్నారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి రాగానే ఉత్తర కాలువను పూర్తి చేస్తామన్నారు. దీంతో ఐదు మండలాలు సస్యశ్యామలమవుతాయన్నారు. కావలి రూరల్, కావలి, బోగోలు, దగదర్తి మండలాలకు వరప్రసాదిని అయిన కావలి కెనాల్‌ను ఆధునీకరించాలన్నారు. జువ్వలదిన్నెలో ఫిషింగ్ హార్బర్, రామాయపట్నం పోర్టు, దామవరంలో ఎయిర్‌పోర్టు అంటూ టిడిపి నాయకులు ప్రజలకు చుక్కలు చూపిస్తున్నారని ఆరోపించారు. మండలంలో గ్రావెల్ మాఫియా, ఇరిగేషన్ పనుల్లో అక్రమాలు, భూకబ్జాలు, ప్రభుత్వ భూముల ఆక్రమణలు, చివరికి మరుగుదొడ్లలో సైతం అవినీతి విలయతాండవం చేస్తూ మాఫియా సామ్రాజ్యాన్ని విస్తరించారన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి, సూళ్ళూరుపేట ఎమ్మెల్యేలు కాకాణి గోవర్దన్‌రెడ్డి, కిలివేటి సంజీవయ్య, ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి గౌతమ్‌రెడ్డి, కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాలరెడ్డి, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ తాళ్ళూరి రమణయ్యనాయుడు, ఆయన కుమారుడు తాళ్ళూరు వెంకట ప్రసాద్‌నాయుడు, ఎంపిటిసి వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

ఎసిబిలో పెరుగుతున్న ఇంటి దొంగలు

- దాడులపై అక్రమార్కులకు ముందుగానే సమాచారం
- హెచ్‌ఎండిఎ అధికారి పురుషోత్తంరెడ్డి పరారీపై ఎసిబి అంతర్గత విచారణ
- అధికారులు, సిబ్బంది ఎంపికలో పారదర్శకత లేకపోవడంవల్లే ఈ తరహా పోకడలు

హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: సర్కారీ విభాగాల్లో అవినీతి, అక్రమాలపై నిగ్గుతేల్చేందుకు వున్న ఎసిబిలో ఇంటి దొంగల బెడద ఎక్కువైంది. అక్రమార్కుల పై దాడులకు సంబంధించిన సమాచారం సదరు అధికారులకు ముందుగానే తెలిసిపోతుండడం ఎసిబిలో హాట్ టాపిక్‌గా మారింది. హెచ్‌ఎండిఎ ప్లానింగ్ విభాగం డైరక్టర్ కట్టా పురుషోత్తంరెడ్డిపై దాడికి సంబంధించిన సమాచారం ముందుగానే లీక్ అవడంతో ఆయన అప్రమత్తమై కుటుంబంసహా ఇంటికి తాళం వేసి పారి పోవడం వెనుక ఇంటి దొంగలపనిగా ఎసిబి ఉన్నతాధికారులు అనుమానిస్తూ దీనిపై అంతర్గత విచారణ చేయసాగారు. దీనివెనుక ఎవరున్నారనే విషయం ఇప్పుడు అనవసర అంశమే అయినా ఎసిబిలాంటి కీలకమైన విభాగంలో ఇటువంటి పోకడలు మంచివికావని స్వయానా ఆ విభాగం ఉన్నతాధికారులే అంగీకరిస్తున్నారు. ఈతరహా ఉదంతాలు గతంలోకూడా జరిగినా ఇటువంటివి పునరావృత్తం కాకుండా ఎసిబి తగినజాగ్రత్తలు తీసుకోకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. మరోవైపు ఎసిబిలో పనిచేసేందుకు ఇష్టపడుతున్న అధికారులు, సిబ్బంది ఎంపికలో పారదర్శకత లేకపోవడంవల్లే ఇటువంటి ఘటనలకు ఆస్కారం ఏర్పడుతోందని నిపుణులు అంటున్నారు.హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ ప్లానింగ్ విభాగం డైరక్టర్ కట్టా పురుషోత్తం రెడ్డి ఆదాయానికి మించిన ఆస్తులు కలిగిన అభియోగంపై ఎసిబికి చిక్కినట్లే చిక్కి కుటుంబంసహా పారిపోయిన వైనంపై అవినీతి నిరోధకశాఖపై విమర్శలు రాసాగాయి. పురుషోత్తంరెడ్డి పారిపోయి పది రోజులయినా దొరక్క పోవడంపైనా సిబ్బంది వైఫల్యం వుందనే అపవాదును కూడా ఎసిబి మోయాల్సి రావడం గమనార్హం. వాస్తవానికి ఎసిబిలో ఎప్పుడో కానీ ఈ తరహా ఘటనలు జరగవనేది సహజమే అయినా పూర్తిగా అవినీతిలో కూరుకు పోయి వందల కోట్ల రూపాయలను అక్రమంగా సంపాదించిన ఓ అధికారి విషయంలో ఇలా జరగడం ఆ విభాగంలో చోటుచేసు కున్న పెద్ద వెలితిగా చెప్పాలి. సాధారణంగా ఎసిబి నిర్వహించే దాడులపై ఆ విభాగంలోని క్షేత్ర స్థాయి సిబ్బందికి ఎలాంటి సమాచారం వుండదు. పలానా సమయం లో దాడులు చేయాలి...ఒక అధికారిని పట్టుకోవాలి...అందరు సిద్దంగా వుండండి...అని మాత్రమే పై అధికారి నుంచి ఆదేశాలు వస్తాయి. దాడి చేసే సమయం, పట్టు కోవాల్సిన అవినీతి అధికారికి సంబంధించిన విషయం కేవలం దాడికి నాయకత్వం వహించే ఎసిబి డిఎస్‌పికి మాత్రమే తెలిసి వుంటుంది. దాడికి నాయకత్వం వహించే డిఎస్‌పి ఈ సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ తన సహాయకులకు చివరి నిమిషం వరకు వెల్లడించరు. అయితే కొన్నిసార్లు దాడులకు నాయకత్వం వహించే ఎసిబి డిఎస్‌పిలకు మాత్రమే తెలియాల్సిన సమాచారం ఇతరులకు కూడా తెలిసిపోతుండడం ఎసిబిలో క్షేత్ర స్థాయిలో సమన్వయలోపంగా చెప్పాలి. ఇలా డిఎస్‌పిలకు మాత్ర మే తెలియాల్సిన సమాచారం ఇతరులకు తెలిసి పోతుండడంతో ఇదికాస్త అక్రమార్కుల చెవిన పడుతుండడం, చివరకు వారు అప్రమత్తమవుతుండడంతో ఎసిబి విమర్శ ల పాలు కావాల్సి వస్తోంది. పురుషోత్తం రెడ్డి తరహాలో గతంలో ఎసిబి కేసుల్లో ఇరుక్కుని చివరి నిమిషంలో ఉడాయించిన వారు చాలా మంది వున్నారు. ఇందులో పోలీసు విభాగంతో పాటు, వాటర్ వర్క్స్, బల్దియా, నీటి పారుదల శాఖ, రెవెన్యూ విభాగాల అధికారులు ఎక్కువగా వున్నారని చెప్పాలి. 20 ఏళ్ల నాటి మాట. పంజగుట్టలోని నాగార్జున సర్కిల్ వద్ద బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌కు చెందిన ఓ ఎస్ఐ, మరో కానిస్టేబుల్ ఓ వ్యక్తి నుంచి ఐదు వేల రూపాయలు లంచం తీసుకుంటు న్న సమయంలో ఎసిబి అధికారులు దాడిచేసి ఇద్దరిని అరెస్టు చేయాల్సి వుంది. అయితే అనుకోకుండా లంచం తీసుకుంటున్న బంజారాహిల్స్ పోలీసు స్టేషన్ కానిస్టేబు ల్, ఎసిబి బృందంలోని మరో కానిస్టేబుల్ మంచి స్నేహితులు కావడంతో దాడికి రెండు నిమిషాల ముందు సీన్ రివర్స్ అయ్యింది. తన స్నేహితుడు లంచం కేసులో అరెస్టవడం ఇష్టంలోని ఎసిబి కానిస్టేబుల్ కొద్ది దూరం నుంచి సైగ చేయడంతో ప్రమాదాన్ని పసిగట్టిన బంజారాహిల్స్ కానిస్టేబుల్, ఎస్ఐతో పాటు లంచం డబ్బుతో సహా రెప్పపాటులో మోటార్ సైకిల్‌పై ఉడాయించాడు. వీరిని పట్టుకునేందుకు ఎసిబి అధికారులు వెంబడించినా ప్రయోజనం లేకుండా పోయింది. చివరకు ఇలా ఎందు కు జరిగిందనే దానిపై ఎసిబి అంతర్గత విచారణ చేయగా ఈ విషయం వెలుగు చూసింది. అయితే లంచావతరులను పట్టుకోవడంలో విఫలమవడానికి ఓ కానిస్టేబుల్ కారణమని తేలినా సరైన సాక్ష్యం లేక పోవడంతో ఎసిబి ఉన్నతాధికారులు అతడిని బదిలీతో సరిపుచ్చింది. దీని తరువాత 15 ఏళ్ల క్రితం ఖైరతాబాద్‌లోని రవాణా శా ఖ కేంద్ర కార్యాలయంలో ఓ అధికారిని లంచం తీసుకుంటున్న సమయంలో ఎసిబి దాడిచేసి అరెస్టు చేయాల్సి వుంది. అయితే ఇతగాడు చివరి నిమిషంలో లంచం సొ మ్ముతో ఉడాయించాడు. దీనిపై ఆరా తీయగా దాడి చేయడానికి వెళ్లిన ఎసిబి బృందంలోని ఓ అధికారి రవాణా శాఖ అధికారికి ఉప్పందించాడని తేలింది. దీనిపై వి చారణ చేసిన ఎసిబి అధికారులు తమ బృందంలోని అధికారిపై బదిలీ వేటుతో సరిపుచ్చారు. దీని తరువాత సంగారెడ్డి వద్ద సాంఘీక సంక్షేమ విభాగంలో ఎసిబి దా డులపై అక్కడి అధికారులకు ముందుగానే సమాచారం తెలియడంతో అంతా జాగ్రత్త పడి సర్దుకున్నారు. ఈ ఘటనకు కారకులైన ఎసిబి బృందంలోని ముగ్గురు కాని స్టే బుళ్లను సస్పెండ్ చేశారు. ఇలాంటి ఘటనలు అనేకం జరిగినా కేవలం కేవలం పురుషోత్తం రెడ్డి తరహాలోని కొన్ని ఘటనలు మా త్రమే వెలుగు చూస్తున్నాయని చెప్పాలి.

సిబ్బంది ఎంపికలో పారదర్శకత లేకపోవడం వల్లే ఇలాంటి ఘటనలంటున్న నిపుణులు

ఎసిబిలో ఇంటి దొంగల బెడద ఎక్కువ కావడానికి అధికారులు, సిబ్బంది ఎంపికలో పారదర్శకత లేక పోవడమే కారణమని నిపుణులు అంటున్నారు. ఎసిబిలో పనిచే సేందుకు ఇష్టపడుతున్న అధికారులు, సిబ్బంది పూర్వ చరిత్ర గురించి ఆరా తీయడంలో ఎసిబి విఫలమవుతుండడం వల్లే ఇటువంటి ఘటనలు జరిగేందుకు ఆస్కారం ఏర్పడుతుందని విమర్శలు వస్తున్నాయి. ఎసిబిలో పనిచేసే వారికి 30 శాతం వేతనం అదనంగా వస్తుండడం, వారంతరపు సెలవులు, పండగ సెలవులు, ఇతరత్రా వె సులుబాట్లు ఎక్కువగా వుండడంతో ఈ విభాగంలో పనిచేసేందుకు చాలామంది పోలీసులు ఇష్టపడుతున్నారు. సరిగ్గా ఇదే సమయంలోనే అవినీతి ఆరోపణలు ఎదురొ్కంటున్న చాలా మంది పోలీసులు రాజకీయ నాయకుల సిఫార్సులు, కొందరు పై అధికారుల సహకారంతో ఎసిబిలో సులభంగానే చేరిపోతున్నారు. ఇలా అవినీతి ఆరో పణలు ఎదుర్కొంటున్న అనేక మంది పోలీసులు ఎసిబిలో చేరిపోయి అక్రమార్కులకు తోడ్పాటునందిస్తున్నారనే విమర్శలు వున్నాయి. ఎసిబిలో వున్న ఇటువంటి అధి కారులు లేదా సిబ్బంది పురుషోత్తం రెడ్డికి సహకరించి వుంటారని విమర్శలు వస్తున్నాయి. తాజా ఘటన నేపథ్యంలోనయినా ఇంటి దొంగలను ఏరి వేసేందుకు ఎసిబి చర్యలు తీసుకోవాలని నిపుణులు కోరుతున్నారు.

రాజకీయ సుడిగుండంలో ఆంధ్రప్రదేశ్

బల్లెపల్లి శ్రీనివాసరావు





ఆంధ్రప్రదేశ్ రాజకీయ సుడిగుండంలో చిక్కుకుని విల విల్లాడుతోంది. రాష్ట్ర విభజన మొదలుకుని, ప్రత్యేక హోదా, ప్రత్యేక ప్యాకేజీ అమలు విషయంలో కేంద్ర ప్రభుత్వం ఆడుతున్న నాటకీయ రాజకీయాల్లో అడుగడుగునా వివక్షకు గురవుతూ విలవిల్లాడిపోతోంది. స్పష్టమైన విధానాలు పాటించకుండా కాంగ్రెస్ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం హడావుడిగా చేసిన విభజన మూలంగా సమస్యల వలయంలో చిక్కుకున్న రాష్ట్రాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చి అందలం ఎక్కిన ఎన్డీఏ నేతృత్వంలోని ప్రభుత్వం కూడా ఏరుదాటాక తెప్పను తగలేసిన చందంగా హామీలను విస్మరించి అన్యాయాన్ని కొనసాగిస్తోంది. విభజనతో నష్టపోయిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే ముఖ్యంగా ఎంతో విశేష అనుభవం ఉన్న చంద్రబాబు అవసరమని భావించిన ప్రజలు ఆయన పార్టీని అందలం ఎక్కించారు. ఇక ఆంధ్రప్రదేశ్‌కు మేలు జరుగుతుందని అందరూ ఆశించారు. రాష్ట్రంలో ఎన్నికల నేపథ్యంలో బయటపడ్డ 'ఓటుకు నోటు' వ్యవహారం తెలుగుదేశం అధినేతపైనే కాదు, పరోక్షంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలపైనా పడింది. ఉమ్మడి రాష్ట్ర రాజధానిగా హైదరాబాద్ నుంచి పదేళ్ళ వరకు పాలన చేయడానికి అవకాశం ఉన్నా, నూతన రాజధాని నిర్మించుకుని, పరిపాలన చేసుకుందామంటూ అమరావతి బాట పట్టారు. అయినప్పటికీ రాష్ట్రంలో చెప్పుకోదగిన అభివృద్ధి ఏమీ కనిపించడం లేదు. రాజధాని రూపురేఖలే సంతరించుకోలేదు. విభజన నేపథ్యంలో రెక్కలు తెగిన ఏపీ కోసం రూపొందించిన విభజన చట్టం అమలు విషయంలో కేంద్రం దోబూచులాడుతోంది. పార్లమెంట్‌లో రాష్ట్ర విభజన సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఐదేళ్ల కాదు, పదేళ్ళ కావాలని వాదించి ప్రజల మనసును దోచుకున్న భారతీయ జనతా పార్టీ 2014 ఎన్నికల్లో ఇదే అంశంపై అధికారంలోకి రాగానే అమలు చేస్తామని ఢంకా బజాయించి చెప్పింది. అధికారంలోకి వచ్చిన అనంతరం సాంకేతిక కారణాలు బూచి చూపించి, ప్రత్యేక హోదాకాదు, ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామంటూ మాటమార్చింది. కేంద్రంలో బిజెపితో కలిసి అధికారాన్ని పంచుకుంటూ, రాష్ట్రంలో కూడా అధికారం చలాయిస్తున్న తెలుగుదేశం పార్టీ ఆ ప్రతిపాదనకు తలాడించింది. ప్రత్యేక హోదా కంటే, ప్యాకేజీ పెద్ద ప్రయోజనమంటూ ప్రతిపక్షాలు, ప్రజాస్వామ్యవాదుల నోర్లుమూయించాలని చూసిన తెలుగుదేశం పార్టీ రాజకీయంగా పెద్ద తప్పటడుగు వేసింది. ఆ ప్యాకేజీకి కూడా చట్టబద్ధత కల్పించే విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించలేకపోయిన తెలుగుదేశం బిజెపిలు రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేశాయనే చెప్పవచ్చు. కేంద్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తొలిసారి 2015లో పూర్తి స్థాయిలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోనే కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక హోదా ప్రకటించనప్పుడు ప్రతిపక్షాలతోపాటు అధికార పార్టీ తెలుగుదేశం కూడా కేంద్రంపై ఎదురుతిరిగితే రాష్ట్రానికి మేలు జరిగేది.

కుంటిసాకులు చూపించి, ప్రత్యేక హోదాను ఎగవేసి, హోదాకు మించిన ప్రయోజనాలు సమకూరే విధంగా ప్రత్యేక ప్యాకేజ్ ఇస్తున్నామంటూ కేంద్రం చెప్పిందే తడవుగా రాష్ట్ర ప్రభుత్వాన్ని పాలిస్తున్న తెలుగుదేశం ఒప్పుకుని, బిజెపి అగ్రనాయకులను సన్మానాలతో ముంచెత్తింది. కేంద్ర ప్రభుత్వం నిర్మించాల్సిన ప్రతిష్టాత్మకమైన పోలవరం ప్రాజెక్ట్ విషయంలోనూ గందరగోళ పరిస్థితి నెలకొంది. ఎంత ఖర్చయినా భరించి, కేంద్రమే నిర్మించాల్సి ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం నెత్తినెత్తుకుని ప్రస్తుతం చేతులు కాల్చుకుంది. పోలవరం అంచనాలు ఆసాంతం పెరిగిపోయాయి. ఆ ఖర్చులు ఎవరు భరిస్తారన్న విషయం ఇప్పటికీ స్పష్టత లేదు. నిర్మాణంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. కాంట్రాక్టర్ల పనుల విభజన, డిజైన్ల సవరణలు సమస్యగా మారాయి. మరోవైపు నిధులు విడుదలలోనూ జాప్యం జరిగిపోతోంది. విశాఖ రైల్వేజోన్, దుగరాజుపట్నం పోర్టు, ఆర్థిక లోటు భర్తీ విషయంలో కేంద్రం మిన్నకుండిపోయింది.

రాష్ట్ర విభజన జరిగిన నాలుగు సంవత్సరాలవుతున్నా విభజన చట్టం అమలవకపోవడం, ప్రత్యేక ప్యాకేజ్ ద్వారా రాష్ట్రానికి ఆశించిన ప్రయోజనం జరగకపోవడం, నిధుల కేటాయింపు లేకపోవడంతో రాష్ట్ర ప్రజలు భగ్గుమంటున్నారు. నాలుగేళ్ళ క్రితం రాష్ట్ర విభజన వలన ఘోరంగా నష్టపోగా, ప్రస్తుతం విభజన చట్టం అమలు జరగకపోవడం వల్ల మరింతగా నష్టపోతున్నామన్న ఆవేదనతో మరోసారి పోరాటానికి ప్రజలు సిద్ధపడుతున్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా కావాల్సిందేనంటూ డిమాండ్ చేస్తున్న పార్టీలను, నాయకులను ఎద్దేవా చేసిన అధికార పార్టీ తెలుగుదేశం ఆలస్యంగానైనా కళ్లు తెరిచింది. మిత్రధర్మం అంటూ 2014 ఎన్నికల్లో పెట్టుకున్న పొత్తుకు విలువ ఇస్తున్నామంటూఇన్నాళ్లు ప్రజానీకానికి చెబుతూ వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధపడ్డారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి దక్కాల్సిన ప్రయోజనాలపై గట్టిగా మాట్లాడకపోతే మరో ఏడాదిలో రాష్ట్రంలో జరగబోయే ఎన్నికలు ప్రజలకు సమాధానం చెప్పుకోలేమన్న ఆందోళన తెలుగుదేశం పార్టీలో స్పష్టంగా కనిపిస్తోంది. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన దారుణ అన్యాయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యక్షంగా నేటికీ తన అభిప్రాయాన్ని వెల్లడించకపోయినా, తెర వెనుక నుంచి తమ ఎంపీలను నడిపిస్తున్నారు.

రాష్ట్ర రాజధాని నిర్మాణానికి, పోలవరం ప్రాజెక్ట్‌కు సంబంధించి విడుదల చేసిన నిధులు దారిమళ్ళాయి, వాటికి లెక్కలు చెప్పలేదని రాష్ట్ర ప్రభుత్వంపై కేంద్ర ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్న బిజెపికి చెందిన నాయకులు ఆరోపిస్తున్నారు. అందువల్లనే కేంద్రం నుంచి నిధులు రావడంలేదని తప్పంతా రాష్ట్ర ప్రభుత్వానిదేనన్నట్లు చెబుతున్నారు. ఆర్థిక లోటును పూరించే విషయమై కూడా రాష్ట్ర ప్రభుత్వ లెక్కలకు, కేంద్రం లెక్కలకు మధ్య చాలా తేడా కనిపిస్తుంది. లెక్కల్లో తేడా కంటే అటు బిజెపి, ఇటు టిడిపి మధ్య రాజకీయ పరమైన తేడా వలనే రాష్ట్రానికి దక్కాల్సిన ప్రయోజనాలు దక్కకుండా పోతున్నాయనేది జగమెరిగిన సత్యం. ఈ అంతరం ప్రభావం రాష్ట్ర అభివృద్ధిపై తీవ్రంగా పడుతోంది. గడచిన రెండు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి పెట్టుబడుల సదస్సులు నిర్వహిస్తున్నా ఆశించిన ప్రయోజనం లేకుండా పోయింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెట్టుబడుల కోసం విరివిగా విదేశీయాత్రలు చేస్తూ వ్యాపార దిగ్గజాలతో భేటీలు నిర్వహిస్తూన్నా ప్రయోజనం ఆశించిన విధంగా లేదు. లక్షల కోట్లు పెట్టుబడులు ఆంధ్రప్రదేశ్‌కు వరదలా వెల్లువెత్తుతున్నాయంటూ ప్రభుత్వం ప్రచారం చేసుకుంటుంది గానీ, వాస్తవ పరిస్థితి ఆవిధంగా కనిపించడం లేదు. లక్షల కోట్లు పెట్టుబడులూ లేవు, లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు రాలేదు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇంతగా చెబుతున్నా పెట్టుబడులు అంతగా రాకపోవడానికి కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా లోపించడమేనని చెప్పవచ్చు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా లభించి ఉంటే తద్వారా లభించే రాయితీలను దృష్టిలో ఉంచుకుని భారీగా పరిశ్రమలు ఇక్కడకు తరలివచ్చేవి. దేశీయ, విదేశీ సంస్థలు ఒక రాష్ట్రంలో వేల కోట్లు పెట్టుబడులు పెట్టాలంటే, ఆ రాష్ట్రఆర్థిక, రాజకీయ పరిస్థితులను కచ్చితంగా పరిశీలిస్తుందనడంలో సందేహం లేదు. అటువంటి సుహృద్భావ వాతావరణం లేకపోవడం రాష్ట్రానికి శాపంగా మారింది.

రాష్ట్ర రాజకీయాలు మరోసారి ప్రత్యేక హోదా నినాదం చుట్టూ పరిభ్రమిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం చెప్పిన ప్రత్యేక ప్యాకేజ్‌కు తెలుగుదేశం ఒక్కటే అంగీకరించగా, ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, కమ్యూనిస్టులు పోరాటాలు చేస్తున్నాయి. 2014 ఎన్నికల్లో బిజెపి, తెలుగుదేశం పార్టీలకు మద్దతుతెలిపిన జనసేనపార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ప్రత్యేక హోదా విషయమై తీవ్రంగా స్పందించారు. విభజనతో నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌కు న్యాయంచేస్తామంటేనే ఎన్నికల్లో తానుమద్దతు ఇచ్చానని, ఎన్నికల్లో ప్రయోజనం పొంది, ఇపుడు మాటమారుస్తారా అంటూ కేంద్ర ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్న బిజెపిపై పవన్‌కళ్యాణ్ సమరశంఖం పూరించారు. రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు తెలుగుదేశం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేరుచెప్పి నిలదీయడానికి వెనుకాడుతుండగా, పవన్ మాత్రం మోడీ పేరుచెప్పి మరీ విమర్శనాస్త్రాలు సంధిస్తూ తన పోరాటాన్ని కొనసాగిస్తున్నారు. అధికార, ప్రతి పక్షపార్టీల ఎంపీలు రాష్ట్రానికి ప్రత్యేకహోదా కోసం పోరాడాలని మూడేళ్ళ క్రిందటే పిలుపునిచ్చారు. అవసరమైతే రాజీనామాలు చేస్తే కేంద్రం దిగివస్తుందని చెప్పారు. తాజాగా బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం చేసిన అన్యాయంపై తెలుగుదేశం, వైసీపీ ఎంపీలు పార్లమెంట్‌లో ఆందోళన నిర్వహించాయి. రాష్ట్రంలో కమ్యూనిస్టులు కార్యరంగంలో దిగడంతో వారికితోడుగా ప్రజాపోరాట బాటపట్టాయి. టిడిపి, వైసీపీ అధినేతలు తమ స్థాయికి తగిన విధంగా కేంద్రంపై పోరాటంచేయడంలేదనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ఇరుపార్టీలు రాజకీయ కారణాలతో ఈ విధంగా చేస్తున్నాయనే అనుమానిస్తున్నారు. మరోవైపు పవన్ కళ్యాణ్ మేథావులను కూడగట్టుకుని ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా సాధించాలన్న లక్ష్యంగా పోరాటం చేసేందుకు 'జాయింట్ యాక్షన్ కమిటీ (జెఏసీ)'ఏర్పాటుదిశగా అడుగులు వేయడం ఆసక్తికరంగా మారింది. రాష్ట్రవిభజన, ఆంధ్రప్రదేశ్ సమస్యలకు మూలకారణంగా ప్రజలచేతఅగాధంలోకి నెట్టివేయబడిన కాంగ్రెస్‌పార్టీ తాజా పరిణామాలను సానుకూలంగా మార్చుకునే ప్రయత్నం చేస్తోంది. ఏపీకి న్యాయం జరిగేందుకు తాము మద్దతుగా అండగా ఉంటామని కాంగ్రెస్ అధి నేత రాహుల్‌గాంధీ స్పష్టం చేయడం గమనార్హం. ఒక్క బిజెపి తప్ప అన్నిపార్టీలు కేంద్రంపై దుమ్మెత్తి పోస్తున్నాయి. ప్రజాసంఘాలు, ఉద్యోగ సంఘాలు మరోసారి పోరాటానికి సిద్ధపడుతున్నాయి. తెలుగుదేశం–బిజెపి పొత్తు తెగదెంపుల దిశగా అడుగులు పడుతున్నాయి. ఇరు పార్టీల నాయకులు ఒకరిపై ఒకరువిమర్శలకు తెగబడుతున్నారు. ప్రతిపక్షపార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వాన్ని, బిజెపి నాయకత్వం తీరుకంటే, అసలు రాష్ట్రానికి కేంద్రం నుంచి సరైన న్యాయం జరగకపోవడానికి మూల కారణం చంద్రబాబునాయుడు వైఖరేనంటూ దుమ్మెత్తి పోస్తోంది. తెలుగుదేశం, బిజెపి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీల మధ్య జరుగుతున్న రాజకీయాలు మున్ముందు ఎటు దారితీస్తాయో చూడాలి. ●

విపక్ష కూటమి సారధి ఎవరో?

మిట్టపల్లి శ్రీనివాస్

ఢిల్లీ


లోక్‌సభకు సార్వత్రిక ఎన్నికలు మరో 15నెలల్లో జరగబోతున్న నేపథ్యంలో విపక్ష కూటమి ఐక్యత, సారధి గురించి జాతీయస్థాయిలో చర్చోపచర్చలు సాగుతున్నాయి. బిజెపియేతర విపక్షాలన్నీలౌకిక ప్రజాస్వామిక ప్రాతిపదికపై మరోసారి ఏకతాటిపైకి రావాలని యుపిఎ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ పిలుపునిచ్చిన నేపథ్యంలో ఈ దఫాకూటమిలో భాగస్వాములు ఎవరు? వీరికి నాయకత్వం వహించేఏకాభిప్రాయ అభ్యర్థి ఎవరనేది ఇపుడు హాట్‌టాపిక్‌గా మారింది. గతంలో యుపిఎ కూటమి అధికారంలోనికి వచ్చిన సమయంలో అవకాశం ఉన్నా సోనియా గాంధీ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించడానికి విముఖత వ్యక్తంచేయ డంతో మధ్యేమార్గంగా రాజీ అభ్యర్థిగా మన్మోహన్‌సింగ్ ప్రధాని పదవి పగ్గాలు స్వీకరించి ఐదేళ్లపాలన కొనసాగించారు. ఇప్పుడు బిజెపిపై ప్రజల్లోవ్యతిరేకత పెరుగుతున్నట్లుగా గుజరాత్,రాజస్థాన్ ఉప ఎన్నికల ఫలితాలు రుజువు చేయడంతో జాతీయ స్థాయిలో మరోసారి ఐక్యకూటమి అనివార్యమనే అభిప్రాయం ఏర్పడింది. ఐక్యకూటమిని ఏర్పాటుచేయడ మే కాకుండా దానికినాయకత్వం వహించడానికి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీ సుముఖంగా ఉన్నారు. ఆమె జాతీయస్థాయిలో క్రియాశీలక పాత్రవహించడానికి రంగాన్ని సిద్ధంచేసుకుంటున్నారు. మరోవైపు రిటైర్‌మెంట్‌కు దగ్గరగా ఉన్న మరాఠా యోధుడు ఎన్‌సిపి అధినేత శరద్‌పవార్ కూడా రాజీ అభ్యర్థిగా ఐక్యకూటమికి సారధిగా కొనసాగాలని ఉవ్విళ్లూరుతున్నారు. అయితే గతంలో మాదిరిగానే సోనియా గాంధీ రాజకీయాలనుంచి రిటైర్ అయినా మొత్తం విపక్షాలను ఐక్యంచేయడానికి తనవంతు కృషి చేస్తానని ప్రకటించారు. ప్రధానంగా బిజెపిని వ్యతిరేకి స్తున్న జాతీయ స్థాయిలోని 17 పార్టీలను ఒకేవేదికపైకి రావాలని ఆమె పిలుపునిచ్చారు. అయితే ఐక్యవేదిక సారధిగా తన తనయుడు రాహుల్‌గాంధీ ఉండాలనే ఆమె కోరుకుంటున్నారు. అందుకే రాజకీయాల్లో తనకు కూడా బాస్ రాహుల్‌గాంధీ అని ఆమె చెప్పకనే ఆయనే సారధి అన్నట్లుగా సంకేతాలు ఇచ్చారు. రాహుల్ గాంధీ ని అన్ని విపక్షాలు సారధిగా అంగీకరిస్తాయా? అన్నదే ఇపుడు జాతీయరాజకీయాల్లో సంచలన చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా రాహుల్ గాంధీ సారధ్యాన్ని మమతా బెనర్జీ అంగీకరించడంలేదు. విపక్షాలకు తొలుత నితీష్‌కుమార్ సారధ్యం వహిస్తారని అంతా అనుకున్నారు. కానీ హఠాత్తుగా నితీష్‌కుమార్ బిజెపివైపునకు మొగ్గుచూపడంతో ఆయన తర్వాత అంత ఇమేజ్ ఉన్న అభ్యర్థిని తానే అని మమతా బెనర్జీ భావిస్తున్నారు.



రాహుల్ గాంధీ



మమతా బెనర్జీ



శరద్‌పవార్

ఇప్పటికీ పశ్చిమబెంగాల్‌లో ఆమెప్రజాదరణ ఏ మాత్రం తగ్గడంలేదు. ఇటీవల జరిగిన ఉపఎన్నికలో కూడా మమతాబెనర్జీ తనకు తనరాష్ట్రంలో రాజకీయంగా సవాల్ విసిరేవారు లేరుఅన్నట్లుగా తనపార్టీ అభ్యర్థినిగెలిపించుకున్నారు. రాష్ట్రస్థాయి నుంచి జాతీయస్థాయి రాజకీయాలకు వెళితే తాను విపక్షాల కూటమికి నాయ కత్వం వహిస్తే ఏకంగా ప్రధాని కావచ్చు అని ఆమె ఉబలాటపడుతున్నారు. ఆమె ప్రయత్నాలను ఎన్‌సిపి అధినేత చాకచక్యంగా అడ్డుకుంటున్నారు. క్రియాశీల రాజకీయాల నుంచి రిటైర్ అయ్యేలోపు ప్రధానిపదవిని అధిష్టించాలని ఆయన కోరుకుంటూ విపక్షాల ఐక్యత పిలుపు సమావేశాలు ర్యాలీలు నిర్వహిస్తున్నారు. వామ పక్షాల మద్దతును కూడా కోరుతున్నారు. 2014 లోక్‌సభ ఎన్నికల సమయంలో నరేంద్ర మోడీకి ఉన్న ఆదరణ క్రమేపీ తగ్గిపోతుండటంతో ఇక విపక్ష కూటమిదే విజయమని శరద్‌పవార్ భావిస్తున్నారు. నోట్లరద్దు జిఎస్‌టి, చివరిబడ్జెట్‌లో ప్రజల వ్యతిరేక నిర్ణయాలే ఎక్కువగా ఉన్నాయి. ముఖ్యంగా జిఎస్‌టితో వ్యాపారులు నోట్లరద్దు, బడ్జెట్‌తో సామాన్యులు మధ్యతరగతిప్రజలు మోడీ అంటే ఆగ్రహం ప్రదర్శిస్తున్నారు. మరోవైపు కీలక ఓటర్లుగా ఉన్న యువత బిజెపి నిరుద్యోగులకు ఏమి చేయలేదనే నిరాశానిస్పృహలతో ఉన్నది. గుజరాత్ అభివృద్ధిని చూసి అదే తరహాలో దేశాన్ని అభి వృద్ధిచేస్తారన్న ఆ ఆశలన్నీ మోడీ పాలనలో చెల్లాచెదు రు కావడంతో అసంతృప్తిగా ఉన్నారు. దీనితో మోడీ ఐదేళ్లపాలన చివరిలో ఏమైనా జనాకర్షక పథకాలు ప్రకటిస్తే తప్ప ఎన్‌డిఎప్రభుత్వానికి మునుపటిలా ఆదరణ కనిపించడంలేదు. దీనికితోడు ఎన్‌డిఎ కూటమి నుంచి ప్రధాన పార్టీలైన తెలుగుదేశంలాంటి పార్టీ బిజె పికి దూరంగా ఉండే పరిస్థితులు కనిపిస్తున్నాయి. సోనియా గాంధీబడ్జెట్ సమావేశాల రోజున వివిధ పార్టీల సమావేశంనిర్వహిస్తే 17 పార్టీలకు చెందిన ఎంపిలు హాజరయ్యారు. దేశానికే ప్రమాదకరంగా తయారైన బిజెపిని ఓడించాలంటే అన్నిపార్టీలు ఐక్యంకావాలని అదేవిధంగా పార్లమెంటులో బిజెపిపై, మోడీపై ధ్వజమెత్తాలని ఆమె పిలుపునిచ్చారు. సిపిఎం కూడా కాంగ్రెస్‌తో పరోక్షంగా చేతులు కలిపే ఆలోచనలో ఉన్నట్లు ఇటీవల ఆ పార్టీ సెంట్రల్ కమిటీ సమావేశాల్లో బైటపడింది. అయితే ఆ కమిటీలో కాంగ్రెస్‌కు అనుకూలంగా ఏచూరి ఉండగా ప్రకాష్ కారత్ వ్యతిరేకంగా ఉన్నారు. ఈ కీలక అంశంపై చర్చించడానికి ఏప్రిల్‌లో హైదరాబాద్‌లోజరిగే సిపిఎం సమావేశం కాంగ్రెస్‌పై ఒక నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూక్ అబ్దుల్లా కాంగ్రెస్ సీనియర్‌నేతలంతా విపక్షాలకూటమిని ఏర్పా టు చేయాలనే మంతనాల్లో మునిగి ఉన్నారు. అయితే సారధ్యంవహించేది కాంగ్రెస్‌నుంచి రాహుల్ గాంధీనా? లేక మమతా బెనర్జీ ,శరద్‌పవార్‌లలో ఎవరనేది రానున్న రాజకీయ సమావేశాల్లో వెల్లడయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ●

సంక్షోభ దీవులు!


ఎ.వి.వి. ప్రసాద్

మాల్దీవులు

మాల్దీవులలో రాజకీయ సంక్షోభం చినికి చినికి గాలివానగా మారుతోంది. అది అక్కడితో ఆగకుండా ఇరుగు పొరుగు దేశాలలో కూడా కొత్త సమస్యలను సృష్టిస్తోంది. అధ్యక్షుడు అబ్దుల్లా యమీన్ దేశంలో అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ)ని ప్రకటించి తన వ్యతిరేకులందరిని అరెస్టు చేయిస్తుండడంతో అధికార, ప్రతిపక్ష పార్టీల కార్యకర్తల మధ్య వీధిపోరాటాలు కూడా మొదలై పౌరజీవనం పూర్తిగా స్తంభించిపోయే పరిస్థితి ఏర్పడుతోంది. వారం రోజులుగా దేశమంతా కల్లోలమే. ఐదేళ్లుగా అధికారంలో కొనసాగుతున్న యమీన్ నిరంకుశ పాలనలో తాము శలభాల్లా మాడిపోతున్నామనే ఆక్రందనలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇటీవల సుప్రీంకోర్టు దేశ అధ్యక్షుడి అభీష్టానికి వ్యతిరేకంగా తీర్పు ఇవ్వడంతో మొదలైన సంక్షోభం ఇప్పుడు ఇతర దేశాలు కల్పించుకొంటే గాని పరిష్కారం కాని పరిస్థితికి వచ్చింది. ఇదే అదనుగా చైనా చక్రం తిప్పాలనుకోవడంతో మాల్దీవుల సమస్య అనేక ఇతర దేశాలలో కూడా కొత్త సమస్యలకు కారణమవుతోంది.

జైళ్లలో ఉన్న ప్రతిపక్ష నేతల శిక్షల్ని రద్దు చేస్తూ గత వారం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో తొలుత రాజకీయ వాతావరణం వేడెక్కింది. జైలు శిక్ష ఎదుర్కొంటున్న మాజీ అధ్యక్షుడు నషీద్ ప్రవాసంలో ఉండగా, జైళ్లలో ఉన్న మిగిలిన రాజకీయ నేతలందరిని విడుదల చేయాలంటూ సుప్రీంకోర్టు ఆదేశించింది. 2013లో యమీన్ అధికారంలోకి వచ్చిన తర్వాత స్వపక్షంలోని అసంతృప్త నేతలను, ప్రతిపక్ష నేతలను పెద్ద సంఖ్యలోనే జైల్లో పెట్టించారు. యమీన్ పట్ల వ్యతిరేకతతో ఉన్న విపక్షనేతలు అతడిని అధ్యక్ష పదవి నుంచి తొలగించాలనీ, అతడి అవినీతిపై దర్యాప్తు జరిపించాలనీ కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో సుదీర్ఘ విచారణ అనంతరం నషీద్, మరో 8 మంది నేతలపై కేసులను కొట్టి వేస్తూ వారందరిని విడుదల చేయవలసిందిగా కోర్టు ఆదేశించింది. అధికార పార్టీని వీడిన 12మంది ప్రజాప్ర తినిధుల సభ్యత్వాలను పునరుద్ధరించాలని కూడా సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. ఈ 12 మంది మళ్లీ పార్ల మెంటులోకి ప్రవేశిస్తే అధికార పార్టీ మెజారిటీని కోల్పో తుంది. సుప్రీం తీర్పుపై ఆగ్రహించిన యమీన్ గత సోమవారం (5, ఫిబ్రవరి) ఎమర్జెన్సీ విధించడంతో సంక్షోభం తారాస్థాయికి చేరింది.

తీర్పును వెనక్కి తీసుకోవాలంటూ యమీన్ సుప్రీం కోర్టు న్యాయమూర్తులకు రాసిన లేఖ, దాని పరిణామాలు కూడా సంక్షోభాన్ని మరింతగా పెంచాయి. ప్రజాస్వామ్యాన్ని, న్యాయస్థానాలను ఎంత మాత్రం లెక్క చేయని యమీన్ ఏకంగా సుప్రీం చీఫ్ జస్టిస్, మరో జడ్జిని అరెస్టుకూడా చేయించారు. ప్రధాన న్యాయమూర్తి అబ్దుల్లా సయీద్, మరో జడ్జి అలీ హమీద్‌ల అరెస్టులతోరాజకీయ సంక్షోభం న్యాయ సంక్షోభంలా కూడా మారిపోయింది. తన ప్రభుత్వాన్ని కూలదోసేందుకే న్యాయమూర్తులు కుట్రపన్నారనీ, దానిపై దర్యాప్తు జరిపించడానికే ఎమర్జెన్సీ విధించాననీ జాతినుద్దేశించి చేసినప్రసంగంలో పేర్కొన్న యమీన్ మరోవంక మాజీ అధ్యక్షుడు అబ్దుల్ గయూమ్‌ను గృహనిర్బంధంలో ఉంచి తన నిరంకుశ విధానాలను మరింతగా ప్రదర్శించారు. గయూమ్ విపక్షంతో చేతులుకలిపారనే ఆరోపణతోఆయన్ని గృహనిర్బంధంలో ఉంచినట్లు తెలుస్తోంది.



అబ్దుల్లా యమీన్

అయితే యమీన్ దుశ్చర్యలకు లొంగిపోయిన కొందరు న్యాయమూర్తులు సిజె ఇచ్చిన తీర్పును రద్దు చేస్తున్నట్లు ప్రకటించడంతో మరింత అమోయమ పరిస్థితి ఏర్పడింది. యమీన్ ఏక్షణంలో ఎలాంటి నిర్ణయం తీసుకొంటాడో, ఎవరిని అరెస్టు చేయించి చిత్రహింసలకు గురి చేస్తాడో అనే భయం కూడా అధికార యంత్రాంగంలో పెరిగిపోయింది. అందరిలో ఏదో అసహనం ముదిరిపోయిఎవరిపై ఎవరు ఎలాంటి దాడులు జరుపుతారో కూడా తెలియని ప్రమాదకరమైన వాతావరణం మాల్దీవులలో తాండవిస్తోంది. పర్యాటకుల స్వర్గంలా, పగడాల దీవులుగా పేరున్న మాల్దీవులు ఇలా సంక్షోభ దీవులుగా మారడంతో దేశ ఆర్థిక వ్యవస్థ కూడా చిన్నాభిన్నమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.

విపక్ష మాల్దీవియన్ డెమొక్రటిక్‌పార్టీ (ఎండిపి)నేత ప్రస్తుతం శ్రీలంక నుంచి కార్యకలాపాలు కొనసాగిస్తున్న మాజీ అధ్యక్షుడు నషీద్ భారత్ సాయాన్ని కోరడం, యమీన్ చైనా సాయాన్ని కోరడంతో మాల్దీవుల సంక్షోభం ప్రాంతీయ సంక్షోభానికి దారితీసే సూచనలు కూడా కనిపిస్తున్నాయి. యమీన్ నిరంకుశత్వానికి వ్యతి రేకంగా ఐక్యరాజ్యసమితిలో మద్దతు కూడగట్టడానికి భారత్ యత్నించడం, దానిని అడ్డుకొనడానికి చైనా యత్నించడంతో అమెరికా కూడా ఈ సంక్షోభంలో తలదూర్చే సూచనలు కనిపిస్తున్నాయి.

దాదాపు 1200 దీవుల సముదాయమే అయినా కేవలం 26 దీవుల్లోనే జనావాసం ఉన్నట్లుసమాచారం. మొత్తం జనాభా దాదాపు ఐదు లక్షలు మాత్రమే. అయినా చాలా అందమైన, సంపన్నమైన దేశంగా మాల్దీవులకుపేరుంది. 2012లో తలెత్తిన రాజకీయ సంక్షోభం ఫలితంగా నషీద్ అధికారం నుండి వైదొలగి యమీన్ అధ్యక్షుడయ్యారు. అయితే రెండేళ్లలోనే యమీన్ పెడధోరణలు అందరికి అర్థమైపోయాయి. న్యాయ వ్యవస్థను, సైనికవ్యవస్థను తనగుప్పెట్లో, ఉంచుకొనడానికి యమీన్ చేస్తున్న యత్నాలను ఒకవర్గం గట్టిగా వ్యతి రేకిస్తుండడంతో గతమూడేళ్లుగా పరిస్థితి చేజారడం మొదలయింది. అది మొన్నటి ఎమర్జెన్సీతో పరాకాష్టకు చేరింది. యమీన్ న్యాయవ్యవస్థను తన చేతుల్లోకి తీసుకొనడంతో అక్కడ సుప్రీం కోర్టు ద్వారా ఇక న్యాయం జరిగే అవకాశం లేనందున ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకొని సంక్షోభం పరిష్కారానికి ప్రయత్నించడమే సరైన మార్గం. చైనా ఇదే అదనుగా పావులు కదుపుతోంది. డ్రాగన్ పాత్ర పెరగకుండా నిరోధించడానికైనా సమితి జోక్యం ఒక్కటే సరైన దారి అనిపిస్తుంది. మాల్దీవుల సంక్షోభం ప్రాంతీయ సంక్షోభంలా మారకుండా ఉండాలంటే తొలుత సమితి శాంతి పరిరక్షక దళాలను అక్కడికి పంపడం కూడా అవసరం. యమీన్ వైదొలగి స్వేచ్ఛాయుత వాతావరణంలో తిరిగి అధ్యక్ష ఎన్నిక జరిపించడమే సరైన పరిష్కారం. ●

ఘంటసాల స్వరం తెలుగువారికి వరం



డా.గోరంట్ల తిరుపాల్

ఆయన గొంతు మైక్‌కు పనికిరాదని తిరస్కరించారు. నిరుత్సాహంతో ఏమీచేయలేని అయోమయ పరిస్థితులనెదుర్కొంటున్న సమయంలో ఒక మిత్రుని సహకారంతో ఆకాశవాణిలో లలిత సంగీత నిర్వహణ అవకాశం లభించింది. కొంత కాలానికి మరొక మిత్రుని సహాయంతోహెచ్.యం.వి గ్రామఫోను కంపెనీలో పాటలు పాడే అవకాశం లభించింది. ఆ గళమే నాలుగున్నర దశాబ్దాలపాటు తెలుగు సినీసంగీత శ్రోతల హృదయాలను అనర్గళంగా రంజింపచేసింది. నేటికీ ఆగళం వింటుంటే మనస్సు అవధులు దాటి పయనిస్తుంది. ఆ గాత్ర సంపద ను వర ప్రసాదంగా పొందిన మహనీయుడే ఘంటసాల వెంకటేశ్వరరావు.

లలిత కళలలో అగ్రగణ్యమైనది సంగీతం. అందులోను సినీ సంగీతానికి ఉన్న ఆకర్షణ మిగిలిన వానికిలేదు. అట్టి సంగీతానికి నాలుగున్నర దశాబ్దాల కాలం సామ్రాట్టుగా వెలిగినాడు ఘంటసాల. సినీ సంగీతంలో తనకొక యుగాన్ని సృష్టించుకొనగలిగాడు. 1922 సంవత్సరం డిసెంబరు నెల 4వ తేదీ కృష్ణాజిల్లా గుడివాడ సమీపంలోని చౌటపల్లె అను గ్రామంలో సూరయ్య, రత్నమ్మ దంపతులకు జన్మించాడు ఘంటసాల. సంగీతంలో మంచి పట్టు కలిగిన సూరయ్యకు తన కుమారుని కూడా మంచి సంగీత విద్వాంసుని చేయాలనే కోరిక ఉండేది. కాని తన కోరిక సఫలీకృతం కాకుండానే తనువు చాలించాడు సూరయ్య. అప్పటికి ఘంటసాల వయసు 11 సంవత్సరాలు. తన మేనమామ ర్యాలి రామయ్య గారి పోషణలో పెరిగినాడు. సంగీతం నేర్చుకొని తన తండ్రి కోరిక నెరవేర్చాలనే పట్టుదలతో తన వ్రేలిఉంగరాన్ని అమ్ముకొని విజయనగర సంగీత కళాశాలకు వెళ్లి ద్వారం వెంకటస్వామి నాయుడు సహకారంతో కళాశాలలో ప్రవేశం పొంది వారాల భోజనం చేసి, అదే కళాశాలలోని సంగీత విద్వాంసులుగా ఉన్న పట్రాయని సీతారామశాస్త్రి ఆశ్రయం పొంది సంగీతంలో పట్టా పుచ్చుకొనగలిగాడు. తిరిగి తన స్వగ్రామం చేరుకొని సంగీత కచ్చేరీలు, హరికథలు, రంగస్థల నాటకాలలో పాల్గొంటూ తన సంగీత సామర్థ్యాన్ని ప్రదర్శించేవాడు. 1942వ సంవత్సరంలో ప్రారంభమైన 'క్విట్ ఇండియా' ఉద్యమంలో పాల్గొని 18 మాసాల పాటు బళ్లారి సమీపంలోని అలీపురా జైలులో కారాగార జీవితాన్ని గడిపాడు. 1944వ సంవత్సరం మార్చి నెల 13వ తేదీన తన మేనమామ కుమార్తె సావిత్రితో వివాహమై గుంటూరుజిల్లా భట్టిప్రోలు సమీపంలోని పెద్దపులివర్రు గ్రామానికి చేరుకున్నాడు. అది ప్రఖ్యాత సినీ రచయిత శ్రీ సము ద్రాల రాఘవాచార్యగారి స్వగ్రామం. ఆయన ఘంటసాల గానానికి ముగ్ధుడై ఘంటసాలను మద్రాసు రమ్మని సలహాయిచ్చాడు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ మొదట బాలాంత్రపు రజనీకాంతరావు సహాయంతో రేడియో లో పాటపాడనారంభించాడు. తరువాత పేకేటి శివరాం సహాయం తో హెచ్.ఎమ్.వి గ్రామఫోన్ కంపెనీలో పాటలు పాడే అవకాశం లభించింది. నాటి నుంచి1974సంవత్సరంలో తాను అస్తమిం చే వరకు తన గానామృతాన్ని యావత్ దక్షిణ భారతావనికి పంచిపెట్టి శ్రోతలను పునీతులను గావించాడు ఘంటసాల.

ఘంటసాల సినీరంగ ప్రస్థానం 1945వ సంవత్సరంలో నిర్మించబడిన 'స్వర్గసీమ' చిత్రంలో ప్రారంభమైనది. అప్ప టి నుంచి వెనుదిరిగి చూసుకోలేదు. ఎల్.వి. ప్రసాద్ దర్శకత్వం వహించిన 'మన దేశం' చిత్రానికి సంగీత దర్శకత్వం వహించే అవకాశం ఘంటసాలకు లభించింది. అప్పటి నుండి 100 చిత్రాల కు పైగా సంగీత దర్శకత్వం వహించాడు. ఆయన సంగీత దర్శ కత్వం వహించిన చిత్రాలు దేనికవియే సాటి. అయినప్పటికి జరి గిన కథ, గోవుల గోపన్న, పుణ్యవతి, స్త్రీజన్మ, పరమానందయ్య శిష్యుల కథ, పాతాళభైరవి, లవకుశ, గుడిగంటలు, పాండవని వాసం, మర్మయోగి, బందిపోటు, గుండమ్మకథ, శాంతినివాసం, పెళ్లిసం దడి, శభాష్ రాముడు, పెళ్లినాటి ప్రమాణాలు, మాయా బజార్, వినాయకచవితి, చిరంజీవులు, బ్రతుకుతెరువు, పెళ్లి చేసి చూడు, షావుకారు, కన్యాశుల్కం, దీపావళి మున్నగునవి తలమా నికాలు. ఘంటసాల స్వరంలోని మాధుర్యం శ్రోతలను ఆహ్లాదకర వాతావరణంలోకి తీసుకెళ్తుంది. అట్టి గాత్ర మాధుర్య సంపద కలిగిన వారు 'న భూతో న భవిష్యత్' అని చెప్పటంలో అతిశయో క్తి ఉండదు. ఆబాలగోపాలాన్ని ఆకర్షించే శక్తి ఆ గళానికి కలదు. ఆయన ఆలపించిన సినీ గీతాలను భక్తి, దేశభక్తి, శృంగార, కారుణ్య, విషాద, వైరాగ్య గీతాలుగా విభజించుకోవచ్చు.



నేడు ఘంటసాల వర్ధంతి

హే కృష్ణా! ముకుందా! మురారీ! (శ్రీపాండురంగ మహాత్మ్యం) శేష శైలవాసా! శ్రీవేంకటేశా! (శ్రీ వెంకటేశ్వర మహాత్మ్యం) దేవ దేవ ధవళాచల మందిర (భూకైలాస్) హే చంద్రచూడ మదనాంతకా శూల పాణే (సత్యహరిశ్చంద్ర) మున్నగు భక్తి గీతాలను ఏకాలం వారూ మరు వలేరు. పాడవోయి భారతీయుడా (వెలుగు నీడలు) భారత మాతకు జేజేలు (బడి పంతులు) తెలుగు వీర లేవరా! దీక్షబూని సాగరా! (అల్లూరి సీతారామరాజు) దేశభక్తి గీతాలుగా శ్రోతలనాకర్షించినవి. చీకటిలో కారు చీకటిలో (మనుషులు మారాలి) ఒంటరినైపోయాను ఇక ఇంటికి ఏమని పోనూ (గులే బకావళి కథ), విధి ఒక విషవలయం (మాతృ దేవత) మున్నగు విషాదగీతాలు మరువలేనివి. వైరాగ్యపు అంచుల వరకు తీసుకుపోగలిగిన గీతాలుగా ఈ జీవన తరంగాలలో (జీవన తరంగాలు), బొమ్మను చేసి ప్రాణము పోసి (దేవత) పయనించే ఓ చిలుకా(కులదైవం), జగమేమాయ (దేవదాసు) మొదలగు వానిని పేర్కొనవచ్చు. శృంగార గీతాలు వేలకువేలుగా గలవు. నా కంటి పాపలో నిలిచిపోరా(వాగ్దానం)ఈనాటి ఈ బంధమేనాటిదో (మూగ మనసులు), పచ్చబొట్టూ చెదిరి పోదులే (పవిత్ర బంధం) ప్రియురాల సిగ్గేలనే (శ్రీకృష్ణపాండవీయం)అయినదేమో అయినదీ ప్రియా గానమేలే ప్రేయసి (జగదేకవీరుని కథ) నిన్న కనిపించింది నన్ను మురిపించింది (రాణిరత్నప్రభ) మున్నగు ఎన్నో ఎన్నెన్నో శృంగార గీతాలు తెలుగు సినీసంగీత శ్రోతలకు హృదయ రంజికాలు. తెలుగు సినీ సంగీతంలో పద్యాలాపనకు ఒకకొత్త వరవడి సృష్టించాడు ఘంటసాల. పూర్తిరాగాన్ని పద్యపా దములలోనే మలిచి, పద్యమును అర్థవంతంగా విడగొట్టి, రమ్య ముగా పాడుటలో కీర్తికెక్కిన వారు ఘంటసాల మాత్రమేనని చెప్పవచ్చును. ఘంటసాల ఆలపించిన జానపద గేయాలు, లలిత సంగీత గీతాలు, జయదేవుని అష్టపదులు సంగీత హృదయాలనెంతగానో ఆకర్షించినవి. పుష్పవిలాపం, కుంతీకుమారి, సరోజినీ దేవి, పోలీ స్ వెంకటసామి, బహుదూరపు బాట సారి ఈ కోవకు చెందినవే. నటుల స్వరానికిఅనుగుణంగా తనస్వరాన్ని మార్చిపాటలు పాడుట ఘంటసాల ప్రత్యేకత. అక్కినేని నాగేశ్వరరావు, యన్.టి. రామారావులకు పాటలను ఆలపించునప్పుడు నిజంగా ఆయా నటులు పాడినట్లే శ్రోతలు భావిం చెదరు. ప్రఖ్యాత హిందీగాయకులు, మహమ్మద్ రఫీ, లతా మంగేష్కర్ గార్ల ప్రశంసలను అందుకున్న వాడు ఘంటసాల. సువర్ణసుందరి చిత్రాన్ని హిందీలో కూడా నిర్మించారు. తెలుగులో ఘంటసాల పాడిన 'హాయిహాయిగా ఆమని సాగే' అనే పాటను విని హిందీ గాయకుడు రఫీ కొనియాడారట. అదేవిధంగా కులదై వం సినిమాకు ఘంటసాల పాడిన 'పయనించే ఓ చిలుకా! ఎగిరిపో పాడైపోయేనుగూడు' అను పాటను రఫీకూడా ఆ స్థాయిలో పాడలేకపోయారట. తెలుగులోనేగాక తమిళ, కన్నడ, తుళు, హిందీ భాషలలో కూడా ఘంటసాల తన సంగీత మాధుర్యాన్ని పంచిపెట్టాడు. ఘంటసాల అనారోగ్యానికి గురై తన చివరి దశలో గానం చేసిన భగవద్గీత తెలుగు రాష్ట్రాలలో నిత్యం పారాయణ మగుతున్నది. వారుచేసిన శ్లోకాను వాదము, భావవ్య క్తీకరణ పామరులకు కూడా తేటతెల్లమగు శైలిలోనున్నది. అన్నమా చార్య తరు వాత శ్రీ వెంకటేశ్వర స్వామి పాదాల చెంత కూర్చొని గానాలాపన చేసే అదృష్టం ఘంటసాలకు దక్కినది. శ్రీ వెంకటేశ్వర మహాత్మ్యం సినిమాకు పాడిన ' శేషశైల వాసా! శ్రీ వేంకటేశా అను పాట స్వామి వారి ముందు కూర్చొని పాడినదే. గాన గంధర్వుడైన ఘంటసాలకు ఎన్నో పురస్కారాలు, సత్కారాలు లభించాయి.

భారత ప్రభుత్వం వారు 1970 సంవత్సరంలో 'పద్మశ్రీ' అవార్డుతో ఆయనను సత్కరించారు. తిరుమల తిరుపతి దేవస్థానం వారు ఆయనకు ఆస్థాన విద్వాంసునిగా నియమించుకొని ఆయనపై తమకు గలగౌరవాన్ని చాటుకొన్నారు. భారతప్రభుత్వం వారు ఆయన మరణానంతరం ఒక తపాళా బిళ్లను ఆయనకు స్మృతి చిహ్నంగా విడుదల చేశారు. సినీసంగీతంలో గంధర్వునిగా విలసిల్లిన ఘంటసాల 1994వ సంవత్సరం ఫిబ్రవరి 11న తేదీన అనారోగ్యకారణంగా తనువు చాలించారు. అప్పటికి ఆయన వయస్సు 51 సంవత్సరాలు. ఆయనను మనలను వదిలి 44 సంవత్సరాలైనప్పటికి ఆయన గానామృతం దక్షిణ భారత సినీ సంగీత ప్రియుల హృదయాలను రంజింప చేస్తూనేఉన్నాయి. ఆయన స్మారక చిహ్నం హైదరాబాద్ రవీంద్రభారతిలో ఘంటసాల నిలు వెత్తు విగ్రహాన్ని ప్రతిష్టింపచేసి ఎస్.పి బాలసుబ్రహ్మణ్యం ఆయనపై తనకు గల గౌరవాభిమానాలను చాటుకొన్నాడు. విజయవాడలో ఘంటసాల పేరుతో ఒక సంగీత కళాశాలను ప్రభుత్వం వారు నిర్వహించు తున్నారు. సంగీత ప్రపంచంలో ఇంతఖ్యాతి గడించిన ఘంటసాల తెలుగు సినీ సంగీత ప్రియుల హృదయాలలో నిరంతరం జీవించే ఉంటాడు. ఈ రోజు ఆయన వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళి అర్పించుకొనుట ప్రతి తెలుగు వారి బాధ్యత.

(రచయిత: సహకార సంఘాల అదనపు రిజిస్ట్రార్(రిటైర్డ్)) ●

మహాశివరాత్రి రోజున విశాఖలో కోటి శివలింగాల ప్రతిష్ట

హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: భారత దేశంలో ఎక్కడా జరగనివిధంగా మహాశివరాత్రి రోజు విశాఖలో కోటి లింగాలను ప్రతిష్టించి గత 25ఏళ్లగా మహాకుంభాభిషేకం నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది సిల్వర్ జూబ్లీ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక ఉత్స వాలు నిర్వహిస్తున్నట్లు రాజ్యసభ సభ్యులు సుబ్బ రామిరెడ్డి వెల్లడించారు. శనివారం హైదరాబాద్‌లో ఎంపి మురళీమోహన్, కైకాల సత్యనారాయణ, పరుచూరి వెంకటేశ్వరరావు, విజయ్‌కుమార్‌లతో కలి సి ఆయన మాట్లాడుదారు. 13న ఉదయం 8 గం టల నుంచి మరుసటి రోజు ఉదయం 5గంటల వర కు అభిషేకంతోపాటు మహాశివునికి అత్యంత ప్రీతి పాత్రమైన కళలతోపాటు విశాలమైన రంగస్థలంపై సంగీత, సాహిత్య, నాట, కళారూపాల ప్రదర్శనలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సంరద్భంగా వెయ్యి చిత్రాల్లో నటించిన కైకాల సత్యనారాయణకు స్వర్ణ కంకణంతో ఘనంగా సన్మానించడంతోపాటు విశ్వ నట సమ్రాట్ బిరుదు ప్రధానం జరుగుతుందని వెల్ల డించారు. ఈ సందర్భంగా డాక్టర్ శోభానాయుడు శిష్య బృంధంతో శివతాండవం నృత్యాలు, గుమ్మడి గోపాల కృష్ణ, నాటకరంగ ప్రముఖులతో శ్రీకృష్ణ రాయభారం, పౌరాణిక నాటకం నిర్వహిస్తున్నామని, సాలూరు వాసురావు బృందంతో భక్తిగీతాల కార్య క్రమం, వంకాయల మారుతి ప్రసాద్ బృందంచే శ్రీ రామాంజనేయ యుద్ధం, సత్యహరిశ్చంద్ర వారణాసి ఘట్టం నాటకంవంటి కార్యక్రమాలు చేపడుతున్నా మని తెలిపారు. శ్రీకృష్ణదేవరాయలు కళలను పోషిం చారని, రాయలకు ప్రేరణను నిచ్చిన కాక తీయ కళలకు అన్ని ప్రాంతాల్లో విస్తరించేందుకు కాక తీయ కళావైభవోత్స వాన్ని మొదట మహబూబ్‌నగర్ లో నిర్వహించేందుకు ఏర్పాటుచేస్తున్నట్లు చెప్పారు. యాష్‌చోప్రా స్మారక జాతీయ అవార్డు-2016ను ప్రముఖ గాయని ఆశాభోంస్లేను ఎంపిక చేసినట్లు తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ (భూసేకరణ) శాఖ సూర్యాపేట జిల్లా
ఫారం-సి
నోటిఫికేషన్

భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు తెలంగాణ సవరణ చట్టం 2016(చట్టం నెం 21/2017) ద్వారా సవరించబడిన భూ సేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం, 2013 సెక్షన్ 11(1) ప్రకారం మరియు 10 A మినహాయింపు అనుసరించి (రూల్6/12మాడుము) అట్టి ప్రకటన జారీ చేయడమైనది.

జిల్లా కలెక్టర్ ఫైల్ నెంబర్ G/160/2018 — **తేది: 23.01.2018**
ఆర్‌డిఓ, కోదాడ ఫైల్ నెంబర్ B/112/2018 — **తేది: 23.01.2018**
గెజిట్ నెంబర్ 44 — **తేది:23.01.2018**

తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, సూర్యాపేట గారు ఈదిగువ నిర్దిష్ట పరిచిన సూర్యాపేట జిల్లాలోని కోదాడ మండలంలోని తమ్మరబండ పాలెం గ్రామంలో ఉన్న భూమి సుమారు విస్తీర్ణం ఎ.52.16గుం.లు భూమిని 365ఎ కోదాడ నుండి ఖమ్మం వరకు జాతీయ రహదారుల విస్తరణ కొరకు ఈదిగువ చూపిన భూములు / నిర్మాణముల యుక్తముగా అవసరము అయి ఉన్నందున భూ సేకరణకు భావించడమైనది.

కావున సూర్యాపేట జిల్లాలోని, కోదాడ మండలంలోని తమ్మరబండపాలెం గ్రామంలో ఉన్న భూమి సుమారు విస్తీర్ణం ఎ.52.16గుం.లు గల భూమి యొక్క వివరములు ఈక్రింద చూపిన వారి నుండి భూ సేకరణ నిమిత్తం ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేయడమైనది

షెడ్యూల్

గ్రామం: తమ్మర బండపాలెం — మండలం: కోదాడ — జిల్లా : సూర్యాపేట

క్ర. సం.	సర్వే నెం	యాజమాన్య విధం (పట్టా/ ప్రభుత్వ/ ఇనాం)	భూమి రకము ఖుష్కీ/ తరి	భూసేకరణ చేయు విస్తీర్ణం	పట్టాదారులు/ అనుభవదారులు/తండ్రి /భర్త పేరు	హద్దులు	ప్రదేశముపై ఉన్న చెట్లు, కట్టడములు/ ఇతరములు
1	2	3	4	5	6	7	8
1	334/ ఈ2	పట్టా	మెట్ట	0.06	దండ రామసీతమ్మ భర్త: నర్సింహారావు (ప& అ)	ఉ -315 ద -334 తూ -334 ప- 334	లేదు
2	315/ అ1	పట్టా	మెట్ట	1.37	నిమ్మగడ్డ శ్రీలత భర్త: సురేష్ (ప& అ)	ఉ -316 ద -334 తూ -315 ప- 315	ఒక బోరు (30) పైపులు
3	315/ అ2/1	పట్టా	మెట్ట	0.18	ఇరిగల సుభద్రా దేవి భర్త: జనార్ధన్ రెడ్డి (ప& అ)	ఉ -316 ద -334 తూ -315 ప- 315	లేదు
4	315/ అ2	పట్టా	మెట్ట	0.15 1/4	కోదాటి నర్సింహారావు తండ్రి: కోటయ్య (ప& అ)	ఉ -316 ద -334 తూ -315 ప- 315	
5	315/ అ1	పట్టా	మెట్ట	0.15 1/4	కోదాటి వనజ భర్త: వెంకటేశ్వర్లు (ప& అ)	ఉ -316 ద -334 తూ -315 ప- 315	50 పైపులు మరియు (1) బోరు
6	315/ అ3	పట్టా	మెట్ట	0.15 1/4	కోదాటి మాధవరావు తండ్రి: కోటయ్య (ప& అ)	ఉ -316 ద -334 తూ -315 ప- 315	
7	315/ అ4	పట్టా	మెట్ట	0.15 1/4	కోదాటి లక్ష్మీనారాయణ భర్త: కోటయ్య (ప& అ)	ఉ -316 ద -334 తూ -315 ప- 315	
8	316/ అ4/2	పట్టా	మెట్ట	0.04 0.04 0.17	కొండా హైమావతి భర్త: రామకోటి రెడ్డి (ప), తూము దుర్గాప్రసాద్, తండ్రి: కృష్ణయ్య (అ) తాళ్ళూరి శ్రీలత భర్త వెంకటేశ్వర్లు (అ) ఎ హనుమంతరావు తండ్రి అప్పారావు (అ)	ఉ - డొంక ద -315 తూ -316 ప -316	(1) తుమ్మచెట్టు
9	316/ అ3/1	పట్టా	మెట్ట	0.30	తమ్మినేని జనార్ధన్ రావు తండ్రి: జానకీ రామయ్య (ప& అ)	ఉ -డొంక ద -315 తూ -316 ప- 316	(3) తాటి చెట్లు+(1) తుమ్మచెట్టు
10	316/ అ1	పట్టా	మెట్ట	1.20	కేతిరెడ్డి అమృతారెడ్డి తండ్రి: వెంకటనర్సింహారెడ్డి (ప& అ)	ఉ -డొంక ద -315 తూ -316 ప- 316	
11	316/ అ2	పట్టా	మెట్ట	0.03	తమ్మినేని మల్లమ్మ భర్త: వెంకటయ్య (ప) పాండ్యం శివరామిరెడ్డి తండ్రి వెంకటరెడ్డి (అ)	ఉ -డొంక ద -315 తూ -316 ప- 316	బావి మరియు (30) పైపులు
12	330/ అ2 & అ3	పట్టా	మెట్ట	1.20	కేతిరెడ్డి జ్యోతి భర్త: అమృతా రెడ్డి (ప& అ)	ఉ -329 ద - డొంక తూ -318 ప- 330	
13	330/ అ1	పట్టా	మెట్ట	0.29	కేతిరెడ్డి రవీందర్ రెడ్డి తండ్రి: అమృతారెడ్డి (ప& అ)	ఉ -329 ద - డొంక తూ -318 ప- 330	
14	330/ అ4	పట్టా	మెట్ట	0.36	కోదాటి లక్ష్మీనారాయణ తండ్రి: కోటయ్య (ప& అ)	ఉ -329 ద - డొంక తూ -318 ప- 330	లేదు
15	329/ ఈ1	పట్టా	మెట్ట	1.15	కొర్ర పిడతల పాపులు తండ్రి: రోశయ్య (ప& అ)	ఉ -328 ద - 330 తూ -329 ప- 329	లేదు
16	329/ ఉ2	పట్టా	మెట్ట	0.13 1/2	యలమంచి రామ్మోహన్‌రావు తండ్రి: వెంకటాచలమయ్య (ప& అ)	ఉ -328 ద - 330 తూ -329 ప- 329	లేదు
17	329/ ఉ3	పట్టా	మెట్ట	0.13 3/4	యలమంచిలి కృష్ణమోహన్‌రావు తండ్రి: వెంకటాచలమయ్య (ప& అ)	ఉ -328 ద - 330 తూ -329 ప- 329	లేదు
18	329/ అ8	పట్టా	మెట్ట	0.06 1/2 0.06 1/2	బండారు సత్యన్నారాయణ తండ్రి: చిన్న భద్రయ్య (ప), బండారు శ్రీను, తండ్రి సత్యన్నారాయణ (అ) బోయ మాధవి, తండ్రి సత్యన్నారాయణ (అ)	ఉ -328 ద - 330 తూ -329 ప- 329	లేదు
19	329/ అ7	పట్టా	మెట్ట	0.10	షేక్ ఖాసిమ్ సాబ్ తండ్రి: మౌలా సాబ్ (ప& అ)	ఉ -328 ద - 330 తూ -329 ప- 329	లేదు
20	329/ ఉ	పట్టా	మెట్ట	0.14 1/4	చిన్న రామనర్సమ్మ భర్త: కొండయ్య (ప& అ)	ఉ -328 ద - 330 తూ -329 ప- 329	లేదు
21	329/ అ9	పట్టా	మెట్ట	0.19 1/2 0.19 1/2	గద్దం ఏడు కొండలు తండ్రి: జానయ్య (ప& అ) గద్దం లక్ష్మం తండ్రి: జానయ్య (ప& అ)	ఉ -328 ద - 330 తూ -329 ప - 329	బావి (1) బోరు (1) కరెంట్ స్తంభాలు (1) మరియు (15) పైపులు
22	329/ అ1	పట్టా	మెట్ట	0.39 1/4	ఈదర సీతమ్మ భర్త: వెంకటేశ్వర్‌రావు (ప& అ)	ఉ -328 ద - 330 తూ -329 ప- 329	లేదు
23	329/ అ5	పట్టా	మెట్ట	0.16	మీసాల అర్చిత భర్త: సంతోష్ (ప& అ)	ఉ -328 ద - 330 తూ -329 ప- 329	లేదు
24	328/ అ	పట్టా	మెట్ట	0.14 0.14	గద్దం ఏడుకొండలు తండ్రి: జానయ్య (ప& అ) గద్దం లక్ష్మం తండ్రి: జానయ్య (ప& అ)	ఉ - డొంక ద - 329 తూ -328 ప- 328	బావిలో బోరు మరియు (30) పైపులు + (1) తాటి చెట్టు+ (1) వేపచెట్టు
25	328/ అ	పట్టా	మెట్ట	0.36 1/2	గద్దం వెంకట రమణ భర్త: ఏడుకొండలు (ప& అ)	ఉ - డొంక ద - 329 తూ - 328 ప - 328	
26	324/ అ2	పట్టా	మెట్ట	0.24	శీనగల నాగరత్నమ్మ భర్త: అప్పారావు (ప& అ)	ఉ - 324 ద - డొంక తూ - 324 ప - 325	
27	325/ అ5	పట్టా	మెట్ట	2.28 1/2	కోమటి రంగయ్య తండ్రి: జగన్నాధం (ప& అ)	ఉ - 240 ద - డొంక తూ - 324 ప - 325	3 మామిడి చెట్లు
28	325/ అ3 & అ/4/1	పట్టా	మెట్ట	1.16	కోమటి జగన్నాధం తండ్రి: వెంకట నారాయణ (ప& అ)	ఉ - 240 ద - డొంక తూ - 324 ప - 325	బావిలో బోరు1 (2) కరెంటు స్తంభాలు మరియు 28 పైపులు
29	325/ అ2	పట్టా	మెట్ట	0.00 1/2	కోమటి వెంకటేశ్వర్లు తండ్రి: జగన్నాధం (ప& అ)	ఉ - 240 ద - డొంక తూ - 324 ప - 325	లేదు
30	240/ అ/1	పట్టా	తరి	0.06	పాలపాటి పోతురాజు తండ్రి: వెంకయ్య (ప& అ)	ఉ - 241 ద - 325 తూ - 240 ప - 240	లేదు
31	240/ అ1	పట్టా	తరి	1.02 1/2	బొమ్మకంటి సావిత్రి భర్త: గోపయ్య (ప& అ)	ఉ - 241 ద - 325 తూ - 240 ప - 240	లేదు
32	247/ అ2	పట్టా	తరి	0.06	సూర్నాని నాగేశ్వరరావు తండ్రి: రాములు (ప& అ)	ఉ - 246 ద - 324 తూ - 247 ప - 240	(15) పైపులు
33	246	పట్టా	తరి	0.07	పిల్లుట్ల సరోజిని భర్త: రాఘవులు (ప& అ)	ఉ - 245 ద - 247 తూ - 246 ప - 241	లేదు
34	241/ అ	పట్టా	తరి	1.00	అల్వాల కోటయ్య తండ్రి: సైదులు (ప& అ)	ఉ - 242 ద - 240 తూ - 246 ప - 241	(15) పైపులు
35	241/ అ	పట్టా	తరి	0.07	నరెడ్ల రామారావు తండ్రి: యలమంద (ప& అ)	ఉ - 242 ద - 240 తూ - 246 ప - 241	లేదు
36	242	లావుణి పట్టా	తరి	0.05	ముసిని వీరయ్య తండ్రి: వెంకటనర్సు (ప& అ)	ఉ -243, 244 ద - 241 తూ - 245 ప - 242	లేదు
37	245/ 1	పట్టా	తరి	0.03	నంద్యు ప్రేమజ్యోతి భర్త: రవి (ప& అ)	ఉ - 244 ద - 246 తూ - 245 ప - 242	లేదు
38	141	పట్టా	తరి	0.06	దంతాల కోటయ్య తండ్రి: లక్ష్మం (ప) కొల్లి నమ్మబాయి భర్త: సత్యన్నారాయణ (అ)	ఉ - 246 ద - 244, 243 తూ - 141 ప - 141	లేదు
39	146/ అ	పట్టా	మెట్ట	1.04	తూమాటి రామారావు తండ్రి: సూరయ్య (ప& అ)	ఉ - 152 ద - 141 తూ - 146 ప - 146	(25) పైపులు + (1) చింత చెట్టు
40	146/ అ2/2	పట్టా	మెట్ట	1.00	తూమాటి పున్నయ్య తండ్రి: సూరయ్య (ప& అ)	ఉ - 152 ద - 141 తూ - 146 ప - 146	(25) పైపులు
41	146/ అ1	పట్టా	మెట్ట	0.31	కనగాల కృష్ణయ్య తండ్రి: వెంకటయ్య (ప) కనగాల రవి తండ్రి: కృష్ణయ్య (అ)	ఉ - 152 ద - 141 తూ - 146 ప - 146	(100) పైపులు
42	146/ ఇ	పట్టా	మెట్ట	0.23	కోదాటి అరుణ భర్త: మాధవరావు (ప& అ)	ఉ - 152 ద - 141 తూ -146 ప - 146	(25) పైపులు+1 వేపచెట్టు + 1 అరెచెట్టు
43	146/ అ1	పట్టా	మెట్ట	1.07	కనగాల కృష్ణయ్య తండ్రి: వెంకటయ్య (ప) కనగాల రవి తండ్రి: కృష్ణయ్య (అ)	ఉ - 152 ద - 141 తూ -146 ప - 146	(100) పైపులు
44	146/ అ	పట్టా	మెట్ట	1.17	కోదాటి అయోధ్యమ్మ భర్త: కోటయ్య (ప& అ)	ఉ - 152 ద - 141 తూ -146 ప - 146	(40) పైపులు+1 వేపచెట్టు
45	152/ అ	పట్టా	మెట్ట	1.32	కనగాల మంజుల భర్త: కె.వి.ఎల్.ఎస్.ప్రసాద్ (ప& అ)	ఉ - 153 ద - 146 తూ -152 ప - 152	(20) పైపులు+1 బావి
46	153/ అ1	పట్టా	మెట్ట	0.08	గట్టుమనేని వరలక్ష్మి భర్త: శివాజీ నాయుడు (ప& అ)	ఉ - 154 ద - 152 తూ -153 ప - 153	బోరు+ (20) పైపులు
47	153/ అ/2	పట్టా	మెట్ట	2.02 1/4	కనగాల పుల్లయ్య తండ్రి: సూరయ్య (ప& అ)	ఉ - 154 ద - 152 తూ -153 ప - 153	బోరు (20) పైపులు+ (3) తాటిచెట్లు+ (1) బావి
48	154/ అ	పట్టా	మెట్ట	0.01	నెల్లూరి శ్రీగీత భర్త: తిరుపతిరావు (ప& అ)	ఉ - 39 ద - 153 తూ -154 ప - 154	(20) పైపులు
49	154/ ఈ	పట్టా	మెట్ట	1.02 1/2	కోదాటి మాధవరావు తండ్రి: కోటయ్య (ప& అ)	ఉ - 39 ద - 153 తూ -154 ప - 154	(100) పైపులు+ 1 బోరు అన్నదమ్ములు (4) గురు
50	154/ ఉ	పట్టా	మెట్ట	1.03	కోదాటి లక్ష్మీనారాయణరావు తండ్రి: కోటయ్య (ప& అ)	ఉ - 39 ద - 153 తూ -154 ప - 154	లేదు
51	154/ ఊ	పట్టా	మెట్ట	0.01	ఏలూరి పార్ధసారథి తండ్రి: చంద్రమౌళేశ్వరరావు (ప& అ)	ఉ - 39 ద - 153 తూ -154 ప - 154	లేదు
52	39/ 3	ప్రభుత్వ భూమి	మెట్ట	0.23	కొంగల సీతారాములు తండ్రి: నర్సయ్య (అ)	ఉ - 43 ద - 154 తూ -39 ప -39	లేదు
53	39/ 3	ప్రభుత్వ భూమి	మెట్ట	0.10	వేల్పుల నీలమ్మ భర్త: రాములు (అ)	ఉ - 43 ద - 154 తూ -39 ప - 39	లేదు
54	39/ 4	ప్రభుత్వ భూమి	మెట్ట	0.21	వంగూరి వెంకటరత్నం తండ్రి: లచ్చయ్య (అ)	ఉ - 43 ద - 154 తూ -39 ప - 39	3 తాటి చెట్లు + 20 పైపులు
55	39/ 5	ప్రభుత్వ భూమి	మెట్ట	0.11	పెద్దపంగు పాపారావు తండ్రి: ఏసు (అ)	ఉ - 43 ద - 154 తూ -39 ప - 39	(2) తాటి చెట్లు
56	39/ 6	ప్రభుత్వ భూమి	మెట్ట	0.11	పెద్దపంగు వెంకటరత్నం తండ్రి: లచ్చయ్య (అ)	ఉ - 43 ద - 154 తూ -39 ప - 39	(2) తాటి చెట్లు
57	39/ 7	లావుని పట్టా	మెట్ట	0.07	కొండ నరేందర్ తండ్రి: సత్యన్నారాయణ (ప& అ)	ఉ - 43 ద - 154 తూ -39 ప - 39	మామిడిచెట్లు+ 2 తాటి చెట్లు
58	39/ 8	లావుని పట్టా	మెట్ట	0.01	ఆలూరి రాములు తండ్రి: లక్ష్మయ్య (ప& అ)	ఉ - 43 ద - 154 తూ -39 ప - 39	లేదు
59	42/ అ1	పట్టా	మెట్ట	0.04	సామినేని వెంకటేశ్వర్లు తండ్రి: పానకాలు (ప& అ)	ఉ - 43 ద - 39 తూ -42 ప - 43	(36) రాతి స్తంభాలు+ తీగ +(30) పైపులు + తాటి చెట్లు (6)
60	43/ అ	పట్టా	మెట్ట	4.10	సామినేని వెంకటేశ్వర్లు తండ్రి: పానకాలు (ప& అ)	ఉ - 44, 45 ద - 39 తూ -43 ప - 43	(50) పైపులు+ (6) తాటి చెట్లు+ (70) రాతి మొగరాలు+ తీగ
61	43/ అ1	పట్టా	మెట్ట	1.36 1/2	అలసాని రమాదేవి భర్త: నర్సింహారావు (ప& అ)	ఉ - 44, 45 ద - 39 తూ -43 ప - 43	(36) రాతి స్తంభాలు+తీగ+ (50) పైపులు
62	43/ అ2	పట్టా	మెట్ట	0.02	మందలపు శేషమ్మ భర్త: అనంతరాములు (ప& అ)	ఉ - 44, 45 ద - 39 తూ -43 ప - 43	(60) పైపులు
63	43/ అ1	పట్టా	మెట్ట	0.13	మందలపు రంగారావు తండ్రి: నర్సింహారావు (ప& అ)	ఉ - 44, 45 ద - 39 తూ -43 ప - 43	(60) పైపులు
64	43/ అ3	పట్టా	మెట్ట	0.23 1/4	మందలపు నాగేశ్వరరావు తండ్రి: రాములు (ప& అ)	ఉ - 44,45 ద - 39 తూ -43 ప - 43	(60) పైపులు+ రిలయన్స్ గ్యాస్ పైప్‌లైన్
65	43/ రూ1	పట్టా	మెట్ట	0.06	మందలపు నాగేశ్వరరావు తండ్రి: రాములు (ప) అల్వాల గురవయ్య తండ్రి: సైదులు (అ)	ఉ - 45 ద - 43 తూ -44 ప - 45	బావిలో బోరు +(100) పైపులు + (1) తాటి చెట్టు+ (1) సీమచింత చెట్టు
66	43	పట్టా	మెట్ట	0.01	మందలపు నాగేశ్వరరావు తండ్రి: రాములు (ప) వినుకొండ శారద భర్త: విశ్వేశ్వర్లు (అ)	ఉ - 45 ద - 45, 43 తూ -45 ప - 45	(100) పైపులు
67	44/ రూ1	పట్టా	మెట్ట	0.02	అల్వాల గురవయ్య తండ్రి: సైదులు (ప& అ)	ఉ - 45 ద - 43 తూ -44 ప - 45	(1) తాటి చెట్టు +రిలయన్స్ గ్యాస్ పైప్‌లైన్
68	44/ రూ1	పట్టా	మెట్ట	0.08	అల్వాల గురవయ్య తండ్రి: సైదులు (ప) వినుకొండ శారద భర్త: విశ్వేశ్వర్లు (అ)	ఉ - 45 ద - 45, 43 తూ -45 ప - 45	ఒక బావిలో 2 బోర్లు మరియు 50 పైపులు + (1) తాటిచెట్టు
69	45/ రు	పట్టా	మెట్ట	1.34	ఉల్లెంపల సరోజిని భర్త: మల్లయ్య (ప& అ)	ఉ - 45 ద - 45, 43 తూ -45 ప - 45	(1) బావి+ (1) తాటిచెట్టు + 50 పైపులు+ రాతి స్తంభాలు (50) +తీగ (ఫెన్సింగ్)
70	45/ అ	పట్టా	మెట్ట	0.25	కమతం పుల్లయ్య తండ్రి: నారాయణ (ప& అ)	ఉ - 45 ద - 45,43 తూ -45 ప - 45	30 పైపులు
71	45/ ఉ	పట్టా	మెట్ట	0.18 1/2	కమతం రంగయ్య తండ్రి: నారాయణ (ప& అ)	ఉ - 45 ద - 45, 43 తూ -45 ప - 45	10 పైపులు
72	45/ ఉ	పట్టా	మెట్ట	0.00 1/4	కమతం రాధమ్మ భర్త: మోహన్‌రావు (ప& అ)	ఉ - 45 ద - 45, 43 తూ -45 ప - 45	లేదు
73	45/ ఇ1	పట్టా	మెట్ట	0.04	వీరవల్లి నరేష్ కుమార్ తండ్రి: భూషయ్య (ప& అ)	ఉ - 45 ద - 45, 43 తూ -45 ప - 45	లేదు
74	45/ ఈ	పట్టా	మెట్ట	0.23	వినుకొండ శారద భర్త: విశ్వేశ్వర్లు (ప& అ)	ఉ - 45 ద - 45,43 తూ -45 ప - 45	రిలయన్స్ గ్యాస్ పైప్‌లైన్
75	46/ ఇ	పట్టా	మెట్ట	0.14	కనగాల వెంకటేశ్వర్లు తండ్రి: రాములు (ప& అ)	ఉ - 46 ద - 46 తూ -45 ప - అనంతగిరి గ్రామ సరిహద్దు	లేదు
76	46/అ1 &ఆ	పట్టా	మెట్ట	1.05	కనగాల శ్రీనివాసరావు తండ్రి: రాములు (ప& అ)	ఉ - 46 ద - 46 తూ -45 ప - అనంతగిరి గ్రామ సరిహద్దు	100 పైపులు
77	46/ ఈ	పట్టా	మెట్ట	0.16	కనగాల వెంకటేశ్వర్లు తండ్రి: కొండయ్య (ప) కనగాల కొండయ్య తండ్రి: వెంకటేశ్వర్లు (అ) కనగాల పూర్ణచందర్ రావు తండ్రి: వెంకటేశ్వర్లు (అ)	ఉ - 46 ద - 46 తూ -45 ప - అనంతగిరి గ్రామ సరిహద్దు	45 పైపులు + రాతి స్తంభాలు+ తీగ
మొత్తం విస్తీర్ణం				52.16			

అట్టి ప్రకటన భూసేకరణ, పునరుపాధి పునరావాస కల్పనకు, పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం, 2016 (చట్టం 21/2017) ద్వారా సవరించబడిన భూసేకరణ, పునరుపాధి పునరావాస కల్పనకు, పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు 2013 (కేంద్ర చట్టం 30/2013 సెక్షన్ 11 (1) ప్రకారము, సంబంధిత భూ యజమానులకు నోటిఫికేషన్ జారీ చేయడమైనది.

భూమి యొక్క ప్లాన్ మరియు వివరములు జిల్లా కలెక్టర్, సూర్యాపేట భూసేకరణ అధికారి మరియు సంయుక్త కలెక్టర్, సూర్యాపేట మరియు రెవిన్యూ మండలాధికారి కోదాడ వారి కార్యాలయములో ఉంచడమైనది. సంబంధిత వ్యక్తులు ఏదైనా పనిదినములలో కార్యాలయ పనివేళలో తనిఖీ చేసుకొనవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము/జిల్లా కలెక్టర్ సూర్యాపేట వారు భూసేకరణ అధికారి మరియు సంయుక్త కలెక్టర్ సూర్యాపేట మరియు రెవిన్యూ మండలాధికారి కోదాడ వారిని మరియు వారి సిబ్బందిని అట్టి భూసేకరణకు సంబంధించిన సెక్షన్ 12 ప్రకారము పైన తెలిపిన భూములలో ఏదైన ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమతించడమైనది.

సెక్షన్ 11 (4) ప్రకారము భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయములో జిల్లా కలెక్టర్ సూర్యాపేట గారి అనుమతి లేకుండా ప్రాథమిక ప్రకటన జారీ చేసిన తేదీ నుండి ఆ ప్రకటనలో ఉదహరించబడిన భూములకు సంబంధించి ఎవరు ఎటువంటి కొనుగోలు/అమ్మకాలు/తాకట్లు మొదలగు లావాదేవీలు లాంటి చర్యలు చేపట్టరాదు.

భూసేకరణ విషయములో సంబంధించిన భూ యజమానులు ఏదైనా అభ్యంతరములు ఉన్న యెడల చట్టంలోని సెక్షన్ (15) ప్రకారము జిల్లా కలెక్టర్ సూర్యాపేట/భూసేకరణ అధికారి మరియు సంయుక్త కలెక్టర్ సూర్యాపేట మరియు రెవిన్యూ మండలాధికారి కోదాడ గార్లకు అట్టి ప్రకటన జారీ చేసిన (60) దినముల లోపల వారి అభ్యంతరములు లిఖిత పూర్వకంగా ఆధారముల యుక్తంగా తెలియజేయవలసి ఉన్నది.

సం/-	సం/-	సం/-
రెవిన్యూ మండల అధికారి కోదాడ	భూసేకరణ అధికారి & జిల్లా సంయుక్త కలెక్టర్ సూర్యాపేట జిల్లా	జిల్లా కలెక్టర్ సూర్యాపేట జిల్లా

తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ (భూసేకరణ) శాఖ సూర్యాపేట జిల్లా
ఫారం-సి
నోటిఫికేషన్

భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం 2016 (చట్టం నెం.21/2017) ద్వారా సవరించబడిన భూసేకరణ పునరుపాధి పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు 2013(కేంద్ర చట్టం 30/2013), సెక్షన్ 11(1) మరియు 10 A మినహాయింపు అనుసరించి రూల్ 6/12 చూడుము)

కలెక్టర్ ఫైల్ నెం: G/202/18 — తేదీ: 29-01-2018
సి.ఎ.యల్.ఎ/ఆర్.డి.ఒనెం.సి/2174/2017 — తేదీ: 24-01-2018

తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్ సూర్యాపేట గారు దిగువ నిర్దిష్ట పరిచిన, సూర్యాపేట జిల్లాలోని సూర్యాపేట మండలంలోని బాలెంల గ్రామములో ఉన్న భూమి సుమారు విస్తీర్ణం యి.20.29 గుంటలు భూమిని 365 బిబి సూర్యాపేట నుండి ఖమ్మం వరకు జాతీయ రహదారి విస్తరణ కొరకు ఈ దిగువ చూపిన భూమి అవసరము ఉన్నదని భావించనైనది.

కావున సూర్యాపేట జిల్లాలోని సూర్యాపేట మండలంలోని బాలెంల గ్రామములో ఉన్న భూమిని సుమారు విస్తీర్ణం యి.20.29గుంటలు భూమి యొక్క వివరములు ఈ క్రింద చూపిన వారి నుండి భూసేకరణ నిమిత్తం, ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేయనైనది.

షెడ్యూలు

గ్రామము: బాలెంల — మండలం:సూర్యాపేట — జిల్లా:సూర్యాపేట

క్ర. సం.	సర్వేనెం ఎస్.డి రికార్డు ప్రకారము	టైటిల్ రకము	భూమి రకము	భూసేకరణ చేయు విస్తీర్ణం ఎ.గుం॥ మరియు చ॥గ॥	భూమి పట్టాదారు అనుభవదారు, ఆసక్తిదారు /తండ్రిపేరు లేదా భర్త పేరు	హద్దులు	ప్రదేశముపై ఉన్న చెట్లు, కట్టడములు, మరియు ఇతరములు
1	2	3	4	5	6	7	8
1	248	పట్టా	మెట్ట	0.01	పోశం రామ్ రెడ్డి తండ్రి అప్పారెడ్డి (ప) బూర బాల సైదులు తండ్రి: పెద్దులు (అ)	ఉ -250 ద -పిల్లలమర్రి గ్రామ శివారు తూ -249 ప- 247	లేవు
2	248	పట్టా	మెట్ట	0.02	బ్రహ్మాండ్లపల్లి నారాయణ తండ్రి సాంబయ్య (ప& అ)	ఉ- 250 ద -పిల్లలమర్రి గ్రామ శివారు తూ-249 ప- 247	లేవు
3	249	పట్టా	మెట్ట	0.07 1/2	బ్రహ్మాండ్ల పల్లి నారాయణ తండ్రి సాంబయ్య (ప) బూర బాల సైదులు తండ్రి: పెద్దులు (అ)	ఉ- 250 ద-పిల్లలమర్రి గ్రామ శివారు తూ-254 ప- 249	లేవు
4	254	పట్టా	మెట్ట	0.25 1/2	బూర సుష్మ రాణి భర్త: సైదుల (ప& అ)	ఉ- 254 ద-పిల్లలమర్రి గ్రామ శివారు తూ-254 ప-253	లేవు
5	255	పట్టా	మెట్ట	0.15	కొలిశెట్టి అర్జున్ తండ్రి: రవీందర్ (ప& అ)	ఉ- 255 ద - పిల్లలమర్రి గ్రామ శివారు తూ-255 ప-254	సపోటా తోట
6	255	పట్టా	మెట్ట	1.32	బూర బాలసైదులు తండ్రి: పెద్దులు (ప& అ)	ఉ- 255 ద - పిల్లలమర్రి గ్రామ శివారు తూ -256 ప -255	బల్లు బావి బోర్ గుడి పైప్‌లైన్
7	256	పట్టా	మెట్ట	3.16 1/2	కన్నెకోటి వీరయ్య తండ్రి: గొరయ్య (ప& అ)	ఉ- 256 ద - 256 తూ -256 ప- 255	లేవు
8	256	పట్టా	మెట్ట	0.17	కొలిశెట్టి అర్జున్, తండ్రి: రవీందర్ (ప& అ)	ఉ- 256 ద - 256 తూ -274 ప- 256	సపోట తోట కొబ్బరిచెట్లు-5 ఎర్రచందనం-4
9	274	పట్టా	మెట్ట	3.17	కన్నెకోటి వీరయ్య తండ్రి: గొరయ్య (ప& అ)	ఉ- 274 ద - 274 తూ -275 ప- 256	మామిడి తోట టేకు చెట్లు
10	275	పట్టా	మెట్ట	3.13	గువ్వా మహేందర్ రెడ్డి తండ్రి: అమృతా రెడ్డి (ప& అ)	ఉ- 274 ద - 274 తూ -275 ప- 256	నిమ్మ తోట
11	275	పట్టా	మెట్ట	0.09	రత్నం గోదావేవి భర్త: కాటోజి (ప& అ)	ఉ- 276 ద - 275 తూ -277 ప- 275	లేవు
12	276	పట్టా	మెట్ట	0.02 3/4	గువ్వా మహేందర్ రెడ్డి తండ్రి: అమృతా రెడ్డి (ప) అంగోతు హాము తండ్రి: సామ్య (అ)	ఉ- 276 ద - 275 తూ -276 ప- 275	లేవు
13	276	పట్టా	మెట్ట	0.04 1/2	అంగోతు అక్కురాం తండ్రి: రాములు (ప& అ)	ఉ- 276 ద - 275 తూ -276 ప- 275	లేవు
14	276	పట్టా	మెట్ట	0.05 1/2	అంగోతు దేవా తండ్రి: రాములు (ప& అ)	ఉ- 276 ద - 275 తూ -276 ప- 276	లేవు
15	276	పట్టా	మెట్ట	0.06 1/2	అంగోతు బాలాజీ తండ్రి: రాములు (ప& అ)	ఉ- 276 ద - 275 తూ -276 ప- 276	లేవు
16	276	పట్టా	మెట్ట	0.01 3/4	అంగోతు లక్ష్మి తండ్రి: రాములు (ప& అ)	ఉ- 276 ద - 275 తూ -276 ప- 276	లేవు
17	276	పట్టా	మెట్ట	0.04 1/2	అంగోతు అక్కురాం తండ్రి: రాములు (ప& అ)	ఉ- 276 ద - 275 తూ -276 ప- 276	లేవు
18	276	పట్టా	మెట్ట	0.03 1/2	అంగోతు సీతారాం తండ్రి: రాములు (ప& అ)	ఉ- 276 ద - 275 తూ -276 ప- 276	లేవు
19	276	పట్టా	మెట్ట	0.03	గువ్వా మహేందర్ రెడ్డి తండ్రి: అమృతా రెడ్డి (ప& అ)	ఉ- 276 ద - 275 తూ -277 ప- 276	లేవు
20	277	పట్టా	మెట్ట	0.00 1/4	అంగోతు రవి తండ్రి: సీతారాం (అ) అంగోతు సీతారాం తండ్రి: రాములు (ప)	ఉ- 277 ద - 277 తూ -277 ప- 276	లేవు
21	277	పట్టా	మెట్ట	0.01 1/4	అంగోతు మాత్య తండ్రి: కాపుర్య (ప) అంగోతు రాములు తండ్రి: మాత్య (అ)	ఉ -277 ద -277 తూ -277 ప - 276	లేవు
22	277	పట్టా	మెట్ట	0.00 1/2	అంగోతు చక్రు తండ్రి: చంద్రు (ప) అంగోతు బాలు తండ్రి: చక్రు (అ)	ఉ -277 ద -277 తూ -277 ప - 277	లేవు
23	277	పట్టా	మెట్ట	0.00 3/4	అంగోతు చక్రు తండ్రి: చంద్రు (ప) అంగోతు సైదా తండ్రి: చక్రు (అ)	ఉ -277 ద -277 తూ -277 ప - 277	లేవు
24	277	పట్టా	మెట్ట	0.00 1/4	అంగోతు చక్రు తండ్రి: చంద్రు (ప) అంగోతు రవి తండ్రి: చక్రు (అ)	ఉ -277 ద -277 తూ -277 ప - 277	లేవు
25	277	పట్టా	మెట్ట	0.00 1/4	అంగోతు చక్రు తండ్రి: చంద్రు (ప) అంగోతు రెడ్యా తండ్రి: చక్రు (అ)	ఉ -277 ద -277 తూ -277 ప -277	లేవు
26	277	పట్టా	మెట్ట	0.05	అంగోతు లక్ష్మి తండ్రి: రాములు (ప& అ)	ఉ -277 ద -277 తూ -277 ప - 277	వేపచెట్లు-7
27	277	పట్టా	మెట్ట	0.10	అంగోతు గంగ్యా తండ్రి: రాములు (ప& అ)	ఉ -277 ద -277 తూ -277 ప - 277	లేవు
28	277	పట్టా	మెట్ట	0.16	అంగోతు అక్కురాం తండ్రి: రాములు (ప& అ)	ఉ -277 ద -277 తూ -277 ప - 277	లేవు
29	277	పట్టా	మెట్ట	0.21	అంగోతు బాలాజీ తండ్రి: రాములు (ప& అ)	ఉ -277 ద -277 తూ -277 ప - 277	లేవు
30	277	పట్టా	మెట్ట	0.14	అంగోతు దేవా తండ్రి: రాములు (ప& అ)	ఉ -277 ద -277 తూ -277 ప - 277	లేవు
31	277	పట్టా	మెట్ట	0.10 1/4	అంగోతు సీతారాం తండ్రి: రాములు (ప& అ)	ఉ -277 ద -277 తూ -277 ప - 277	లేవు
32	277	పట్టా	మెట్ట	0.07	అంగోతు అక్కురాం తండ్రి: చక్రు (ప& అ)	ఉ -277 ద -277 తూ -277 ప - 277	లేవు
33	277	పట్టా	మెట్ట	0.00 1/2	అంగోతు హాము తండ్రి: సామ్య (ప& అ)	ఉ -277 ద -277 తూ -277 ప - 277	లేవు
34	277	పట్టా	మెట్ట	0.04	అంగోతు అక్కురాం తండ్రి: రాములు (ప& అ)	ఉ -277 ద -277 తూ -278 ప - 277	బావి వేపచెట్లు -04
35	278	పట్టా	మెట్ట	0.01 1/2	బానోతు రజాజీ తండ్రి: సీర్యా (ప) బానోతు వెంకన్న తండ్రి: సీవ్యా (అ)	ఉ -280 ద -278 తూ -279 ప - 277	లేవు
36	278	పట్టా	మెట్ట	0.08 1/2	బానోతు సీవ్యా తండ్రి: దేవుజా (ప) బానోతు మీరమ్మ భర్త: మీర్యా (అ)	ఉ -280 ద -278 తూ -279 ప - 277	లేవు
37	278	పట్టా	మెట్ట	0.13 1/2	అంగోతు రవి తండ్రి: చక్రు (ప& అ)	ఉ -280 ద -278 తూ -279 ప - 277	లేవు
38	278	పట్టా	మెట్ట	0.14 1/2	అంగోతు బాలు తండ్రి: చక్రు (ప& అ)	ఉ -280 ద -278 తూ -279 ప - 277	లేవు
39	278	పట్టా	మెట్ట	0.13	అంగోతు అక్కురాం తండ్రి: చక్రు (ప& అ)	ఉ -280 ద -278 తూ -279 ప - 277	పి.వి.సి పైపులైన్ వేపచెట్టు-1
40	278	పట్టా	మెట్ట	0.14 1/2	అంగోతు రెడ్యా తండ్రి: చక్రు (ప& అ)	ఉ -280 ద -278 తూ -279 ప - 277	లేవు
41	278	పట్టా	మెట్ట	0.08 1/2	అంగోతు సైదా తండ్రి: చక్రు (ప& అ)	ఉ -280 ద -278 తూ -279 ప - 277	పి.వి.సి పైపు లైన్
42	280	పట్టా	మెట్ట	0.05	అంగోతు సైదా తండ్రి: చక్రు (ప& అ)	ఉ -280 ద -278 తూ -279 ప - 277	లేవు
43	280	పట్టా	మెట్ట	0.02	అంగోతు బాలు తండ్రి: చక్రు (ప& అ)	ఉ -280 ద -278 తూ -279 ప - 277	లేవు
44	280	పట్టా	మెట్ట	0.00 1/2	అంగోతు అక్కురాం తండ్రి: చక్రు (ప& అ)	ఉ -280 ద -278 తూ -279 ప - 278	లేవు
45	279	పట్టా	మెట్ట	0.04 1/4	బానోతు దేవుజా తండ్రి: పెద లచ్యా (ప) అంగోతు బుజ్జి భర్త: వెంకన్న (అ)	ఉ -279 ద -278 తూ -279 ప - 280	లేవు
46	279	పట్టా	మెట్ట	0.02 3/4	బానోతు దేవుజా తండ్రి: పెద లచ్యా (ప) బానోతు సైదా తండ్రి: పంతుల్యా (అ)	ఉ -279 ద -278 తూ -279 ప - 279	లేవు
47	279	పట్టా	మెట్ట	0.04	బానోతు దేవుజా తండ్రి: పెద లచ్యా (ప) బానోతు సరవణ తండ్రి: దురియా (అ)	ఉ -279 ద -278 తూ -279 ప - 279	లేవు
48	279	పట్టా	మెట్ట	0.04	బానోతు దేవుజా తండ్రి: పెద లచ్యా (ప) బానోతు వాల్య తండ్రి: జారియ (అ)	ఉ -279 ద -278 తూ -279 ప - 279	లేవు
49	279	పట్టా	మెట్ట	0.12	బానోతు దేవుజా తండ్రి: పెద లచ్యా (ప) బానోతు తుల్సియ తండ్రి: దేవుజి (అ)	ఉ -279 ద -278 తూ -279 ప - 279	లేవు
50	279	పట్టా	మెట్ట	0.18 1/2	బానోతు దేవుజా తండ్రి: పెద లచ్యా (ప) బానోతు మీరమ్మ భర్త: శీర్యా (అ)	ఉ -279 ద -278 తూ -279 ప - 279	లేవు
51	279	పట్టా	మెట్ట	0.15 1/4	బానోతు దేవుజా తండ్రి: పెద లచ్యా (ప) ధరావత్ బిచ్యా తండ్రి: లచ్చిరాం (అ)	ఉ -279 ద -278 తూ -279 ప - 279	లేవు
52	279	పట్టా	మెట్ట	0.00 1/2	బానోతు దేవుజా తండ్రి: పెద లచ్యా (ప) బానోతు వాల్య తండ్రి: జారియ (అ)	ఉ -279 ద -278 తూ -279 ప - 279	లేవు
53	279	పట్టా	మెట్ట	0.03	బానోతు దేవుజా తండ్రి: పెద లచ్యా (ప) బానోతు వెంకన్న తండ్రి: సీన్యా (అ) బానోతు రణీజా తండ్రి: సేవ్యా (అ)	ఉ -279 ద -278 తూ -279 ప - 279	లేవు
54	279	పట్టా	మెట్ట	0.00 3/4	బానోతు దేవుజా తండ్రి: పెద లచ్యా (ప) బానోతు సైదులు తండ్రి: వస్రాం (అ)	ఉ -279 ద -278 తూ -279 ప - 279	లేవు
55	279	పట్టా	మెట్ట	0.04	బానోతు దేవుజా తండ్రి: పెద లచ్యా (ప) అంగోతు రవి తండ్రి: చక్రు (అ)	ఉ -279 ద -278 తూ -ఐలాపురం గ్రామ శివారు ప - 279	లేవు
మొత్తం విస్తీర్ణం	యి.20.29 గుం.						

ఇట్టి ప్రకటన భూసేకరణ, పునరుపాధి పునరావాస కల్పనకు, పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం, 2016 (చట్టం 21/2017) ద్వారా సవరించబడిన భూసేకరణ, పునరుపాధి పునరావాస కల్పనకు, పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం, 2013 (కేంద్ర చట్టం 30/2013 సెక్షన్ 11 (1) ప్రకారము, సంబంధిత భూ యజమానులకు నోటిఫికేషన్ జారీ చేయనైనది.

భూమి యొక్క ప్లాన్ మరియు వివరములు జిల్లా కలెక్టర్, సూర్యాపేట భూసేకరణ అధికారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి సూర్యాపేట వారి కార్యాలయములో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైనా పనిదినములలో కార్యాలయ పనివేళలో తనిఖీ చేసుకొనవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము/జిల్లా కలెక్టర్ సూర్యాపేట వారు భూసేకరణ అధికారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి సూర్యాపేట వారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించిన సెక్షన్ 12 ప్రకారము పైన తెలిపిన భూములలో ఏదైన ప్రదేశములలో ప్రవేశించి సర్వే భూమి కొలతలు చేసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11 (4) ప్రకారము భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయములో జిల్లా కలెక్టర్ సూర్యాపేట గారి అనుమతి లేకుండా ప్రాథమిక ప్రకటన జారీ చేసిన తేదీ నుండి ఈ ప్రకటనలో ఉదహరించబడిన భూములకు సంబంధించి ఎటువంటి కొనుగోలు/ అమ్మకాలు/తనఖా మొదలగు చర్యలు చేపట్టరాదు.

భూసేకరణ విషయములో సంబంధించిన భూ యజమానులు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల చట్టంలోని సెక్షన్ (15) ప్రకారము జిల్లా కలెక్టర్ సూర్యాపేట/భూసేకరణ అధికారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి సూర్యాపేట గార్లకు ఇట్టి ప్రకటన జారీ చేసిన (60) దినముల లోపల ఏమైనా అభ్యంతరములున్న యెడల తమ అభ్యంతరములు లిఖిత పూర్వకముగా తెలియచేయవలసి ఉన్నది.

సం/-	సం/-	సం/-
సమర్థ అధికారి (భూ.సే) మరియు రాజస్వ మండల అధికారి సూర్యాపేట	జాయింట్ కలెక్టర్ సూర్యాపేట	జిల్లా కలెక్టర్ సూర్యాపేట

ఆంధ్రప్రదేశ్ ఎన్‌టిఎస్ఇ ఫలితాలను క్లీన్ స్వీప్ చేసిన శ్రీచైతన్య స్కూల్స్

- ఈస్టేజ్-1 ఫలితాల్లో ఏపి నుండి ఎంపికైన 142 మంది విద్యార్థుల్లో 111 మంది 78% ఒక్క శ్రీచైతన్య నుండే

- స్టేజ్ 1, 2, 3 ర్యాంకులతో పాటు టాప్ 10 ర్యాంకుల్లో అన్నిస్థానాలూ శ్రీచైతన్య కైవసం

- గత ఏడేళ్లుగా ఎన్‌టిఎస్ఇ ఫలితాల్లో శ్రీచైతన్య స్కూల్స్‌దే తిరుగులేని ఆధిపత్యం

హైదరాబాద్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: 2017 సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రా ష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఎన్‌టిఎస్ఇ స్టేజ్-1 పరీక్షా ఫలితాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి 142 మంది విద్యార్థులు ఎంపికవ్వగా వారిలో 111 మంది (78%) విద్యార్థులు శ్రీచైతన్య నుండే ఎంపికై విజయపతాకం ఎగురవేశారని శ్రీచైతన్య స్కూల్స్ అకడమిక్ డైరెక్టర్ సీమ తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో స్టేట్-1, 2, 3 ర్యాంకులతోపాటు శ్రీచైతన్య విద్యార్థులు టాప్ 10 ర్యాంకులతో అన్ని స్థానాలను కైవసం చేసుకున్నారు. ఈసంవత్సరం వెలువడిన ఆంధ్రప్రదేశ్ ఎన్‌టిఎస్ఇ ఫలితాలో మొత్తం సెలక్షన్లలో గానా, టాప్ రా ్యంకుల్లో గానీ ఏవిధంగా చూసినా శ్రీచైతన్యకు దరిదాపుల్లో మరే ఇతర విద్యా సంస్థాలేదని అకడమిక్ డైరెక్టర్ తెలిపారు. గత ఏడు సంవత్సరాలుగా శ్రీచైతన్య స్కూల్-టెక్నో కరిక్యులమ్ ఎన్‌టిఎస్ఇలో తమ ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ ఎన్‌టిఎస్ఇలో నెం.1గా కొనసాగుతున్నదని సీమ కొనియాడారు. ఇంతటి అనితర సాధ్యమైన విజయానికి కారణమైన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి శ్రీ చైతన్య విద్యాసంస్థల ఛైర్మన్ డా.బిఎస్. రావు అభినందనలు తెలియజేశారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ, రీసెర్చ్ ఓరియంటెడ్ టీచింగ్ మెథడాలజీ, బి-బ్యాచ్, సి-ఐపిఎల్, మెడికాన్, ఎంపిఎల్ వంటి పటిష్టమైన అకడమిక్ ప్రోగ్రామ్స్ వల్ల మాత్రమే ఇలాంటి అద్భుత ఫలితాలు సాధ్యమవుతున్నాయని ఆయన తెలిపారు.

రూ.250కోట్ల అంచనా వ్యయంగా ప్రతిపాదనలు

అర్చకుల వేతనాలు, దూప దీప నైవేద్యం, నూతన ఆలయాల నిర్మాణాలకు బడ్జెట్‌లో పెద్ద పీట

ప్రసాదాల మీద జిఎస్‌టి విధింపుపై చర్చ

దేవాదాయ బడ్జెట్‌పై మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సమీక్ష



శనివారం హైదరాబాద్‌లో అధికారులతో సమీక్షా సమావేశంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: ఆలయాల ఉద్యోగులు, అర్చకుల, వేతనాలు, దూపదీప నైవేద్యాలు, నూతన ఆలయాల నిర్మాణాలను దృష్టిలో ఉంచుకుని ప్రతిపాదనలు సిద్ధం చేయాలని గృహనిర్మాణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అధికారులకు సూచించారు. శనివారం దేవాదాయ శాఖ బడ్జెట్ అంచనాల మీద సమీక్షా సమావేశం నిర్వహించారు. 2018-19 బడ్జెట్ అంచనాల సమీక్షలో భాగంగా పలు అంశాలను చర్చించారు. ఎంచుకున్న ప్రాధాన్యతల మేరకు ఈ సంవత ్సరం కావాల్సిన బడ్జెట్ ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ఆర్థిక సంవత్సరం రూ.250కోట్ల అంచనా వ్యయంగా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు. కాగా కొత్తగా మూడు వేల ఆలయాలకు దూపం దీప నైవేద్య పథకం వర్తింపు ప్రక్రియపై జిల్లా స్థాయిలో త్వరితగతిన నివేదికలను సిద్ధం చేయాలన్నారు. మరోవైపు ఆలయాల్లో ప్రసాదాల మీద జిఎస్‌టి విధించడంపై సంబంధిత అధికారులతో అవగాహన సదస్సు ఏర్పాటు చేసి, చర్చించి పరిష్కారం చూడాలన్నారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ కమిషనర్ శివశంకర్, అదనపు కమిషనర్ శ్రీనివాస్‌రావు, జాయింట్ కమిషనర్ కృష్ణవేణి, ఇంచార్జ్ ఈఎన్‌సి సత్యనారాయణరెడ్డిలు పాల్గొన్నారు.

సహకారంలో కొత్తగా డిప్యూటీ రిజిస్ట్రార్ పోస్టులు

హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: సహకార శాఖలో కొత్తగా రెండు డిప్యూటీ రిజిస్ట్రార్ పోస్టులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ పోస్టులకు ఆర్థిక శాఖ కూడా అనుమతి ఇచ్చింది. ఈనేపథ్యంలో గెజిటెడ్ అధికారి కేడరులోని ఈ పోస్టులను సూపర్ న్యూమరీ పోస్టులుగా పేర్కొంటూ శనివారం వీటికి సంబంధించిన ఉత్తర్వులను జారీ చేసింది. ఈ పోస్టులను గ్రూప్ వన్ సరీ ్వసెస్ కింద నేరుగా భర్తీ చేయనుంది. ఈ పోస్టుల నియామకం తర్వాత ఎంపికైన వారికి 15 నెలల పాటు ప్రభుత్వం శిక్షణ ఇవ్వనుంది. ధీరితోపాటు, క్షేత్రస్థాయిలో ప్రాక్టికల్ శిక్షణ ఇస్తుంది. అనంతరం సహకార సంఘాలకు డిప్యూటీ రిజిస్ట్రార్‌గా బాధ్యతలను అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ (భూసేకరణ) శాఖ సూర్యాపేట జిల్లా
ఫారం-సి
నోటిఫికేషన్

భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం 2016 (చట్టం నెం.21/2017) ద్వారా సవరించబడిన భూసేకరణ పునరుపాధి పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు 2013(కేంద్ర చట్టం 30/2013), సెక్షన్ 11(1) మరియు 10 A మినహాయింపు అనుసరించి రూల్ 6/12 చూడుము)

కలెక్టర్ ఫైల్ నెం: G/329/2018 తేది: 08-02-2018
సి.ఎ.యల్.ఎ/ఆర్.డి.ఓ ఫైల్ నెం.సి/1610/2017 తేది: 31-01-2018

తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్ సూర్యాపేట గారు దిగువ నిర్దిష్ట పరచిన, సూర్యాపేట జిల్లాలోని మోతె మండలంలోని సింగరేణిపల్లి గ్రామములో ఉన్న భూమి సుమారు విస్తీర్ణం య.11.36 గుంటలు భూమిని 365 బిబి సూర్యాపేట నుండి ఖమ్మం వరకు జాతీయ రహదారి విస్తర్ణ కొరకు ఈ దిగువ చూపిన భూమి అవసరము ఉన్నదని భావించనైనది.

కావున సూర్యాపేట జిల్లాలోని మోతె మండలంలోని సింగరేణిపల్లి గ్రామములో ఉన్న భూమిని సుమారు విస్తీర్ణం య.11.36 గుంటలు భూమి యొక్క వివరములు ఈ క్రింద చూపిన వారి నుండి భూసేకరణ నిమిత్తం ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేయనైనది.

షెడ్యూలు

గ్రామము: సింగరేణిపల్లి మండలం: మోతె జిల్లా: సూర్యాపేట

క్ర. సం.	సర్వేనెం ఎస్.డి రికార్డు	టైటిల్ రకము	భూమి రకము	భూసేకరణ చేయు విస్తీర్ణం ఎ.గుం॥ మరియు చ॥గ॥	భూమి పట్టాదారు అనుభవదారు, ఆసక్తిదారుడు /తండ్రిపేరు లేదా భర్త పేరు	హద్దులు	ప్రదేశముపై ఉన్న చెట్లు, కట్టడములు మరియు ఇతరములు
1	2	3	4	5	6	7	8
1	6	పట్టా	ఖుష్కి	0.06 1/2	ఉల్లోజు మంగయ్య, తండ్రి వెంకయ్య (ప) ఎర్రం ఈశ్వర్‌రావు (అ) పుల్లంగొండ సురేష్ (అ) తూములు రామారావు (అ)	ఉ -4 ద -6 తూ-గ్రామహద్దు నాయకన్ గూడెం ప -2	ఇంటి ప్లాటు
2	7	పట్టా	ఖుష్కి	0.35	ఉల్లోజు శ్రీరాములు తండ్రి చిన్న ముత్తయ్య (ప) గన్నవరపు శ్రీనివాస్ (అ) శేషగిరిరావు (అ)	ఉ -4 ద -6 తూ-గ్రామహద్దు నాయకన్ గూడెం ప -2	ఇంటి ప్లాటు
4				0.25	అబ్దుల్ కరీమ్, తండ్రి బడేసాబ్ (ప) బద్దు జగ్గయ్య, తండ్రి: నారాయణ (అ)	ఉ -1 ద -9 తూ -7 ప -15	
5	9	పట్టా	ఖుష్కి	0.13	వాకాని శ్రీహరి, తండ్రి: చిన్నప్పస్వామి (ప/అ)	ఉ -1 ద -9 తూ -7 ప -15	
6				0.36	అర్వపల్లి నర్సింహారావు, తండ్రి వెంకయ్య (ప/అ)	ఉ -1 ద -9 తూ -7 ప -15	వేప చెట్టు
					రావుల హనుమంతరావు తండ్రి: బకారయ్య (ప) గుత్త వెంకటేశ్వరరావు తండ్రి: క్రిష్ణమూర్తి (ప) కంచరకుంట్ల వెంకటరెడ్డి తండ్రి: నర్సిరెడ్డి (ప)		
7	15	పట్టా	ఖుష్కి	0.35	పల్లికొండ కళ్యాణచక్రవర్తి తండ్రి : మల్లికార్జున చౌదరి (ప) కంచరకుంట్ల రాములమ్మ భర్త: వీరయ్య (ప), అర్వపల్లి నర్సింహారావు తండ్రి: వెంకటయ్య (0.24-అ), కుర్ర రవి, తండ్రి: వీరభద్రయ్య (0.11-అ)	ఉ -రోడ్డు ద -15 తూ -9 ప -14	
8				0.18	రావుల హనుమంతరావు తండ్రి: బకారయ్య (ప/అ) బయ్యా భీక్షం, తండ్రి: సోమయ్య (ప), పత్రి భారతలీలా, భర్త	ఉ -రోడ్డు ద -15 తూ -15 ప -14	
10	14	పట్టా	ఖుష్కి	1.28	సాంబశివరావు (ప), వేట్కూరి హరినాథ్‌బాబు, తండ్రి: శేషగిరిరావు (ప), కుర్ర రవి, తండ్రి: వీరభద్రయ్య (0.07-అ), నాగేశ్వరరావు (1.21-అ)	ఉ -రోడ్డు ద -15 తూ -15 ప - డొంక	వేప చెట్టు
12	51	పట్టా	ఖుష్కి	1.14	కొంగర శ్రీనివాస్, తండ్రి: మోహన్‌రావు, (ప/అ)	ఉ -రోడ్డు ద -51 తూ -డొంక ప - 53	ఇంటి ప్లాటు/ ఫెన్సింగ్
13				1.05	కంచరకుంట్ల వెంకటరెడ్డి తండ్రి: వెంకట నర్సయ్య(ప) కొంగర శ్రీనివాస్, తండ్రి: మోహన్‌రావు, (ప/అ)	ఉ -రోడ్డు ద -53 తూ -51 ప - 53	ఇంటి ప్లాటు/ ఫెన్సింగ్
14	53	పట్టా	ఖుష్కి	0.06	కుంచరకుంట్ల వీరభద్రారెడ్డి తండ్రి: నర్సిరెడ్డి (ప/అ)	ఉ -రోడ్డు ద -53 తూ -53 ప - 53	
15				0.03	కుంచరకుంట్ల వెంకటరెడ్డి తండ్రి: నర్సిరెడ్డి (ప/అ)	ఉ -రోడ్డు ద -53 తూ -53 ప - 53	తాటిచెట్లు-3
17				0.08	గట్లెపల్లి సుశీలమ్మ, భర్త: నర్సిరెడ్డి (ప), కుంచరకుంట్ల వెంకటరెడ్డి తండ్రి: నర్సిరెడ్డి(అ)	ఉ -రోడ్డు ద -49 తూ -53 ప -గ్రామహద్దు -మామిళ్లగూడెం	2.5"పివిసి పైపులు, బోరు
18				0.11	గట్లెపల్లి సుశీలమ్మ, భర్త: నర్సిరెడ్డి (ప), కుంచరకుంట్ల వీరభద్రారెడ్డి తండ్రి: నర్సిరెడ్డి(అ)	ఉ -రోడ్డు ద -49 తూ -53 ప -గ్రామహద్దు -మామిళ్లగూడెం	2.5"పివిసి పైపులు, బోరు-2
19	49	పట్టా	ఖుష్కి	0.02 1/4	కానర్ల అంతమ్మ, భర్త: వెంకటరెడ్డి (ప/అ)	ఉ -రోడ్డు ద -49 తూ -53 ప -గ్రామహద్దు -మామిళ్లగూడెం	తాటిచెట్లు-2
20				0.04 1/4	కానర్ల భద్రమ్మ, భర్త: సత్యనారాయణరెడ్డి (ప/అ)	ఉ -రోడ్డు ద -49 తూ -53 ప -గ్రామహద్దు -మామిళ్లగూడెం	ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మె
21				0.06	కానర్ల వెంకటరెడ్డి తండ్రి: వెంకటనర్సయ్య (ప/అ)	ఉ -రోడ్డు ద -49 తూ -53 ప -గ్రామహద్దు -మామిళ్లగూడెం	కొబ్బరి చెట్లు-4 నేరేడుచెట్టు-1 బాత్రూమ్, రేకుల ఇల్లు-4 గదులు, వాటర్ ట్యాంక్-2
22				0.02 1/2	కానర్ల ఉషారాణి, భర్త: సురేందర్ రెడ్డి (ప/అ)	ఉ -రోడ్డు ద -49 తూ -53 ప -గ్రామహద్దు -మామిళ్లగూడెం	2.5"పివిసి పైపులు
23				0.03	కంచరకుంట్ల వెంకటరామయ్య తండ్రి: వీరయ్య (ప) కంచరకుంట్ల సరోజిని, భర్త: వెంకటరాంరెడ్డి (అ)	ఉ -రోడ్డు ద -49 తూ -53 ప -గ్రామహద్దు -మామిళ్లగూడెం	2.5"పివిసి పైపులు
24				0.10	మల్లేపల్లి మంగమ్మ, భర్త: లింగయ్య (ప/అ)	ఉ -రోడ్డు ద -49 తూ -53 ప -గ్రామహద్దు -మామిళ్లగూడెం	
25				0.02	గట్లెపల్లి సుశీలమ్మ, భర్త: నర్సిరెడ్డి (ప), కంచరకుంట్ల వెంకటరెడ్డి తండ్రి: వెంకటరామయ్య (అ) జాలకంటి సుజాత, భర్త: ఉపేందర్ రెడ్డి (అ)	ఉ -రోడ్డు ద -49 తూ -53 ప -గ్రామహద్దు -మామిళ్లగూడెం	
26	5	పట్టా	ఖుష్కి	0.02	ఉల్లోజు పెద్దముత్తయ్య (ప/అ)	ఉ -5 ద - రోడ్డు తూ -గ్రామహద్దు నాయకన్‌గూడెం ప -4	
27	4	పట్టా	ఖుష్కి	0.05	దొడ్డ రమేష్, తండ్రి: సైదులు (ప/అ)	ఉ -4 ద -రోడ్డు తూ -5 ప -2	
28	3	పట్టా	ఖుష్కి	0.07	సుంకిరెడ్డి రవీందర్ రెడ్డి తండ్రి: వెంకటరెడ్డి (ప/అ)	ఉ -3 ద -రోడ్డు తూ -2 ప -1	
29	1	పట్టా	ఖుష్కి	0.03	గడ్డికొప్పుల నిర్మల, భర్త: వీరారెడ్డి (ప) గడ్డికొప్పుల ఎల్లారెడ్డి తండ్రి: వెంకటప్పారెడ్డి (ప) గడ్డికొప్పుల వీరారెడ్డి తండ్రి: వెంకటప్పారెడ్డి (ప) గడ్డికొప్పుల నారాయణరెడ్డి తండ్రి: వీరారెడ్డి (ప) గుత్త వెంకటేశ్వర్‌రావు తండ్రి క్రిష్ణమూర్తి (అ)	ఉ -1 ద -రోడ్డు తూ -3 ప -11	ఇంటి ప్లాట్ ఇతర చెట్లు
30	10	పట్టా	ఖుష్కి	0.02	గుత్త వెంకటేశ్వర్‌రావు తండ్రి: క్రిష్ణమూర్తి (ప/అ)	ఉ -1 ద -రోడ్డు తూ -1 ప -11	ఇంటి ప్లాట్ ఆర్సీ కంస్ట్రక్షన్
31	11	పట్టా	ఖుష్కి	0.09	గుత్తా వెంకటేశ్వర్ రావు తండ్రి: క్రిష్ణమూర్తి (ప/అ)	ఉ -11 ద -15 తూ -10 ప -12	ఇంటి ప్లాట్ ఫెన్సింగ్
32	12	పట్టా	ఖుష్కి	0.01 1/2	గుత్తా వెంకటేశ్వర్ రావు తండ్రి: క్రిష్ణమూర్తి (ప/అ)	ఉ -12 ద -13 తూ -11 ప -13	ప్లాట్
33				0.01 1/2	గుత్తా వెంకటేశ్వర్ రావు తండ్రి: క్రిష్ణమూర్తి (ప/అ)	ఉ -13 ద -14 తూ -12 ప - డొంక	ప్లాట్
34	13	పట్టా	ఖుష్కి	0.05 1/2	రావుల హనుమంతరావు తండ్రి: బకారయ్య (ప/అ)	ఉ -13 ద -14 తూ -12 ప - డొంక	ప్లాట్
35				0.01	గజ్జల ఏసురెడ్డి తండ్రి: పుల్లారెడ్డి (ప/అ)	ఉ -64 ద -51 తూ -డొంక ప - 52	ప్లాట్
36	64	పట్టా	ఖుష్కి	0.01	గుండాల రంగారెడ్డి తండ్రి: సత్యన్నారాయణరెడ్డి (ప) మైనంపాటి సంధ్య, భర్త: వీరారెడ్డి (ప), బొల్లపాటి ప్రగతి, భర్త: భాస్కరరావు (ప), లింగి కవిత భర్త: వెంకటరెడ్డి (ప), పందిరి పద్మ, భర్త: శ్రీనివాస్‌రెడ్డి (ప) గుండాల పుల్లారెడ్డి, తండ్రి: భద్రారెడ్డి (ప), గుండాల విజయమ్మ, భర్త: మల్లారెడ్డి (ప) ఉన్నం పుల్లయ్య, తండ్రి: నర్సయ్య (ప), నామా ఉపేంద్ర తండ్రి: సత్యనారాయణ (అ)	ఉ -64 ద -51 తూ -డొంక ప - 52	
37				0.02	నామా ఉపేంద్ర, తండ్రి: సత్యనారాయణ (ప/అ)	ఉ -52 ద -51 తూ -64 ప - 50	
38	52	పట్టా	ఖుష్కి	0.03	గడ్డికొప్పుల నారాయణరెడ్డి తండ్రి: వీరారెడ్డి (ప/అ)	ఉ -52 ద -51 తూ -64 ప - 50	
39				0.01 1/2	గడ్డికొప్పుల నారాయణరెడ్డి తండ్రి: వీరారెడ్డి (ప) కొమ్మిన స్వర్ణ కుమారి, భర్త: బాబూ రత్నాకర్ (అ)	ఉ -52 ద -51 తూ -64 ప - 50	
40				0.01	కొమ్మిన స్వర్ణ కుమారి, భర్త: బాబూ రత్నాకర్ (ప/అ)	ఉ -50 ద -53 తూ -52 ప - 54	
41	50	పట్టా	ఖుష్కి	0.04 1/4	కంచరకుంట్ల వీరభద్రారెడ్డి, తండ్రి: నర్సిరెడ్డి (ప), కంచరకుంట్ల వెంకటరెడ్డి, తండ్రి: నర్సిరెడ్డి (అ)	ఉ -50 ద -53 తూ -52 ప - 54	
42				0.03 1/4	కొమ్మిన స్వర్ణ కుమారి, భర్త: బాబూ రత్నాకర్ (ప) కంచరకుంట్ల వీరభద్రారెడ్డి, తండ్రి: నర్సిరెడ్డి(ప), కొంగర శ్రీనివాస్, తండ్రి: మోహన్‌రావు (ప),	ఉ -50 ద -53 తూ -52 ప - 54	
43	54	పట్టా	ఖుష్కి	0.29	కంచరకుంట్ల అంజిరెడ్డి తండ్రి: వీరారెడ్డి(అ) కంచరకుంట్ల అంజిరెడ్డి తండ్రి: వీరారెడ్డి(ప/అ-0.06 3/4), కానర్ల కరుణ, భర్త: ఎల్లారెడ్డి (ప/అ-0.07),కంచరకుంట్ల సరోజిని, భర్త: వెంకటరామిరెడ్డి (అ-0.04 1/4), కంచరకుంట్ల వెంకటరెడ్డి, తండ్రి వెంకటరామయ్య (అ)	ఉ -54 ద -49 తూ -50 ప-గ్రామహద్దు మామిళ్ళగూడెం	
	మొత్తం విస్తీర్ణం			ఎ.11.36 గుం॥			

ఇట్టి ప్రకటన భూసేకరణ, పునరుపాధి పునరావాస కల్పనకు, పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం, 2016 (చట్టం 21/2017) ద్వారా సవరించబడిన భూసేకరణ, పునరుపాధి పునరావాస కల్పనకు, పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం, 2013 (కేంద్ర చట్టం 30/2013 సెక్షన్ 11 (1) ప్రకారము, సంబంధిత భూ యజమానులకు నోటిఫికేషన్ జారీ చేయనైనది.

భూమి యొక్క ప్లాన్ మరియు వివరములు జిల్లా కలెక్టర్, సూర్యాపేట భూసేకరణ అధికారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి సూర్యాపేట వారి కార్యాలయములో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైనా పనిదినములలో కార్యాలయ పనివేళలో తనిఖీ చేసుకొనవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము/జిల్లా కలెక్టర్ సూర్యాపేట వారు భూసేకరణ అధికారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి సూర్యాపేట వారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించిన సెక్షన్ 12 ప్రకారము పైన తెలిపిన భూములలో ఏదైన ప్రదేశములలో ప్రవేశించి సర్వే భూమి కొలతలు చేసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11 (4) ప్రకారము భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయములో జిల్లా కలెక్టర్ సూర్యాపేట గారి అనుమతి లేకుండా ప్రాథమిక ప్రకటన జారీ చేసిన తేదీ నుండి ఈ ప్రకటనలో ఉదహరించబడిన భూములకు సంబంధించి ఎటువంటి కొనుగోలు/ అమ్మకాలు/తనఖా మొదలగు చర్యలు చేపట్టరాదు.

భూసేకరణ విషయములో సంబంధించిన భూ యజమానులు ఏదైనా అభ్యంతరములు ఉన్న యెడల చట్టంలోని సెక్షన్ (15) ప్రకారము జిల్లా కలెక్టర్ సూర్యాపేట/భూసేకరణ అధికారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి సూర్యాపేట గార్లకు ఇట్టి ప్రకటన జారీ చేసిన (60) దినముల లోపల ఏమైనా అభ్యంతరములున్న యెడల తమ అభ్యంతరములు లిఖిత పూర్వకముగా తెలియచేయవలసి ఉన్నది.

సం/-	సం/-	సం/-
సమర్థ అధికారి (భూ.సే) మరియు రెవెన్యూ మండల అధికారి సూర్యాపేట	జాయింట్ కలెక్టర్ సూర్యాపేట	జిల్లా కలెక్టర్ సూర్యాపేట

ఎపిలో ఉజ్వలంగా విమానయానరంగం

ఎపికి ఎమిరేట్స్ గ్రూపు, దుబాయ్ ఎయిర్ స్పేస్

ఎమిరేట్స్ గ్రూప్‌తో ఎపిఇడిబి అవగాహన ఒప్పందం

దాదాపు రూ.30వేల కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశం

భారత్ నిబంధనలు తమ విమాన సర్వీసులకు అడ్డంకిగా ఉన్నాయి

ఎయిరోసిటీ ఏర్పాటుకు ఎయిరోస్పేస్ ఆసక్తి

అమరావతి, ఫిబ్రవరి10 ప్రభాతవార్త: విమానయాన రంగంలో నవ్యాంధ్రప్రదేశ్ ఉజ్వలంగా వెలిగిపోనుంది. దుబాయ్‌కు చెందిన ఎమిరేట్స్, దుబాయ్ ఎయిరోస్పేస్ సంస్థలు రాష్ట్రంలో అడుగుపెట్టేందుకు ఆసక్తి కనబరుస్తున్నాయి. ఎయిర్ క్రాఫ్ట్ తయారీ, విమానాల ఇంటీరియర్,డ్యూరబుల్స్ తయారీ కేంద్రాలను రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు ఎమిరేట్స్ గ్రూపు ముందుకొచ్చింది. ఏవియేషన్ శిక్షణ కోసం ఒక అకాడమీని సైతం నెలకొల్పనుంది. దీంతో పాటు మెయింటెనెన్స్ రిపేర్ అండ్ ఓవర్‌హాల్(ఎమ్ఆర్ఆర్) సదుపాయాన్ని ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమక్షంలో ఏపీఈ డీబీతో ఎమిరేట్స్ గ్రూప్ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఒప్పందం ప్రకారం ఎమిరేట్స్ గ్రూపు, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక అభివృద్ధి మం డలి(ఏపీఈడీబీ) కలిసి వర్కింగ్ గ్రూపులను ఏర్పాటు చేస్తాయి.ఎరోస్పేస్ సంబంధిత మౌలిక వేస్తాయి దీంతో పాటు ఆయా గమ్యస్థానాలలో ఆ ప్రయాణికులు ఆర్థిక కార్యకలాపాలు సాగించేందుకు దోహదం చేసే ఏర్పాట్లు కూడా అవసరమే, ముఖ్యంగా అక్కడికి వెళ్లిన వారు సేద తీరేందుకు తగిన వసతి, షాపింగ్ చేసేందుకు మాల్స్, సమావేశాలు జరిపేందుకు వీలుగా విశాలమైన మందిరాలు ఉండాలని, పర్యాటకాభివృద్ధి అనేది ఎక్కడైనా కీలకమనాని మక్తూమ్ తన అభిప్రాయాన్ని ముఖ్య మంత్రికి వెల్లడించారు. ఎయిర్‌లైన్స్ విజయవంతం కావడానికి ఒక మంచి పర్యావరణ వ్యవస్థను నిర్మించడం తప్పనిసరని తెలిపారు.దుబాయ్‌లోని హోటళ్లలో లక్షకు పైగా గదులు అందుబాటులో వున్నాయని, జోర్డాన్ వంటి దేశంలో 14వేలకు పైగా హోటల్ గదులు వున్నాయని తెలిపిన మక్తూమ్, 2020 నాటికి దుబాయ్‌లో లక్షా 50వేల హోటల్ గదులు వుంటాయని అంచనా వేస్తున్నట్టు చెప్పారు. హైదరాబాద్ నుంచి తొలి ఎమిరేట్స్



ఎపి సిఎం చంద్రబాబు సమక్షంలో దుబాయ్‌లో అవగాహన ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న దృశ్యం

సదుపాయాలు, తయారీ పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు. వాటిల్లో ఎమిరేట్స్ పెట్టుబడులు పెట్టేందుకు గల అవకాశాలను ఈ వర్కింగ్ గ్రూపులు పరిశీలిస్తాయి. అలాగే ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా ఏపీలో నైపుణ్యాభి వృద్ధి, సామర్థ్యం పెంపులోనూ ఎమిరేట్స్' ఏపీఈ డీబీ సంయుక్తంగా కలిసి పనిచేస్తాయి. ఈ ఒప్పందం వాస్తరూపం దాల్చితే రాష్ట్రానికి కొత్తగా రూ.30వేల కోట్ల మేర పెట్టుబడులు వచ్చేందుకు అకాశం లభిస్తుంది. విమానయాన రంగంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి జాయింట్ వెంచర్ ప్రారంభించాలని గురువారం దుబాయ్ లోని ఎమిరేట్స్ హెడ్ క్వార్టర్స్‌లో తనతో సమావేశమైన ఎమిరేట్స్, దుబాయ్ నేషనల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ డి నాటా ఛైర్మన్ షేక్ అహ్మద్ బీన్ సయిద్ ఆల్ మక్తూమ్‌ను ముఖ్యమంత్రి కోరారు. అమరావతి సందర్శించాలని మక్తూమ్‌ను ఆహ్వానించిన ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్‌లో విమానాశ్రయాల నిర్మాణం, నిర్వహణలో భాగస్వామ్యం తీసుకునే అవకాశాలను కూడా పరిశీలించాలని సూచించారు. ఈ విషయాన్ని తమ బృందానికి చెబుతానని మక్తూమ్ బదులిచ్చారు.

అమరావతికి దుబాయ్ విమాన సర్వీసులు: అమరావతికి తమ విమాన సర్వీసులను ఆరంభించడానికి సన్నాహాలు చేస్తున్నామని, కానీ భారత్ ప్రభుత్వ నియమ నిబంధనలు ఇందుకు అడ్డంకిగా వున్నాయని నిబంధనలు సరళీకరిస్తే వెంటనే తమ సర్వీసులు నడిపేందుకు ఎలాంటి ఆలస్యం వుండదని వివరించారు. భారత్ నుంచి దుబాయ్ రావడానికి ఇప్పుడు కేటాయిస్తున్న సీట్ల సంఖ్య పరిమితంగా వుందని, పాత ఒప్పందాన్ని భారత ప్రభుత్వం సవరించాలని చెప్పారు. ఇండియన్ ఎయిర్‌లైన్స్, ఎమిరేట్స్ సంస్థలు రెండూ దీనిపై చర్చించి ఒక నిర్ణయానికి రావాల్సి వుందన్నారు. విమానాలు ప్రయాణికులను చేర వేసే విమాన సర్వీసును ఆరంభించడానికి, ఆ తరువాత భారత దేశమంతా తమ సర్వీసులను విస్తరించడానికి అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వున్న చంద్రబాబునాయుడు తమకు ఎలా సహకరించింది మక్తూమ్ ఈ భేటీలో గుర్తు చేసుకున్నారు. ముఖ్యమంత్రితో జరిగిన సమావేశంలో మక్తూమ్‌తో పాటు యుఏఈలో భారత రాయబారి నవ్‌దీప్‌సూరి కూడా వున్నారు.

ఎయిరోసిటీ ఏర్పాటుకు దుబాయి ఎయిరోస్పేస్ ఆసక్తి: ఆంధ్ర ప్రదేశ్‌లో ఎయిరో సిటీ ఏర్పాటుకు దుబా య ఎయిరోస్పేస్ ఆసక్తి కనబరించింది. దుబాయ్ ఎయిర్‌పోర్ట్ ఫ్రీ జోన్ అథారిటీ(డిఎఎఫ్ జడ్ఎ) డైరెక్టర్ జనరల్, దుబాయ్ సిలికాన్ ఒయాసిస్ అథారిటీ(డిఎస్ఒఎ) వైస్ ఛైర్మన్, దుబాయ్ ఎయిరోస్పేస్ (డిఎఈ) డైరెక్టర్ డాక్టర్ మహమ్మద్ అహ్మద్ ఆల్ ఝురూనీతో ముఖ్య మంత్రి చంద్ర బాబునాయుడు ద్వైపాక్షికంగా సమావేశమయ్యారు.

ఆంధ్రప్రదేశ్ అంతర్జాతీయ స్థాయి ఎయిరోసిటీ ఏర్పాటు సన్నాహాల్లో కలిసి పనిచేస్తు న్నామని ఝురానీ ముఖ్యమంత్రికి వెల్లడించారు. కేపీఎంజీ సహకారంతో మరో మూడు నెలల్లో దీనిపై సవివర ప్రాజెక్టు నివేదిక సిద్ధం చేస్తున్నట్టు చెప్పారు. ఎయిర్‌బస్‌తో ఒప్పందం కుదుర్చుకున్నామని, నాసాతో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు. విశాఖలో జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సుకు హాజరవుతానని ఝురానీ మాటివ్వగా, స్పష్టమైన ప్రతిపాదనలతో రావాలని ముఖ్యమంత్రి సూచించారు. ముఖ్యమంత్రి బృందంలో ఆర్థికశాఖ మంత్రి యనమల రామ కృష్ణుడు,ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్, ముఖ్యమంత్రి ముఖ్యకార్యదర్శి జి.సాయిప్రసాద్, మౌలికవ సతులశాఖ ముఖ్యకార్యదర్శి అజయ్‌జైన్, ఏపీ ఈడీబీ సీఈవో జాస్తి కృష్ణాకిషోర్ వున్నారు.

ఫోరెన్సిక్ పరిజ్ఞానంలో పోలీసులకు శిక్షణ


కేంద్రహోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్

దశాబ్దాలుగా నిపుణుల కొరత

దేశవ్యాప్తంగా పోలీసులకు శిక్షణ అవసరం

కేసుల పరిష్కారంలో ఫోరెన్సిక్ పాత్రే ఎక్కువ

అహ్మదాబాదు,ఫిబ్రవరి10,ప్రభాతవార్త: ఫోరెన్సిక్ పరిజ్ఞానం పోలీసులలో మరింత పెరగాలని, అందుకు దేశవ్యాప్తంగా పోలీసులకు శిక్షణ ఇచ్చేందుకు కేంద్రం, రాష్ట్రాలతో కలసి పనిచేస్తుందని కేంద్ర హోంశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. శనివారం అహ్మదాబాదులో జరిగిన 24వ ఆల్‌ఇండియా ఫోరెన్సిక్ సైన్స్ కాన్ఫరెన్స్‌లో ఆయన పాల్గొని ప్రసంగించారు. నేర పరిశోధనలో ఫోరెన్సిక్ పరిజ్ఞానం అద్భుతాలు చేస్తోందన్నారు. వేగంగా కేసులను పరిష్కరించేందుకు ఇదొక ఉపకరణంగా మారిందని, అందుచేతే ఎక్కవమంది ఆఫీసర్లకు శిక్షణఅవసరమన్నారు. ఫోరెన్సిక్ పరిజ్ఞానం భారత్‌లో ప్రవేశించే దశాబ్దాలు దాటినా ఇంకా నిపుణుల కొరత ఉందని, దాన్ని తీర్చేందుకు పోలీసులకు తక్షణంశిక్షణ అవసరమని అన్నారు. ఈ దిశగా కేంద్రం అడుగులు వేస్తోందని చెప్పుకొచ్చారు. వివిధ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో ఫోరెన్సిక్ పరిజ్ఞానాన్ని జోడిస్తే చక్కటి ఫలితాలకు ఆస్కారం ఉందని అన్నారు.



శనివారం అహ్మదాబాదులో జరిగిన 24వ ఆల్ ఇండియా ఫోరెన్సిక్ సైన్స్ కాన్ఫరెన్స్‌లో ప్రసంగిస్తున్న రాజ్‌నాథ్‌సింగ్




తాజా సమాచారం

మహేష్‌బాబు, కొరటాల శివ కాంబినేషన్‌లో వచ్చిన 'శ్రీమంతుడు' సినిమా ఎంతటి విజయం సాధించిందో అందరికీ తెలిసిందే.. ఇపుడు వీరిద్దరు కలిసి చేస్తున్న రెండో సినిమా భరత్ అనే నేను.. కైరా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తున్న ఈసినిమాకు దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.. డివివి దానయ్య నిర్మిస్తున్న ఈసినిమా ఫస్ట్ ఓట్ రూపంలో జనవరి 26న విడుదల చేసిన మహేష్‌బాబు వాయిస్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది.. ప్రస్తుతం హైదరాబాద్ పరిసన ప్రాంతాల్లో షూటింగ్ జరుపుకుంటున్న ఈసినిమా టాకీపార్ట్ మొత్తం మార్చి మొదటి వారంలో పూర్తిచేసుకోనుంది.. ఏప్రిల్ 27పసినిమాను విడుదల చేసే ఆలోచనలో చిత్ర యూనిట్ ఉంది. పొలిటికల్ డ్రామాగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈసినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి.



స్టైలిష్ లుక్‌లోకి చిట్టిబాబు

టాలీవుడ్ మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ తండ్రిలాగే అన్ని కోణాల్లో ప్రేక్షకులను ఆకట్టుకోవాలని చాలా ప్రయత్నాలు చేస్తున్నారని అంటున్నారు.. ఇప్పటికే రంగస్థలం సినిమాలో సరికొత్త లుక్‌తో కన్పించనున్నారు. ఫస్ట్‌లుక్ టీజర్‌కి కూడ మంచి ఆదరణ అందిన సంగతి తెలిసిందే.. కొత్తగా పల్లెటూరి అబ్బాయిలా గెడ్డం లుక్‌తో అభిమానులను ఊరిస్తున్నారు. సినిమా ఎపుడు రిలీజ్ అవుతుందా అని అందరూ వెయిట్ చేస్తున్నారు.. అయితే రంగస్థలం సినిమా దాదాపు ఎండింగ్‌కు వచ్చేసింది.. మరికొన్ని రోజుల్లో దర్శకుడు సుకుమార్ పోస్ట్ ప్రొడక్షన్ పనులతో బిజీ కానున్నారు.. ఇక చరణ్ తన లుక్కును మొత్తంగా మార్చేయనున్నారు. చిట్టిబాటు నుంచి స్టైలిష్‌బాబుగా మారాల్సిన సమయం వచ్చేసిందట.. ఎందుకంటే బోయపాటి దర్శకత్వంలో రామ్‌చరణ్ ఒక సినిమాను ఓకే చేసిన సంగతి తెలిసిందే.. అయితే ఈ సినిమా మరికొన్ని రోజుల్లో స్టార్ట్ కాబోతోంది.. అంటే ఈనెల 16 నుంచి దర్శకుడు మొదటి షెడ్యూల్‌ను స్టార్ట్ చేయటానికి ప్లాన్ చేస్తున్నారని తెలిసిందే.. అయితే బోయపాటి కథలోమాస్ పాత్ర కోసం చరణ్ ముంబై హెయిర్ స్పెషలిస్ట్‌లతో ప్రస్తుతం బిజీగా ఉన్నారని తెలిసింది..సరికొత్త లుక్ కోసం వారితో చర్చలు జరుపుతున్నారు.. మొన్నటి వరకు షూటింగ్‌లో బిజీగా ఉన్న చెర్రీ ఒక వారం గ్యాప్ తీసుకోనున్నారట.. అదే టైంలో లుక్‌కి సంబంధించిన వర్క్‌ను ఫినిష్ చేసి సినిమాను స్టార్ట్ చేయాలను కుంటున్నారని తెలిసింది.



న్యూ ఫొటో లుక్
-శ్రియాశరణ్

సమ్మర్‌కు మెహబూబా



డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ దర్శకత్వంలో ఆకాష్‌పూరి హీరోగా లావణ్య సమర్పణలో పూరి జగన్నాథ్ టూరింగ్ టాకీస్ పతాకంపై రూపొందుతున్న చిత్రం మెహబూబా. ఈచిత్రానికి సందీప్ చౌతా సంగీతం అందిస్తున్నారు.. 1971లో ఇండియా పాకిస్థాన్ యుద్ధ నేపథ్యంలో సాగే ప్రేమకథగా ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.. ఫిబ్రవరి 9న ఈచిత్రం టీజర్‌ను విడుదల చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, యుఎస్‌ల్లో 500 థియేటర్లలో ఈ టీజర్ విడుదలైంది.. చాలా డిఫరెంట్‌గా ఉన్న ఈ టీజర్‌కి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన కన్పిస్తోంది.. సోషల్ మీడియాలో ఈ టీజర్‌కు అద్భుతమైన స్పందన లభిస్తోంది.. పూరి జగన్నాథ్ కెరీర్‌లోనే డిఫరెంట్ మూవీగా మెహ బూబా తెరకెక్కు తోంది.. సమ్మర్‌లో చాలా గ్రాండ్‌గా ఈచిత్రాన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఆకాష్‌పూర్తి సరసన నేహాశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది.

13న సంత ప్రారంభం



సూర్యభరత్ చంద్ర, శ్రావ్యా రావు జంటగా శ్రీ సు బ్రహ్మణ్య పిక్చర్స్ పతాకంపై శ్రీ జైవర్ధన్ బోయెనేపల్లి నిర్మిస్తున్న చిత్రం 'సంత'.. మట్టి మనుషుల ప్రేమకథ అనేది ట్యాగ్‌లైన్.. నెల్లుట్ల ప్రవీణ్ చందర్ దర్శఖుడు.. ఓ సంత నేపథ్యంలో ప్రేమకథగా ఫీల్‌గుడ్ ఎంటర్‌టైన్‌మెంట్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈసినిమాచిత్రీకరణను ఈనెల 13న ప్రారంభించనున్నట్టు నిర్మా శ్రీ జైవర్ధన్ తెలిపారు..ఈచిత్రానికి మాటలు: ఎస్‌కె అనీఫ్, పసునూరి రవీందర్, పాటలు: గోరెటీ వెంకన్న , కాసర్ల శ్యామ్, వెమౌనశ్రీ మల్లిక్, అందిస్తున్నారు.



రజనీ 'కాలా' రిలీజ్ డేట్



రజనీకాంత్, హుమాఖురేషీ లేటెస్ట్ మూవీ 'కాలా'.. రంజిత్ డైరెక్ట్ చేస్తున్న ఈచిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనులు క్లైమాక్స్ కి చేరటంతో సమ్మర్ సందర్భంగా రిలీజ్‌కానుంది.. ఏప్రిల్ 27న విడుదల చేస్తున్నట్టు శనివారం సాయంత్రం నిర్మాత ధనుష్ అధికారికంగా ప్రటించారు.

'రౌడీ పోలీస్'

పవన్‌కల్యాణ్ పులి సినిమాతో పరిచయమైన బ్యూటీ నిఖిషాపటేల్.. అలరించే అందం.. ఆకట్టుకునే అభినయం నిఖిషా సొంతం.. అయితే ఇపుడు ఓ లేడీ ఓరియెంటెడ్ మూవీతో రాబోతోంది.. ఈసినిమాలో నిఖిషా పటేల్ పోలీస్ ఆఫీసర్‌గా పవర్‌ఫుల్ పాత్రలో కన్పించనుంది.. అందుకు తగ్గట్టుగానే సినిమా టైటిల్ కూడ రౌడీ పోలీస్.. అని పెట్టారు. టైటిల్‌తోపాటునిఖిషా పాత్ర కూడ చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుందని చెబుతున్నారు. రౌడీ పోలీస్ లో ముకుల్ దేవ్ విలన్‌గా నటిస్తునా ్నరు. మరో ముఖ్య పాత్రలో సీనియర్ హీరో భానుచందర్ నటించనుండటం విశేషం.. సినిమా కథను బట్టి యాక్షన్ ఎపిసోడ్స్‌కు చాలాస్కోప్ ఉంటుంది.. రిస్క్‌గా సాగే రోప్ యాక్షన్ సీన్స్ కూడ ఉంటాయని తెలిసింది.. వాటిని ఎలాంటి డూప్‌లేకుండా అత్యంత రియలిస్టిక్‌గా చేసింది హీరోయిన్ నిఖిషా.. జానీ అనే దర్శకుడు తెరకెక్కిస్తున్న ఈ మూవీని ఆర్ఎ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వేణు నిర్మిస్తున్నారు.. క్లైమాక్స్ చిత్రీకరణ జరుపుకుంటున్న ఈచిత్రాన్ని త్వరలోనే రిలీజ్ చేస్తామని దర్శక,నిర్మాతలు చెబుతున్నారు.



శర్వానంద్‌కు జోడీగా

స్వామి రారా డైరెక్టర్ సుధీర్‌వర్మ దర్శకత్వంలో శర్వానంద్ నటించబోతున్న సంగతి తెలిసిందే.. ఇటీవలే ఈసినిమా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది.. మొదట ఈసినిమాలో కాజల్, నిత్యామీనన్ నటిస్తున్నట్టు అదికారికంగా ప్రకటించిన మాట వాస్తవమే. కానీ కొన ఇన అనివార్య కారణలతో వారిద్దరూ ఈసినిమాలో నటించటం లేదు.. ఈసినిమాలో శర్వానంద్ సరసన కళ్యాణి ప్రియదర్శిని నటించబోతోంది.. నిత్యామీనన్ స్థానంలో కళ్యాణి ఎంపకి అయ్యింది.. మార్చి మూడో వారం నుండి ఈసినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలు కానుంది.. శర్వానంద్ ఈసినిమాలో డాన్ పాత్రలో కన్పించబో తున్నాడు.. మాఫియా బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కబోయే ఈసినిమాలో నటించే మరో హీరోయిన్ వివరాలు త్వరలో వెల్లడికానున్నాయి.

ఐదేళ్లలో రాకేష్‌ఝున్‌ఝున్‌వాలా షేర్లు 250% వృద్ధి



ముంబయి,ఫిబ్రవరి 10: ఇన్వెస్టర్ గురు, మార్కెట్‌గురుగా దేశీయ ట్రేడర్లు పిలువ కునే రాకేష్ ఝున్‌ఝున్‌వాలా రూ..50 లోపు షేర్లన్నీ ఐదేళ్లలో 250శాతం పెరిగి రిటర్నులు భారీగా ఇచ్చాయని కొనుగోళ్ల ద్వారా 33శాతం లాభపడినట్లు తేలింది. భారతీయ ఈక్విటీమార్కెట్లపరంగా గత వారంలో అంతర్జాతీయంగా పెరిగిన అమ్మకాల ఒత్తిడి అమెరికా, జపాన్ మార్కెట్లలో నెలకొన్న మాంద్యం వంటివి కొంత ప్రభావంచూపించాయి. అయితే ఏస్‌గురు రాకేష్ ఝున్‌ఝున్‌వాలా స్టాక్స్‌మాత్రం 50లోపు ఉన్నవి ఐదేళ్లలో 250శాతం పెరిగాయని కొనుగోళ్లద్వారా నే 33శాతంపెరిగినట్లు వెల్లడి అయింది. సుమారు 13నెలలుగా భారత్ సెన్సెక్స్ 35శాతం పెరిగింది. డిసెంబరు 2016 నుంచి జనవరి2018 వరకూ లాభాల్లోనే నడిచింది. ఈ 13నెలల ర్యాలీలో పలు కంపెనీల షేర్లు సెన్సెక్స్ నిఫ్టీల్లో సైతం భారీ రిటర్నులు ఇచ్చాయి. ఒక బిపిఒ ముందు ఐదేళ్లక్రితం రూ.11 మాత్రమే అందిస్తున్నది. సంస్థ రూ.50లోపు ఉన్న షేర్లు ఉన్న షేర్లు భారీగా పెరిగాయి. హెచ్‌డి 250శాతం పెరిగింది. బిగ్‌బుల్, భారత్ ఎఫ్‌సి సెక్యూరిటీస్ సంస్థ ఇన్వెస్ట్‌మెంట్ నిపుణుడు రాకేష్ ఝున్ కొనుగోలు ఝున్‌వాలా కూడా ఈ కంపెనీలో 2.92 శాతం వాటాలు కలిగి ఉన్నారు. సోర్స్ సొల్యూషన్ వాటాలు 275 శాతం పెరిగి రూ.41.25కు చేరాయి. అంతకు బిఎఫ్ఎస్, హెల్త్‌కేర్ రంగాలకు ఫస్ట్ సోర్స్ సేవలందిస్తోంది. ఈ విభాగాల్లో వరుసగా టెలికాం 32.2, మీడియా 31.8శాతం, బిఎఫ్ఎస్ఐ 35.8శాతంగా ఉన్నాయి. కంపెనీ రాబడుల పరంగా చూస్తే భారీగా ఉన్నాయి. అమెరికా, యూరోప్, ఫిలిప్పైన్స్, శ్రీలంక దేశాల నుంచే ఎక్కువ రాబడులున్నాయి. ఫస్ట్‌సోర్స్ సొల్యూషన్స్ రేట్లు 36నుంచి రూ.33వరకూ తగ్గే అవకాశం ఉంది. అయితే ప్రస్తుతంలక్ష్యం మాత్రం రూ.55 కు చేరే అవకాశం ఉందని హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ తన నివేదికలో వెల్లడించిం ది. ఎస్ఎండ్‌పి బిఎస్ఇ 500 సూచీలో ఈ కంపెనీ కూడా ఉంది. ముఖ విలువ రూ.10గా నిర్ణయం చేయవచ్చని సిఫారసు లు ప్రతి వాటాకు ధరగా రూ.55ను చింది. మూడో త్రైమాసికంలో కంపెనీ ఫస్ట్ ప్రకటించింది. దీనివల్ల ప్రస్తుత మార్కెట్ రూ.51.09 కోట్ల నికరలాభం ఆర్జించింది. ధర 41.25 కంటే 33శాతం పెరిగింది. ఈకంపెనీలోనే ఝున్‌ఝున్ వాలా వాటాలు ఇక కంపెనీపరంగా చూస్తే బిపిఒ సేవలు సైతం ఎక్కువ లాభాలతో రిటర్నులు వచ్చిన లక్ష్యనిర్దేశిత ధరగా రూ.55ను చింది. టెలికాం, మీడియా, ట్లు మార్కెట్ నిపుణులు విశ్లేషించారు.

అబుదాబి చమురుకంపెనీలో ఒఎన్‌జిసికి 10శాతం వాటా!



దుబాయి,ఫిబ్రవరి 10: ప్రభుత్వరంగంలోని చమురు సహజవాయు సంస్థ ఒఎన్‌జిసి అబుదాబి నేషనల్ ఆయిల్‌కంపెనీ (అడ్‌నాక్) లో వాటా కొనుగోలుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. ఈ సంస్థలో వాటా కొనుగోలుకు వస్తున్న మొట్టమొదటి భారత సంస్థగా ఒఎన్‌జిసి నిలిచింది. ఒఎన్‌జిసి ఈ సంస్థ నుంచి పదిశాతం వాటా కొనుగోలు చేస్తుందని ఈ డీల్ విలువ 600 మిలియన్ డాలర్లవరకూ ఉండవచ్చని నిపుణుల అంచనా. కొద్ది రోజుల్లోనే అధికారిక ప్రకటన వెలువడుతుం దని అంచనా. ప్రభుత్వరంగంలోని అడ్‌నాక్ ఆగస్టునెలలో తమ సముద్రగర్భంలోని తవ్వ కాలు, అన్వేషణ ప్రాజెక్టులను రెండుగా విభజించనున్నట్లు వెల్లడించింది. అద్నా, ఆప్‌కో సంస్థలు మరికొన్ని ప్రాంతాలకు విస్తరి స్తోంది. ఇందుకోసం అవసరమైతే విదేశీ భాగ స్వామ్యాలను సైతం తీసుకుంటుంది. ఇప్పటికే ఒఎన్‌జిసి భారత్‌లో అతిపెద్ద రిఫైనరీ సంస్థ హెచ్‌పిసిఎల్‌ను కొనుగోలు చేసింది. ఒఎన్‌జిసికి అనుబంధంగా ఉన్న ఒఎన్‌జిసి విదేశ్ పలు దేశాల్లోని చమురు సంస్థల్లో పెట్టుబడులు సైతం పెడుతోంది. కొన్ని దేశాల్లో తాను సొంతంగా చమురుగ్యాస్ చమురు, సహజవాయు నిల్వలు అధికంగా అన్వేషణ ప్రాజెక్టులు చేజిక్కించుకుని లభించే గల్ఫ్‌దేశాలపై ఎక్కువ దృష్టిసారించిన కొనసాగిస్తోంది. అదేవిధంగా ఇతర ప్రభుత్వ ఒఎన్‌జిసి తొలివిడతగా అబుదాబి అతిపెద్ద రంగ సంస్థల్లో సైతం పెట్టుబడులను ప్రభుత్వరంగ చమురు కంపెనీ వాటాల పెంచాలని యోచిస్తోంది. ఇందులో భాగంగానే కొనుగోలుకు ముందుకు వచ్చింది.

క్రిప్టోకరెన్సీపై త్వరలోనే సెబి విధానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: క్రిప్టోకరెన్సీలకు సంబంధించి నియమనిబంధనలు సత్వరమే వెల్లడిస్తామని సెబి ఛైర్మన్ అజయ్‌త్యాగి వెల్లడించారు. అలాగే క్రిప్టో కరెన్సీల్లో వివిధ ప్రభుత్వ సంస్థల పాత్రపై కూడా సెబి నిర్ణయిస్తుందని అన్నారు. బిట్‌కాయిన్ ధరల్లో భారీ మాంద్యం నెలకొన్న తరుణంలో ఇన్వెస్టర్లు తీవ్ర ఆందోళన వ్యక్తంచేస్తున్నారని, ఇందుకోసం భారత్‌లో ట్రేడింగ్‌పై నియమనిబంధనలు సత్వ రమే జారీచేస్తామని అజయ్‌త్యాగి అన్నారు. బడ్జెట్ ప్రకటించిన మరుసటి రోజునే ఆర్థికవ్యవహారాల విభాగాన్ని సత్వరమే సమావేశం నిర్వహించాలని కోరినట్లు ఆయన తెలిపారు. మొదట ఒక విధానం రూపొందించాలని చూస్తు న్నట్లు వెల్లడించారు. ఏ ప్రభుత్వ సంస్థ ఏమిచేయాలన్న అంశాలపై కూడా స్పష్టత నెలకొనాల్సి ఉందని అన్నారు. ఇందుకు సంబంధించిఒక కమిటీని నియమించి విధివిధానాలు రూపొందించి వాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. వర్చువల్ కరెన్సీలపై ప్రభుత్వ మార్గదర్శకాలను రూపొం దించేందుకు ప్రభుత్వం నియమిం చిన కమిటీలో అజయ్‌త్యాగి కూడా ఉన్నారు. వీటిలో సొంత క్రిప్టోకరెన్సీ మారకాన్ని రూపొం దించే యోచిస్తోంది. ముందు ఇందుకు సంబంధించిన విధివిధానాలు రూపకల్పన జరగాలని ఆ తర్వాతనే సెబి పాత్ర ఏమిటన్నది స్పష్టం అవుతుందని అన్నా రు. వర్చువల్ కరెన్సీలు డిజిటల్ లేదా ఎలక్ట్రానిక్ వేదికల్లో వస్తున్నాయని, హ్యాకింగ్‌కు సైతం అవకాశంఉందని, అందువల్ల పాస్‌వర్డ్‌లను, మాల్ వేర్ దాడులు వంటి వాటినుంచి వాటికి సంపూర్ణ భద్రత ఉండాలని ఆయన అన్నారు. ఇప్పటికే పుదుచూస్తే ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ పరంగా చూస్తే క్రిప్టోకరెన్సీలకు ఎలాంటి చట్టబద్ధత లేదని ప్రకటించిన సంగతి తెలిసిందే. అందువల్ల ముందు తర్వాతనే సెబి పాత్ర అనేది స్పష్టం అవుతుందన్న ది త్యాగి వ్యాఖ్యల నుంచే స్పష్టం అవుతున్నది.



ఆర్‌బిఐ, సెబిలు దృష్టిసారించాలి


ఆర్‌బిఐ గవర్నర్ ఉర్జిత్‌పటేల్



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 10: మార్కెట్లలో నెలకొన్న అనిశ్చితిపై రిజర్వుబ్యాంకు, స్టాక్ ఎక్స్ఛేంజీల పర్యవేక్షణ సంస్థ సెబిలు దృష్టిసారించాల్సిన అవసరం ఉందని ఆర్‌బిఐ గవర్నర్ ఉర్జిత్‌పటేల్ పేర్కొన్నారు. ఈనెల ఒకటినుంచి తొమ్మిది తేదీల మధ్య బిఎస్ఇ సెన్సెక్స్ 1900 పాయింట్లకు పైగా దిగజారింది. అలాగే ఎన్ఎస్ఇ నిఫ్టీ కూడా 500 పాయింట్లకుపైగా క్షీణించిన సంగతి తెలిసిందే. మొత్తంమూడురోజు ల్లోనే మార్కెట్ల సంపద10లక్షల కోట్లకు పైగా ఆవిరి అయింది. ఇన్వెస్టర్లుఎక్కువ లాభా ల స్వీకరణకు ఎగబడ్డా రు. కేంద్ర బడ్జెట్‌లో దీర్ఘకాలిక మూల ధన లబ్ధిపైపదిశాతం పన్ను విధిస్తామని ప్రకటించడం, అమెరికా బాండ్ల రాబ డులు భారీగాపెరగడం వంటి వాటితో దేశీయ మార్కెట్లు భారీ అనిశ్చితికి గురయ్యాయి. వారం రోజులకుపైగా వరుసగానష్టాలపాలవడం ఈ ఏడాదిలోనే కనిపించింది. ఇన్వెస్టర్ల కారణంగానే మార్కెట్లలో మాంద్యం పెరిగిందని ఉర్జిత్‌పటేల్ వెల్లడించారు. ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీతోపాటే ఆర్‌బిఐ గవర్నర్ పటేల్ మీడియాతో మాట్లాడా రు. ఆర్థికరంగంలోని మార్కెట్‌నియంత్రణ సంస్థ లు ఆర్‌బిఐ, సెబి రెండూ ముందురానున్న సమ స్యలపై పరిష్కారంచూడాలని అన్నారు. ఈ ఆని శ్చితి మరింత ముందుకువెళ్లకుండా ఉంటే రెండు సంస్థలకు బాధ్యతపెరుగుతుందనియన అన్నారు.

భారత్ మార్కెట్లకు వారం మొత్తం నష్టాలే

ఒక్కరోజు మాత్రమే మురిపించిన మార్కెట్లు



ముంబయి,ఫిబ్రవరి 10: భారత్ స్టాక్ మార్కెట్లు వారం మొత్తంలో నష్టాలనే చవిచూసాయి. అమెరికా మార్కెట్లలో పతనం కూడా మరికొంత కారణం అయితే కేంద్ర బడ్జెట్‌లో నిర్దేశించిన దీర్ఘ కాలిక మూలధన లబ్ధిపై పన్ను మరికొంత కుంగ దీసింది. మొత్తం ఒకటవ తేదీ నుంచి 9వ తేదీవరకూ స్టాక్ మార్కెట్లలో సెన్సెక్స్ సుమారు 1900 పాయింట్లు నష్టపోతే ఎన్ఎస్ఇ నిఫ్టీ కూడా 500 పాయింట్లకుపైగా నష్టపోయింది. భారీ కంపె నీలు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు,రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసిఐసిఐబ్యాంకు,హెచ్‌డిఎఫ్‌సి ఇన్ఫోసిస్,భారతి ఎయిర్‌టెల్, ఎస్‌బిఐ వంటివి భారీ ఎత్తున దిగ జారాయి. ఇక అమెరికా మార్కెట్లపరంగాచూస్తే డౌజోన్స్ పారిశ్రామిక సగటు ఘోరంగా దెబ్బ తిన్నది. అలాగే నాస్‌డాక్ వంటి ఎక్స్ఛేంజీల్లో నెల కొన్న భారీ పతనం ఇందుకు దారితీసింది. గురు వారం ఒక్కరోజే సెన్సెక్స్ 407 పాయింట్లు, నిఫ్టీ 121పాయింట్లు దిగజారింది. అలాగే శుక్రవారం మాత్రం అనిశ్చిత ట్రేడింగ్‌నెల కొంది. భారత్ ఈక్వి టీ మార్కెట్లపరంగా విక్స్ అనిశ్చిత సూచీ సుమా రు 15శాతానికి పెరిగింది. మూడురోజుల పాటు జరిగిన భారీ అమ్మకాల్లో 1710 పాయింట్లునష్ట పోతే ఇంట్రాడేలో సైతం 1274 పాయింట్లు దిగ జారింది. ఇండియా విక్స్ 44.23శాతం ఇంట్రాడే లో పెరిగి అనిశ్చిత సూచీ 52వారాల గరిష్టస్థాయి అంటే 23.1575 పాయింట్లకు చేరింది. అమెరికా మార్కెట్లలో డౌజోన్స్ భారీ పతనంతో మార్కెట్లు కుదేలయ్యాయి. వెయ్యిపాయింట్లకుపైగా డౌ క్షీణిం చింది. ఆదేరోజు బిఎస్ఇ సెన్సెక్స్ కూడా 563 పాయింట్లు దిగజారింది. బ్లూచిప్ కంపెనీల షేర్లు అంటే ఐసిఐసిఐబ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, ఎస్‌బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, ఇన్ఫోసిస్, ఎస్‌బిఐ, భారతి ఎయిర్‌టెల్, అదాని పోర్టులు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, విప్రో, బజాజ్ ఆటో, కోటక్ మహీంద్రబ్యాంకు, ఎల్అండ్‌టి టాటా మోటార్స్, ఇండస్ ఇండ్‌బ్యాంకు, హీరోమోటో కార్ప్, మారుతిసుజుకి వంటివి 1–3శాతానికి దిగ జారాయి. తొమ్మిదేళ్లపాటు బుల్‌రన్ కొనసాగిన తర్వాత ఈక్విటీ అమెరికా మార్కెట్లు ఘోరంగా దెబ్బతిన్నాయి. నాలుగునెలతానికిపైగా డౌ కుప్ప కూలడంతోనే తొమ్మిదేళ్ల బుల్‌రన్‌కు అంతరాయం కలిగింది. డౌజోన్స్ 4.15శాతం నష్టపోతే, ఎస్ఎండ్‌పి 500 100.66పాయింట్లు నష్టపోయిం ది. నాస్‌డాక్ కాంపోజిట్ 274.83 పాయింట్లవద్ద నిలిచింది. ఈ ప్రభావం భారతీయ మార్కెట్లపై చూపించి సుమారు పదిలక్షలకోట్ల వరకూ ఇన్వెస్టర్ల సంపద ఆవిరి అయిందని చెప్పాలి. ఇకవచ్చేవారం చూస్తే ఆర్థిక గణాంకాలు, విదేశీ మార్కెట్ల కీలకమని తెలుస్తోంది. వీటితోపాటుగా ముడి చమురుధరలు, డాలర్ రూపాయి మారకం విలువలు సైతం కొంతమేర ప్రభావంచూపిస్తాయి. వీటితోపాటు అంతర్జాతీయంగా నెలకొనే భౌగోళిక పరిస్థితులు, దేశీయంగా నెలకొంటున్న ఆర్థికరంగ సమస్యలు కూడా ఒకింత కారణం అవుతాయి.

విదేశీ మార్కెట్ల ధోరణులే కీలకం!



ముంబయి, ఫిబ్రవరి 10: దేశీయ స్టాక్‌మార్కెట్లకు వచ్చే వారం ప్రధానంగా స్థూల ఆర్థిక గణాంకాలు, విదేశీ మార్కెట్లలో నెలకొనే పరిస్థితులు వంటి అంశాలే ప్రభావితం చేయనున్నాయి. ఇప్పటికే ఫెడరల్ రిజర్వుసహా పలు దేశాల కేంద్ర బ్యాంకులు వడ్డీరేట్ల పెంపు బాటను అనుసరించనున్న అంచనాలతో ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు పతనమవు తున్నాయి. అమెరికా మార్కెట్లయితే గత రెండేళ్ల లోలేని విధంగా గడిచిన వారం 5శాతం కుప్ప కూలాయి. వెరసి బేర్ దశలోకి ప్రవేశించినట్లు పలు వురు నిపుణులు పేర్కొంటున్నారు. అయితే వారాం తాన అమెరికా మార్కెట్లు 1.5శాతం పెరిగింది. జనవరి నెలకు వినియోగ ధరల ఆధారిత ద్రవ్యో ల్బణ గణాంకాలను ప్రభుత్వం సోమవారం విడు దల చేయనుంది. ఇదేరోజు డిసెంబరు నెలలో పారిశ్రామికోత్పత్తి ప్రగతి వివరాలను సైతం వెల్లడిం చనుంది. 2017 డిసెంబరులో సిపిఐ 5.21శాతం ఎగిసింది. ఇక నవంబరులో ఐఐపి 8.4శాతం పురోగమించింది. ఈ బాటలో జనవరికి టోకు ధర ల ద్రవ్యోల్బణ గణాంకాలను ప్రభుత్వం బుధవారం 14న తెలియజేయనుంది. 2017 డిసెంబరులో డబ్ల్యుపిఐ 3.58శాతం పెరిగింది. సిపిఐ, ఐఐపి, డబ్ల్యుపిఐ గణాంకాలు రిజర్వ్‌బ్యాంకు చేపట్టే పరపతి సమీక్షలపైప్రభావం చూపే సంగతి తెలిసిందే. గత పాలసీ సమీక్షలో యథాతథరేట్ల అమలుకే కట్టుబడ్డ ఆర్‌బిఐ ఇకపై వడ్డీరేట్లు తగ్గింపు బాట నుంచి పెంపు బాట వైపునకు మళ్లే సంకే తాలు వెలువరించింది. దీంతో ఇన్వెస్టర్లు ధరల తీరును నిశితంగా గమనించనున్నట్లు నిపుణులు పేర్కొంటున్నారు. వచ్చేవారం పలు బ్లూచిప్స్ మూడవ త్రైమాసికం అక్టోబర్-డిసెంబరు పనితీరు ను వెల్లడించనున్నాయి. అమరరాజా, కేఆర్‌బి, కోల్‌ఇండియా శనివారం ఫలితాలు ప్రకటించనుం డగా, బ్రిటానియా, బ్యాంక్ ఆఫ్ ఇండియా, గెయిల్ 12న, ఎన్‌టిపిసి, ఎస్ఎండిసి 13, గ్రాసిమ్, గోద్రెజ్ ఇండస్ట్రీస్, జెట్‌ఎయిర్‌వేస్, నెస్లే, సన్‌ఫార్మా, టాటా పవర్ 14న పనితీరును వెల్లడిం చనున్నాయి. జపాన్ జిడిపి గణాంకాలు 13న వెలువడనుండగా, జనవరి నెలకు యూఎస్ సిపిఐ 14న తెలియనుంది. వీటితోపాటు ముడిచమురు ధరలు, విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల పెట్టుబడు లు, డాలరుతో మారకంలో రూపాయి కదలికలు వంటి పలుఅంశాలు దేశీయ స్టాక్ మార్కెట్లలో ట్రెండ్ ను నిర్దేశించనున్నట్లు విశ్లేషకులు తెలియజేశారు.

వెన్‌కాబ్ ధరలు		
Mobile No. 9849219870		
(రూ. కిలోకు)		(Rs. Per Kg)
ఫామ్‌గేట్	(Farmgate)	68
డ్రెస్డ్	(Dressed)	90
విత్ స్కిన్	(with skin)	131
స్కిన్‌లెస్	(Skinless)	149

గుడ్ల ధరలు		
Ph:040-23234068		
నెక్ రేట్లు (11 - 2 - 2018)	NECC RATES	
వందకు, రూ.లలో	Rs.per 100 eggs	
హైదరాబాద్	345	Hyderabad
(రిటైల్ ధర రూ. 4.05)	(Retail Price Rs.4.05)	
విజయవాడ	335	Vijayawada
గోదావరి	335	Godavari
విశాఖపట్నం	340	Visakha
వరంగల్	347	Warangal
చిత్తూరు	373	Chittoor
చెన్నై	380	Chennai
ముంబయి	390	Mumbai
న్యూఢిల్లీ	365	New Delhi
కోల్‌కతా	373	Kolkata
బెంగళూరు	365	Bangalore
నమక్కల్	365	Namakkal

బులియన్ ధరలు	10 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30480	30790
22 క్యారెట్లు (10గ్రా)99.5	28600	28910
వెండి .999 (కేజి)	40752	41547
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30470	30750
22 క్యారెట్లు (10గ్రా)99.5	28590	28870
వెండి .999 (కేజి)	40741	41532
చెన్నయ్		
24 క్యారెట్లు(10గ్రా)	30460	30770
22 క్యారెట్లు (10గ్రా)	28580	28890
వెండి బార్ (కేజి)	40733	41566
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	30500	30810
22 క్యారెట్లు (10గ్రా)	28620	28930
వెండి (కేజి)	40764	41570
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30460	30770
22 క్యారెట్లు (10గ్రా)99.5	28580	28890
వెండి .999 (కేజి)	40752	41547
విశాఖపట్నం		
24 క్యారెట్లు(10గ్రా)	30460	30770
22 క్యారెట్లు	28580	28890
వెండి బార్ (కేజి)	40752	41547

విదేశీ ఎక్స్ఛేంజీల్లో దేశీయ సూచీల ట్రేడింగ్ నిలిపివేత



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: ఇన్వెస్టర్ల పెట్టుబడులు విదేశీ మార్కెట్లకు తరలిపోకుండా, ఇకపై అంతర్జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజీల్లో తమ సూచీల ట్రేడింగ్‌ను నిలిపివేయాలని మూడు ప్రధాన స్టాక్ ఎక్స్ఛేంజీలు నిర్ణయించుకున్నాయి. మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి ఆదేశాల మేరకు ఎన్ఎస్ఇ, బిఎస్ఇ, మెట్రోపాలిటన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా (ఎంఎస్ఇఐ) ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. సింగపూర్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎస్‌జిఎక్స్) తాజాగా నిఫ్టీ 50లో భాగమైన కంపెనీల స్టాక్స్ ఫ్యూచర్స్‌లో కూడా ట్రేడింగ్ ప్రారంభించిన నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. విదేశీ ఎక్స్ఛేంజీలలో దేశీయ సూచీల ట్రేడింగ్ నిలిపివేతకుగాను తదితర ఎక్స్ఛేంజీల ధోరణులతో, దేశ మార్కెట్ల నుంచి లిక్విడిటీ విదేశీ మార్కెట్లకు తరలిపోయే అవకాశం ఉందనే ఆందోళన నెలకొంది. విదేశీ ఎక్స్ఛేంజీలు, ట్రేడింగ్ ప్లాట్‌ఫాంల డెరివేటివ్ ట్రేడింగ్‌కి సంబం ధించి సూచీలు, స్టాక్స్ ధరల వివరాలను అందిం చేందుకు కుదుర్చుకున్న లైసెన్సింగ్ ఒప్పందాలను తక్షణమే రద్దు చేసుకుంటున్నట్లు మూడు ఎక్స్ఛేంజీలు సంయుక్త ప్రకటనలో తెలిపాయి.

రూ.991కే విమాన టిక్కెట్



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: దేశీయఎయిర్‌లైన్‌సంస్థ గోఎయి ర్ అతితక్కువ ధరకే విమాన టిక్కెట్ ఆఫర్‌ను ప్రకటిం చింది. ఈఆఫర్ కింద టిక్కెట్‌ను రూ.991కే విక్రయించ నున్నట్లు పేర్కొంది. ఈ ఆఫర్ కింద కస్టమర్లను గోఎయిర్ ఆఫర్ చేస్తున్న టిక్కెట్లను 2018 ఫిబ్రవరి 20 వరకు బుక్ చేసుకోవచ్చు. హెచ్‌డిఎఫ్‌సి డెబిట్, క్రెడిట్ కార్డుల ద్వారా టిక్కెట్లను బుక్ చేసుకునే వారికి అదనం గా 10శాతం డిస్కౌంట్ అందుబాటులో ఉండనుందని గోఎయిర్ వెబ్‌సైట్ పేర్కొంది. అయితే 'జిఒహెచ్‌డిఎఫ్‌సి 10' ప్రోమో కోడ్‌ను కస్టమర్లు వినియోగించాల్సి ఉం టుంది. ఈ ఫిబ్రవరిలో అతి తక్కువ ధరలను ఎంజాయ్ చేయండి. రూ.991కే విమాన ప్రయాణాన్ని ఆస్వాదిం చండి. 'జిఒహెచ్‌డిఎఫ్‌సి10' ప్రోమో కోడ్ వాడి హెచ్‌డి ఎఫ్‌సి బ్యాంకు డెబిట్, క్రెడిట్ కార్డుల ద్వారా టిక్కెట్లను బుక్ చేసుకున్న వారికి 10శాతం తగ్గింపు లభిస్తోంది. 2018 ఫిబ్రవరి 20 వరకు ఈ ఆఫర్ అందుబాటులో ఉంటుంది. ఇప్పుడే బుక్ చేసుకోండి అంటూ గోఎయిర్ తెలిపింది. బాగ్డోగ్ర నుంచి గౌహతికి విమాన టిక్కెట్ ధర రూ.991నుంచి ప్రారంభమవుతుంది. గౌహతి నుంచి బాగ్డోగ్రకు టిక్కెట్ ధరను రూ.1299కు, కొచ్చి నుంచి బెంగళూరుకు రూ.1390కు, హైదరాబాద్ నుంచి చెన్నైకి రూ.1399కు, కొచ్చి నుంచి చెన్నైకి రూ.1540కి, పాట్నా నుంచి రాంచికి రూ.,1560కు, చెన్నై నుంచి కొచ్చికి రూ.1653కు,హైదరాబాద్‌నుంచిబెంగళూరుకు రూ.1731కు టిక్కెట్లను గోఎయిర్ ఆఫర్ చేస్తోంది. ఈ ఆఫర్ స్టాండర్డ్ క్యాన్సిలేషన్, రిబుకింగ్ పాలసీ అమల్లో ఉంటుంది. ఈ ఆఫర్ కింద పరిమిత సీట్లు మాత్రమే అందుబాటులో ఉంటాయని, గ్రూప్ డిస్కౌంట్‌కు ఈ ఆఫర్ వర్తించదు. ఇన్‌ఫాంట్ బుకింగ్‌కు ఇది అందుబాటులో ఉండదు.

మీట్ అండ్ గ్రీట్‌లో అమితాబ్ బచ్చన్

హైదరాబాద్, ఫిబ్రవరి 10: ఎన్‌ఆర్ గ్రూప్ అగర్బత్తి బ్రాండ్ సైకిల్ ప్యూర్, తన కస్టమర్లకోసం నిర్వహిం చిన మీట్అండ్‌గ్రీట్ కార్యక్రమంలో అమితాబ్ బచ్చన్ తన అభిమానులమధ్య సందడిచేశారు. ఎన్‌ఆర్ గ్రూప్ బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్న ఆయన ముంబైలో జరి గిన మీట్ ది లెజెండ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. గత సంవత్సరం ఆగస్టు నుంచి అక్టోబరు వరకు జరిగిన కార్యక్రమంలో సంస్థ ప్రొడక్టుల విక్రయించిన 50మందికిపైగా విజేతల్ని ఎంపికచేసి వారికి అమితాబ్‌బచ్చన్‌తో భేటీ అయ్యేలా సంస్థ ఏర్పాటు చేసింది. తమ బ్రాండ్ పార్టనర్‌గా కొంత సైకిల్ ప్యూర్ అగర్బత్తి ఈకార్యక్రమాన్ని నిర్వహించింది.

టాబ్లెట్స్ ఇండియా నుంచి కొత్త బ్రాండ్

హైదరాబాద్, ఫిబ్రవరి 10: భారతదేశంలో 2002 నుంచి కడా ప్రొడక్టులను అందించడంలో అగ్ర గామిగా ఉన్న టాబ్లెట్స్ఇండియా లిమిటెడ్ తాజాగా మరోవినూత్న ప్రొబయోటిక్ ప్రొడక్టునేట్‌ను దేశవ్యాప్తం గా మార్కెట్‌లోకి ప్రవేశ పెట్టింది. తద్వారా తన పోర్ట్ ఫోలియోను మరింత విస్తృతం చేసుకుంది. జనవరిక్ అగ్రగామి మొరిసాగా మిల్స్ ఇండస్ట్రీ కంపెనీ ప్రొబయోటిక్ బైపిడా బ్యాక్టీరియమ్ బ్రెవ్ ఎం-16వి ను ఇదిఅభివృద్ధి చేయబడింది. ఎన్సోఫ్లర పరిశోధ న ఆధారంగా ఇది రూపుదిద్దుకుంది. నవజాత శిశువు ల్లో రోగనిరోధకశక్తి అభివృద్ధి చేయడంలో ఎంతో స్పందనను మాడ్యులేట్ చేసేందుకు ఇది తోడ్పడుతుం ది. టాబ్లెట్స్‌ఇండియా సంస్థ ఇప్పటికే కడుపు, జనేంద్రి య, దంత, జీర్ణ సంబంధిత ఉపశమనాలు అందిస్తోంది.

విదేశీ ఖజానా కళకళ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: భారత్ విదేశీ కరెన్సీ నిల్వ లు 4.12 బిలియన్ డాలర్లుపెరిగాయి. ఈనెల 2వ తేదీతోముగిసిన వారంలో భారత్ విదేశీ కరెన్సీ నిల్వలు 421.91 బిలియన్ డాలర్లకు పెరిగాయి. అంతకుముందువారంలో 417.78 బిలియన్ డాలర్లుగా ఉన్న సంగతి తెలిసిందే. విదేశీ కరెన్సీ ఆస్తులు, బంగారం నిల్వలు, స్పెషల్‌డ్రాయింగ్‌రైట్స్, ఆర్‌బిఐ ఐఎంఎఫ్‌వద్ద ఉన్న రిజర్వుస్థాయిలను తేటతెల్లంచేస్తాయి. ఇక విభాగాల ద్వారా చూస్తే విదేశీ కరెన్సీ ఆస్తుల దాదాపు నాలుగు శాతం పెరిగాయి. 3.02 బిలియన్ డాలర్లు పెరిగి 396.76 బిలియన్ డాలర్లకు పెరిగాయి. అమెరికా డాలర్‌తో పోలిస్తే విదేశీ కరెన్సీ ఆస్తులు



సుమారు 20-30శాతంగా ఉన్నాయి. అమెరికా ట్రెజరీ బాండ్లలో పెట్టుబడులు, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల్లో బాండ్లు, విదేశీ, కేంద్ర, వాణిజ్యబ్యాంకుల్లో డిపాజిట్లు వంటివికూడా ఈకోవకువస్తాయి. అదేవిధంగా దేశ బంగారం నిల్వలు సైతం 1.09బి ఇలియన్ డాలర్లు పెరిగి 21.51 బిలియన్‌డాలర్లకు చేరాయి. ఇక స్పెషల్‌డ్రాయింగ్ రైటులు 3.2 మిలియన్‌డాలర్లు ఎగిసి 1.54 బిలియన్‌డాలర్లకు చేరాయి. ఐఎం ఎఫ్ వద్ద దేశ రిజర్వుస్థాయి 4.3 మిలియన్ డాలర్లుపెరిగి 2.08బిలియన్ డాలర్లకు చేరాయి.

పన్ను ఎగవేతదారుల నుంచి భారీ వసూళ్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: పన్ను ఎగవేతదారులకు ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వం చుక్కలు చూపిస్తోం ది. బ్యాంకు ఖాతాలు, రెండు లక్షలు దాటిన ఆర్థిక వ్యవహారాలకు పాన్‌కార్డును తప్పనిసరి చేయడంతో, దాంతో పాటు ఆధార్ లింక్ చేయడం వంటి వాటితో పన్ను ఎగవేతదారులకు ప్రభుత్వం గండికొడుతోంది. తాజాగా అధనపు రిటర్నులలో రూ.1.7కోట్లు ఫైల్ చేశారని, దీంతో మొత్తం ప్రభుత్వం డిసెంబరు వరకు రూ.26,500కోట్లు ఆర్జించినట్లు తెలిపింది. ఇన్-హౌజ్ సమాచారంతోనే నాన్-ఫైలర్స్‌ను ఆదా యపు పన్ను శాఖ గుర్తిస్తుందని ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ పార్లమెంట్‌కు తెలిపారు. ఈ డేటాను టిడిఎస్, టిసిఎస్ ద్వారా సేకరించిన ఎక్కువ విలువ ఉన్న లావాదేవీ లతో ట్యాలీ చేయనున్నట్టు పేర్కొన్నారు. ప్రస్తుతం పాన్‌నంబర్‌ను రూ.2లక్షలకు పైన జరిపిన లావా దేవీలు ప్రాపర్టీ, షేర్లు, బాండ్లు, ఇన్సూరెన్స్, విదేశీ ప్రయాణం వంటి అన్నింటికీ తప్పనిసరి చేసినట్లు చెప్పారు. గతేడాది 35లక్షల నాన్-ఫైలర్స్‌ను గుర్తించా మని, ఆ ముందు ఏడాది ఈసంఖ్య 67లక్షలుగా ఉండే దని ఆదాయపు పన్ను శాఖ తెలిపింది. నాన్-ఫైలర్స్‌ను గుర్తించిన అనంతరం వారి కేటగిరీలకు కేసులను వర్గీకరించి, మానిటర్ చేస్తున్నట్లు అరుణ్‌జైట్లీ తెలిపారు. రిటర్నులు ఫైల్ చేయాలని టార్గెట్ చేసిన గ్రూప్‌లకు టెక్స్ట్ మెసేజ్‌లు, ఇ-మెయిల్స్‌ను పంపుతున్నట్లు కూడా పేర్కొన్నారు. వారిస్పందనలను పరిశీలిస్తున్నామని చెప్పారు. ప్రాజెక్ట్ ఇన్‌సైట్ అనే కొత్త మెకానిజం ద్వారా మరింత కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

4జి టు 5జి..ఇవిగో స్మార్ట్‌ఫోన్లు!



ముంబై, ఫిబ్రవరి 10: 2జి శకం ముగిసింది. 3జి కూడా ముగిసిపోయి కాలం 4జి వైపు పరుగులు పెడుతోంది. అయితే త్వరలో 4జి శకం కూడా ముగిసిపోయి 5జి వైపు అడుగులు వేగంగా పడే అవకాశాలు కనిపిస్తున్నా యి. 2019లో 5జి స్మార్ట్‌ఫోన్లు మార్కెట్‌లోకి ప్రవేశం చనున్నట్లు తెలుస్తోంది. క్వాల్‌కామ్, ఇంటెల్ రెండూ కూడా కొన్ని నెలల నుంచి దీనిపై ట్రయల్స్ నిర్వహి స్తున్నాయని, 2018 చివరి వరకు, 2019 ప్రారం భంలో 5జి కేబుల్ తొలి స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లోకి రాను న్నట్టు పేర్కొన్నాయి. 2019లో స్నాప్‌డ్రాగన్ ఎక్స్50 5జి మోడెమ్స్‌తో స్మార్ట్‌ఫోన్లను విడుదల చేసేందుకు 18 ఫోన్ తయారీ దారి కంపెనీలతో కలిసి పనిచేస్తున్నట్టు క్వాల్‌కామ్ ప్రకటించింది. ఈ కంపెనీల్లో నోకియా, హెచ్‌ఎం డి, సోనీ, షియోమి, ఒప్పో, వివో, హెచ్‌టిసి, ఎల్‌జి, ఆసస్, జడ్‌టిఇ వంటి కంపెనీలు న్నట్లు పేర్కొంది. ఈ అన్ని కంపెనీలు కమర్షియల్ వాడ కం కోసం 2019లో 5జి డివైజ్‌లను విడుదల చేస్తు న్నట్లు తెలిపింది. అంతేకాకుండా స్నాప్‌డ్రాగన్ ఎక్స్ 50 మోడెమ్స్‌ను విడుదల చేసినట్లు కూడా ధృవీకరించింది. తర్వాత తరం 5జి మొబైల్ అను భవాన్ని తన విని యోగదారులకు అందించడానికి క్వాల్‌కామ్ టెక్నాలజీస్ ఎంతో ఆసక్తితో ఉన్నామని పనిస్తుందని క్వాల్‌కామ్ టెక్నాలజీస్ ఇంక్ మొబైల్, జనరల్ మేనేజర్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అలెక్స్ కటౌజియాన్ తెలిపారు. అయితే 5జి స్మార్ట్‌ఫోన్లను అందించే కంపెనీ జాబితాలో ఆపిల్, శాంసంగ్, హువావే లేకపోవడం గమనార్హం. ఆపిల్‌కు గత ఏడాదిగా క్వాల్‌కామ్‌తో న్యాయ వివాదం నడుస్తోం ది. ఈ నేపథ్యంలో క్వాల్‌కామ్‌తో కలిసి ఆపిల్ పనిచేయ దం లేదనితెలుస్తోంది. ఆపిల్‌తన మోడమ్ ఆర్డర్స్‌ను ఇంటెల్ నుంచి సేకరిస్తుంది. శాంసంగ్ తనసొంత ఎక్సీ నోస్ చిప్‌సెట్‌లో 5జి మోడెమ్స్‌ను వాడనుంది. క్వాల్‌కామ్ చిప్స్‌ను ఇది వాడటం లేదు. శాంసంగ్ తొలి 5జి చిప్‌ను ఎక్సీనోస్ 5జిగా రిపోర్టులు పేర్కొన్నాయి. ఈ చిప్‌ను ఈ ఏడాది చివరిలో లాంచ్‌చేసే అవకాశాలున్నాయి.

ద్వైపాక్షిక బంధం పటిష్టతకే మోడీ పాలస్తీనా పర్యటన

రమల్లాలో ప్రధాని మోడీకి సాదర స్వాగతం



ప్రధాని నరేంద్ర మోడీకి సాదర స్వాగతం పలుకుతున్న పాలస్తీనా అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్

రమల్లా (పాలస్తీనా), ఫిబ్రవరి 10: ప్రత్యేకరాజ్యంగా అవతరించిన తర్వాత మొట్టమొదటి ప్రధాన మంత్రిగా భారత ప్రధాని నరేంద్ర మోడీ పాలస్తీనాలో పర్యటిస్తున్నారు. తన నాలుగు రోజుల పర్యటనలో భాగంగా పాలస్తీనా రాజధాని రమల్లాకు జోర్డాన్ ఆర్మీ హెలికాప్టర్‌లో వచ్చారు. అమ్మన్ నుంచి నేరుగా రమల్లాకు చేరుకున్నారు. పాలస్తీనా ప్రధాని రమిహమ్‌దల్లా ప్రధానికి సాదరంగా స్వాగతం పలికారు. ప్రధాని మోడీ హెలికాప్టర్‌ను ఇజ్రాయెల్ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన హెలికాప్టర్లు రక్షణగా వచ్చాయి. తన పర్యటన చారిత్రాత్మకమైనదని, రెండు దేశాలమధ్య ద్వైపాక్షిక సహకారం మరింతపెరుగుతుందని రమల్లాకు చేరుకున్న వెంటనే ప్రధాని పేర్కొన్నారు. ప్రధాని మొదటిగా యాసర్ అరాఫత్ స్మృతివాటికను సందర్శించి నివాళులర్పించారు. 2007 నవంబరు 10న ఈ స్మృతివనాన్ని ప్రారంభించారు. పాలస్తీనా అధ్యక్షుడి ప్రాంగణానికి సమీపంలోనే ఈ వాటిక ఉంది. ఇక్కడ ఈ స్మృతి వనాన్ని ముఖతా అని పిలుస్తున్నారు. అక్కడే అరాఫత్ మ్యూజియమ్‌ను సందర్శించారు. తదనంతరం ఆ దేశ అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్ ప్రధాన మంత్రిని అధికార లాంఛనాలతో స్వాగతం పలికారు. ఇద్దరు నేతలు పరస్పరం కౌగలించుకున్న తర్వాత రెండుదేశాల జాతీయ గీతాలను ఆలపించి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఇద్దరు నేతలు అధ్యక్ష భవనంలోనికి వెళ్లారు. అధికారిక చర్చల అనంతరం వారు ద్వైపాక్షిక ఒప్పందాలపై సంతకాలు చేస్తారు. తదనంతరం ఒకమీడియా సమావేశంలో పాల్గొని వివరాలు వెల్లడిస్తారు. ఆర్చి బిషప్ కేథలిక్ చర్చి పులోస్ మార్కుజో, ఆధ్యాత్మిక నేతలు అల్‌అక్సా మసీదు పెద్దలు కూడా మోడీని కలుసుకునేందుకు ముఖాతాకు వచ్చారు. అంతర్జాతీయ సమాజంలో భారత్ అత్యంత గౌరవప్రదమైన దేశమని పాలస్తీనా, ఇజ్రాయెల్‌మధ్య బహుళదశల సంప్రదింపులపరంగా భారత్ కీలక కృషిచేసిందని, ఒక తుది ఒప్పందానికి వచ్చేముందు భారత్ కృషి ఎంతో కీలకమని అన్నారు. మోడీ పర్యటనతో అబ్బాస్ మాట్లాడుతూ భారత్-పాలస్తీనామధ్య ఉన్న సుదీర్ఘకాల బంధానికి ఈ పర్యటన మరింత పటిష్టత చేకూరుస్తుందని అన్నారు. గతేడాది ఇజ్రాయెల్ పర్యటించిన మోడీ రమల్లాకు రాలేదు. ఆయన పర్యటన ఒక్క ఇజ్రాయెల్‌కే పరిమితం కావడంతో భారత్ పాలస్తీనా సంబంధాలపట్ల సందేహాలు వ్యక్తమయ్యాయి. ఈసారి మోడీ ఇజ్రాయెల్‌ను కాదని నేరుగా రమల్లాకు వచ్చారు. ఇజ్రాయిల్ పాలస్తీనాల మధ్య పరస్పర సంబంధాలను పెంపొందించేందుకు కృషిచేస్తున్నారు. జెరూసలెంను ఇజ్రాయెల్ రాజధానిగా అమెరికాఅధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన తర్వాత మోడీ పాలస్తీనా పర్యటన మరింత ఉత్కంఠకు తెరలేపింది. అమెరికా ఏకపక్ష నిర్ణయంగా జెరూసలెంను ఇజ్రాయెల్ రాజధానిగా పేర్కొనడాన్ని ఐక్యరాజ్యసమితి లో సవాల్ చేసింది. మొత్తం 128 దేశాలు భారత్‌తోపాటు అమెరికా నిర్ణయాన్ని కాదన్నాయి. ట్రంప్ నిర్ణయం పాలస్తీనియన్లకు ఆగ్రహం రప్పించింది. మధ్యతూర్పు ప్రాంతంలో నిరసన ప్రదర్శనలు మిన్నంటాయి. ఈ నిర్ణయంవల్ల ఈ ప్రాంతంలో మరింత అస్థిరత చోటు చేసుకుంటుందని అన్నారు. మధ్యతూర్పుదేశం శాంతిచర్చల విధానాల్లో భారత్ జోక్యం అనివార్యం అవుతుందని ఇటీవలికాలంలో పాలస్తీనా అధ్యక్షుడు పలుసార్లు ప్రస్తావించారు కూడా. భారత్‌మాత్రం ఇజ్రాయెల్, భవిష్యత్ పాలస్తీనా దేశం శాంతియుతంగా సర్దుకుంటాయన్న భావనతో ఉంది. ఈ రెండు దేశాలు వేటికవి స్వతంత్ర దేశాలుగా వ్యవహరిస్తూ పరస్పరం శాంతి యుతంగా కొనసాగాలన్న భావన ప్రపంచ దేశాల్లో సైతం వ్యక్తమవుతోంది. పాలస్తీనియన్లుమాత్రం జెరూసలెంను తమ భవిష్యత్ రాజధాని కావాలని కోరుకుంటున్నారు.

స్వతంత్ర పాలస్తీనాను త్వరలోనే చూస్తాం

పాలస్తీనాలో ప్రదాని నరేంద్ర మోడీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: భారత్‌పరంగా సర్వసత్తాక సార్వభౌమత్వం కలిగిన పాలస్తీనాను త్వరలోనే చూస్తుందని ఆ దిశగా పాలస్తీనా వృద్ధిని సాధిస్తుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వెల్లడించారు. అరబ్బేతర దేశాల్లో పాలస్తీనాను గుర్తించిన మొట్టమొదటి దేశం భారత్ కావడం గమనార్హం. పాలస్తీనాతో దౌత్యసంబంధాలు నెరపుతూ ఆ దేశంతో నిత్యం సంబంధాలు కొనసాగిస్తూనే ఉంది. ప్రధాని నరేంద్ర మోడీ నాలుగుదేశాల పర్యటనల్లో పాలస్తీనా కూడా ఉండటం ఆ దేశానికి భారత్ ఇస్తున్న దౌత్య ప్రాధాన్యతకు నిదర్శనంగా పాలస్తీనా వాసులు పేర్కొంటున్నారు. పాలస్తీనా అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్‌ను కలిసిన అనంతరం మోడీ ఆదేశంలో మూడు గంటలపాటు గడిపారు. ఈ సందర్భంగా పాలస్తీనా అధ్యక్షుడు ఆ దేశ అత్యున్నత గౌరవ పురస్కారం 'గ్రాండ్‌ఖకాలర్'ను ప్రధానం చేసారు. భారత్ పాలస్తీనాలమధ్య అత్యున్నత స్థాయి దౌత్యసంబంధాలను పునరుద్దరించి వాటిని కొనసాగిస్తున్న భారత్ ప్రధానిని ప్రశంసిస్తూ ఈ పురస్కారాన్ని అందచేసారు. జోర్డాన్ రాజధాని అమ్మన్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో రమ్లాకు వచ్చిన ప్రధాని ఆ దేశ అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్‌తో విస్తృత స్థాయిచర్చలు జరిపారు. పాలస్తీనా ప్రజలపై భారత్ అన్ని జాగ్రత్తలు తీసుకుంటుందని పాలస్తీనా అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్‌కు ప్రధాని మోడీ పూర్తి భరోసా ఇచ్చారు. సత్వరమే పాలస్తీనా స్వేఛ్చా దేశంగా అవతరిస్తుందని శాంతియుత మార్గంలోనే వస్తుందని అన్నారు. పాలస్తీనాలో శాంతి, స్థిరత్వం నెలకొంటుందని, చర్చలద్వారానే శాశ్వత పరిష్కారం లభిస్తుందని విశ్వసిస్తున్నట్లు మోడీ వెల్లడించారు. దౌత్యబంధం, దూరదృష్టితోనే హింస ఇతర ఉద్రిక్తతల నుంచి బైటపడగలమని అన్నారు. అయితే అదేమీ అంత సులువైనది కాదని, సుదీర్ఘ వాతావరణం అనంతరమే సాధించగలమని మోడీ వెల్లడించారు. భారత్ పాలస్తీనాలమధ్య రమల్లాలో ఒప్పందాలు జరిగాయి. సంప్రదింపులకు భారత్‌తో తాము సిద్ధమేనని అబ్బాస్ వెల్లడించారు. అంతర్జాతీయశక్తుల్లో, అలీన ఉద్యమంలో భారత్‌పాత్ర కీలకమని అలీన దేశాల్లో శాంతిస్థాపనకు భారత్ కృషికీలకమని పాలస్తీనా అధ్యక్షుడు పేర్కొన్నారు. 1967 నాటి మార్గదర్శకాలకు అనువుగా రెండు దేశాల మధ్య స్వేఛ్ఛాయుత వాతారణం అలుముకునేందుకు వీలుగా సంప్రదింపులకు తాము సిద్ధమేనని అబ్బాస్ వెల్లడించారు. పాలస్తీనా ప్రభుత్వం తనకు 'గ్రాండ్' కాలర్ పురస్కారం అందించడంపట్ల మోడీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ పురస్కారం భారత్‌కు లభించిన అరుదైన గౌరవమని పాలస్తీనాతో మైత్రికి చిహ్నంగా నిలతిచిందని అన్నారు. భారత్ విదేశాంగ విధానంలో పాలస్తీనా అగ్రభాగాన నిలిచిందని మోడీ వెల్లడించారు. పాలస్తీనాలో దౌత్యకార్యాలయం నిర్మాణానికి భారత్‌బముందుకు వస్తుందన్నారు. ఈ ఏడాదినుంచే భారత్ పాలస్తీనాలమధ్య విద్యార్థుల మార్పిడి జరుగుతుందని, ప్రస్తుతం 50 నుంచి వందమందికి పెంచినట్లు వెల్లడించారు. 2015లో రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ఇజ్రాయెల్‌కు వెళుతూ పాలస్తీనా నగరం రమల్లాకు రోడ్డుమార్గంలో వచ్చారు. పాలస్తీనా నగరంలో ఒక రాత్రి బస చేయడం ఇదే మొదటిసారి అని అప్పట్లో పరిశీలకులు వెల్లడించారు. పాలస్తీనా ఇజ్రాయెల్‌మధ్య సంబంధాలను పటిష్టంచేసేందుకే భారత్ కృషిచేస్తున్నట్లు వెల్లడించారు. పాలస్తీనా ప్రజలకు మౌలిక వనరులు, పూర్తిస్థాయి సౌకర్యాలు అందచేసేందుకే మోడీ పర్యటన ప్రధానంగా సాగిందని అన్నారు. జోర్డాన్‌రాజు కింగ్ అబ్దుల్లా 2ను కలిసిన అనంతరం అక్కడినుంచేనేరుగా హెలికాప్టర్‌లో రమల్లాకు వచ్చారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో కూడా ప్రధాని మోడీ అక్కడి ప్రధాని, ఉపాధ్యక్షుడు షేక్ మహ్మద్ బీన్ రషీద్ ఆల్ మక్తూమ్‌ను కలిసి చర్చలు జరిపారు. అలాగే దుబాయి పాలకులతోపాటు షేక్ మహ్మద్ బీన్ జాయేద్ అల్ నహ్యాన్ అబుదాబీ రారాజునుకూడా కలిసి చర్చలు జరిపారు. అలాగే మోడీ సౌదీలో జరిగే ప్రపంచ ప్రభుత్వ సదస్సులో విశిష్ట అతిథిగా పాల్గొని ప్రసంగిస్తారు. తన నాలుగు దేశాల పర్యటనలో ప్రధాని ఓమన్‌ను కూడా పర్యటిస్తారు. ఓమన్ సుల్తాన్‌ను కలుసుకుని చర్చలు జరుపుతారు. గల్ఫ్ దేశాల్లో సుమారు 90 లక్షల మంది వరకూ భారతీయులు పని చేస్తున్నారు. వీరిలో మూడోవంతు ఒక్క సౌదీలోనే పనిచేస్తున్నారు. గల్ఫ్ దేశాలపరంగా వలసవాదుల్లో భారతీయులే అత్యధికంగా ఉన్నట్లు ఆ దేశాల గణాంకాలే చెపుతున్నాయి.

సుంజువాన్ ఆర్మీ శిబిరంపై మిలిటెంట్ల దాడి

జెసి అధికారి మృతి - ఆరుగురికి గాయాలు



శ్రీనగర్, ఫిబ్రవరి 10: జమ్ములోని సుంజువాన్ ఆర్మీ శిబిరంపై మిలిటెంట్లు ఒక్కసారిగా దూసుకువచ్చి కాల్పులు జరపడంతో ఒక జూనియర్ కమిషన్ అధికారి చనిపోగా, మరో ఆరుగురు తీవ్ర గాయాల పాలయ్యారు. శనివారం తెల్లవారు జామునే ఈ దాడి జరిగింది. జైషే మహ్మద్ (జెఇఎం) మిలిటెంట్లు ఈ దాడుల్లో పాల్గొన్నట్లు అధికారులు పేర్కొన్నారు. అఫ్జల్‌గురు వర్ధంతి సందర్భంగా మళ్లీ దాడులు జరగవచ్చని ఇంటిలిజెన్స్ ఏజెన్సీలు ఇప్పటికే హెచ్చరించాయి. ఆర్మీ శిబిరాలనే లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తాయని ఇంటిలిజెన్స్ సంస్థలు వెల్లడించాయి. ఈ నెల 9న గురు వర్ధంతిని మిలిటెంట్లు నిర్వహిస్తున్నారు. జమ్ముకాశ్మీర్‌లో ఈ దాడులుకొత్తేమీకాదు. గత ఏడాదినుంచి చూస్తుంటే ఏడు పర్యాయాలు ఆర్మీ శిబిరాలపై దాడులు నిర్వహించాయి. ఈఏడాది జనవరి 15వ తేదీ జరిగిన దాడిని సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టింది. కాశ్మీర్‌లోని యూరి సెక్టార్‌లోని వాస్తవాధీన రేఖ వెంబడి జరిపిన దాడుల్లో ఐదుగురు ఆత్మాహుతి సభ్యులను మట్టుపెట్టింది. ఆయుధ సామగ్రి ఎకె-47 రైఫిళ్లు, మూడు అన్‌బ్యారెల్ గ్రేనేడ్ లాంచర్లు, 38 యుబిజిఎల్ గ్రేనేడ్లు, 23 హ్యాంగ్ గ్రేనేడ్లు, తొమ్మిది తీవ్రస్థాయి పేలుడు సామగ్రి ఇతరయుద్ధ సామగ్రిని స్వాధీనంచేసుకుంది. గత ఏడాది డిసెంబరు 31వ తేదీ ఐదుగురు సిఆర్‌పిఎఫ్ సిబ్బందిని మిలిటెంట్లు మట్టుపెట్టారు. పుల్వామాజిల్లాలోని మిలిటరీ శిబిరంపై సాయుధ దుండగులు పెద్ద సంఖ్యలో కాల్పులుజరిపి దాడులకు తెగబడ్డారు. స్థానిక ఉగ్రవాదులే ఈ దాడులు చేసారని అయితే పాకిస్తాన్ కేంద్రంగా ఉన్న జైషే మహ్మద్ తామే చేసినట్లు చెపుతోంది. సైనికుల్లో ఒకరు చనిపోయారు. మిగిలిన నలుగురికి బుల్లెట్ గాయాలయ్యాయి. డిసెంబరు నాల్గవ తేదీ మిలిటెంట్లు ఒక ఆర్మీకాన్వాయ్‌పై కాల్పులుజరిపారు. శ్రీనగర్‌కు వెళుతున్న ఈ కాన్వాయ్‌పై ఖ్వాజిగండ్‌వద్ద కాల్పులు జరిపితే ఒక సైనికుడు చనిపోయారు. మరొకరికి తీవ్రగాయాలయ్యాయి. సెక్యూరిటీ దళాలు మొత్తం ఏరియాను మూసివేసి మిలిటెంట్లకోసం గాలిపుంఉలు జరిపారు. తదనంతరం ఎన్‌కౌంటర్ జరగడంతో ముగ్గురు ఎల్ఇటి మిలిటెంట్లు ఇద్దరు పాకిస్తానీలు చనిపోయారు. అమర్‌నాథ్ యాత్రికులపై వీరు జూలై 2017లో దాడులుచేసారని రక్షణ శాఖ వెల్లడించింది. అయితే ఒక మిలిటెంట్ ఈ ప్రాంతంనుంచి తప్పించుకోగలిగాడు. తదనంతరం అనంతనాగ్ ప్రసూతి ఆసుపత్రి నుంచి పోలీసులు ఆతడిని అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత గత ఏడాది అక్టోబరు 10వ తేదీ కొందరు మిలిటెంట్లు సైన్యం కంపెనీ ఆపరేటింగ్ బేస్‌పై దాడి చేసారు. అరుణాచల్‌ప్రదేశ్‌లోని నియాసాలో ఉదయం పూటనే ఈ దాడులుచేసారు. ఈ దాడిలో ఎలాంటి విఘాతం జరగలేదని పోలీసులు వెల్లడించారు. ఎన్ఎస్‌సిఎన్‌కె తీవ్రవాదులు ఈ దాడికి పాల్పడినట్లు తేలింది. ఒక గ్రూప్ సభ్యులు ఐదు నుంచి పది రౌండ్లు కాల్పులుజరిపారని అంచనా. కోహిమా కేంద్రంగా ఉన్న అధికార ప్రతినిధి చిరన్ జీత్ కోన్వర్ మాట్లాడుతూ తమ సెంట్రీలు ప్రతీకారంగా జరిపిన కాల్పుల్లో దుండగులు పరారయ్యారని చెప్పారు. అలాగే జూన్ మూడవ తేదీ మిలిటెంట్లు శ్రీనగర్‌జమ్ము జాతీయ రహదారిపై మిలిటరీ కాన్వాయ్‌పై దాడిచేసారు. ఇద్దరు సైనికులు చనిపోగా మరో నలుగురు గాయపడ్డారు. అలాగే గత ఏడాది మేనాల్గవ తేదీ ఆర్మీ కాన్వాయ్‌ను మరోసారి దాడిచేసారు. షోపియన్‌జిల్లాలో నాలుగువేల మందివరకూ జొరబాటుదారులు వచ్చినట్లు ఈ తనిఖీల్లో తేలింది. ఒక పౌరుడు, ముగ్గురు రక్షణదళ సిబ్బంది ఈ ఎన్‌కౌంటర్లలో గాయపడ్డారు. గ్రామాల్లో తనిఖీలుచేస్తున్న తరుణంలోనే మిలిటెంట్లు భారీస్థాయిలో కాల్పులకు దిగారు. తిరిగి గత ఏడాది ఏప్రిల్ 27వ తేదీ ముగ్గురు సైనికులు, ఒక ఆర్మీకెప్టెన్‌ను మిలిటెంట్లు చంపివేసారు. దక్షిణ కాశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలో మిలిటెంట్లు తెగబడటంతో కాల్పుల్లో భారత సైనికులు మృతిచెందారు. అయితే ఈ దాడిలో ఇద్దరుమిలిటెంట్లనుసైతం సైనికులు కాల్చివేసారు. పాకిస్తాన్‌నుంచి సరిహద్దుల్లోకి జొరబడటంద్వారా మిలిటెంట్లు భారత్‌లోకి వచ్చారని రక్షణరంగ అధికారులు వెల్లడించారు.

రాఫెల్ డీల్‌ను మీ మిత్రుడికి ఎందుకు కట్టబెట్టారు?

- ప్రధాని మోడీపై రాహుల్ విమర్శల దాడి - కర్ణాటకలో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం



హోస్పేట్, (కర్నాటక), ఫిబ్రవరి 10: రాఫెల్‌జెట్ డీల్‌ను ముందుగా హిందూస్థాన్‌ఏరోనాటిక్స్ నుంచి లాక్కొని తన స్నేహితునికి ఎందుకు ఇవ్వాల్సి వచ్చిందని, ఖచ్చితంగా ఈ డీల్‌లో భారీ అవినీతి జరిగిందని ఎఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. రాఫెల్‌డీల్‌పై ప్రధానమంత్రి స్పందించాలని నోరువిప్పడం లేదెందుకని ఆయన ప్రశ్నించారు. ఎన్నికలకు వస్తున్నకర్నాటక రాష్ట్రంలోని బళ్లారి జిల్లాలో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టిన రాహుల్ ప్రధాని నరేంద్రమోడీపై తన విమర్శల దాడినిపెంచారు. గతంలో యుపిఎ ప్రభుత్వంపై వైఫల్యాలంటూ విమర్శలుచేస్తున్న ప్రధాని మోడీ వెనుకవైపు అద్దంనుంచి చూస్తూ కేంద్రంలో పాలన చేస్తున్నారని ఎద్దేవాచేసారు. జిఎస్‌టి, పెద్ద నోట్ల రద్దులోని వైఫల్యాలను ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడుమాట్లాడుతూ మోడీ వ్యక్తిగతంగా రాఫెల్ కాంట్రాక్టు డీల్‌ను మార్చివేసారని, ఆయన ఫ్రాన్స్ పర్యటనకు సంబంధించి ఇదే మార్పు జరిగిందని, ఈ డీల్‌పై తాను వేసిన మూడుప్రశ్నలకు మోడీ సమాధానం చెప్పాలని డిమాండ్‌చేసారు. దేశంలోనే రాఫెల్ డీల్ అతి పెద్ద అవినీతి కుంభకోణమని పేర్కొన్నారు. మోడీజీ ఫ్రాన్స్‌లోని ప్యారిస్‌కు వెళ్లారని, ఫ్రాన్స్‌లో మోడీజీ స్వయంగా ఈ డీల్‌ను కాంట్రాక్టును మార్చివేసారన్నారు. అంతకుముందు ఈకాంట్రాక్టు రక్షణరంగంలోని ప్రభుత్వరంగ సంస్థ హిందూస్థాన్ ఏరోనాటిక్స్‌కు కేటాయించారని, ఆ సంస్తకూడా భారత వైమానిక దళానికి 70 ఏళ్లుగా విమానాలు తయారుచేస్తోందని అన్నారు. ఇపుడు బెంగళూరు సొంతంగా ఎదిగింది అంటే అది హాల్‌వల్లనేనని ఆయన అన్నారు. మోడీజి రాఫెల్‌కాంట్రాక్టును ఇటు బెంగళూరు, ఇటు హాల్‌నుంచి తీసుకుని ఆయన మిత్రునికి అందించినట్లు వెల్లడించారు. ఏప్రాతిపదికన ఈ కాంట్రాక్టు ఆయన మిత్రుడికిచ్చారో చెప్పాలని ఆయన అన్నారు. హాల్‌నుంచి తీసుకునిప్రత్యేకించి కట్టబెట్టే అవసరం ఏమొచ్చిందన్నారు. బెంగళూరు యువతకు రావాల్సిన ఉపాధిని ఎందుకు కాజేసి మీ మిత్రుడికి ఈ కాంట్రాక్టు ఇచ్చారోచెప్పాలని అన్నారు. కొత్త కాంట్రాక్టులో ఎయిర్‌క్రాఫ్ట్‌ధరలు పెరిగాయా? తగ్గాయా? అన్నది చెప్పాలనిఆయన పేర్కొన్నారు. ప్యారిస్‌లో ఈ నిర్ణయం తీసుకునే సమయంలోభారత రక్షణరంగ మంత్రి గోవాలో చేపలు కొంటున్నారని, రక్షణరంగపరంగా కేబినెట్ కమిటీ ఆమోదం తీసుకున్నారా అని ప్రశ్నించారు. పార్లమెంటులో గంటసేపు మాట్లాడినమోడీ రాఫెల్ డీల్‌పై ఒక్కమాట కూడా మాట్లాడలేదన్నారు. రాహుల్‌గాంధీ తన ఎన్నికల ప్రచార పర్యటనను కర్నాటకలోని బళ్లారి, కోప్పల్, రాయిచూర్, కలబుర్గి ,బీదర్‌జిల్లాల్లోప్రారంభించారు. ఒకప్రత్యేకమైన బస్‌లో ఆయన యాత్రను ప్రారంభించి బహిరంగ ర్యాలీలు, రోడ్‌షోల్లో పాల్గొంటున్నారు. అలాగే రైతులు ఇతరులతో ముచ్చటిస్తున్నారు. గనుల సుసంపన్న బళ్లారినుంచి ఆయన యాత్రను ప్రారంబించారు. 1999లో బళ్లారినుంచే సోనియా పార్లమెంటుకు మొదటిసారి ప్రవేశించారు. అప్పటి బిజెపి నేత సుష్మాస్వరాజ్‌ను ఈ ఎన్నికల్లో ఓడించారు. సోనియా ఆ తర్వాత బళ్లారి స్థానాన్ని వదిల అమేథినే ఎంచుకున్నారు. సుపరిపాలనలో మోడీ ప్రభుత్వ కార్యాచరణ లేదన్నారు. కర్నాటకలో ఆయన పార్టీప్రభుత్వ పాలనలో అవినీతిలోనే ప్రపంచ రికార్డులు బద్దలుకొంట్టిందన్నారు. ఇపుడు మోడీ అవినీతిపైమాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. 74 ఏళ్ల యెడ్యూరప్పను బిజెపిముఖ్యమంత్రి అభ్యర్థిగా ఎంచుకుని కర్నాటకలో బిజెపిమళ్లీ ఎన్నికలకు వస్తోంది. యడ్యూరప్పగతంలోనే అవినీతి ఆరోపణలపై వైదొలిగి తర్వాత సొంతకుంపటి ప్రారంభించారు. గతంగురించి ప్రస్తావించడంమాని తన పనితీరుపైదృష్టిపెట్టాలని సూచించారు. మోడీజీ కేంద్రం అనే వాహనాన్ని వెనుక అద్దంలో చూస్తు నడుపుతున్నారని దీనివల్లనే ఎక్కువప్రమాదాలు జరిగాయన్నారు. వెనుక అద్దంలో చూస్తూ కేంద్రాన్ని నడపడం సాధ్యంకాదన్నది మోడీ తెలుసుకోవాలన్నారు. అందువల్లనేమోడీ జిఎస్‌టి, పెద్దనోట్ల రద్దు వంటి తప్పులు చేసారని రాహుల్ దుయ్యబట్టారు. కర్నాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్యనుంచి సుపరిపాలనపై శిక్షణ తీసుకోవాలన్నారు. గతంగురించి మాట్లాడేందుకు దేశం ఆయన్నుప్రధానిగా ఎన్నుకోలేదని భవిష్యత్తుప్రణాళికలు ఏమిటో చెప్పాలనే ఆయన డిమాండ్‌చేసారు. బళ్లారితో తన తల్లి సోనియా, తనకు ఉన్న అనుబంధాన్ని వివరించారు. బళ్లారి ప్రజలు తన తల్లిని వెన్నంటి నడిచిన అంశాన్ని తన జీవితంలోమరిచిపోలేనని రాహుల్ వెల్లడించారు.

ఎన్‌డిఎ హాయాంలో దిగజారిన ఆర్ధికవృద్ధి



కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి చిదంబరం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: ఎన్‌డిఎ ప్రభుత్వ హయాంలో ఆర్థికవృద్ధి దిగజారుతోందని, ఈప్రభుత్వ హయాంలో వృద్ధిరేటు సందేహంగా ఉందని కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి పి.చిదంబరం పేర్కొన్నారు. యుపిఎ పదేళ్ల సగటుకంటే కూడా ఎన్‌డిఎ ప్రభుత్వ వృద్ధిరేటు అత్యంత తక్కువగా ఉందని మరింతగా దిగజారుతున్నదని పేర్కొన్నారు. ప్రపంచ బ్యాంకు మాజీ ఆర్థికవేత్త కౌశిక్‌బసు స్వయంగా భారత్ వృద్ధిరేటు 30ఏళ్ల సగటుతోచూస్తే తక్కువగా ఉందని అయితే ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ మాత్రం తమ వృద్ధిరేటు మెరుగుపడిందని చెపుతున్నారన్నారు. ఎన్‌డిఎప్రభుత్వ నాలుగేళ్ల సగటు కేవలం 7.3శాతం అందులోనూ కొత్త మదింపు విధానం అమలయిన తర్వాత మాత్రమే వచ్చిందని, ఈ సగటు కూడాయుపిఎ ప్రభుత్వ పదేళ్ల సగటు కంటే తక్కువగానే ఉందని, ఇపుడు ఎన్‌డిఎప్రభుత్వ వృద్ధిరేటు ఏదిశగా వెళుతుందో వారే చెప్పాలని, పెట్టుబడులా, పొదుపా, రుణాల్లో వృద్ధి ఉందా అన్నీ దిగజారాయని అన్నారు. జైట్లీ తన బడ్జెట్ ప్రసంగంలో భారత్‌ఆర్థిక వ్యవస్థ ఎన్‌డిఎ ప్రభుత్వం నాలుగేళ్లలో మరింత మెరుగుపడిందని, 2014మేనెలలో బాధ్యతలుచేపట్టినప్పటినుంచి ఆర్థికవృద్ధి దూసుకుపోతున్నదని చెప్పారు. భారత సగటు వృద్ధి మొదటి మూడేళ్లలో 7.5శాంగా ఉందని, భారత్ ఆర్థిక వ్యవస్థ ఇపుడు 2.5 లక్షల కోట్ల డాలర్ల వ్యవస్థగా మారిందని, ప్రపంచంలోనే ఏడో అతిపెద్ద దేశమని అన్నారు. జిఎస్‌టి, దివాళా నియమావళి, ఆధార్‌తో సబ్సిడీల అనుసంధానం వంటివి గత యుపిఎ ప్రభుత్వంలో లేవని విమర్శించారు. యుపిఎ,ఎన్‌డిఎలమధ్య వ్యత్యాసం ఎంతో ఉందని అన్నారు. జైట్లీ వ్యాఖ్యలపై చిదంబరం రాజ్యసభలో విమర్శలదాడికి దిగారు. ఆర్థికలోటు మరింతపెరుగుతున్నదని గుర్తుచేసారు. కొత్తబడ్జెట్‌లో ఆర్థికలోటు మరింత అధ్వాన్నంగా ఉందని, ఇదే ప్రజలకు చెప్పగలమా అని ఎన్‌డిఎ ప్రభుత్వం మధ్యతరగతిపై ఎక్కువ పన్నులభారం వేయాలని చూస్తోందని, కార్పొరేట్లపై మమకారం చూపిస్తోందని రాజ్యసభలో విమర్శించారు. అనంతరం తన ట్విట్టర్ హ్యాండిల్‌లో అనేక ట్వీట్లు చేసారు. ప్రభుత్వం స్థూల రాబడుల వృద్ధి 16.7 శాతంగా ఉంటుందని వెల్లడించిందని, జిడిపి వృద్ధి 11.5శాతంగా ఉన్నపుడు మాత్రమే ఈ రాబడులున్నట్లు వెల్లడించిందన్నారు. ఈ పన్నువసూళ్లలో వృద్ధిరేటు 16.7శాతం వాస్తవమైనదేనా లేక ఊహాజనితంగా చెపుతున్నదా ఎన్‌డిఎ పెద్దలు చెప్పాలని ఆయన డిమాండ్ చేసారు.


బాండ్ల మార్కెట్‌ను మరింత ప్రోత్సహించండి

సెబీకి అరుణ్‌జైట్లీ సలహా



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: బాండ్ల మార్కెట్‌ను మరింతగా పటిష్టంచేసి మరింతగా ప్రోత్సహించాలని ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ సెబీ ఛైర్మన్‌ను ఆదేశించారు. బడ్జెట్‌ముగిసిన తర్వాత సాంప్రదాయంగా వచ్చే ఆర్థికసంస్థలనుద్దేశించి ప్రసగించిన జైట్లీ శనివారం సెబీ పాలకవర్గం సమావేశంలో పాల్గొన్నారు. ప్రస్తుతం మార్కెట్లలో ఉన్న ఐపిఒల ధోరణి వల్ల కొంతమేర పెట్టుబడుల ఉపసంహారణ లక్ష్యంనెర వేరుతుందన్న ఆశాభావం ఆర్థిక మంత్రి వ్యక్తంచేసారు. సెబీ అనుసరిస్తున్న విధానాలు, ఇటీవల చేపట్టిన కార్యాచరణను ఆర్థిక మంత్రికి వివరించామని సెబీ ఛైర్మన్ అజయ్ త్యాగి వెల్లడించారు. బాండ్లమార్కెట్‌తోపాటు, ఐపిఒ మార్కెట్‌నుసైతం ఎక్కువగా ప్రోత్సహించాలని ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ పేర్కొనట్లు ఆయన వివరించారు. మార్కెట్ పర్యవేక్షణ సంస్థ అనుసరిస్తున్న విధివిధానాలను కేంద్రమంత్రిప్రశంసించారని చెపుతున్నారు. సెబీతోపాటు అంతర్జాతీయంగా మూలధన మార్కెట్లు పనితీరు ఆశాజనకంగా పెరిగిందని అంచనా. తదనంతరం ఆర్‌బిఐ పాలకవర్గంనుద్దేశించి జైట్లీ మాట్లాడుతూ రుణపరపతి పరంగా కార్పొరేట్ రంగం ఎక్కువగా బాండ్లమార్కెట్‌పై ఆధారపడుతోందని, ఈ విధానాన్ని మార్చాలని ఆర్‌బిఐకు సూచించారు. ఐపిఒలు,కార్పొరేట్ బాండ్లు, కమోడిటీ మార్కెట్లు వంటివిఅటిపై ఈ ఏడాది సెబీ దృష్టిసారిస్తుందని, అలాగే మూచువల్‌ఫండ్ పెట్టుబడులను అనుమతించడం, వంటివి ఈఏడాది సెబీ దృష్టిసారించిన కీలక అంశాలని సెబీ ఛైర్మన్ త్యాగి వెల్లడించారు. ఈ ఏడాదితోపాటు వచ్చేఏడాది కూడా నిధుల సమీకరణకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నట్లు వివరించారు. అలాగే ఐపిఒల జాబితాకు సమయాన్నిమరింత కుదిస్తున్నట్లు వివరించారు. ఇప్పటివరకూ ఈ ఆర్థికసంవత్సరంలో 1.9 లక్షలకోట్లు వివిధ ఈక్విటీ మార్కెట్లకు వచ్చాయని, డెట్‌రంగంలో రూ.4 లక్షలకోట్లు నిధులు అందాయన్నారు. అలాగే 150కిపైగా ఐపిఒలు జారీ అయ్యాయని త్యాగి వివరించారు. అలాగే 25శాతం నిధుల సమీకరణ కార్పొరేట్ బాండ్లద్వారా చేయాలన్న కార్పొరేట్‌నిబందనలు కూడా అమలులోనికి తెస్తున్నట్లు వివరించారు. నిధుల సమీకరణకు కార్పొరేట్ బాండ్ల జారీని ఎక్కువ ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. ప్రత్యామ్నాయ పెట్టుబడులనిధి పరంగా కీలక కార్యాచరణచేపట్టామని అన్నారు. అలాగే మూచువల్‌ఫండ్స్‌లో పోర్టుఫోలియోమేనేజ్‌మెంట్ స్కీంలు, మూచువల్‌ఫండ్స్ పథకాలపై ఎక్కువ దృష్టిపెట్టామన్నారు. ఆర్థికశాఖ సహాయ మంత్రిపోన్ రాధాకృష్ణన్, ఆర్థికకార్యదర్శి హాస్‌ముఖ్ అధియా, ముఖ్య ఆర్థిక సలహాదారు అరవింద్ సుబ్రమ్మాణియన్, కార్పొరేట్ వ్యవహారాల కార్యదర్శి ఇంజేటి శ్రీనివాస్, సెబీ బోర్డు సభ్యులు జి మహాలింగం, అరుణ్‌ఖ పి.సాథే, మధాబి పూరిబచ్ ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

17 ఏళ్లనాటి మూడు హత్యల కేసు పునర్విచారణ



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: ఉత్తరప్రదేశ్‌లో 17 ఏళ్లక్రితం జరిగిన మూడుహత్యలకేసును సుప్రీం కోర్టు పునఃవిచారణప్రారంభించింది. ఒక వమిళ ఆమె ఇద్దరు పిల్లలు హత్యకు గురయ్యారు. ఇందుకోసం సిట్‌ను నియమించి దర్యాప్తు చేయాలని ఆదేశించింది.సిబిఐ మాజీ స్పెషల్ డైరెక్టర్ ఎంఎల్ శర్మను ఈ కేసు దర్యాప్తు చేయాలని ఆదేశించింది. 2001 జూలై 24వ తేదీ ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్ సమీపంలో పిలఖువా ప్రాంతంలో ఒక మహిళ ఆమె ఇద్దరు పిల్లలకు హత్యకుగురయినట్లు ఎఫ్ఐఆర్ నమోదయింది. జస్టిస్ చలమేశ్వర్, ఎస్.అబ్దుల్ నజీర్ ఆధ్వర్యంలోని సుప్రీం బెంచ్ సిట్ విచారణకు ఆదేశించింది. ఇందుకోసం మహిళ అత్త దాఖలుచేసిన పిటిషన్‌పై సుప్రీం స్పందించింది. ఉత్తరప్రదేశ్ పోలీసులు దర్యాప్తులో నత్తనడకన వ్యవహరిస్తున్నారని, ఈ దర్యాప్తుపై ఆమె సందేహాలు వ్యక్తంచేసింది. ఈకేసును సిబిఐకు అపగించినప్పటికీ బాధితులు ఈ కేసును సుప్రీం కోర్టునుంచి ఉపసంహరించుకునేందుకు నిర్ణయించారు. నిందితులవైపునుంచి వస్తున్న వత్తిడులే కీలకమని తేలింది. ఈకేసులో అలుముకున్న పరిస్థితుల దృష్ట్యా నిష్పాక్షికమైన, నిజాయితీతోకూడిన దర్యాప్తు అవసరమని సుప్రీంబెంచ్ అభిప్రాయపడింది. సిట్ ఛైర్మన్‌గా శర్మనునియమించింది. అంతేకాకుండా దర్యాప్తులో తనకు నచ్చిన అధికారులను నియమించుకునే స్వేఛ్ఛనిచ్చింది. ఈకేసులో వాస్తంగా ఉన్న నిందితులు ఇప్పటికీ విచారణపరిధిలోకి రాలేదని కోర్టు అభిప్రాయపడింది. ఈకేసులో తదుపరి దర్యాప్తుజరగాలని మూడునెలల్లోపు నివేదిక అందచేయాలని సుప్రీం ఆదేశించింది. రాష్ట్రప్రభుత్వం కూడా సిబిఐ సిట్‌టీమ్‌కు అన్ని సౌకర్యాలు కల్పించాలని, రవాణా, వసతి, లాడ్జింగ్ ఖర్చులు అందచేయాలని ఆదేశించింది. సునీతాదేవిక ఒడలుగా చెపుతున్న సీమాగార్గ్ ఆమె ఇద్దరు పిల్లలు అనుమానాస్పద స్థితిలో మృతిచెందారు. ఆమె భర్త నితిన్‌గార్గ్ ఫిరాయదుచేస్తే పోలీసులు ఆయన్నే అనుమానించి అరెస్టుచేసారు. తర్వాత విచారణకోర్టు నిందితులందరినీ విడుదలచేసింది. 2002 జూలై 16వ తేదీ తీర్పు వెలువడింది. నితిన్ గార్గ్ కూడా అనుమానాస్పద స్థితిలో చనిపోయారు. ఆయన బెయిల్‌పై ఉండగానే మృతిచెందారు. నితిన్‌గార్గ్ హత్యకేసులో నిందితులు సునీల్‌కుమార్ బన్సాల్, ప్రదీప్ హరీష్ రింకులను విచారణకోర్టు విడుదలచేసింది. అయితే హైకోర్టు, సుప్రీంకోర్టులు మాత్రం ఈ తీర్పును స్తంభింపచేసాయి. సునీతాదేవి ఆ తర్వాత సుప్రీంకోర్టును ఆశ్రయించి సిబిఐ దర్యాప్తుచేయాలని కోరారు. తర్వాత పిటిషన్ ఉపసంహరించుకన్నారు. దీనితో సుప్రీంకోర్టుసైతం సిబిఐ దర్యాప్తుచేయాలని జారీచేసిన ఉత్తర్వులను సైతం ఉపసంహరించుకున్నది. తిరిగి ఈకేసును పునర్విచారణ చేస్తూ ప్రత్యేక సిట్ దర్యాప్తునకు ఆదేశించింది.

లక్షమంది నిరుపేదలకు డబుల్ బెడ్ ఇళ్లు

కంటోన్మెంట్‌లో రూ.70 కోట్ల వ్యయంతో 904 ఇండ్లకు భూమిపూజ చేసిన మంత్రి కెటిఆర్



శనివారం మారేడ్‌పల్లి సభలో ప్రసంగిస్తున్న మంత్రి కెటిఆర్. చిత్రంలో రాష్ట్ర మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్ యాదవ్, నాయిని నర్సింహ్మారెడ్డి, ఎంపి మల్లారెడ్డి, ఎమ్మెల్యే సాయన్న తదితరులు

హైదరాబాద్ (అడ్డగుట్ట), ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: గ్రేటర్ హైదరాబాద్ మహానగరంలో లక్ష మంది నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసిందని, అందుకు ప్రజలు సహకరించినట్లైతే సంవత్సరంలో డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం పనులు పూర్తవుతాయని రాష్ట్ర మున్సిపల్,ఐటీ శాఖల మంత్రి కల్వకుంట్ల తారకరామారావు (కెటిఆర్), తెలిపారు. శనివారం కంటోన్మెంట్ నియోజకవర్గంలోని మట్‌పోర్ట్, శ్రీరామ్‌నగర్, గాంధీ నగర్‌లలో 368, మారేడ్‌పల్లి జిహెచ్‌ఎంసి పరిధిలో 536 డబుల్ బెడ్ ఇండ్ల నిర్మాణం పనుల ప్రారంభోత్సవానికి రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మహమూద్ ఆలీ, సినిమాటోగ్రాఫీ, పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, హోంశాఖ మంత్రి నాయిని నర్సింహ్మారెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు సి. హెచ్.మల్లారెడ్డి, కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే జి.సాయన్న, కంటోన్మెంట్ బోర్డు ఉపాధ్యక్షుడు జె.రామక్రిష్ణ, 3వ వార్డు సభ్యురాలు అనితా ప్రభాకర్, మోండా డివిజన్ కార్పొరేటర్ ఆకులరూప హరిక్రిష్ణలతో కలిసి నియోజకవర్గంలోని 2 ప్రాంతాలలో 70 కోట్ల రూపాయల వ్యయంతో 904 ఇండ్లను డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను నిర్మించేందుకు మంత్రులు లాంఛనంగా పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ దేశంలోని 29 రాష్ట్రాలలో ఇండ్ల నిర్మాణం కోసం ఖర్చు పెడుతుండగా కేవలం తెలంగాణ రాష్ట్రంలో 28 రాష్ట్రలో పెడుతున్న ఖర్చు ఒక ఎత్తు అయితే ఒక తెలంగాణ రాష్ట్రంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణానికి 18 వేలకోట్ల రూపాయల వ్యంతో 2.50లక్షల ఇండ్లను నిర్మించడానికి ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రత్యేక చొరవ తీసుకున్నారన్నారు. గత ప్రభుత్వాలు చాలి చాలని గదులతో లబ్ధిదారుడివాటా ఒకటని, బ్యాంక్ రుణం ఒకవాట అని కుంటిసాకులతో పేదల ఇండ్లు మొక్కుబడిగా నిర్మించిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో లబ్ధిదారుని చేత ఒక్క పైసా ఖర్చు పెట్టకుండా ఒక్కొక్క లబ్ధిదారుడికి 8 లక్షల 7 వేల రూపాయల ఖర్చుతో డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మిస్తున్నామన్నారు. ఒక్కొక్క ఇంటి విలువ నగరంలో దాదాపు రూ. 40 లక్షల విలువ చేసే డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు. అదే విధంగా ఆడపిల్లల పెళ్లి ఖర్చుల నిమిత్తం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం కింద 75వేల 116 ఇస్తున్న ఘనత ముఖ్య మంత్రి కేసిఆర్‌కే దక్కిందన్నారు. పేద వాడు ఇల్లు కట్టుకోవాలన్నా, ఆడపిల్ల పెళ్లి చేయాలన్నా ఎంతో కష్టంగా ఉంటే అతి ముఖ్యమైన పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ప్రజలు కలలోకూడా నమ్మని విధంగా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. అదేవిధంగా ఆసరా పెన్షన్ల కింద నెలకు 1000 రూపాయలు, వికలాంగులకు 1500 రూపాయలు, గర్భిణీ స్త్రీలకు కేసిఆర్ కిట్టు, పౌష్టికాహారం కింద ఆడపిల్లపుడితే 13 వేలు, మగశివువు పుడితే 12 వేల రూపాయలు ఇస్తున్న ఘనత కేసిఆర్‌కే దక్కిందన్నారు. అదే విధంగా నిరంతరం కరేంట్ సరఫరా చేస్తుందన్నారు. పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదివేందుకు అన్ని విధాలా సహకరిస్తుందన్నారు. సికింద్రాబాద్‌లో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం,రక్షణ శాఖ సహకరిస్తే జెబిఎస్ నుంచి బొల్లారం వరకు, సికింద్రాబాద్‌నుంచి బోయిన్‌పల్లి వరకు కైవేబ్రిడ్జిలు నిర్మిస్తామన్నారు. రాష్ట్ర సినిమాటోగ్రాఫీ, పశుసంవర్ధకశాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, హోంమంత్రి నాయిని నర్సింహ్మారెడ్డి, డిప్యూటీ సిఎం మహమూద్ ఆలీలు మాట్లాడుతూ దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కెసిఆర్ చేపడుతున్న పథకాలు ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా చేపట్టే విధంగా ఉన్నాయన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాల కేంద్ర ప్రభుత్వ అధీనంలో ఉన్నందుకు గత రాష్ట్ర ప్రభుత్వాలు కంటోన్మెంట్ అభివృద్ధిపై ఎలాంటి శ్రద్ధ చూపలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితన తరువాత ముఖ్య మంత్రి కేసిఆర్, మంత్రి కేటిఆర్ సహాయ సహకారాలతో బోర్డు ప్రజలకు పుష్కలంగా మంచినీరు సరఫర చేయడంతో పాటు కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న మురికివాడల్లో దాదాపు 70 కోట్లతో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అదే విధంగా మురికి కూపంగా మారిన రామన్నకుంట చెరువును మినీటా ట్యంక్‌బండ్‌గా మార్చేందుకు రెండున్నర కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. బొల్లారంలోని కంటోన్మెంట్ బోర్డు జనరల్ ఆసుపత్రిని రాష్ట్ర ప్రభుత్వం కైవసం చేసుకొని రోగులకు మెరుగైన వైద్య సేవలు చేసేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఎంపి మల్లారెడ్డి, కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న, బోర్డు ఉపాధ్యక్షుడు జె. రామక్రిష్ణ, కంటోన్మెంట్ బోర్డు సభ్యులు జక్కుల మహేశ్వర్ రెడ్డి, సదా కేశవ రెడ్డి, లోక నాథం, పాండు యాదవ్, పి.నళిని కిరణ్, అనితా ప్రభాకర్, బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ టి.ఎన్.శ్రీనివాస్, బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముప్పిడి గోపాల్, టిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు గజ్జెల నాగేశ్, పిట్లనాగేశ్ ముదిరాజ్, పెద్దాల నర్సింహ్మా యాదవ్, బొట్టు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



రంగనాయక్ సాగర్ మ్యాప్ పరిశీస్తున్న కేంద్ర ఆర్థిక సంఘం బృందం

వ్యవసాయరంగ వృద్ధితోనే దేశ పురోభివృద్ధి

ప్రాజెక్టుల నిర్మాణం అద్భుతం: కేంద్ర 15వ ఆర్థిక సంఘం కార్యదర్శి అరవింద్ మెహతా

చిన్నకోడూరు(సిద్దిపేటజిల్లా), ఫిబ్రవరి 10 ప్రభాత వార్త: వ్యవసాయ రంగం అభివృద్ధి చెందితేనే ఆర్థిక వ్యవస్థ పురోగతి చెందుతుందని కేంద్ర 15వ ఆర్థిక సంఘ కార్యదర్శి అరవింద్ మెహతా అన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం చంద్లాపూర్‌లో రంగనాయక్ సాగర్ రిజర్వాయర్ నిర్మాణ పనులను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రెటరీ ఎస్‌కె జోషి, ఫైనాన్షియల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ రామకృష్ణారావుతో కలిసి టన్నెల్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులను కాళేశ్వరం ప్రాజెక్టు మ్యాప్‌ను సొరంగ పనులను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అతి తక్కువ కాలంలోనే ఇంత అద్భుత పనులు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు పట్టుదలతో దేశంలో ఎక్కడా లేనట్లు తెలంగాణ రాష్ట్రంలో ప్రాజెక్టు పనులు వేగవంతంగా నిర్వహించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఆర్థిక సంఘం ముఖ్యఉద్దేశ్యం కూడా గ్రామీణ అభివృద్ధేనని ప్రాజెక్టుల నిర్మాణంతో వ్యవసాయ రంగ అభివృద్ధి పథంలో ముందుంటుందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతి సాధిస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన నిధుల వివరాలు, టన్నెల్‌లో పనుల తీరును వివరించారు. జిల్లా కలెక్టర్ వెంకట్రాంరెడ్డి, జేసీ పద్మాకర్ సీఇ హరిరాం, ఎస్ఇ వేణు, ఇఇ ఆనంద్ ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆర్డీఓ ముత్యం రెడ్డి, ఎస్ఇ వేణు, తహశీల్దార్ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమించాలి

ఆల్ ఇండియా సేవ్ ఎడ్యుకేషన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ పిఎల్ విశ్వేశ్వర్‌రావు పిలుపు

హైదరాబాద్ (పంజాగుట్ట), ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : ప్రైవేట్ ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా సమిష్టిగా ఉద్యమించాలని ఆల్ ఇండియా సేవ్ ఎడ్యుకేషన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ పిఎల్ విశ్వేశ్వర్‌రావు పిలుపు నిచ్చారు. శనివారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో పేరెంట్స్ అసోసియేషన్ కోఆర్టినేషన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అండదండలతో ప్రైవేట్ పాఠశాలలు యాజమాన్యాలు ఫీజుల దోపిడిని కొనసాగిస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వం నియమించిన తిరుపతిరావు కమిటీ సిఫార్సులను ప్రైవేట్‌యాజమాన్యాలు బేఖాతరు చేస్తున్నాయని, వెంటనే ప్రభుత్వం అధిక ఫీజుల రద్దు చేసేందుకు ఒకమిటీని వేయాలని సూచించారు. అమెరికా, ఐరోపా దేశాల్లో కేజీనుంచి 12వ తరగతి వరకు ఉచిత విద్య అందిస్తున్నారని, కానీ మనదేశంలో అలాంటి విద్యను ప్రవేశపెట్టడంలో పాలక ప్రభుత్వాలు విఫలమవవుతున్నాయని అన్నారు. పీఏసీసీ సభ్యులు తేజా మాట్లాడుతూ రాజ్యాంగం కలిపించిన ఉచిత నిర్భంధ విద్యను అన్ని ప్రభుత్వాలు ఉల్లంఘించాయని, 1974న స్వాతంత్ర్యం వచ్చిన నాటినుంచి నేటి వరకు విద్యను నిర్లక్ష్యం చేశారన్నారు. కేంద్రప్రభుత్వం 10, రాష్ట్ర ప్రభుత్వం 30శాతం బడ్జెట్ నిధులు కేటాయించాలన్నారు.

తైవాన్‌లో భారీ భూకంపం

14మంది మృతి,280మందికి గాయాలు

భూకంపలేఖినిపై 6.4గా నమోదు

భవనాలను కూలగొట్టి బాధితులను రక్షిస్తున్న అధికారులు



తైవాన్‌లోని హ్యావాలిన్‌లో భూకంప తీవ్రతకు ధ్వంసమై ఒక పక్కకు ఒరిగిపోయిన బహుళ అంతస్థుల భవనం

తైపీ(తైవాన్),ఫిబ్రవరి10,ప్రభాతవార్త: తైవాన్ సమీపంలోని పసిఫిక్ సముద్ర గర్భంలో మంగళవారం బలమైన భూకంపం సంభవించింది. భూకంప లేఖినిపై 6.4గా నమోదైన భూకంప తీవ్రత వల్ల తైవాన్‌లో భారీగా ఆస్థినష్టం ప్రాణనష్టం సంభవించింది. ఇప్పటివరకూ అందిన సమాచారం ప్రకారం 14మంది మృతి చెందగా 280మందికి తీవ్ర గాయాలయ్యాయి. హ్యావాలిన్ లో భూకంప తీవ్రతకు ధ్వంసమై ఒక పక్కకు ఒరిగిపోయిన బహుళ అంతస్థుల భవనం మొదటి అంతస్తు కూలిపోయి సహాయ కార్యక్రమాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో భవనాన్ని పూర్తిగా కూలగొట్టి క్షతగాత్రులను రక్షించినట్లు చైనా న్యూస్ ఎజెన్సీలు తెలిపాయి. 1999లో తైవాన్‌లో సంభవించిన భూకంపంలో 2400 మంది మృతి చెందారు. భరీగా ఆస్థి నష్టం సంభవించింది. ఆ తర్వాత ఇదే అతిపెద్ద భూకంపమని తైవాన్ అధికారులు తెలిపారు.

హెచ్‌సిఎలో అంతులేని అవకతవకలు

-తెలంగాణ క్రికెట్ అసోసియేషన్

పంజాగుట్ట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : హెచ్‌సిఎలో అంతులేని అవకతవకలు జరుగుతున్నాయని ది తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ లక్ష్మీనారాయణ ఆరోపించారు. శనివారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రీడాపోటీలు, శిక్షణ, క్రికెట్ క్రీడాభివృద్ధికి హెసీఏ ఒకగబెట్టింది ఏమీ లేదని, కేవలం డబ్బు సంపాదనే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. జిల్లావారిగా క్రికెట్ క్రీడా కారులకు సర్టిఫికేట్లు ఇచ్చిన దాఖలాలు లేవని, కోట్లాది రూపాయలను పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. వివేక్ కొనిన బినామీ పేర్లమీద నడుపుతున్న క్రికెట్ క్లబ్‌ల భాగోతాలను ప్రభుత్వం బయటపెట్టాలని డిమాండు చేశారు. ఈ సమావేశంలో అసోసియేషన్ కార్యదర్శి గురువారెడ్డి, చ్రిరంజన్, క్రికెటర్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

బంగారు తెలంగాణలో భాగస్వాములమవుతాం

నేడు న్యూఎమ్మెల్యే క్వార్టర్స్‌లో గొల్లకురుమలతో సమావేశం: మంత్రి తలసాని

హైదరాబాద్,ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి కెసిఆర్ బడుగు,బలహీనవర్గాల కోసం విశ్రమించిన పోరాటం చేస్తున్నారని,ఆయనకు యాదవులు అన్ని విధానాల మద్దతు ప్రకటిస్తామని పశుసంవర్ధక శాఖమంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు.నేడు న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో జరిగే ఆఃల బారత యాదవ మహాసభ నిర్వహించే కార్యక్రమానికి యాదవసోదరులంతా హాజరుకావాలన్నారు. ఆసంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చింతల రవీందర్ యాదవ్‌తో కలిసి మాట్లాడుతూ గొల్ల కురుమలకోసం సిఎం కెసిఆర్ యాదవభవన నిర్మాణం కోసం పదిఎకరాల స్థలం,రూ.10కోట్లు కేటాయించడం చరిత్రలోమరువలేమన్నారు. త్వరలో 10లక్షల మందితో నగర శివారుప్రాంతంలో భారీ బహిరంగ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సభఏర్పాట్లకు సంబంధించి ఆదివారంయాదవ సంఘం ముఖ్యనాయకులతో సమావేశంఏర్పాటు చేస్తున్నామని యాదవ ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

మార్కెట్ యార్డుల్లో అక్రమాలు

సొంత ఖాతాల్లో నగదు

తక్‌పట్టీలకు బదులు తెల్లకాగితాలు

గోదాముల్లో సరుకు లేకుండానే రుణం

అధికారుల జేబుల్లోకి కమీషన్లు

దళారులతో అధికారుల కుమ్మక్కు



హైదరాబాద్, ఫిబ్రవరి 10ప్రభాతవార్త: వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో అక్రమాలు జరుగుతున్నట్లు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. రైతులు పండించిన వ్యవసాయ ఉత్పత్తులకు సరైన ధరలను ఇప్పించి వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించాల్సిన వ్యవసాయ మార్కెట్ యార్డులు దళారులకు కేంద్రాలుగా మారుతున్నాయి. దీంతో ఆయా మార్కెట్లలో అక్రమాలు సాగుతున్నాయి. వివిధ రూపాల్లో రైతుల నుండి వసూలు చేసే నగదును యార్డుల ఖాతాల్లో జమ చేయకుండా కొందరు ఉద్యోగులు తమ సొంత ఖాతాల్లో జమ చేసుకుంటున్నారు. దీంతో లక్షల్లో తేడాలు వస్తున్నా అధికారులు నిర్లక్ష్యంగా వహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్రంలోని కరీంనగర్ తదితర జిల్లాల్లోని పలు వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో అక్రమాలు జరుగుతున్నట్లు తెలియవచ్చింది. కమీషన్ ఏజెంట్లు, కొనుగోలుదారులు, పాలకవర్గాలు, అధికారుల మధ్య ఉన్న సన్నిహిత సంబంధాల కారణంగా గత రెండు దశాబ్దాలుగా యధేచ్ఛగా శూన్య దందా నడుస్తోంది. వాటిని అరికట్టాల్సిన సంబంధిత అధికారులు కూడా చూసీ చూడనట్లు పోతున్నారనే విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. కరీంనగర్, జమ్మికుంట, చొప్పదండి, గంగాధర తదితర వ్యవసాయ మార్కెట్లలో అక్రమాలు జరుగుతున్నట్లు ప్రభుత్వం వద్ద ఫిర్యాదులు ఉన్నాయి. ఆయా మార్కెట్ యార్డుల్లో జరుగుతున్న లావా దేవీలపై విజిలెన్స్ ఆరా తీయనున్నట్లు సమాచారం. ఎన్నడూ లేనివిధంగా విజిలెన్స్ యంత్రాంగం యార్డుల్లో తనిఖీలకు దిగనుండడంతో ఏజెంట్లు, కొనుగోలుదారుల్లో ఆందోళన మొదలైంది. కమీషన్ ఏజెంట్లు, కొనుగోలుదారులు, పాలకవర్గాల మధ్య ఉన్న సన్నిహిత సంబంధాల కారణంగా గత రెండు దశాబ్దాలుగా యద్దేచ్ఛగా శూన్యదందా నడుస్తోంది. దాన్ని అరికట్టాల్సిన సంబంధిత శాఖ అధికారులు కూడా చూసీ చూడనట్లు పోతున్నారనే విమర్శలున్నాయి. ఫలితంగా ఒక్కోక మార్కెట్‌కు కోట్ల రూపాయల్లో గండిపడుతోంది. వ్యవసాయ మార్కెట్లలో కమీషన్ ఏజెంట్ల ఆగడాలపై నిఘా విభాగం దృష్టిసారిస్తోంది. పంట ఉత్పత్తులు అమ్మిన రైతుల నుంచి అధిక మొత్తంలో రుసుం వసూలు చేయడం, రైతులకు తక్‌పట్టీకు బదులు తెల్లకాగితంపై రాసివ్వడం, కొనుగోలుదారులు చెల్లించాల్సిన దడువాయి ఛార్జీలు కూడా రైతులతో అక్రమంగా కట్టిస్తున్నారు.

రైతులు ధాన్యం, మక్కలు, పత్తి అమ్మిన తరువాత వారికి తెల్లకాగితంపై రాసివ్వడం, లెక్కల్లో తక్కువగా చేసి చూపడం ఏళ్ల తరబడి గా జరుగుతున్న తతంగా పలువురు చెబుతున్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో ప్రభుత్వ పన్ను ఎగ్గొట్టడానికి కొందరు కమీషన్ ఏజెంట్లు తెల్లకాగితాపై రాసి ఇచ్చే పట్టీలు తీసుకుంటే రైతులు సైతం నష్టపోతున్నారు. దీనివల్ల రైతులకు ప్రభుత్వం నుంచి అందుతున్న లక్ష రూపాయల ప్రమాద బీమాను కోల్పోవాల్సి వస్తోంది. యార్డులకు వచ్చి ధాన్యం విక్రయించిన తర్వాత ఈ తక్‌పట్టీలు తీసుకునేందుకు సొంత గ్రామాలకు వెళ్లే క్రమంలో ఏవైనా ప్రమాదాలు జరిగి రైతులు మృత్యువాత పడితే లక్ష రూపాయల బీమా సౌకర్యం ఉంది. వీటిని తీసుకొని వారికి ఒక్క రూపాయి కూడా పరిహారం అందే అవకాశం లేదు. రోజువారీగా వ్యవసాయ విపణులకు వస్తున్న సరుకులను నిశితంగా పరిశీలించనున్నారు. కమీషన్ ఏజెంట్లు, కొనుగోలుదారులు కొనుగోలు చేసిన సరుకు, యార్డుల్లో నమోదు చేసిన వివరాలతో సరిచూసి అమ్రాలను గుర్తించనున్నట్లు వెల్లడవుతోంది. ప్రతీ రైతుకు తక్ పట్టీ ఇచ్చేలా తీసుకుంటే ఏటా దాదాపు 2 కోట్ల రూపాయల వరకూ అదనపు ఆదాయం సమకూరుతుందని అంచనా.

అదేవిధంగా అదేవిధంగా వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో రైతుల కోసం ఏర్పాటు చేసిన రైతు బంధు పథకాన్ని కొంత మంది వ్యాపారులు తమ సొంత ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నారు. రాష్ట్రంలోని పలు వ్యవసాయ మార్కెట్ యార్డులకు చెందిన గిడ్డంగుల్లో సరుకు లేకుండానే నిల్వ చేసినట్లు ధృవీకరణ పత్రాలు సృష్టించి రుణాలు పొందుతున్నారు. ఈవిధంగా రాష్ట్రంలోని పలు మార్కెట్ యార్డుల్లో రైతు బంధు పథకం నిధులను స్వాహా చేసినట్లు తెలియవచ్చింది. కొంత మంది అధికారులు,ఉద్యోగులు యార్డులోల రైతులు, వ్యాపారుల ద్వారా పన్నుల రూపంలో వచ్చిన ఐదు లక్షల రూపాయలను ఖాతాకు జమ చేయలేదని సమాచారం. మార్కెటింగ్ శాఖ అధికారులు సక్రమంగా పర్యవేక్షించకపోవడంతోనే క్షేత్ర స్థాయిలో యార్డుల నిధులు ట్రెజరీల ద్వారా ప్రభుత్వ ఖాతాల్లో జమ కావడం లేదు. మరోపక్క దళారుల దోపిడీని అరికట్టి గిట్టుబాటు ధర కల్పించాల్సిన యార్డుల్లో రైతన్నకు దగా తప్పడంలేదు. మార్కెట్ యార్డుల్లో కమీషన్, సెస్సు రూపంలో రైతులు భారీగా దోపిడీకి గురవుతున్నారు. వచ్చిన మొత్తంలో 10 నుండి 15శాతానికి పైగా కమీషన్ రూపంలోదళారులు కొల్లగొడుతున్నారు. కళ్లెదుటే రైతులు మోసపోతున్నా అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.రాష్ట్రంలోని భువనగిరి, ఆలేరు ప్రాంతాల్లో వ్యవసాయమార్కెట్‌యార్డులు అక్రమాలకు అడ్డగా మారాయనే విమర్శలు ఉన్నాయి.

కందుల కొనుగోలు విషయంలో అక్ర మార్జనకు పాల్పడి రైతులను పక్కనపెట్టి, దళారులకు ప్రాధాన్యం ఇస్తున్నారని అంటున్నారు. ఇక తాండూరు వ్యవసాయ మార్కెట్‌లో వ్యవ సాయ ఉత్పత్తుల కొనుగోళ్లలో రైతులు దోపిడీకి గురయినట్లు ప్రభుత్వం గతంలోనే గుర్తించింది. క్వింటాలుకు 4,800 రూపాయల మద్దతు ధరలు నిర్ణయించడంతోపాటు, వీటికి అదనంగా రో 425 రూపాయలు బోనస్‌గా ప్రకటించింది. అయితే ఈ వ్యవసాయ మార్కెట్ యార్డులో పెసరను కొనుగోలు చేసిన దాదాపు 15వేల క్వింటాళ్ల మేరకు 3,800నుండి 4,700 రూపాయలకు మాత్రమే కొనుగోలు చేశారు. అంటే ఒక్క పెసల కొనుగోలు ద్వారానే రైతులు కనీసం 1.50 కోట్ల రూపాయల మేర ఆదాయాన్ని కోల్పోవాల్సి వచ్చింది. రాష్ట్రంలో ఈవిధంగా మార్కెట్ యార్డుల్లో జరుగుతున్న అక్రమాలపై ప్రభుత్వం దృష్టి సారించాల్సి ఉందని పలువురు రైతులు అంటున్నారు.

వైభవంగా వెంకటేశ్వరస్వామి కల్యాణం

అంబర్‌పేటకు భారీగా తరలివచ్చిన భక్తజనం



శనివారం అంబర్‌పేటలో జరిగిన వెంకటేశ్వర కళ్యాణాన్ని తిలకిస్తున్న గవర్నర్ నరసింహన్ దంపతులు, ఎంపి బండారు దత్తాత్రేయ తదితరులు

అంబర్‌పేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: శ్రీ వేంకటేశ్వరస్వామి దివ్య కళ్యాణం తిరుమల తిరుపతి దేవస్థానం వేదపండితులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛారణలు, నాదస్వరం, భక్తినినాదాల మధ్య కల్యాణ తంతును గావించారు.శనివారం రాత్రి అంబర్‌పేట క్రీడా మైదానం జరిగిన శ్రీవేంకటేశ్వర కల్యాణ వేడుకల్లో గవర్నర్ ఇ.ఎస్.ఎల్.నర్సింహాన్, బిజెపి శాసనసభాపక్ష నాయకుడు జి.కిషన్‌రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి బండారు దత్తాత్రేయ, ఎమ్మెల్యేలు ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్, తీగల కృష్ణారెడ్డి, ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు కుమారుడు హర్ష తదితర ప్రముఖులు పాల్గొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం అర్చకులు నిర్ణయించిన శుభ ముహూర్తాన స్వామి అమ్మవారికి జీలకర్ర, బెల్లం పెట్టారు. అనంతరం కన్యాదానం, మాంగల్యధారణ, తలంబ్రాలు మొదలైన కల్యాణ ఘట్టాలను అర్చకులు వేద మంత్రాల మధ్య కొనసాగించారు. వేద పండితులు నిర్ణయించిన సుముహూర్తాన భాజా భజంత్రీలు, మంగళ వాయిద్యాల మధ్య ముక్కోటి దేవతలు ఆకాశం నుంచి వీక్షిస్తుండగా స్వామివారు అమ్మవారిలో మాంగల్యధారణ చేశారు.కల్యాణతంతు కమనీయంగా, రమణీయంగా జరిగింది. జగదానంద దాయకమైన కల్యాణ వేడుకలను తిలకించి భక్తకోటి మైమరిచిపోయారు. కల్యాణానికి ముందు టిటిడి నుంచి వచ్చిన కళాకారులతో అన్నమయ్య కీర్తనలు, వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి. గోవిందనామ సంకీర్తన ఆకట్టుకున్నాయి.కల్యాణం ముగిశాక అతిథులను స్వామివారి ఆశీస్సులు అందజేశారు. కల్యాణ మహోత్సవాన్ని భక్తులంతా తిలకించే విధంగా ఎక్కడికక్కడ ఎల్‌సిడి తెరలు ఏర్పాటు చేశారు.ఈ వేడుకల్లో పాల్గొన్న భక్తులకు స్వామివారి కంకణం, బొట్టు, అక్షింతలు, వేంకటేశ్వరస్వామి పుస్తకం, ఉచితంగా తిరుపతి లడ్డూ ప్రసాదం పంపిణీ చేశారు.

అంతకుముందు సాయంత్రం ఉత్సవమూర్తులను అంబర్‌పేట మహంకాళి టెంపుల్ నుంచి ఊరేగింపుగా అంబర్‌పేట మున్సిపల్ గ్రౌండ్‌లోని ప్రాంగణానికి తీసుకువచ్చారు.రుత్వికులు, టిటిడి ఆలయ అర్చకులు వేద పండితులు భాజా భజంత్రీలు, మంగళవాయిద్యాలు భక్తజన సందో హాల మధ్య స్వామివారి సేన అంగరంగ వైభ వంగా కల్యాణ మండపానికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా స్వామివారి కల్యాణ మండపాన్ని ధగధగ మెరిసే విద్యుద్దీపాలు, వివిధ రకాల పుష్పమాలికలతో శోభాయామానంగా అలంకరించారు. కల్యాణోత్సవాన్ని తిలకించే విఐపిలకు, సామాన్య భక్తజనానికి ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు చేశారు.

హాంకాంగ్‌లో బస్సు ప్రమాదం..18మంది మృతి

-వేగంగా వెళుతూ ఒక పక్కకు ఒరిగిపోయిన డబుల్‌డెక్ బస్సు



హాంకాంగ్‌లో శనివారం కిక్కిరిసిన డబుల్ డెక్కర్ బస్సు వేగంగా వెళుతూ ఒక పక్కకు ఒరిగిపోయిన దృశ్యం

హాంకాంగ్,ఫిబ్రవరి10,ప్రభాతవార్త: హాంకాంగ్‌లో శనివారం కిక్కిరిసిన డబుల్ డెక్కర్ బస్సు వేగంగా వెళుతూ ఒక పక్కకు ఒరిగిపోయి కింద పడిన సంఘటనలో 18మంది అక్కడిక్కడే మృతి చెందగా డజను మందికి పైగా తీవ్రగాయాలు అయ్యాయి. మృతులలో ముగ్గురు మహిళలు ఉన్నారు. ఇప్పటివరకూ 47మందిని ఆసుపత్రికి తరలించినట్లు లోకల్ పోలీసులు తెలిపారు. అందులో 19మంది పరిస్థితి ప్రమాదకరంగా ఉందని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. బాధితులను బస్సునుండి వెలికి తీయటంలో చాలా కష్టమయిందని, బస్సులో కొంత భాగాన్ని కట్‌చేసి క్షతగాత్రులను బయటకు తీయాల్సి వచ్చిందని స్థానిక పోలీసులు, అగ్నిమాపకదళం అధికారులు తెలిపారు.

భారత్-ఆసియాన్ సంబంధాలు
యాక్ట్ ఈస్ట్ విధానంతో బలోపేతం
గీతం అంతర్జాతీయ సదస్సులో మయన్మార్ రాయబారి మోక్యా అంగ్


శనివారం విశాఖ గీతంలో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న మోక్యా అంగ్

అల్లిపురం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: ఆసియా ఉపఖండంలో కూటమిగా ఉన్న ఏసియాన్ దేశాలతో భారతదేశం అమలు చేస్తున్న యాక్ట్ ఈస్ట్ వ్యూహాత్మక విధానం వాణిజ్యపరమైన అంశాలతో పాటు భద్రతా అంశాలకు కీలకమైనదిగా మారుతోందని భారత్‌లో మయన్మార్ రాయబారిగా వ్యవహరిస్తున్న మోక్యా అంగ్ పేర్కొన్నారు. భారత్-ఏసియాన్ 25 ఏళ్ళ భాగస్వామ్యంపై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అంతర్జాతీయ వాణిజ్య విద్యా విభాగం శనివారం నిర్వహించిన అంతర్జాతీయ వాణిజ్య విద్యా విభాగం అంతర్జాతీయ సదస్సుకు ఆయన హాజరై ప్రధాన ప్రసంగం చేశారు. భారత్ మయన్మార్, థాయ్‌లాండ్‌ల మధ్య జాతీయ రహదారుల నిర్మాణం 69వంతెనల నిర్మాణానికి భారతదేశం 245 మిలియన్ డాలర్ల నిధులను కేటాయించడం అభినందనీయమన్నారు. ఆసియాన్ దేశాలతో మైత్రీ వారధిగా భారత్-వియత్నాం- మయన్మార్-లావోస్-కంబడియాలను కలిపే జాతీయ రహదారి నిర్మాణానికి భారత్ ముందుకు రావడం చారిత్రాత్మకంగా ఆయన అభివర్ణించారు. భారత్-మయన్మార్ దేశాల మధ్య రవాణా వ్యవస్థ అభివృద్ధికి ప్రతిపాదిత కలదాన్ మల్టీమోడల్ ట్రాన్సిట్ ట్రాన్స్‌పోర్ట్ ప్రాజెక్టు త్వరలో కార్యరూపం దాల్చగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. గీతం ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.రామ కృష్ణారావు మాట్లాడుతూ గాంధీ ఆలోచనలను, ఆయన చూపిన మార్గాన్ని అనుసరిస్తూ భారత్-ఏసియాన్ దేశాల మధ్య మైత్రి బలోపేతం కావాలన్నారు. ఏసియాన్ దేశాలు శాంతి-సుస్థిర అభివృద్ధి కోసం మరింతగా ఏకం కావాలన్నారు. సదస్సుకు హాజరైన థాయ్‌లాండ్ కాన్సూల్ జనరల్ క్రాంగ్ నిట్ రాకరీన్, మలేషియా హైకమిషన్ కార్యాలయం కార్యదర్శి మహ్మద్ అజఫర్ అబ్దుల్లా లావోస్ రాయబార కార్యాలయం కార్యదర్శి పునీకో స్కాడ్ వాంగ్, దక్షిణ కొరియా కాన్సులేట్ జనరల్ సురేష్ చుక్కపల్లి తమ ప్రసంగాలలో భారత్‌తో తమ దేశాలకు గల సాంస్కృతిక సంబంధాలు, ఆర్థిక సహకారం, వాణిజ్యం యాక్ట్ ఈస్ట్ విధానంద్వారా మరింతగా అభివృద్ధి చెందగలవన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. సిఎల్ఎంవి దేశాలపై భారత్‌కీలక దృష్టి ఆసియాన్ ప్రాంతంలో సిఎల్ఎంవి దేశాలుగా పిలిచే కంబోడియా, లావోపిడిఆర్, మయన్మార్, వియత్నాం దేశాలపై భారతదేశం ప్రస్తుతం కీలకమైన దృష్టి సారించిందని భారత ప్రభుత్వ ఎగుమతులు, దిగుమతులు బ్యాంకు చీఫ్ జనరల్ మేనేజర్ ప్రహ్లాదన్ అయ్యర్ వెల్లడించారు. సదస్సులో కీలకోపన్యాసం చేసిన ఆయన భారత ప్రభుత్వ యాక్ట్ ఈస్ట్ విధానంలో సిఎల్ఎంవి తో ఆర్థిక సంబంధాలు ప్రధానమైనవన్నారు. భారతదేశంలో ప్రైవేటు కంపెనీలో నుంచి సిఎల్ ఎమ్ వి దేశాలలో పెట్టుబడులకు ప్రోత్సహించడం జరుగుతోందన్నారు. ఆరోగ్య రంగం, వ్యవసాయ ప్రొసెసింగ్ పరిశ్రమలు, పర్యాటకం, ఔషధాల తయారీ, విద్యారంగాలలో కంబోడియాలో పెట్టుబడులు పెట్టవచ్చునన్నారు. మైనింగ్ ఆరోగ్య రంగాలలో లావో పిడిఆర్ పెట్టుబడులను ఆహ్వానిస్తోందని తెలపారు. విద్యుత్తు ఉత్పాదన, ద్విచక్రవాహనాల తయారీ, ఔషధ ఉత్పత్తులు, దుస్తులు తయారీకి వియత్నాంలో పెట్టుబడులు పెట్టవచ్చునని తమ బ్యాంక్ అధ్యయనంలో గుర్తించినట్లు ఆయన తెలిపారు. ఈ దేశాలలో తయారీ కేంద్రాల అభివృద్ధి భారత ప్రభుత్వ 500కోట్ల రూపాయిలతో ప్రాజెక్టు డవలప్‌మెంట్ ఫండ్‌ను ఏర్పాటు చేసిందని తెలిపారు. త్వరలో కంబోడియా, మయన్మార్‌లలో వైద్య కళాశాల, మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ల నిర్మాణానికి, వియత్నాంలో ఔషధ పరిశ్రమ ఏర్పాటుకు గల అవకాశాలను తమ బ్యాంక్ గుర్తించిందని వెల్లడించారు. ప్రపంచ వాణిజ్యంలో ఏసియాన్ నాలుగవ అతిపెద్ద ప్రాంతీయ కూటమి అని పేర్కొన్నారు. 1995 సంవత్సరం నుంచి ఏసియాన్ ప్రాంతంలో ఎగుమతి, దిగుమతులు గణనీయంగా పెరిగాయని తెలిపారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్ ప్రసాదరావు విశ్వవిద్యాలయం ప్రగతిని వివరిస్తూ ప్రపంచంలోని అత్యుత్తమ దేశాలతో తాము మేధో సంబంధాలకు ఆసక్తితో ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎస్ఐబి కజాయింట్ డైరక్టర్ ప్రొఫెసర్ కె.కె.నారాయణన్, సదస్సు కన్వీనర్ డాక్టర్ రాధా రఘురామపాత్రుని, భారత ప్రభుత్వ విదేశీ వాణిజ్య విభాగం డైరక్టర్ జనరల్ అలోక్ ద్వివేది, ఇండియన్ కోస్ట్ గార్డ్ మాజీ డైరక్టర్ జనరల్ డాక్టర్ ప్రభాకరన్ పలేరి, ఎయిసార్క్ స్టడీస్ కేంద్రం గౌరవ డైరక్టర్ ప్రొఫెసర్ ఎమ్.ప్రసాదరావు, జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం అంతర్జాతీయ అధ్యయన కేంద్రం డీన్ ప్రొఫెసర్ అజయ్‌పట్నాయిక్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

రాష్ట్ర తాత్కాలిక హైకోర్టుకు ఏఎన్‌యులో భవనాలు పరిశీలన
వర్సిటీని సందర్శించిన ఐదుగురు సభ్యుల కమిటీ


దూరవిద్యా కేంద్రాన్ని పరిశీలిస్తున్న కమిటీ సభ్యులు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: రాష్ట్ర విభజన తర్వాత హైకోర్టును ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం వేగవంతమైన చర్యలు తీసుకుంటుంది. ఈ క్రమంలో తాత్కాలికంగా హైకోర్టు ఏర్పాటుకు నియమించిన ఐదుగురు సభ్యులు గల కమిటీలో ఉన్న జస్టిస్‌లు రామసుబ్రహ్మణ్యం, ప్రవీణ్‌కుమార్, శేషసాయి, సునీల్‌కుమార్ చౌదరి, సత్యన్నారాయణ మూర్తిలు శనివారం ఆచార్య నాగార్జున వర్సిటీకి వచ్చి ఇక్కడి దూరవిద్యా కేంద్రంను పరిశీలించారు. దూరవిద్యా కేంద్రంలో ఎన్ని అడుగుల విస్తీర్ణం అందులో ఎన్నిగదులు ఉన్నాయి, ఎన్ని అంతస్థుల్లో నిర్మాణం జరిగింది. భవిష్యత్‌లో అంతస్థుల సంఖ్యను పెంచే అవకాశం ఉందా? అనే అంశాలను పరిశీలించారు. భవనం అంతా కలియ తిరుగుతూ వైస్ చాన్సలర్ ఆచార్య రాజేంద్రప్రసాద్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. హైకోర్టును తాత్కాలికంగా ఇక్కడ ఏర్పాటు చేసేందుకు ఈ భవనం సరిపోతుందా! అనే ప్రశ్నలు కూడా వచ్చినట్లు తెలిసింది. ఇక్కడే హైకోర్టును ఏర్పాటు చేస్తే వాహనాల రాకపోకలు బాగా పెరిగే అవకాశం ఉంది. ఇక్కడ దానికి అనువుగా పార్కింగ్ సరిపోతుందా వంటి అంశాలను కమిటీ పరిశీలించింది. కమిటీ సభ్యులు వెంట గుంటూరు కలెక్టర్ కోన శశిధర్, అర్బన్ ఎస్పీ విజయరావు, సిఆర్‌డిఏ కమీషనర్ శ్రీధర్, ఏఎన్‌యు ఇంజనీర్ కుమార్‌రాజా, సిడిఇ డైరెక్టర్ శంకరపిచ్చయ్య తదితరులు ఉన్నారు.

పేదల వెన్నంటి ఉండే ఎర్ర జెండా: ఏచూరి
భీమవరంలో ప్రారంభమైన రాష్ట్ర సిపిఎం 25వ మహాసభలు



శనివారం భీమవరంలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతున్న సీతారామ ఏచూరి

భీమవరం టౌన్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: దేశంలో ఏ సమస్య వచ్చినా దాన్ని పరిష్కరించేంత వరకూ ఎర్ర జెండా రాజీలేని పోరాటం చేసు్తందని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం పేదప్రజల నీడ కోసం, బీదల బాగుకోసం ఎర్రని జెండా వారి వెన్నంటి వుంటుందని సిపియం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. శనివారం పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో సిపిఎం 25వ రాష్ట్ర మహాసభలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో సీతారామ ఏచూరి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి దేశంలో ప్రధాన సమస్యలపై సిపిఎం పార్టీ మాత్రమే ఏపార్టీ అధికారంలో వున్నా మడమ తిప్పని పోరాటం చేసిందన్నారు. పదవుల కోసం, అధికారం కోసం రాజీ పడకుండా దేశంలో నాటి నుండి నేటి వరకూ జనం వెంట నిలిచింది సిపియం పార్టీ అని గుర్తు చేసారు. అఖిల భారత స్థాయిలో వామపక్ష ప్రజాతంత్ర శక్తులతో కలసి ప్రత్యామ్నాయాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఎన్నికల్లో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరును తప్పుపట్టారు. సంపన్నుల కోసమే ప్రభుత్వాలు పనిచేస్తున్నాయన్నారు. గత నాలుగు బడ్జెట్లలలో సమాజంలో ఒకశాతం వున్న సంపన్నులపై ఒక్క రూపాయి పన్ను విధించలేదని, అన్నీ బాధలు మధ్యతరగతి, పేదవారిపైనే పడుతున్నాయన్నారు. కార్పొరేట్లకు వేలకోట్లు రుణాలు ఇచ్చి వసూలు చేయలేక రద్దు చేస్తున్నారని, రైతుల అప్పులను రద్దు చేయమంటే ఆర్థిక పరిస్థితి బాగాలేదంటారన్నారు. కార్పొరేట్లకు రద్దు చేస్తున్న రుణాలలో 50శాతం సమాజంలో ఖర్చుచేస్తే ఎంతో మార్పు వస్తుందన్నారు. దేశంలోని యువతకు నాణ్యమైన విద్య, ఉద్యోగాలు, ఆరోగ్యం ఇవ్వగలిగితే నవభారతం చూడవచ్చునన్నారు. ప్రజల సొమ్ము లూటి జరుగుతుందని విమర్శించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామని యువతకు హామీ ఇచ్చిన బిజెపి నాయకులు పకోడీలు అమ్ముకుని బ్రతకమని సూచిస్తున్నారని విమర్శించారు. ప్రజా ఉద్యమాలు బలపడితేనే పాలకుల్లో మార్పువస్తుందన్నారు. పేదల కోసం ఉద్యమించే ఎర్రజెండా లేకుండా చెయ్యాలని ప్రయత్నిస్తున్నారని, చరిత్రలో హిట్లర్, ఇందిరా గాంధీవంటి వారే ఎర్ర జెండాను ఏమీ చెయ్యలేకపోయారన్నారు. ప్రజల సమస్యలు ఉన్నంత కాలం ఎర్ర జెండా నిలిచి వుంటుందన్నారు. ఎప్పుడూ విదేశాలుకు విమానాల్లో తిరుగుతున్న ప్రధానమంత్రి పార్లమెంటులో సీటు బెల్టుకోసం చూస్తున్నారన్నారు. త్రిపురలో 8వ సారి విజయం మాదేనన్నారు. బిజెపి, టిడిపి కలసి రాష్ట్రానికి ప్రత్యేక హోదా అక్కరలేదని మోసం చేసారన్నారు. రాష్ట్రంలో సిపియం పార్టీకి పూర్వవైభవం వస్తుందన్నారు. దోపిడీలేని, దౌర్జన్యంలేని సమాజం నిర్మించేందుకు అందరూ ప్రజా ఉద్యమంలోకి రావాలని పిలుపునిచ్చారు. పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బివి రాఘవులు మాట్లాడుతూ రైతులను, బడుగులను ఆదుకోవడంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ విఫలమైందన్నారు. మద్దతు ధర లేక నష్టపోతున్న రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. గిట్టుబాటు ధరకు చట్టం రావాలన్నారు. దేశంలోని అన్ని ప్రాంతాలలో న్యాయంకోసం రైతులు ఉద్యమిస్తున్నారని, ఈప్రాంతంలో కూడా రైతులు ముందుకు రావాలని పిలుపనిచ్చారు. రాష్ట్ర విభజనను వ్యతిరేకించిన ఏకైక పార్టీ సిపియం అన్నారు. విభజన హామీలు నెరవేర్చకుండా టిడిపి, బిజెపి ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస్తున్నాయని విమర్శించారు. చంద్రబాబు, జైట్లి, వెంకయ్యలకు రాజకీయ నాటకంలో నంది అవార్డులు ఇవ్వాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి పి. మధు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు ఎక్కడ అన్యాయం జరుగుతున్నా సిపియం అండగా వుంటుందన్నారు. ఆర్థిక సామాజిక దాడులు జరిపితే న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామన్నారు. మంచి పంటలు పండే వ్యవసాయ భూములను నాశనం చేసే విధంగా గోదావరి జిల్లాలో కార్పోరేట్లకు లైసెన్సులు మంజూరు చేస్తున్నారన్నారు. న్యాయం జరిగే వరకూ ప్రజల పక్షాన పోరాటం ఆపమన్నారు. మరిన్ని ప్రజా ఉద్యమాలను నిర్మిస్తామన్నారు. ఉదయం జరిగిన కార్యక్రమంలో మార్క్సిజం వర్ధిలాలి... సోషలిజం సాధిస్తాం... నినాదాల మధ్య సీనియర్ నాయకులు రుద్రరాజు సత్యనారాయణరాజు (ఆర్ఎస్) పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి రాష్ట్ర మహాసభలు ప్రారంభించారు. అమరుల స్థూపానికి నివాళులు అర్పించారు. నాయకులు బి.బలరాం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సిపియం తెలంగాణ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మాజీ ఎంపి మిడియం బాబూరావు, డి. రమాదేవి, కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులు వి. శ్రీనివాసరావు, కేంద్ర కమిటి సభ్యులు డాక్టర్ హేమలత, ఆర్, అరుణ్‌కుమార్, రాష్ట్ర నాయకులు వి. ఉమామహేశ్వరరావు, సిహెచ్ బాబూరావు, వి. కృష్ణమూర్తి, మాజీ ఎమ్మెల్యే ఆర్ సత్యనారాయణ, మంతెన సీతారాం తదితరులు ఆశీనులయ్యారు.ఎంఎ గఫూర్, పాటూరి రామయ్య పాల్గొన్నారు.

రాష్ట్రంలో 116 రోజులపాటు జలసంరక్షణ కార్యక్రమం: మంత్రి దేవినేని


శిలా ఫలకాన్ని ఆవిష్కరించిన మంత్రి దేవినేని

గుడివాడ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: రాష్ట్రంలో ఏకంగా 116 రోజుల పాటు జల సంరక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు స్పష్టం చేశారు. కృష్ణాజిల్లా, నందివాడ మండలంలోని అరిపిరాల వద్ద 8.9 కోట్ల రూపాయలతో నిర్మించనున్న అరిపిరాల తారకరామ ఎత్తిపోతల పథక నిర్మాణానికి శనివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి దేవినేని మాట్లాడుతూ ఈనెల 12 నుంచి జల సంరక్షణ కార్యక్రమం మొదలైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగానే అరిపిరాలలో తారకరామ ఎత్తిపోతల పథకానికి భూమిపూజ చేసినట్లు వివరించారు. ఈ పథకం వల్ల సుమారు 10 వేల ఎకరాలకు సాగునీటిని అందించవచ్చని స్పష్టం చేశారు. జలసంరక్షణ కార్యక్రమంలో భాగంగా రైతులు కాల్వల్లో పూడికతీత పనులను విరివిగా చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆప్కాబ్ చైర్మన్ పిన్నమనేని వెంకటేశ్వరరావు, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు, గుడివాడ తెలుగు దేశంపార్టీ ఇన్‌ఛార్జి రావి వెంకటేశ్వరరావు, గుడివాడ మునిసిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, కృష్ణాడెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ గుత్తా చంటి, గుడివాడ అర్బన్ బ్యాంకు చైర్మన్ పిన్నమనేని బాబ్జీ, గుడివాడ మార్కెట్ కమిటీ చైర్మన్ అరికెపూడి రామశాస్త్రులు, అంగడాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పక్కదారికి మళ్లిన పేదల బియ్యం


లారీల్లో పట్టుకున్న చౌక బియ్యాన్ని చూపిస్తున్న డీఎస్ఓ శివరాంప్రసాద్, సిబ్బంది

రాప్తాడు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: పేదల అకలి తీర్చేందుకు ప్రభుత్వాలు.. రూ కిలో బియ్యాన్ని చౌక ధాన్యపు డిపోలద్వారా పంపిణీ చేస్తున్నారు. కొంత మంది చౌకధాన్యపు డీలర్లు వ్యాపారులు, రైస్‌మిల్లర్లతో కుమ్మక్కై ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. క్షేత్ర స్థాయిలో అక్రమ వ్యాపారాలను నివారించేందుకు తగినంత మంది సిబ్బంది లేకపోవడంతో వారు బడా వ్యాపారులుగా అవతారమెత్తుతూ పేదల కడుపుతున్నారు. ఇలా ఇతర రాష్ట్రాలకు అక్రమంగా రెండు లారీల్లో 38 టన్నులను తరలిస్తున్న రెండు లారీలను పక్కా సమాచారంతో అనంతపురం జిల్లా పౌరసరఫరాల అధికారి టి.శివరాంప్రసాద్ తన సిబ్బంది ఏఎస్ఓ ఓబుళరెడ్డి, సీఎస్‌డీటీలు వెంకటేష్,రాజశేఖర్, హరిప్రసాద్, రజాక్ వలిలు దాడిచేసి పట్టుకున్నారు. కర్నాటకలోని రాయచూరు, కర్నూలుజిల్లా డోన్ పట్టణాల నుంచి ముగ్గురు వ్యాపారులు మస్తాన్, కుమార్, రమేష్‌లు కుమ్మక్కై ఇతర రాష్ట్రాలకు చౌకబియ్యాన్ని తరలించేందుకు సిద్ధమయ్యారు. ఏపీ 21టీవై-2004, ఏపీ 21ఎక్స్-3689 నెంబర్లు గల లారీల్లో శుక్రవారం రాత్రి బెంగళూరులోని బంగారుపేటకు తరలిస్తున్నారు. బియ్యం యజమానులు లారీల క్లీనర్లు, డ్రైవర్లను లారీల్లో పంపుతున్నారు. తమకు విశ్వసనీయ సమాచారం అందడంతో అప్రమత్తమై శుక్రవారం రాత్రి 2గంటల సమయంలో మరూరు టోల్‌గేట్ వద్ద రెండు లారీలను ఆపి తనిఖీ చేయగా..రూ.10లక్షలు విలువ చేసే బియ్యం బ్యాగులు ఉన్నాయన్నారు. లారీల్లో ఉన్న బియ్యం రికార్డులపై అరాతీయగా ఎటువంటి రసీదులు లేకపోవడం ఆశ్చర్యం కలిగించిందన్నారు. భద్రత దృష్ట్యా రాప్తాడు పోలీస్‌స్టేషన్‌కు తరలించామన్నారు. బియ్యం బస్తాలను విజయవాడలోని స్టాక్‌పాయింట్‌కు తరలిస్తామన్నారు. నిత్యావసర వస్తువుల చట్టం 6-ఏ మరియు క్రిమినల్ కేసులుకూడా నమోదు చేశామన్నారు. జిల్లా మేజిస్ట్రేట్, కలెక్టరు వీరపాండియన్‌కు సమగ్ర నివేదికలు సమర్పిస్తామన్నారు.

చంద్రబాబు బలిజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి
బలిజలకోసం ప్రాణత్యాగానికైనా సిద్ధం: ముద్రగడ


శనివారం రాత్రి చిత్తూరు జిల్లా మదనపల్లెలో మాట్లాడుతున్న ముద్రగడ పద్మనాభం

మదనపల్లె, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త : ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు బలిజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చాలని మాజీ మంత్రి, బలిజ ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం తెలిపారు. శనివారం రాత్రి చిత్తూరు జిల్లా మదనపల్లెలోని మమత కళ్యాణ మండపంలో వైఎస్ఆర్ సిపి నాయకులు, కౌన్సిలర్ జింకా వెంకటాచలపతి ఆధ్వర్యంలో జరిగిన బలిజ ఆత్మీయసభ కార్యక్రమానికి ముద్రగడ ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. బలిజల ఓట్లతో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయ్యారన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత వారి హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయకుండా మోసగించారన్నారు. తమ కులస్థుల సంక్షేమం, అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి సొంత జిల్లా నుండి ఉద్యమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. తమ కులస్థుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రాణ త్యాగానికైనా సిద్దంగా ఉంటానన్నారు. మార్చి 31లోపు బలిజలకు ఇచ్చిన బిసి-ఎఫ్ రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో తీర్మాణం చేయకపతే ఏప్రిల్ నుంచి రాష్ట్రంలోని 13జిల్లాల్లో ఉద్యమాలు ప్రారంభిస్తామని ఆయన హెచ్చరించారు. గరవ్నర్ సంతకంతోనే ముఖ్యమంత్రి అధికారాన్ని ఉపయోగించి బిల్లును పాస్ చేయవచ్చునన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో బిసిఎఫ్ రిజర్వేషన్ సర్టిఫికెట్‌ను తీసుకొన్నప్పుడే బలిజలకు నిజమైన పండుగ అన్నారు. బలిజలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్ళేందుకు ఐక్యంగా పోరాటాలు చేయాలన్నారు. ఉద్యోగాల భర్తీల్లో బలిజలకు ప్రభుత్వం న్యాయం కల్పించాలన్నారు. మన ఓట్లతో గద్దెనెక్కిన చంద్ర బాబు అధికారం అనుభవించి తమ కులస్థులకు చిన్నపాటి పదవులు మాత్రం ఇచ్చి కాలం గడుపుతున్నారన్నారు. డాక్టర్ బాబా అంబేద్కర్ జయంతి, వర్ధంతి వేడుకల్లో బలిజలందరూ దళితవాడల్లోకి వెళ్ళి పాల్గొనాలన్నారు. బలిజలపైన చిన్నచూపు చూపే సిఎంకు త్వరలో బుద్ధిచెప్పే కాలం అసన్నమైందన్నారు. బలిజల కోసం ఉద్యమం చేసే తన కుటుంబం ఈ ప్రభుత్వంతో ఎన్నో అబాసాల పాలైందన్నారు. ఈ సమావేశంలో బలిజ సంఘం నాయకులు పోకల అశోక్‌కుమార్, ఆకుల రామక్రిష్ణ, ఆరేటి ప్రకాష్, సొక్కం వేణు, పగడాల సూరి, రాజభవన్ రాజ, కురవంక నరేంద్ర, పూల నాగరాజ,రవి, రాజారాయల్‌బాబులు పాల్గొన్నారు.

tv జోన్‌పై జైట్లీతో సుజనా, రమేష్‌లు చర్చలు
12న రాష్ట్ర అధికార్లతో కేంద్రం అధికార్ల భేటీ
స్పష్టత వచ్చేవరకు చర్చలు జరపండి బాబు సూచన

అమరావతి,ఫిబ్రవరి10,ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి : విభజన చట్టం హామీలు,ప్యాకేజీలపై కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీతో టిడిపి కేంద్రమంత్రి వై. సుజనాచౌదరి,రాజ్యసభ సభ్యుడు సిఎంరమేష్ నాయుడులతో శనివారంతన చాంబర్‌లో సమావేశమయ్యారు.విశాఖ రైల్వేజోన్ ఏర్పాటుపై ఒడిస్సా సీఎం నవీన్‌పట్నాయక్‌లతోపాటు ఆరాష్ట్ర కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో జైట్లీ సుజనా,రమేష్‌ల సమక్షంలో సమావేశం కావడం బిజేపీ జాతీయ అధ్యక్షులు అమిత్‌షాకు ఆంధ్రసమస్యల పరిష్కారానికి చొరవతీసుకోవాలని ఉపరాష్ట్రపతి ఎం .వెంకయ్యానాయుడు సూచించగా ఆయన ఆర్థిక మంత్రిపై ఒత్తిడి తెచ్చినట్లు తెలిసింది. శుక్రవారం రాజ్యసభలో సమావేశం అనంతరం వెంకయ్య నాయుడు చాంబర్‌లో వీరంతా సమావేశమై శనివారం జైట్లీ చాంబర్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. కేంద్రప్రభుత్వానికి శని,ఆదివారాల్లో సెలవులు కావడంతో అధికారులు అందుబాటులో లేని కారణం ఈ సమావేశంలో స్పష్టత లభించలేదు. సోమవారం కేంద్ర,రాష్ట్ర అధికార్లతో సమావేశం కానున్నారు. సిఎం చంద్రబాబు నాయుడు మాత్రం చర్చల్లో ఉన్న సుజనా, రమేష్‌లకు నిధుల కేటాయింపులు, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి స్పష్టత లభించేవరకు కేంద్రం మాటలను నమ్మరాదని సూచించినట్లు తెలిసింది.ఈ మేరకు సోమవారం ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపా ధ్యాక్షుడు కుటుంబరావు, ఆర్థికశాఖ మంత్రులు నోట్ తయారు చేసుకొని వెళ్లడానికి సిద్ధమయ్యారు. శనివారం చర్చల్లో విశాఖలో రైల్వేజోన్ ఏర్పాటుకు వాల్తేరు డివిజన్‌లో 80శాతం ఒడిస్సాకు వదిలి విజయవాడ, గుంతకల్, గుంటూరు డివిజన్లను విశాఖజోన్‌కు కలుప నున్నట్లు తెలిసింది. ఇక రెవెన్యూ లోటుపై 2014-15కు తొలి పదినెలల్లో రూ.3,979.50కోట్లు ఇచ్చినట్లు జైట్లీ రాష్ట్రనేతలకు చెప్పినట్లు తెలిసింది. పోలవరం, అమరావతి నిర్మాణాలకు నిధుల కేటాయిస్తామన్నారు.

ఇక ఇస్రో సూచనల మేరకు దుగ్గరాజపట్నం పోర్టుకు ప్రత్యామ్నాయంగా రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనైనా రాష్ట్రం ప్రతిపాదిస్తే మంజూరు చేస్తామన్నారు.కడప ఉక్కు కర్మాగారం మేగా నివేదిక కోరామని వారు సోమవారం అందజేస్తారని ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో కర్మాగారం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని చెప్పినట్లు తెలిసింది. మిగిలిన కేంద్ర సంస్థలు,పెండింగ్ ప్రాజెక్టులు,పారిశ్రామిక కారిడార్ అంశాలపై జైట్లీ సానుకూలత వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

గ్రానైట్ ఆధారిత పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వ సహకారం: మంత్రి శిద్దా

ఒంగోలు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త ప్రతినిధి: కర్ణాటక రాష్ట్రం బెంగుళూర్ ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో జరిగిన 13వ అంతర్జాతీయ గ్రానైట్ స్టోన్ ఫెయిర్ 2018 స్టోనా ముగింపు వేడుకల సభలో రాష్ట్ర పర్యావరణ, అటవీ మరియు శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి శిద్దా రాఘవరావు, కేంద్రం వాణిజ్య మరియు పరిశ్రమల శాఖ మంత్రవర్యులు సి.ఆర్.చౌదరి, రాష్ట్ర గౌరవ గనులు భూగర్భ శాస్త్ర శాఖ మంత్రి ఆర్.వి.సుజయకృష్ణ రంగారావు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ ముగింపు వేడుకల కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి శిద్ధా రాఘవరావు మాట్లాడుతూ భారతదేశంలో అపారమైన ఖనిజ సంపద కలదని, ముఖ్యంగా మన గ్రానైట్‌కు అంతర్జాతీయ మార్కెట్ ఉందన్నారు. గ్రానైట్ ఎగుమతుల ద్వారా భారత దేశానికి విదేశీ మారక ద్రవ్యం అందుతుందన్నారు.

పరీక్షల ఒత్తిడి లేకుండా..



◌ మానసిక ఒత్తిడి లేకుండా చూసుకోవాలి. ఒత్తిడి వలన కాన్‌సన్‌ట్రేషన్, మెమరీ, విశ్లేషణా శక్తి తాత్కాలికంగా సన్నగిల్లుతుంది.

◌ సాధించి తీరాలనే తృష్ణ ఉంటే పరీక్షలు వ్రాయటానికి మనస్సు బాగా సహకరిస్తుంది. పరీక్షల పట్ల పాజిటివ్ యాటిట్యూడ్‌ను డెవలప్ చేస్తుంది.

◌ ఆత్మవిశ్వాసం ఉంటే ర్యాంకు సాధించడం చాలా సులువు చాలామంది విద్యార్థులు బాగానే స్టడీ చేస్తారు. అయినా వారిలో ఆత్మవిశ్వాసం లోపించడం వలన పరీక్ష సమయంలో సరిగా తమ సామర్థ్యాన్ని ప్రదర్శించలేరు.

◌ కాంపిటేటివ్ పరీక్షలు వ్రాస్తున్నాను విజయం సాధిస్తాను అనే ఉత్సాహం ఉన్నప్పుడే పోటీలో విజేతలు కాగలరు.

◌ తమ పట్ల తమకు నమ్మకం ఉండాలి. తమ కృషి ఫలిస్తుంది అనే నమ్మకం ఉన్నప్పుడు తప్పక విజయం సాధించవచ్చు.

తమ పట్ల తమకే సరిగా వ్రాయలేమోననే భయం పట్టుకుంటుంది. అంటే ఒత్తిడి లేకుండా చదవడం వలన సబ్జెక్టుపై మంచి పట్టు, పరీక్షలు వ్రాయగల సత్తా అధికంగా ఉంటుంది. ఇందుకోసం ప్రతిరోజు కొద్దిపాటి వ్యాయామం, మెడిటేషన్, సెల్ఫ్ హిప్నాసిస్, ధ్యానం లాంటి టెక్నిక్స్ ద్వారా రిలాక్సేషన్ పొందవచ్చు.

◌ సబ్జెక్టు చదివేటప్పుడు ఒక గంట చదివిన తరువాత పదిహేను నిమిషాలు విశ్రాంతి తీసుకోండి అలా చేయడం వలన మనస్సు అలసట లేకుండా ఉండటమే కాదు. మళ్లీ మరో సబ్జెక్టు ప్రారంభించటం ద్వారా ఉత్సాహంగా, ఉల్లాసంగా ఉంటూ నేర్చుకోవడానికి, గుర్తించుకోవడానికి అనుకూలత ఏర్పడుతుంది.

◌ రాత్రిపూట 6గంటలు చక్కటి నిద్ర అవసరం అలా నిద్రపోవడం వలన మెదడు సబ్‌కాన్షియస్ లెవల్‌తో అంతకుముందు చదివిన అంశాలు విశ్లేషించుకోవడం, గుర్తించుకోవడం లాంటి పరిణామక్రమాలు చక్కగా రూపుదిద్దుకొని పరీక్షల సమయంలో విద్యార్థులకు మంచి ప్రోత్సాహాన్ని అందిస్తుంది.

◌ రాత్రిపూట నిద్రలేకుండా కంటిన్యూగా తెల్లవార్లు ప్రాక్టీసు చేస్తుంటారు. ఇలా నిద్రలేకుండా చదవడం వలన పరీక్షల్లో మెమెరీ పవర్ సరిగా ఉండదు. రాత్రి 11గంటల తరువాత చదవకుండా ఉండటమే మేలు.


◌ టైమ్ మేనేజ్‌మెంట్ పాటించాలి. తమకున్న సమయాన్ని ఖచ్చితంగా సద్వినియోగపరచుకోవడం చక్కటి ప్లానింగ్ ఏది ఇంపార్టెంట్, ఏది నాన్ ఇంపార్టెంట్, దేనికి ప్రయారిటీ ఇవ్వాలో ఆ సబ్జెక్ట్‌లకు మాత్రమే తగిన ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా సమయాన్ని సద్వినియోగ పర్చుకోవచ్చు.

◌ పరీక్షలు వారం రోజులు ముందు నుంచి క్రొత్త సబ్జెక్టులపై కాన్‌సన్‌ట్రేషన్ చేయకూడదు. అలా చేయడం వలన మైండ్ గ్రాస్పింగ్ పవర్ తక్కువగా ఉంటుంది. అంతకు ముందు నేర్చుకున్న వాటినే నెమరు వేసుకోవాలి. అలా రిపీట్ చేయడం వలన మంచి జ్ఞాపకశక్తి ఏర్పడుతుంది.

◌ పరీక్షలకు సంబంధించిన అంశాలపట్ల మాత్రమే కాన్‌సన్‌ట్రేషన్ చేయాలి. ఇతర విషయాలపై ఆసక్తి తగ్గించండి. దాని వలన ముఖ్యమైన, మీకు అవసరమైన అంశాలు బాగా గుర్తుంటాయి.

◌ ఎక్కువసేపు స్నేహితులతో సమయం వృధా చేయకుండా ముఖ్యమైన విషయాలు ఉంటే క్లుప్తంగా వారితో సంభాషించండి. అదీ పరీక్షలకు సంబంధించిన అంశాలైతే మంచి ఉపయోగం ఉంటుంది.

◌ బ్రేక్‌ఫాస్ట్, భోజనం చేయకుండా చాలామంది ఎంతసేపూ ప్రాక్టీస్‌లోనే నిమగ్నమై ఉంటారు. మెమరీ, కాన్‌సన్‌ట్రేషన్ అలసట లేకుండా ఉండాలంటే ఆహారం పట్ల శ్రద్ధ వహించాలి. ❒



◌ పుదీనా ఆకులను మెత్తగా నూరి ప్రతీరోజు రాత్రిపూట ముఖానికి రాసి ప్రొద్దుటే గోరువెచ్చని నీటితో కడిగివేయాలి. ఈ విధంగా చేయడం వల్ల మొటిమలు మచ్చలు తగ్గుతాయి.

◌ వేపాకులను వేడినీటిలో నానబెట్టి ఆ నీటిని స్నానానికి ఉపయోగిస్తే శరీరం మీద ఉన్న ఎటువంటి మచ్చలు అయినా త్వరగా పోతాయి.

◌ ఒక కప్పు వేపాకులు కొద్దినీటిలో మరిగించి చల్లార్చిన తరువాత ఆ నీటిని వడగట్టి ఆ నీటిని ముఖం కడిగిన తరువాత రాసుకుంటే ఆయిల్‌స్కిన్ వారికి ఆస్ట్రింజెంట్‌లా పనిచేస్తుంది.

◌ వేపాకు మరిగించిన నీటితో తలస్నానం చేస్తే జుత్తు ఊడడం తగ్గి నల్లగా బారుగా పెరుగుతుంది.

◌ రాత్రిపూట దిండుమీద తులసి ఆకులు ఉంచుకుని పడుకుంటే తలలో పేలు మాయమవుతాయి.

◌ తులసిరసంలో కొంచెం తేనె కలిపి ప్రతిరోజూ తీసుకుంటే బొంగురుపోయిన కంఠం చక్కగా అవుతుంది. ఒక పెద్దస్పూన్ తులసిరసం ప్రతిరోజూ తాగితే రక్తం శుభ్రపడటమేగాక గొంతు ఇన్‌ఫెక్షన్ కడుపునొప్పి తగ్గుతుంది.

◌

ఆకులతో మచ్చలు మాయం

తులసిఆకులు మెత్తగా నూరి శరీరానికి రాసుకుని 15నిమిషాలు తర్వాత గోరువెచ్చని నీటితో కడిగితే చర్మవ్యాధులు నయమవుతాయి.

◌ తులసి ఆకురసం,నిమ్మరసం కలిపి రాసుకుంటే తామరవ్యాధి నయమవుతుంది.

◌ గుండెనొప్పి ఉన్నచోట 200గ్రా దురదగుండాకు ముద్దవేసి నొప్పి ఉన్న చోట పెట్టి ఇత్తడి చెంబులో వేడిబొగ్గులు వేసి కాపడం పెడితే గుండెనొప్పి కొద్దిగా ఉపశమనం ఇ స్తుంది. మోకాలు నొప్పులకు కూడా ఈ వైద్యం పనిచేస్తుంది.◌ సబ్జా ఆకు పిండి రసము తీసి చెవిలో పోస్తే చెవినొప్పి మాయమవుతుంది.

◌ మామిడి ఆకు నుండి తీసిన పసరు కొద్దిగా వేడిచేసి చెవిలో వేసు కుంటే చెవిపోటు తగ్గుతుంది. ❒



దాల్ పరాటా

కావలసినవి

- గోధుమపిండి-కప్పు
- పెసరపప్పు-అరకప్పు
- జీలకర్ర-టీస్పూన్
- కారం-పావు టీస్పూన్
- ఇంగువ -చిటికెడు
- పసుపు-చిటికెడు
- కొత్తిమీర తురుము-ఒక టేబుల్ స్పూన్
- పచ్చిమిర్చి-రెండు
- నూనె-సరిపడా
- ఉప్పు-తగినంత



తయారుచేసే విధానం

గోధుమపిండిలో నూనె, ఉప్పువేసి తగినన్ని నీళ్లు పోసి చపాతీపిండిలా కలుపుకోవాలి. పెసరపప్పుని కడిగి కాసేపు నాననిచ్చి ఉడికించి దించాలి. స్టవ్‌మీద బాణలి పెట్టి కాస్త నూనె వేసి జీలకర్ర, ఇంగువ వేయాలి. అవి చిటపటమన్నాక పచ్చిమిర్చి ముక్కలు, పసుపు, కారం, ఉప్పు ఉడికించిన పెసరపప్పు, కొత్తిమీర తురుము వేసి వేయించాలి. తడిలేకుండా మిశ్రమం పొడిపొడిగా అయ్యేవరకూ వేయించి పక్కన ఉంచి చల్లారనివ్వాలి. ఇప్పుడు పిండిని చిన్న చిన్న ఉండలుగా చేసుకోవాలి. ఒక్కో ఉండనీ తీసుకుని చిన్న పూరీలా వత్తాలి. తరువాత అందులో టేబుల్‌స్పూన్ పప్పు మిశ్రమాన్ని వేసి అంచులు మూసేసి మళ్లీ మందపాటి రొట్టెలా చేయాలి. పాన్‌మీద నూనె వేస్తూ రెండువైపులా కాల్చితీయాలి. ఇలాగే అన్నీ చేసుకోవాలి. వీటిల్లోకి కూర, చట్నీ ఏదైనా బాగానే ఉంటుంది. ❒

వెన్నునొప్పి వేధిస్తుంటే!

వెన్నునొప్పి వేధిస్తుందా...అయితే ఈ చిట్కాలు పాటిం చండి. సాధారణంగా వెన్నునొప్పి ఎలా వస్తుం దంటే... వెన్నెముకల మధ్యలో గల నరాలు శరీరంలోని అవయ వాలను నియంత్రించి మెదడుకు ఆదేశాలను తీసుకెళ్లగలిగే శక్తిని కలిగి ఉంటాయి.

❁ ఒక కప్పు పాలతో ఒక గ్రీన్ బనానాను చేర్చి మిక్సీలో గ్రైండ్ చేసుకోవాలి. అందులో దానిమ్మగింజలు, బెల్లం చేర్చి రుబ్బుకోవాలి. ఈ మిల్క్‌షేక్ వెన్నునొప్పిని దూరం చేయడంతో పాటు ఎముకలకు బలాన్నిస్తాయి.


❁ అలాగే చింతపండు రసంలో కాస్త ఉప్పువేసి మరి గించి పేస్టులా తయారుచేసుకుని వెన్నునొప్పికి పూతలా వేసుకుంటే ఉపశమనం లభిస్తుంది. వేడిచేసిన నువ్వుల నూనెతో కాసింత ఉప్పు కలిపి లైట్ మసాజ్ చేసుకుంటే వెన్నునొప్పి తగ్గిపోతుంది. బీట్స్ కూడా వెన్నునొప్పి నుంచి ఉపశమనాన్నిస్తాయి. రాగిపిండి ఒక కప్పు తీసుకుని బాణలిలో కాసింత నెయ్యి చేర్చి దోరగా వేసుకోవాలి. ❒



కలువ కన్నుల కోసం...

ముఖానికి అందాన్నిచ్చేవి కన్నులే. అలాంటి కన్నుల పట్ల అశ్రద్ధ వహిస్తే కళ్ల కింద నల్లటి వలయాలు ఏర్పడి స్థిరనివాసం ఏర్పరుచుకునే అవకాశలెక్కువ. మరి వీటిని నివారణకు ఏమి చేయాలో తెలుసుకుందాం.

రోజువారీ అధిక శ్రమ, ప్రొద్దునే లేవటం, అర్థరాత్రి వరకూ టివిలు చూడడం లేట్ నిద్రకు కారణమేదైనా సరే పొద్దునే సమయా నికి లేస్తేనే పనులు సక్రమంగా జరుగుతాయి. లేకపోతే టెన్షన్ టెన్షన్. ఇలా రోజూ ఒత్తిడి ఎక్కువయితే రకరకాల సమస్యలతో నిద్రలేమి తోడయి కళ్లకింద నల్లటి వలయాలు ఏర్పడుతాయి. వీటిని ప్రారం భంలోనే గమనించి శ్రద్ధ తీసుకుంటే మంచిది. వదిలేస్తే అవి బాగా ముదిరి మరింత నల్లగా మారి శాశ్వతస్థానాన్ని పొం దే అవకాశాలెక్కువ. ఈ వలయాలు కూడా కొంతమందికి వంశపారంపర్యంగా వస్తాయి. ఆస్తులు, హోదాలు, పెద్దల నుంచి తరాల నుంచి వచ్చినా రాకపోయినా ఇవి మాత్రం ఆటో మాటిక్‌గా వస్తాయి. కొంతమందికి ముక్కు నుంచి రక్తం కారుతుంది. దానివల్ల కూడా ఈ వలయాలు ఏర్పడవచ్చు. కనులు, కనురెప్పలు ఉబ్బడం, వాపుల వల్ల కూడా నల్లటి వలయాలు వస్తాయి.



నివారణకు

◆ నీటిని ఎక్కువగా తాగుతుండాలి.

◆ ఒత్తిడి కలిగించే సంఘటనలకు, విషయాలకు దూరంగా ఉండండి. నిద్ర విషయంలో సమయపాలన తప్పనిసరిగా పాటించాలి.

◆ ముఖానికి రాసుకునే క్రీములు, లేదా చేయించుకునే ఫేషియల్స్, వేసుకునే ప్యాక్స్ కళ్ల కింద వేసుకోకుండా, తగలకుండా జాగ్రత్తపడండి. కళ్ల కింద రాసే క్రీములు పది నిమిషాలలోపే కడిగేసుకోండి. ఎలాంటి మంచి క్రీమ్ అయినాగాని, ప్రకృతి సిద్ధమైనవిగాని ఎక్కువసేపు ఉంచుకోకండి.

◆ మీరు పడుకునే సమయంలో పచ్చిదోసకాయగాని, బంగాళా దుంప బద్దలని గాని కళ్లు మూసుకుని కనులమీద, కనురెప్పలు మీద పదినిమిషాలు పెట్టుకుంటే చల్లగా ఉంటుంది. త్వరగా మచ్చలు పోతాయి.

◆ టివిని ఎక్కువగా చూడకుండా మంచి సంగీతం వింటూ ఆనందాన్ని ఆస్వాదించండి.

◆ దోసకాయ రసం, బంగాళాదుంపల రసం సమపాళ్లలో తీసుకోండి. శుభ్రమైన కాటన్‌గుడ్డను అందులో ముంచి కనులు మూసుకుని ఆ క్లాత్‌ను కళ్లమీద కనుబొమల క్రింద కూడా కవర్ అయ్యేలా వేసుకోండి. ముఖమంతా కారకుండా క్లాత్‌కు మాత్రమే రసం అంటేలా చూసుకోండి. లేదంటే ముఖమంతా కారి మరకలు వచ్చి జారి చికాకు పెడుతుంది. ఇరవై నిమిషాల తర్వాత వాష్ చేసుకోండి.

◆ నిమ్మపండు రసం, టమాటారసాలను సమపాళ్లలో తీసుకుని నల్లటి వలయాలపై రోజూ రెండుసార్లు ఉదయం పదకొండు గంటలకి, సాయంత్రం నాలుగు గంటలకి వ్రాసుకోండి.

◆ పైనాపిల్ రసంలో పసుపు కలుపుకుని పేస్ట్‌లా చేయండి. దీన్ని కూడా నల్లటి వలయాలపై రాసి ఇరవై నిమిషాల తర్వాత కడిగేయండి.

◆ పుదీనా ఆకులు బాగా చిదిమి ఆ ఆకులను వలయాలపై మృదువుగా అద్ది కొద్దిసేపు ఉంచుకుని వాష్ చేసుకోండి.

◆ రాత్రి నిద్రపోయే ముందు ఆల్మండ్ నూనెను కళ్ల కింద వలయాలపై రాసి మృదువుగా చేతివేళ్లతో మసాజ్ చేయండి. చక్కటి ఫలితం వస్తుంది. ఇలా చేసేకొద్ది నల్లటి వలయాలు కనుమరుగవుతాయి. ఈ నల్లటి వలయాలకి విరుగుడు ఆల్మండ్ అయితే, ఇది ఈ వలయాల మీద అత్యంత ప్రభావం చూపి అవి కనపడకుండా చేయడంతో పాటు అక్కడ చర్మానికి మంచి బలం సుకుమారం, సున్నితత్వం కూడా ఇస్తుంది. రాసుకునేటప్పుడు కళ్లకి తగలకుండా జాగ్రత్తగా రాసుకోవాలి.

◆ చల్లటి గుడ్డ వేడినీటిలో ముంచిన క్లాత్ తీసుకోండి. రిలాక్స్‌గా పడుకుని, ఒకదాని తర్వాత ఒకటి మార్చి మార్చి మారుస్తూ ము ఖం కవర్ చేయండి. ఇలా పదిహేను నిమి షాలు చేసి జస్ట్ ఆల్మండ్ ఆయిల్ సుతారంగా కంటి కింద వలయాల మీద రాయండి.

◆ ఆక్యుప్రెజర్‌లో కళ్లకు సంబంధించిన స్థానం చూపుడు వేలు, కళ్లమీద, కళ్లకింద ఏదైనా రాయాల్సి వచ్చినపుడు చూపుడు వేలుతో అప్లయి చేయటం వల్ల ఇంకా మంచి ఫలితం వస్తుందని తెలియ చెబుతోంది. ఏదైనా సరే ఈ భాగాల్లో ఎక్కువ ప్రెజర్ ఉం డకూడదు. చాలా సున్నితమైనవి. కాబట్టి ఎక్కువగా వీటికి విశ్రాంతినిస్తూ ఉండాలి.

కళ్లకింద వాపుల నివారణకు

◆ రాత్రిపూట పడుకునేటప్పుడు తల కొంచెం ఎత్తులో ఉండేటట్లు చూసుకోండి. ఇలా పడుకోవటం వల్ల ద్రవాలు కళ్ల కిందకు జారకుండా ఉంటాయి. కళ్ల కింద వాపు రాదు.

◆ విటమిన్ ఇను గాని ఆలివ్ నూనెను గాని రాయండి. బంగాళాదుంప గుజ్జును ఒక గుడ్డలో కట్టి కంటి కింద పావు గంట నుండి ఇరవై నిమిషాల వంకూ ఉంచుకోండి.

◆ బాగా చల్లగా ఉన్న దోసకాయ బద్దలను ఇరవై నిమిషాల పాటు కళ్లకింద పెట్టుకోండి.

◆ షవర్ కింద పావుగంటసేపు నుదుటమీద నుంచి కళ్లమీదుగా నీరు జారేలా నిలబడి ఉండండి. ❒

ఆదా చేయండిలా...



◌ తెలుగు నవలలని కొని అట్టవేసి నలగకుండా చదివాక అట్ట తీసేసి గిఫ్ట్ రేపర్‌లో శుభకార్యాలకి బహుమతిగా ఇవ్వొచ్చు.

◌ ఒక్క ఇన్‌లాండ్ లెటర్ డెబ్బయ్ అయిదు పైసలు పెట్టి రాసే కంటే మూడు లేదా నాలుగు కార్డుల మీద అదే మేటర్‌ని రాసి పోస్ట్ చేస్తే కొంత డబ్బు సేవ్ అవుతుంది. రిప్లైయ్ కార్డు రాస్తే రెండూ ఒకేసారి చేరతాయి కూడా.

◌ గట్టిపడ్డ షూ పాలిష్‌లో వైట్‌స్పిరిట్ కలిపి తిరిగి ఉపయోగించవచ్చు.

◌ పాలిష్ లేకుండా బూట్లు నిగనిగలాడటానికో చిట్కా అరటిపండు తొక్క లోపలి భాగాన్ని బూట్ల మీద గట్టిగా రుద్ది ఆరనిస్తే బూట్లు నిగనిగలాడతాయి.

◌ కిటికి అద్దాలకి ట్రేసింగ్ పేపరుని అంటిస్తే ఎండకి కర్టెన్స్ వెలవవు.

◌ డిటర్జెంట్, లిక్విడ్ లాంటివి వచ్చే ప్లాస్టిక్ బాటిల్స్‌ని పై నుంచి మూడు అంగుళాల కింద కట్‌చేసి గరాటాగా దాన్ని ఉపయోగించుకోవచ్చు. దాన్ని తలక్రిందులుగా తిప్పి మూత ఉండే భాగాన్ని సీసాలో ఉంచితే గరాటాగా పనిచేస్తుంది.

◌ అర్జంటుగా చిన్న గరాటా కావాలనుకుంటే టిన్స్ పైన పేకింగులో వచ్చే అల్యూమినియం ఫాయిల్‌ని మిఠాయి పొట్లంలా మడిచి గరాటాలా ఉపయోగించుకోవచ్చు.

◌ బేటరీలు ఉపయోగించి ట్రాన్సిస్టర్స్, టేప్‌రికార్డర్స్ వినే వారికి బేటరీలు అయిపోయినప్పుడు రెండూ కొత్తవి వేయకుండా ఒకటి తీసేసి ఒక్కటే కొత్తది వేస్తే రెండోది కొద్దికాలం పనిచేసే అవకాశం ఉంది. (ఏది కొత్తదో, ఏది పాతదో తెలుసుకోవడానికి బేటరీల తేదీ రాసిన కాగితాల్ని సెల్‌ఫోన్ పేపరుతో అతికించుకోవాలి)

◌ ఎండిపోయిన బూట్‌పాలిష్‌లో టర్పన్ టయిన్ చుక్కలు కొన్ని వేసి వేడినీళ్లలో నీరు చల్లబడేదాకా ఉంచితే ఆ పాలిష్‌ని మళ్లీ ఉపయోగించుకోవచ్చు.

◌ సబ్బు పెట్టెలో ఓ స్పాంజ్‌ని ఉంచితే అది నీళ్లను పీల్చుకుంటుంది కాబట్టి సబ్బు వృధా కాదు.

◌ వంటి సబ్బు ముక్కలతో చేతి రుమాళ్లని ఉతికితే సబ్బు వృధా కాదు. ఆ చేతి రుమాళ్ల నించి చక్కని వాసన వస్తుంది.


◌ బాటిల్‌లోని పెర్‌ఫ్యూమ్ అయిపోతే దాన్ని పారేయకుండా మూతతీసి బట్టల మధ్య ఉంచితే ఆ వాసన బట్టల కంటుకుంటుంది. గోళ్లరంగు గడ్డకడితే, ఆ సీసాని వేడినీళ్లలో ఉంచితే కరుగుతుంది.

◌ కత్తెరకి పదును పెట్టాలంటే సాండ్ పేపర్‌ని ఆ కత్తెరతో కత్తిరిస్తే చాలు.

◌ ఖాళీ సీసాలని పెన్సిల్, పెన్ హోల్డర్స్‌గా లేదా బాత్‌రూమ్‌లో టూత్‌పేస్ట్, బ్రష్‌లు ఉంచు కోవడానికి, వంటగదిలో స్పూన్స్ ఉంచుకోవడానికి ఉపయోగించుకోవచ్చు. ఖరీదైన విదేశీ స్కాచ్ సీసాలని ఫ్లవర్ వేజ్‌లుగా కూడా ఉపయోగించుకోవచ్చు. ❒

కోపం-దేవుడు

అంతర్వాణి



'నేను చెప్పునదేమనగా తన సహోదరుని మీద కోపపడు ప్రతివాడు విమర్శకు లోనగును, తన సహోదరుని చూచి వ్యర్థుడా అని చెప్పువాడు మహాసభకు లోనగును, ద్రోహీ అని చెప్పువాడు నరకాగ్నికి లోనగును' (మత్తయి 5:22', 'నేను మీతో చెప్పునదేమనగా ఒక స్త్రీని మోహాపుచూపుతో చూచు ప్రతివాడు అప్పుడే తన హృదయమందు ఆమెతో వ్యభిచారము చేసినవాడగును. నీ కుడికన్ను నిన్ను అభ్యంతర పరచినయెడల దాని పెరికి నీయొద్దనుండి పార వేయుము. నీ దేహమంతయు నరకములో పడవేయబడ కుండా నీ అవయవములలో నొకటి నశించుట నీకు ప్రయోజ నకరముగదా' (మత్తయి 5:28,29) యేసుప్రభువు తన మొట్టమొదటి సుదీర్ఘమైన ప్రసంగం దాదాపు 3 అధ్యా యాలు చేసాడు. ఇంత సుదీర్ఘమైన బోధనలో రెండుచోట్ల మాత్రమే 'నరకం' అనే పదాన్ని ఉపయోగించాడు. ఒకటి నోరు, రెండవది కన్ను. నోటితో తోటివారిపై కోపపడేవారు రెండవది కన్నులతో అపవిత్రమైన దృశ్యాలను చూసేవారు నరకంలో ఉంటారని చెప్పాడు. మిగతా విషయాలు కూడా పాపం కిందకే వస్తాయి, కానీ వాటికి బహుశా క్షమాపణ దేవుడు అనుగ్రహించవచ్చు. దేవా నా పాపాన్ని క్షమించమని వేడుకుంటే, దేవుడు క్షమిస్తాడు. కానీ నోరు, కళ్లను ఉపయోగించుకునేటప్పుడు మనమెంత జాగ్రత్తగా ఉండాలో సరిగ్గా అర్థం చేసుకోవడంలో మనం విఫలమవుతున్నాం. అందుకే నోటిని, కళ్లను ఇష్టానుసారంగా వాడుతూ, పాపం లో పడికొట్టుమిట్టాడుతున్నాం. ఇతరులపై కోపపడి, అదే ద్వేషంతో ఆదివారం దేవుడి బల్లలో పాలుపొందుతారు. వాతవేయబడ్డ మనస్సాక్షితో రోజులను గడిపేస్తుంటారు. ***'కోపపడుడి గాని పాపము చేయకుడి, సూర్యుడస్తమించు వరకు మీ కోపము నిలిచియుండకూడదు' (ఎఫె 4:26)*** అనే వాక్యం తెలిసినా, పాపంలోనే నిలిచిపోయి వుంటారు. తోటిసహోదరుడితో అసమధానం పెట్టుకుని, దేవుడి సన్నిధిలో ప్రార్థన చేస్తే, అది దేవుడి వద్దకు చేరుతుందా? ఆలోచించాలి. 'నాకు కోపం వస్తే నేను మనిషిని కాదని' అంటుంటారు. 'నాకు కోపం ఎక్కువని' అంటుంటారు. నిజంగా దేవుడి ప్రేమ ఇలాంటివారిలో ప్రవహిస్తుందా? ప్రతివారికి కోపం అనేది ఉంటుంది. కానీ మనం దేవుడిని విశ్వసిస్తే, మన జీవితాన్ని మార్చుకోవాలి కదా! ***'ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి, పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను' (2కొరంథీ 5:17).*** దేవుడిని విశ్వసించిన మనం పాతఅలవాట్లకు స్వస్తి పలకాలి కదా!. దీన్ని మనశక్తి, బలంతో దూరం చేసుకోలేం. అయితే నిజంగా మన బలహీనతల నుండి బయటపడాలనే వాంఛ కలిగి, ఆ బలహీనతల్ని దేవుడిని అడిగితే, వీటిపై విజయాన్ని ఇస్తాడు. తద్వారా దేవుడికి మరింత సమీపంగా జీవించగలం. మన జీవితం మారిపోయి, నూతన విధానంలో పరిశుద్ధంగా జీవించేందుకు అవకాశం కలుగుతుంది. ఒక గ్రామంలో ఒక సువార్తికురాలు సువార్త పనినిమిత్తం వెళ్తున్నది. ఆ గ్రామానికి వెళ్లేందుకు ఆమె ఒక యువకుడి బైక్‌లో కొంతడబ్బు ఇస్తానని, ఒప్పందం చేసుకుని వెళ్తుంది. ఆ గ్రామం సమీపంలోకి వచ్చేసరికి, ఆ బైక్‌లో పెట్రోల్ అయిపోయి, ఆగిపోతుంది. దీంతో ఆమె ఆ యువకుడిపై కోపంతో రగిలిపోయి, చనిపోవాలని శపిస్తూ, కొంత డబ్బు ఆయన ముఖంపై పడేస్తుంది. సువార్త పత్రికల్ని పంచుతూ, తెలియకుండా, ఆ యువకుడికి సువార్తపత్రికను ఇవ్వబోయింది. ఆ యువకుడు ఆమెను చూసి, ఇందాకే నేను చనిపోవాలని శపించావు, నువ్వు సువార్తను చెబుతున్నావా? నీ ప్రభువు నాకు అసలు వద్దేవద్దు' అని సువార్తపత్రికను ఆమె ముఖంపై విసిరికొట్టి, స్పీడ్‌గా రోడ్డు దాటబోయాడు.

ఇంతలో ఒక వాహనం వచ్చి, ఆ యువకుడిని ఢీకొట్టగా, అతడు మరణిస్తాడు. ఆ దృశ్యాన్ని చూసిన, ఆమె 'కోపం నా బలహీనత, క్షమించు, ఒక్కసారి కళ్లు తెరవు, నావల్ల నువ్వు నరకంలో పడవద్దు' అంటూ రోదిస్తూ, వేడుకుంది. కానీ ఆ యువకుడి ప్రాణాలు అప్పటికే పోయాయి. మనలోని భావోద్వేగాలపై మనకు చాలా చిన్నచూపు. కాబట్టి ఇకనుంచి అయినా, వీటి నుంచి విడిపిం చమని దేవుడిని వేడుకోవాలి. లేకపోతే, మనకోసం నిత్యనరకాగ్ని కాచుకుని ఉంది. దానినుంచి మనం తప్పించుకోలేం.

- పి.వాణీపుష్ప

కాశ్మీర్ యువతరంలో బుసకొడుతున్న ఉగ్రవాదం

జమ్ముకాశ్మీర్‌లో గత మూడేళ్లలో 280 మంది యువకులు ఉగ్రవాద సంస్థలో చేరారు. 2015 నుంచి ఉగ్రవాద సంస్థల్లో చేరుతున్న యువత సంఖ్య నిదానంగా పెరిగింది. 2015లో 66 మంది 2016లో 88మంది ఉగ్రవాద మూకల సాయుధులుగా మారారు. 2017లో 126 మంది ఉగ్రవాద వర్గాల్లో చేరా రు.కాశ్మీర్‌లోయలో 2694 మంది జైలు పాలుకాగా వీరిలో 228 మంది పురుషులు, 8మంది మహిళలు నేరస్థులుగా శిక్షకు గురయ్యారు.



భారతమాతకు కస్తూరి రేఖగా కాశ్మీరును కవులు కీర్తిస్తుంటారు. భువిలో స్వర్గం వంటిదని వర్ణిస్తుంటారు. భారత దేశానికి వచ్చిన విదేశీయాత్రికులెవరైనా అక్కడి ప్రకృతి అంద చందాలను చూసి ముగ్ధులు కావలసిందే. పర్యాటకం వల్లనే కాశ్మీర్‌కు కొన్ని కోట్ల రూపాయల రాబడి వస్తుంది. అలాగే పర్యాటక ఆధారంగానే ఎన్నో కళలు, వృత్తులు విరాజిల్లుతున్నాయి. అటువంటి కాశ్మీర్‌లో ఇప్పుడు ఉగ్రవాదం బుసలుకొడుతోంది. యువతరంపై విషం చిమ్ముతోంది. ఫలితంగా పర్యాటకం ప్రమోదానికి బదులు ప్రమాదకరంగా తయారైంది. యువత భవిష్యత్తు దారి తప్పుతోంది. ఈ విష సంస్కృతికి పొరుగునున్న పాకిస్థాన్ దన్నుగా నిలిచి మరింత ఆజ్యం పోస్తోంది. జమ్ముకాశ్మీర్‌లో గత మూడేళ్లలో 280 మంది యువకులు ఉగ్రవాద సంస్థలో చేరారు. 2015 నుంచి ఉగ్రవాద సంస్థల్లో చేరుతున్న యువత సంఖ్య నిదానంగా పెరుగుతోంది. 2015లో 66 మంది 2016లో 88మంది ఉగ్రవాద మూకల సాయుధులుగా మారారు. 2017లో 126 మంది ఉగ్రవాద వర్గాల్లో చేరా రు. కాశ్మీర్‌లోయలో 2694 మంది జైలు పాలుకాగా వీరిలో 228 మంది పురుషులు, 8మంది మహిళలు నేరస్థులుగా శిక్షకు గురయ్యారు మిగతావారు విచారణ ఖైదీలుగా ఉన్నారు.ఇద్దరు మహిళలతోసహా కొంత మంది వేర్పాటువాదులు ప్రజాబద్రత చట్టం కింద నిర్భంధంలో ఉన్నారు. 2016 జులై 8న ఉగ్రవాద హిజ్ బుల్ ముజా హిద్దీన్ బుర్హా న్‌వనీ దక్షిణకాశ్మీర్‌లో ఎన్ కౌంటర్ అయిన తరువాత స్థానిక యువకుల్లో ఆందోళన చెలరేగింది.ప్రస్తుత మిలిటెంట్లకు 1980 నాటి మిలిటెంట్లకు సిద్ధాం తపరంగా తీవ్రమైన విభేదాలు ఉన్నట్టు భద్రతా ధికార వర్గాలు భావిస్తున్నాయి. పాత ఉగ్రవా దుల సిద్ధాంత భావాలకన్నా ఇప్పటి యువ ఉగ్రవాద భావాలు బలంగా ఉన్నాయని అధికార వర్గాలు చెబుతున్నాయి.వేర్పాటువాదశక్తుల విచ్చిన్నకర బీభత్సా లతో కకావి కలమవుతున్న కాశ్మీర్‌లో నేడు యువత భవితవ్యం అగమ్యగోచరంగా తయారైంది. ఈ రాష్ట్రంలో జరిగిన లోక్‌సభ ఉప ఎన్నికలు హింసాత్మకంగా మారిన సంగతి తెలిసిందే. వేర్పాటు వాదులతోపాటు అనేక ప్రాంతాల్లో అల్లరి మూక లు ఎన్నికలను అడ్డుకోడానికి భద్రతా బలగాలను కూడా లెక్క చేయలేదు. 100 పోలీస్ స్టేషన్లను ఆక్రమించుకోడానికి ప్రయత్నించడంతో భద్రతాదళాలు జరిపిన కాల్పుల్లో ఐదుగురు వేర్పాటువాదులు మృతి చెందారు. 50 మందికి పైగా గాయపడ్డా రు. మృతులంతా 15 నుంచి 20 ఏళ్లలోపువారే. అంటే యువత ఏ విధంగా విధ్వంస కాండకు పాల్పడుతుందో ఊహించవచ్చు. ఉగ్రవాది బుర్హాన్ వాని ఎన్ కౌంటర్‌ను నిరసిస్తూ అధికార పిడిపి పార్లమెంటు సభ్యుడు రాజీనామా చేయడంతో శ్రీనగర్‌లో ఈ ఉప ఎన్నిక జరిగింది. ఏది జరిగినా ప్రభుత్వానికి వ్యతిరేకంగా యువత తిరుగుబాటు చేస్తూ ఆందోళనలకు దిగుతోంది. వేర్పాటువాదుల, పాక్ పాలకుల అండదండలతోనే యువత అవాం ఛనీయ దుర్ఘటనలకు పాల్పడుతున్నారు. వీరిలో ఎక్కువ మంది నిరుద్యోగులు, ఎలాంటి ఉపాధి లేనివారు. దక్షిణాసియాలో ఉగ్రవాదానికి పురిటిగడ్డ పాకిస్థాన్. ఆదేశ ఉగ్రవాద ఆలోచన ధోరణే ఆసి యాలో శాంతికి ప్రధాన అడ్డంకి. అభివృద్ధి కంటే విధ్వంసాన్నే అది కోరుకుంటోంది అని మోడీ గతంలో పేర్కొన్నారు. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా ఢిల్లీ వచ్చినప్పుడు కూడా ఉగ్రవాదంపైనే చర్చలు ఎక్కువగా జరిగాయి. ఈ సందర్భంగా ఉగ్రవాదాన్ని ఎదుర్కొవడంలో రెండు దేశాలూ సహకారాన్ని విస్తృతం చేసుకోవాలని నిర్ణయించాయి. భారత్‌లో సరిహద్దు వెంబడి శాంతి రక్షణల కోసం అన్ని చర్యలు తీసుకుంటామని, ఉగ్రవాదాన్ని ఎంత మాత్రం సహిం చేది లేదని హసీనా స్పష్టం చేశారు. ఉపాధి వనరులైన హస్తకళలు దెబ్బతిన్నాయి. ఉగ్రవాద దాడులు కారణంగా పర్యా టక రంగం దిగజారింది. గతంలో రోజుకు 15వేల మంది పర్యాటకులు వచ్చే వారు. కానీ ఈనాడు ఆ సంఖ్య వందలకు పడిపోయింది. ఇప్పుడు రోజుకు 250కు మించి రావడం లేదు. భూతల స్వర్గంగా చరిత్రలో స్థానం సంపాదించుకున్న కాశ్మీర్‌లో నేడు పర్యాటక యాత్రికులే రావడం అరుదుగా మారడంతో జనజీవనం నిర్జీవమవుతోంది. ఈ రాష్ట్రాన్ని ఆదుకోడానికి కేంద్ర ప్రభుత్వం 2014లో రూ. 80వేల కోట్ల ప్యాకేజిని ప్రకటించింది. 2006 నుంచి 2016 వరకు ప్రత్యేక హోదా కింద లక్షా ఆరువేల కోట్ల రూపాయలు కేంద్రం నుంచి సాయంగా లభించినా యువతకు కాని అక్కడ వివిధ వర్గాల ప్రజలకు కానీ ఎలాంటి అభివృద్ధి అందలేదు. ఆ నిధులు ఏమయ్యాయో ఎందుకు ఖర్చు చేశారో తెలీదు. యువతకు ఉపాధి మార్గాలు చూ పిండచంలో కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోక తప్పదు. 2004లో యుపిఎ ప్రభుత్వం 24వేల కోట్లు ఖర్చుకాగల పునర్నిర్మాణ పథకాన్ని ప్రకటించింది. 11 సెక్టార్లలో67వరకు ప్రాజెక్టులు చేపట్టినప్పటికీ వాటిలో ఇప్పటి వరకు పదే పూర్తికావడం గమనార్హం. హిందూ ముస్లిం సామరస్యానికి ఆధారంగా కొనసాగుతున్న కాశ్మీరీ సంస్కృతి విస్తృతం కావడానికి ఉగ్రవాదం, వేర్పాటు వాదుల విధ్వంసకాండలే కారణం. పాకిస్థాన్ ఉగ్రవాదులకు, వేర్పాటువాదులకు ఊతం ఇస్తోంది. ఉగ్రవాది బుర్హాన్ వాని గత ఏడాది హతమారిన దగ్గర నుంచి ఘర్షణలు జరగడం పరిపాటి అయింది. 84 మంది పౌరులు ఒరిగిపోగా 12వేలమంది క్షతగాత్రులు అయ్యారు ఉగ్రవాద మూకల ప్రోద్భలంతో యువతరం పెడదారి పడుతోంది. ప్రచ్చన్న యుద్ధంలో 14750 మంది పౌరులు, 6284 మంది భద్రతా దళాలు, 23,167 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. ఈ ప్రచ్ఛన్న యుద్ధమే కాశ్మీర్‌ను రక్తసిక్తం చేస్తోంది. బుర్హాన్ వాని వంటి శక్తుల ప్రభావం జనాన్ని హింసాత్మక సంఘటనలకు పురిగొల్పుతోంది. ఏ చిన్న సంఘటన జరిగినా మూకుమ్మడిగా ఆందోళనకారులు వీధుల్లో స్వైరవిహారం చేస్తున్నారు. చావుకు కూడా వీరు భయపడడం లేదు. యువజనంలో ఈ ఆగ్రహావేశాలను దృష్టిలో పెట్టుకుని ప్రధాని మోడీ ఉగ్రవాదమా? పర్యాటకమా ఏది కావాలో తేల్చుకోమని పిలుపునిచ్చారు. జమ్మూ- శ్రీనగర్ జాతీయ రహదారిపై ఆసియా లోనే అతి పొడవైన సొరంగమార్గాన్ని ప్రారంభించిన సందర్భంగా మోడీ యువతరాన్ని ఉద్దేశిస్తూ ప్రసగించారు.యువత తన ఆగ్రహావేశాలను చల్లార్చుకుని భవిష్యత్ వైపు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ఉద్బోధించారు. దుష్టశక్తులు కొన్ని యువతను అల్లరమూకగా మార్చి రాళ్లు రువ్విస్తుంటే అదేయువత అయిదున్నరేళ్లు కష్టపడి చరిత్రాత్మక ప్రాజెక్టు పూర్తి చేశారని మోడీ విశ్లేషించారు. మౌలిక సదుపాయాలు విస్తరించి ప్రగతికి బాటలు వేస్తున్నట్టు ఇదే సంకల్పంతో మరో తొమ్మిది ప్రాజెక్టులను చేపడతా మని పేర్కొన్నారు. సొరంగ మార్గనిర్మాణంలో ఆ రాష్ట్ర యువజన శ్రమశక్తి వాటా 94 శాతం వరకు ఉంది. అయినా యువతలో నిరాశానిస్పృహలు తొలగించడానికి కార్యాచరణ పథకాలు ఏవి చేపట్టాలో కేంద్ర ప్రభుత్వం తక్షణం ఆలోచించాల్సిన అవసరం ఉంది. వచ్చే రెండేళ్లలో ఏడువేల కోట్ల విలువయిన ప్రాజెక్టులు ప్రారంభమవుతాయని కేంద్రం హామీ ఇస్తున్నా జనంలో స్పందన కనిపించడం లేదు. అడుగంటిన సంప్రదాయ ఉపాధి మార్గాలను కేంద్రం పునరుద్ధరించడానికి పూనుకొనడమేకాదు మానవత్వం, ప్రజాస్వామ్యం, హిందూముస్లిం సామరస్యం, ఈ మూడు అంశాల ఆధారంగా యువతను చైతన్యవంతులను చేయడానికి కేంద్రం చొరవ తీసుకోవాలి. అలాగే వేర్పాటు వాదుల కుట్రలను భగ్నం చేసే వ్యూహాలను సిద్ధం చేయాలి. ముఖ్యంగా యువతకు ఉపాధిని విస్తృతం చేస్తేనే కానీ అక్కడి సమస్యలు పరిష్కారం కావు.

-వార్త రీసెర్చ్ డెస్క్

ఆత్మహత్యలకు అడ్డాగా హుస్సేన్ సాగర్

నిత్యం ముగ్గురు నలుగురిని రక్షిస్తున్న లేక్‌పోలీసులు
శాశ్వత పరిష్కారంపై దృష్టి సారించని అధికార యంత్రాంగం
సాగర్ అందాలను ఆస్వాదించేందుకు వచ్చేవారి సంఖ్య తగ్గుముఖం



శనివారం సాగర్‌లో ఆత్మహత్యకు యత్నించిన వారిని రక్షించిన అనంతరం కౌన్సిలింగ్ ఇస్తున్న లేక్ ఇన్స్‌పెక్టర్ ధనలక్ష్మి.

సాగర్‌లో దూకిన వారి వివరాలు..

సంవత్సరం	మృతుల సంఖ్య	ఆత్మహత్యాయత్నం
2014	50	82
2015	47	207
2016	39	222
2017	28	168
2018	2	27

బేగంపేట ఫిబ్రవరి 10,ప్రభాతవార్త :హైదరాబాద్ నగరం అనగానే మొదటగా గుర్తుకు వచ్చేది ఛార్మినార్ అయితే దాని తరువాత గుర్తుకు వచ్చేది హుస్సేన్ సాగర్ అందాలు.కుటుంబ సభ్యులతో హాయిగా సేద తీరాలంటే సాగర్ తీరానికి వెళ్లాల్సిందే. సాయంత్రం సమయంలో సాగర్ అందాలను ఆస్వాదించేందుకు నగరవాసులతో పాటు దేశ విదేశాలకు చెందిన వారు వస్తుంటారు. అయితే ఇప్పుడు సాగర్‌ను సందర్శించేందుకు వచ్చే సందర్శకుల సంఖ్య తగ్గడంతో పాటు సాగర్ తీరానికి రావాలంటే ముక్కు మూసుకోకుండా నడవలేని దుస్థితి నెలకొంది.ఇదీ చాలదన్నట్లుగా సాగర్‌తీరం ఆత్మహత్యలు చేసుకునే వారికి అడ్డాగా మారుతుంది. ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు హుస్సేన్ సాగర్ నీటిని కొబ్బరి నీటిలా మార్చాలనే ఉద్దేశ్యంతో సాగర్‌లో కలిసే నాలాలన్నింటినీ సాగర్‌లో కలువ కుండా ఎక్కడి కక్కడ మరల్చడంలో కొంత సఫలీకృ తులయ్యారు. అయితే సాగర్‌ను శుద్ధి చేసేందుకు విదేశాలకు చెందిన టెక్నాలజీ సహాయంతో నీటిని శుద్ధి చేయాలని భావించి అత్యాధునికమైన మిషనరీని తెప్పించి పనులు మొదలు పెట్టారు. అయితే ఆ పనులకు పలుమార్లు ఆటంకాలు ఏర్పడ్డాయి. ఇది చాలదన్నట్లు గణేష్ నిమజ్జనం సందర్భంగా జంట నగరాల పరిధిలో ఏర్పాటు చేసిన వేలాది గణపతి విగ్రహాల నిమజ్జన కార్యక్రమంతో సాగర్ ప్రక్షాళణ సాధ్యమా అన్న అనుమానాలను కలిగిస్తుంది. ఇదే సమయంలో భర్త కొడుతున్నా డని, తాగుడు మానడం లేదని. ఆర్థిక ఇబ్బందుల నుంచి కోలుకోలేక పోతున్నామని, ఉద్యోగంలో తీవ్ర వత్తిడికి గురవడం, పరిక్షలు ఫెయిలయ్యామని ఇలా పలు రకాలైన కారణాలతో సాగర్‌లో దూకి ఆత్మహత్యలకు ప్రయత్నించే వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతుంది. దీంతో సాగర్ తీరం అంటేనే భయాందోళణలు వ్యక్తం చేసే పరిస్థితులు తలెత్తుతున్నాయి. చిన్నచిన్న కారణాలు మొదలు కుటుంబ సమస్యలతో తీవ్ర మనస్థాపానికి గురై సాగర్‌లో దూకి ఆత్మహ త్యలకు పాల్పడుతున్నారు.ఈ ఏడాది ఇప్పటి వరకు 27మంది సాగర్‌లో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా సకాలంలో స్పందించిన లేక్ పోలీసులు వారిని రక్షించి వారి ప్రాణాలను కాపాడారు.2014నుంచి ఈ ఏడాది (2018) ఫిభ్రవరి 10 వరకు మృతిచెందిన వారి సంఖ్య 166మంది,2014నుంచి ఈ ఏడాది (2018) ఫిభ్రవరి 10 వరకు ఆత్మహత్యకు ప్రయత్నించగా లేక్ పోలీసులు కాపాడిన వారి స ంఖ్య 706 మంది.చిన్నచిన్న కారణాలతో మనస్థాపం చెంది ఆత్మహత్యాయత్నం..భర్త మందలించాడని, తాగుడుకు బానిసయ్యాడని, భార్య ప్రవర్తన సరిగా లేదని, తండ్రి మందలించాడని, పరిక్షలు ఫెయిల్ అయ్యారని, ఆఫీసులో పని వత్తిడి ఎక్కువగా ఉందని ఇలా పలు కారణాలతో హుస్సేన్ సాగర్‌లో దూకి ఆత్మహత్య చేసుకుంటున్నారు. అయితే ఇలా ఆత్మహత్యకు యత్నించిన వారిని గుర్తించిన లేక్ పోలీసులు వెంటనే సాగర్‌లో దూకి వారిని రక్షించి ప్రాణాలు కాపాడుతున్నారు. అనుకోకుండా కొందరు ప్రాణాలు కోల్పోతున్నారు.ఇలాంటి ఘటనలతో నిత్యం సాగర్ తీరంలో ఆందోళణ నెలకొంటుంది.

సాగర్‌లో దూకిన వారిని గమనించకుంటే ప్రాణాలు వారి

హుస్సేన్ సాగర్‌లో ఆత్మహత్యకు ప్రయత్నించని వారిని ఎవరూ గమనించకుంటే క్షణాల్లో వారి ప్రాణాలు గాల్లో కలిసిపోవడం ఖాయం.నగరంలో పలు విద్యాలయాల్లో చదువుతున్న విధ్యార్థులు, సాప్ట్‌వేర్ కంపెనీలలో ఉద్యోగాలు చేస్తున్న వారు చిన్న చిన్న కారణాలతో ఆత్మహత్యకు ప్రయత్నిస్తున్నారు. నగరవాసులే కాకుండా జిల్లాల నుంచి వచ్చిన వారు కూడా ఇక్కడ సాగర్‌లో దూకి ఆత్మహత్యలకు ప్రయత్నిస్తున్నారు.వారిని ఎవరూ గమనించకుంటే చనిపోతున్నారు.

అప్రమత్తంగా లేకుంటే దూకిన వారిని కాపాడటం కష్టం.

హుస్సేన్ సాగర్ అందాలను చూసేందుకు నిత్యం జంటనగరాలతో పాటు ఇతర రాష్ట్రాలు ఇతర దేశాలకు చెందిన వారు సైతం వస్తుంటారు. ఎవరి మదిలో ఎలాంటి ఆలోచన ఉందో గమనించడం కష్టం. అక్కడికి వచ్చిన వారు ఆత్మహత్య చేసుకోవాలనుకునే వారు తమను ఎవరూ గమనించడం లేదనుకున్నప్పుడే సాగర్‌లోకి దూకుతారు. వారు దూకిన తరువాత ఏమాత్రం ఆలస్యం అయినా వారు బతకడం కష్టం.

లేక్‌లో 90శాతం కలుషిత నీరు ఉండటం వల్ల అతి తక్కువ సమయంలో మృ తిచెందే అవకాశం ఉంది.

లేక్‌పోలీసులకు అత్యాధునిక పరికరాలు అందించాలి

సాగర్‌లో దూకిన వారిని లేక్ పోలీసులు తాడు లాంటి వస్తువుల సహాయంతో రక్షిస్తున్నారు. ఇలాంటి సమయంలో ఆలస్యం జరిగితే కాలుష్యనీటి కారణంగా మృత్యువాత పడే అవకాశం ఉంటుంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని లేక్ పోలీసులకు మరింత మెరుగైన పరికరాలను అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.గజ ఈత గాళ్లను సైతం అందుబాటులో ఉంచితే మరికొన్ని ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుంది.

ప్రతి ప్రాణం విలువైనదే....లేక్ ఇన్స్‌పెక్టర్ బి.ధనలక్ష్మి

హుస్సేన్ సాగర్‌లో చిన్న చిన్న కారణాలతో మనస్థాపం చెంది ఆత్మహత్యకు ప్రయత్నించే ప్రతి ప్రాణాన్ని కాపాడేందుకు తమ(లేక్) సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉంటారని, ప్రతి ప్రాణం తమకు ఎంతో విలువైందని,వారిని కాపాడి వారి కుటుంబ సభ్యులకు కౌని ్సలింగ్ ఇచ్చి పంపుతామని లేక్ ఇన్స్ పెక్టర్ బి.ధనలక్ష్మి తెలియజేసారు. ఆత్మహత్యలనుంచి లేక్ పోలీసులు కాపాడిన ఎంతో మంది భార్యా భర్తలు కౌన్సిలింగ్ తరువాత ఎంతో అన్యోన్యంగా ఉంటున్నారని, వారు ఆ సమయంలో తమను కలిస్తే ఎంతో ఆనందంగా ఫీలవుతున్నామని ఆత్మహత్యలకు పాల్పడవద్దని ధనలక్ష్మి హితవు పలికారు.



శనివారం శివంపేట వద్ద బస్సు,లారీ ఢీకొన్న దృశ్యం

ఆర్టీసీ బస్సు,లారీ ఢీ-30 మందికి గాయాలు

పుల్కల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :మండల పరిధిలోని శివంపేట వద్ద శనివారం ఎదురెదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు-లారీ ఢీకొన్నాయి. ఈ సంఘటనలో ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న 65 మందిలో 30 మందికి గాయాలయ్యాయి. వీరిలో చాలామందికి నోర్లు, ముఖాలు, తలలు పగిలిపోయాయి. వారందరిని 108 వాహనంలో సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్సలు చేశారు. ఇదిలా ఉంటే వాహనాలు రెండు బలంగా ఢీకొనడంతో ఒకదానికి ఒకటి ఇరుక్కుపోయాయి. లారీ డ్రైవర్ అందులోనే ఇరుక్కుపోయాడు. దీంతో అతన్ని బయటకు తీసేందుకు స్థానికులు శతవిధాలా కృషిచేశారు. రెండున్నర గంటల పాటు వివిధ రకాల పద్దతుల్లో బయటికి తీసే ప్రయత్నాలు కొనసాగాయి. ఇందులో భాగంగా ముందుగా లారీకి ఆర్టీసీ బస్సును తాడుతో కటి తొలగించారు. అయినా లారీ డ్రైవర్ బయటికి వచ్చే పరిస్థితి కనిపించలేదు. ఇలాంటి సమయంలో ఒకవైపు లారీతో ప్రమాదానికి గురైన లారీక్యాబిన్ ముందుభాగాన్ని గొలుసులతో లాగారు. మరోవైపు జెసిబి ద్వారా క్యాబిన్ ముందుభాగాన్ని తొలగించారు. దీంతో డ్రైవర్ సురక్షితంగా బయటపడ్డాడు. కుడికాలు విరిగిన అతడిని 108 వాహనంలో సంగారెడ్డికి తరలించారు. ఈ క్రమంలో రోడ్డుపైనే ప్రమాదానికి గురైన వాహనాలు అడ్డంగా ఉండడంతో ఇరువైపులా 5 కి.మీటర్ల మేర భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ట్రాఫిక్ స్తంభించింది. డ్రైవర్‌ను తొలగించిన అనంతరం పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

గాయపడినవారు వీరే:శివంపేట వద్ద జరిగిన ఆర్టీసి బస్సు-లారీ ఢీకొన్న సంఘటనలో పలువురు ప్రయాణీకులకు గాయాలయ్యాయి.

వారిలో చాలా మంది నారాయణఖేడ్, కంగ్టి ప్రాంతాలకు చెందిన వారు ఉన్నారు. అందులో నారాయణఖేడ్‌కు చెంది న గంగారం, అనంతగామ చెందిన మల్లీశ్వరి, జోగి పేటకు చెందిన లావణ్య, మైలారంకు చెందిన అను శమ్మ, చంద్రమ్మ, చిత్రలేఖ, నారాయణఖేడ్‌కు చెందిన లక్ష్మి, గంగారం, రత్నమ్మ, అజీమీర్, మదీన, నారాయణఖేడ్ మండలం మంగంపేట వసతి గృహ సంక్షేమ అధికారిణి సోనిభాయి, అందులో పనిచేసే వర్కర్ రేఖ, కొండాపూర్ మండలానికి చెందిన నర్సింహారెడ్డి, సిద్దిపేటకు చెందిన రేఖ, చంద్రమ్మ, స్వప్న, అనుశమ్మ, బూదమ్మ, పండు, జానాభాయిలు ఉన్నారు. సంఘటన స్థలానికి పుల్కల్ ఎస్సై సత్యనారాయణ, ఏఎస్సై ప్రభాకర్‌లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు.

క్షణాల్లో చేరిన 108:శివంపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో స్థానికులు సమాచారం ఇచ్చిన వెంటనే క్షణాల్లో 108 అక్కడికి చేరుకోవడంతో ప్రయాణీకులు, గ్రామస్తులు 108 సేవ అంటే ఇలా ఉండాలని అభినందించారు.

నవ్యాంధ్రప్రదేశ్‌లో రేపు జిల్లా కలెక్టరేట్ల ఎదుట సామూహికంగా దీక్షలు, ధర్నాలు చేపట్టాలి: ఆర్.కృష్ణయ్య బిసిలకు పిలుపు

సైఫాబాద్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: అసెంబ్లీ- పార్లమెంట్‌లో బిసిలకు 50 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని, ఇంజనీరింగ్, ఎంబిఎ, ఎంసిఎ, పా ర్మసీ తదితర కోర్సులు చదువుతున్న బిసి విద్యార్థు లకు పూర్తి ఫీజులు ప్రభుత్వమే చెల్లించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న నవ్యాంధ్రప్రదేశ్‌లో ఆందోళనా కార్యక్రమాలు చేటాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్య క్షుడు, ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య బిసి సామాజిక వర్గానికి, విద్యార్థులకు పిలుపునిచ్చారు. 12వ తేదీ ఉదయం 10 గంటలకు బిసిలు, విద్యార్థులు 13 జిల్లాల కలెక్టరేట్ల ఎదుట సామూహి కంగా నిరా హార దీక్షలు, ధర్నాలు నిర్వహించాలని, డిమాండ్ల పై జిల్లాల కలెక్టర్‌లకు వినతి పత్రాలు సమర్పించా లని ఆయన సూచించారు. దేశ జనాభాలో సగానికిపైగా ఉన్న బిసిలకు పాలకులు గత 7 దశా బ్దాలుగా రాజ్యాధికారంలో వాటా కల్పించకుండా తీరని అన్యాయం చేశారని, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వే షన్‌లు కల్పించిన కేంద్ర ప్రభుత్వం, మహిళలకు కూడా రాజకీయ రిజర్వేషన్‌లు కల్పించేందుకు పెద్ద ఎత్తున ప్రయత్నాలు చేస్తున్న ప్రభుత్వం మేజారిటి ప్రజలైన బిసిలకు రాజ్యాధికారంలో వాటా కల్పించక పోవడం దారుణమని శనివారం నాడిక్కడ పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా భారత దేశం గొప్ప ప్రజాస్వామ్య దేశమని గొప్పలు చెప్పు కుంటున్న పాలకులు ఆయా సామాజిక వర్గాలకు జనాభా దామాషా ప్రకారం రాజ్యాధికారంలో వాటా కల్పించకుండా మోసం చేస్తున్నారని, రాజ్యాధికారం లో బిసిలకు వాటా ఎక్కడుందని?, దేశానికి సం పద సృష్టించడంలోనూ, ఓట్లు వేయడంలోనూ, అప్పులు చెల్లించడంలోనూ బిసిలకు వాటా ఉంది కాని రాజ్యాధికారంలో మాత్రం వాటా లేదని, ఇదేనా ప్రజాస్వామ్యం? అని ఆయన ప్రశ్నించారు. ప్రస్తుతం రాజకీయ రంగంలో బిసిల ప్రాతినిధ్యం కేవలం 14 శాతం మాత్రమే ఉందని, 70 సంవ త్సరాల స్వాతంత్ర భారతదేశంలో లోక్‌సభ, రాజ్య సభ, అసెంబ్లీలు, కౌన్సిల్స్‌లో రాజకీయ ప్రాతినిధ్యం అతి తక్కువగా ఉందంటే ప్రజాస్వా మ్య దేశంలో బిసిలు ఎంత అన్యాయానికి గురైనా రో అర్థం చేసుకోవచ్చునని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రజాస్వామ్య దేశం ధనస్వామ్య దేశంగా మారిందని, డబ్బులు ఉన్నవారే ఎన్నికల్లో గెలుస్తున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో బిసిలు డబ్బులు ఖర్చు చేసి ఎన్నికల్లో గెలవడం సాధ్యం కాదని అందువల్ల చట్టసభలలో బిసిలకు 50 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని పార్లమెంట్‌లో బిసి బిల్లును ప్రవేశపెట్టి అమోదించాలని, ఇందుకోసం అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలని ఆర్.కృష్ణయ్య కోరారుచట్ట సభలలో బిసిలకు రిజ ర్వేషన్‌లు కల్పిస్తూ తెలుగు రాష్ట్రాల ముఖ్యమం త్రులు అసెంబ్లీలలో తీర్మానాలు చేసి చేతులు దులు పుకున్నారని, తక్షణమే రెండు రాష్ట్రాల ముఖ్యమం త్రులు అఖిల పక్షాలను ఢిల్లీకి తీసుకువెళ్ళి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీపై వత్తిడి చేసి పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టించి అమోదం పొందేలా కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

అంతేకాకుం డా బిసి ఉద్యోగులకు ప్రమోషన్‌లలో రిజర్వేషన్లు, పంచాయితిరాజ్ సంస్థలో బిసిల రిజర్వేషన్‌ల శా తం 34 నుంచి 50 శాతంకు పెంచేలా, విద్య, ఉద్యోగ రిజర్వేషన్‌లపై ఉన్న క్రీమిలేయర్‌ను తొలగిం చేందుకు, కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటుకు, హైకోర్టు, సుప్రీంకోర్టు జడ్జిల నియామకాల్లో జనాభా ప్రకారం కోటా లభించేలా ముఖ్యమంత్రులు కృషి చేయాలని ఆర్.కృష్ణయ్య డి మాండ్ చేశారు. రెండు ప్రభుత్వాలు విద్యార్థుల పూర్తి ఫీజులు చెల్లించాలని, హాస్టల్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు నేటి ధరలకు అనుగుణంగా పెంచా లని, హాస్టల్స్‌లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

త్రిపుర బిజెపి అభ్యర్థుల్లో నేరచరితులే ఎక్కువ!



అగర్తలా,ఫిబ్రవరి 10: అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి భారతీయ జనతాపార్టీ ఎక్కువశాతం నేరచరిత్ర ఉన్నవారిని,కళంకితులనే ఎన్నికలబరిలోనికి దించింది. సరికదా ఆపార్టీ అభ్యర్థుల్లో అత్యధిక శాతంక్రిమినల్‌రికార్డులున్నవారితోపాటు అధిక సంపన్నులు కూడా ఉన్నారు. మిలియనీర్లు ఎక్కువ నామినేషన్లు వేసినట్లు సమాచారం. సిపిఐ(ఎం) పార్టీపరంగా ఇలాంటి అభ్యర్థులను అతితక్కువగామాత్రమే ఉన్నట్లు స్పష్టం అవుతోంది. అసోసియేషన్‌ఫర్ డెమొక్రటిక్ రిఫామ్స్(ఎడిఆర్) ఈ వివరాలను ప్రకటించింది. మొత్తం 7.45శాతం అభ్యర్థులు నేరచరిత్ర ఉన్నవారు కాగా, 11శాతం మంది మిలియనీర్లుఈ ఎన్నికల్లో పోటీచేస్తున్నారు. మొత్తం 297 మంది అభ్యర్థుల్లో 22 మందిపై కేసులు నమోదయ్యాయి. 33 మంది అభ్యర్థులు తమ సంపద కోటి రూపాయలకుపైబడి ఉన్నట్లు వెల్లడించారు. 60స్థానాలున్న త్రిపుర అసెంబ్లీకి ఈనెల 18వ తేదీ పోలింగ్‌జరుగుతున్నది. బిజెపి పరంగా ఎక్కువ క్రిమినల్‌కేసులున్న అభ్యర్థులను ఎంపికచేసిందని ఎడిఆర్ వెల్లడించింది. 51 మంది పోటీచేస్తుంటే వారిలో 11మందిపై కేసులున్నాయి. మొత్తం 59 మంది కాంగ్రెస్ అభ్యర్థుల్లో నలుగురిపై క్రిమినల్ రికార్డు ఉంటే సిపిఎం57 మంది అభ్యర్థుల్లో కేవలం ఇద్దరిపై మాత్రమేక్రిమినల కేసులున్నాయి. అలాగే తొమ్మిది మంది ఐపిఎఫ్‌టి అభ్యర్థుల్లో ఇద్దరిపైనా, తృణమూల్‌కాంగ్రెస్‌నుంచి పోటీలో ఉన్న 24 మంది అభ్యర్థుల్లో ఒకరిపైనా క్రిమినల్‌కేసులున్నట్లు తేలింది. తీవ్రస్థాయి క్రిమినల్ నేరాలున్న అభ్యర్థులు కూడా బిజెపినుంచే ఎక్కువ మంది ఉన్నారు. ఈశాన్యరాష్ట్రాల్లో అన్నింటికంటే త్రిపురలోనే ఎక్కువ మంది క్రిమినల్ కేసులున్న అభ్యర్థులున్నట్లు త్రిపుర ఎన్నికల వాచ్ సమన్వయకులు బిశ్వేందు భట్టాచార్య అన్నారు. మొత్తం 35 మంది అభ్యర్థులకు కోటిరూపాయలకుపైబడిన ఆస్తులున్నాయి. వీరిలో 18 మంది బిజెపినుంచే ఉంటే తొమ్మిది మంది కాంగ్రెస్, నలుగురు సిపిఐఎం, ఇద్దరు ఐఎన్‌పిటి, ఐపిఎఫ్‌టి, టిఎంసిలనుంచి ఒక్కొక్కరు మిలియనీర్లుగా ఉన్నారు. బిజెపికి చెందిన జిష్ణుదేవ్‌వర్మ రూ.11కోట్లకు అధిపతి. అలాగే ఖగేంద్ర రియాంగ్ టిపిపినుంచి పోటీచేస్తున్న అభ్యర్థి అత్యంత పేద అభ్యర్థిగా నిలిచారు.ఆయన ప్రకటించిన ఆస్తులు రూ.100గా మాత్రమే ఉన్నాయి. ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు సుదర్శన్ మజుందార్, కంచైమోగ్‌లుకూడా తమకు ఆస్తులే లేవని అఫిడవిట్లలో పొందుపరిచారు. మొత్తం 78శాతం అభ్యర్థులు తమతమైటి వివరాలు వెల్లడించలేదు. వారిలోముగ్గురు బిజెపి, ఒకరు కాంగ్రెస్‌కు చెందిన వారున్నారు. బిజెపి అభ్యర్థి జితేంద్రమజుందార్ ఈ జాబితాలో ఎక్కువ అప్పులున్నట్లు తేలింది. మొత్తం 110 మంది అభ్యర్థులకు రూ.7 కోట్లకు పైబడిన అప్పులున్నాయి. ప్రతి పది మంది అభ్యర్థుల్లో ఆరుగురు అభ్యర్థులుప్రాథమికోన్నతస్థాయి విద్యలోఉన్నారు. మొత్తం 173 మంది అభ్యర్థులు ఐదునుంచి 12వ తరగతివరకూ చదువుకున్నవారైతే 121 మంది అభ్యర్థులు గ్రాడ్యుయేషన్ మరికొంత ఉన్నత చదువులు చదివినవారున్నారు.

పట్టు వదలని విక్రమార్కులు అనంత న్యాయవాదులు

-బి.నారాయణరెడ్డి దీక్ష విరమణ
అవాంతరాల నడుమ
ప్రారంభమైన మరో న్యాయవాది దీక్ష

ప్రభాతవార్త / అనంతపురం ,ఫిబ్రవరి 10

అనంతపురం జిల్లా న్యాయవాదులు పట్టు వదలని విక్రమార్కుని మాదిరి తమ పోరాట పటిమను కొనసాగిస్తున్నారు. పోలీసుల ఆంక్షలను ఖాతరు చేయకుండా ఆర్‌డిఓ కార్యాలయం ఎదుటే తిరిగి ఆమరణ దీక్షను ప్రారంభించడం సంచలనం కలిగించింది. రాయలసీమలో హైకోర్టు ఏర్పాటు కోసం న్యాయవాదులు చేస్తున్న ఆందోళనకు ప్రజల నుండి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తోంది. గురువారం పెద్ద ఎత్తున బంద్ జరగడం, న్యాయవాదులు చేస్తున్న దీక్షలకు మద్దతుగా వేల సంఖ్యలో శిబిరానికి వచ్చి మద్దతు తెలపడంతో దీక్ష భగ్నం చేయాలని ప్రభుత్వం నుండి పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయని న్యాయవాదులు ఆరోపిస్తున్నారు. దీంతో పోలీసులు ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న న్యాయవాది నారాయణరెడ్డిని వెంటనే ఆసుపత్రికి తరలించి, దీక్ష శిబిరాన్ని తొలగించారు. ఆసుపత్రికి తరలించిన నారాయణరెడ్డి వైద్యసహాయానికి నిరాకరించడంతో సీనియర్ న్యాయవాదులు నచ్చజెపి దీక్ష విరమింపజేశారు. ఆసుపత్రిలో దీక్ష కొనసాగించడం వల్ల లాభం లేదని, నిరవధికంగా ఆమరణ దీక్షను ప్రజల సమక్షంలోనే కొనసాగించాలని న్యాయవాదులు నిర్ణయించారు. ఇందుకు అనుగుణంగా న్యాయవాది అమరణ దీక్షను పోలీసులు భగ్నం చేసిన ఆర్‌డిఓ కార్యాలయం సమీపంలోనే జొన్న కూటి రాజారెడ్డి ఆమరణ దీక్షను కొనసాగించడానికి న్యాయవాదులు తీర్మానించారు. ఇందుకు అనుగుణంగా ఆర్‌డిఓ కార్యాలయం ఎదుట శిబిరాన్ని ఏర్పాటు చేయడానికి ప్రయత్నించగా పోలీసులు నిరాకరించారు. రిలే నిరాహార దీక్షలకు మాత్రమే అనుమతి ఉందని, ఆమరణ దీక్షలు చేస్తే అంగీకరించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. దీంతో న్యాయవాదులు, పోలీసులకు మధ్య పెద్ద హైడ్రామా నడిచింది. ఎస్‌పి అశోక్ కుమార్ కార్యాలయానికి వెళ్లిన న్యాయవాదులు పోలీసుల అభ్యంతరాలను ఆయన దృష్టికి తెచ్చారు. ఆమరణ నిరాహార దీక్ష చేయడం ప్రజల హక్కు అని, దీక్ష చేయడానికి వీలు లేకుండా చేయడం న్యాయసూత్రాలను వ్యతిరేకిం చడమే అవుతుందని న్యాయవాదులు స్పష్టం చేశారు. సుప్రీం కోర్టు పలు కేసుల్లో తీర్పు ఇచ్చిన కాపీల ప్రతిని ఎస్‌పికి చూపించారు. డిఎస్‌పి వెంక ట్రావ్ వద్దకు వెళ్లి సమస్యను పరిష్కారం చేసు కోవాల్సిందిగా న్యాయవాదులకు ఎస్‌పి సూచించారు. డిఎస్‌పి సైతం ఆమరణ నిరాహార దీక్ష చేయడం వల్ల శాంతిభద్రతలకు విఘాతం వాటిల్లే అవకాశం ఉందని, అందువల్లే ఎటువంటి పరిస్థితుల్లో అను మతించే ప్రసక్తే లేదన్నారు. తాము నిరాహార దీక్ష కొనసాగించి తీరుతామని, అవసరమైన సుప్రీం కోర్టును ఆశ్రయించడానికి సైతం వెనుకాడమని హెచ్చరించారు. పోలీసులు అనుమతి తీసుకొన్నాకే, దీక్ష చేపట్టాలని ఆయన న్యాయవాదులకు డిఎస్‌పి సూచించారు. పట్టు వదలని విక్రమార్కుని తరహాలో రాయలసీమ హక్కుల కోసం పోరాడడానికి ఆమరణ దీక్షను ఆర్‌డిఓ కార్యాలయం ఎదుటే నిర్వహించాలని దృఢంగా నిర్ణయించారు . చివరకు మధ్యాహ్నం సమయానికి శిబిరాన్ని ఏర్పాటు చేసుకొని దీక్షను కొనసాగించారు.

బిజెపి పాలనలో బిసిలకు సముచితస్థానం



శనివారం ఇబ్రహీంపట్నంలో జరిగిన సభలో కరవాలం దూస్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్

లిక్కర్‌మాఫియాకు తలొగ్గిన టిఆర్ఎస్ ప్రభుత్వం

వచ్చే ఎన్నికల్లో తెలంగాణరాష్ట్రం కమలదళ కైవసం


సంగ్రామ్ సదస్సులో బిజెపి రాష్ట్రఅధ్యక్షుడు డా.లక్ష్మణ్

ఇబ్రహీంపట్నం,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త: బిజెపి పాలనలోనే బిసిలకు సముచితస్థానం లభిస్తుందని, వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రం కమళదళ కైవసం కానుందని బిజెపిరాష్ట్రఅధ్యక్షులు డా.కె.లక్ష్మణ్ అన్నారు.శనివారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని శాస్త్రాగార్డెన్‌లో భారతీయ జనతాపార్టీ అధ్వర్యంలో ఓబిసిమోర్చాసం గ్రామ్‌సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమానికి డా.కె.లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈసందర్భంగా అయన మాట్లాడుతూ..బిసిలకు అన్నిరంగాల్లోనూ సముచితస్థానం కల్పించేదిశగా నరేంద్రమోదీ ప్రభుత్వం కృషిచేస్తోందని అన్నారు.70ఏళ్ల స్వతంత్ర్య భారతావనిలో సుధీర్ఘకాలం అధికారంలో ఉన్న కాంగ్రేస్‌పార్టీ బిసిలకు ఒరగబెట్టిందేమిలేదని అయన విమర్శించారు.బిసిల్లో అత్యధికులు వృత్తిదారు లేనని అయన అన్నారు.కులవృత్తులే జీవనాధారంగా బ్రతుకుతున్న బిసిల సంక్షేమం కోసం బిజెపిప్రభుత్వం పాటుపడుతోందని అయన తెలిపారు.నిధులు నీళ్ల నియామకాల పేరుతో తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన టిఅర్ఎస్‌ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేక చతికిలపడిందని అయన ఎద్దేవాచేశారు.నాడు 601జివో తో సుమారు 80వేల ఉద్యోగాలను సీమాంధ్రపాలకులు అంధ్రాప్రాంతం వారికి కల్పించారని గగ్గోలుపెట్టిన టిఅర్ఎస్ నేడు తన పాలనలోనూ తెలంగాణ నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించలేకపోయిందని అయన విమర్శించారు. దళితులకు మూడెకరాలు ఇస్తామన్న కెసిఅర్ ఓటుబ్యాంకు రాజకీయాలకు తెరలేపారని అయన మండిపడారు.టిఅర్ఎస్ ప్రభుత్వం మస్లింలను బిసిల్లో చేర్చి బిసిలకు తీరని ద్రోహం చేసిందని అయన అగ్రహం వ్యక్తంచేశారు.తండాలను గ్రామపంచాయతీలుగా మార్చుతామంటూనే మరోవైపు గిరిజనులకు అదివాసిలకు మధ్య అగ్గిరాజేసిన కెసిఅర్‌ను ప్రజలు సహించబోరని అయన అన్నారు. సాగునీరు తాగునీరు నినాదాన్ని బారు బీరుగా మార్చేసిన ఘనత టిఅర్ఎస్‌ప్రభుత్వానిదని అయన విమర్శించారు.లిక్కర్‌మాఫీయాకు తలొగ్గిన కెసిఅర్ ప్రభుత్వం రాష్ట్రప్రజల్ని మద్యంమత్తులో చిత్తుచేసేం దుకు ఎత్తులువేస్తోందని అయన అరోపించారు.ఒక్క తెలంగాణరాష్ట్రంలోనే 21వేలకోట్ల మద్యం అమ్మకాలు జరుగుతున్నాయంటే పరిస్థితి ఏస్థాయిలో ఉందో అవగతంచేసుకోవాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రం కమళదళ కైవసం కానుందని అయన ధీమావ్యక్తం చేశారు. అనంతరం బిజెపిరాష్ట్ర నేత అచారి మాట్లాడుతూ.. బిజెపి జెండా ప్రజలకు అండ అనే నినాదం దేశమంతటా మార్మోగుతోందని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఅర్ తీరు యావత్ పపంచాన్ని నివ్వెరపోయేలా చేస్తోందని అయన అన్నారు. ఎత్తిపోతలపథకం కాస్తా మద్యంసీసా ఎత్తడం లోనికి పోయడంగా కెసిఅర్ మార్చే సారంటూ అయన వ్యంగా స్త్రాలు సందించారు. ప్రాణహిత చేవేళ్ల ప్రాణంతీసేసాదని అయన అన్నారు. ఫార్మాసిటీక ంపెనీలతో ఇబ్రహీం పట్నం ప్రాంతంలో ఫార్మాకంపును నింపుతున్నారని అన్నారు.నరేంద్రమోదీ ప్రభుత్వం గొర్రెలపంపిణీ పథకానికి వెయ్యికోట్ల నిధులిస్తే అనిధులన్నీ తామే ఇస్తున్నామంటూ కెసిఅర్ డంకాభజాయించుకుంటు న్నారని అయన మండిపడ్డారు.ఇక స్థానిక ఎమ్మెల్యే తీరు మరింత హాస్యాస్పదంగా ఉందని అన్నారు. పట్నం పెద్దచెరువును నీటితో నింపుతామని హామీఇచ్చి పార్టీ మారిన ఎమ్మెల్యే చెరువును నింపడం పక్కనపెట్టి తన జేబులు నింపుకున్నాడని అయన అరోపించారు.కెసిఅర్ తీరు సొమ్మొక్కడిది సోకొకడిది అన్న చందంగా మారిందని అయన అన్నారు.బిసిలకు అన్నిరంగా ల్లోనూ ప్రాతినిధ్యం కల్పించే సత్తా కేవలం బిజేపికి మాత్రమే ఉందని అయన పునరుద్ఘాటించారు. బిసిలను అర్థిక సామాజిక రంగాల్లో పటిష్ఠంచేయడమే లక్ష్యంగా ఓబిసిమోర్చా అవిర్భవించిందని అయన స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో బిజెపిరాష్ట్రనేతలు కాసాని వెంకటేశ్, మల్లారెడ్డి, ఓబిసిమోర్చా రాష్ట్రఅధ్యక్షుడు కాటం నర్సింహ్మా,పేరాలశేఖర్, బోసుపల్లిప్రతాప్, పోరెడ్డినర్సింహ్మారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్కనర్సింహ్మారెడ్డి, గోగిరెడ్డిలచ్చిరెడ్డి ,కొత్తఅశోక్ గౌడ్, ముత్యాలభాస్కర్, నాయిని సత్య నారాయణ, పోరెడ్డిసుమతి అర్జున్‌రెడ్డి, నల్లబోలు భోజిరెడ్డి, బూడిదరాంరెడ్డి, కొప్పుబాష, దన్నెభాషయ్య, బూడిదరాంరెడ్డి, మొగిలిగణేశ్, మూర్తిజంగారెడ్డి, గుండ్లభాస్కర్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



శనివారం హైదరాబాద్‌లో ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుకు స్వాగతం పలుకుతున్న గవర్నర్ నరసింహన్, డిప్యూటీ సీఎం మహమూద్ అలీ

మూడోఫ్రంట్‌పై బాబు కన్ను



విభజన రగడపై దూకుడు

ఉభయ సభలే వేదికగా బాబు అస్త్రం

మద్దతు కూడగట్టడంతో

కమలనాథుల్లో కలవరం

మెట్టు దిగిన మోడీ సర్కార్

వైఎస్సార్సీ వ్యూహానికి బాబు కళ్లెం

పవన్ జెఎసి ఇక కనుమరుగేనా?

వి.ఎ.నారాయణ / అమరావతి ప్రధాన ప్రతినిధి

బడ్జెట్ కేటాయింపుల్లో,విభజన చట్టాన్ని అమలుచేసే తీరులో కేంద్రం వ్యవహరించిన తీనును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏకరువుపెట్టి వైఫల్యాలను ఎండగట్టి అందరిదృష్టిని ఆకర్షించేవిధంగా బాబు వ్యూహరచన చేయడంతో ఖంగుతిన్న కమలనాథుల్లో కలవరం ఏర్పడింది.నిరాదరణలకు గురైన రాష్ట్రానికి చేయూతనివ్వడంలో మోడీ సర్కార్ అనుసరించిన మొండివైఖరిని దేశంలోని రాజకీయ ఉద్దండుల దృష్టికి తీసుకెళ్లడంతోపాటు ఇదే అదనుగా మూడవ ఫ్రంట్‌పై బాబు పావులు కదుపుతున్నారని ఫలితంగా తమ ఉనికికి ప్రమాదం ఏర్పడే పరిస్థితులు ప్రస్ఫు టంగా కన్పించడంతో కమలనాథుల్లో కలవరం ఏర్పడింది. ఇక ఎపిపై తమ సవతితల్లి ప్రేమ చూపు తుంటే సర్కారు బీటలుబారే పరిస్థితులు ఏర్పడతా యన్న సంకేతాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మెట్లు దిగిరాకతప్పలేదు.ఈ పరిస్థితి దేశరాజకీయాల్లో చర్చనియాంశమైంది.దేశ రాజకీయాల్లో చక్రం తిప్పి మహామేధావిగా జనరంజకనాయుడిగా కీర్తిగడించిన చంద్రబాబు వ్యూహానికి కుదేలైంది.రాష్ట్రానికి నిధుల కేటాయింపు పథకాల అమలుకు కేంద్రప్రభుత్వం ఉదాసీన వైఖరిని గత నాలుగేళ్లుగా అవలంభిస్తూ కంటితుడుపు చర్యలకు పాల్పడడంతో ఇక ఏమాత్రం ఉపేక్షించినా త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రమాదం ఏర్పడే పరిస్థితలున్నందున చంద్రబాబు కేంద్రంతో అమీతుమీ తేల్చుకోవడానికి సిద్ధపడి దేశంలో అందరి దృష్టినాకర్షించే ఉభయసభలను వేదికగా తీసుకొని పోరుకు సిద్ధపడి ఆశించిన మేకు సఫలీకృతులైయ్యారు.ఇదే అదనుగా భావించి విభజన అంశాన్ని పట్టుకొని బిజేపి,టిడిపిలను రచ్చకీడ్చేందుకు వైఎస్సార్సీ ప్రత్యేకహోదాపేరుతో పన్నిన రాజకీయ వ్యూహం బెడిసికొట్టేవిధంగా చంద్రబాబు చాకచ క్యంగా వ్యవహరించి ముక్కుతాడేవేశాడని రాజకీయ పరిశీలకుల అభిప్రాయం రాష్ట్రానికి చేయూత నిచ్చే అశాలను తక్షణం అమలు చేయడానికి ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ టిడిపి కేంద్రమంత్రి వై.సుజనాచౌదరి, రాజ్యసభ సభ్యుడు సిఎం రమేష్‌లతో ప్రత్యేక సమావేశమై తక్షణం పెండింగ్‌లో ఉన్న పథకాలను నడిపేందుకు చర్యలు తీసుకొంటున్నట్లు ప్రకటించ డంతో సీన్ అడ్డం తిరిగి వైఎస్సార్సీకి ఝలక్ ఇచ్చింది. కేంద్రం ఆంధ్రరాష్ట్రానికి చేయూతనిస్తామని ముందు కొచ్చి నిర్ధిష్టమైన పనులను చేస్తామని హామీ ఇవ్వడంతో కేంద్రంపై పోరాటానికి జెఎసి పేరిట జనసేన అధినేత పవన్ కల్యాణ్ సిద్ధమైయ్యారు. కేంద్రంలో కదలికవచ్చి ముందడుగు వేయడంవల్ల పవన్ చేపట్టిన ఉద్యమం నీరుకారే పరిస్థితులు ఏర్ప డ్డాయని తాజా రాజాకీయ సమాచారం.ఇక కేంద్రంతో జగడానికి పవన్ తలపడిన జెఎసి తుస్సుమనే పరిస్థితులు ఏర్పడ్డాయి.రాష్ట్రానికి ఎంతో సహాయం చేస్తామని అన్ని విధాలుగా పేదరాష్ట్రాన్ని ఆదుకుంటా మని నమ్మబలికి చేతులు కలిపిన మోడీ ఇటీవల కాలంలో ఆంధ్రరాష్ట్రానికి బడ్జెట్‌లోను,ఇతర అంశాలలోను మొండి చేయి చూపడంతో తెలుగుదేశం పార్టీలో అలజడి రేకెత్తించింది.

ప్రజల్లో సైతం బిజేపి ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి జ్వాలలు లేశాయి. ప్రజలు తమను చేతకాని వారిలా చూడడంతో చంద్రబాబు తీవ్ర ఆందోళనకు గురైయ్యారు.ఇటీవల జరిగిన పరిణామాలతో నియోజకవర్గాల పెంపు విషయాల్లో కేంద్రం మోకాలొడ్డి అన్యాయం చేసిందని బాబు మనస్సులో,తెలుగు తమ్ముళ్లలో అనిశ్చిత పరిస్థితి నెలకొంది.అన్ని విషయల్లోను రాష్ట్రానికి న్యాయపరంగా దక్కాల్సినవి దక్కకపోవడంవల్ల బాబు కేంద్రంతో అమీతుమీ తేల్చుకోవడానికి సిద్ధపడి తన రాజకీయ చతురతను ప్రదర్శిస్తూ ఉభయసభల్లో తమ వాణిని గట్టిగా వినిపించి అందరీ మద్దతు పొందేలా కృషిచేశారు.మోడీ ఒంటెద్దుపోకడగా వెళ్ళడం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కడడం వంటి అనేక విషయాల్లో మోడీతో అంటీ అంటన ట్లుగా వ్యవహరిస్తున్న బిజేపి పెద్దల దృష్టికి బాబు తీసుకెళ్లి వారిచేతే మొట్టికాయాలు పడేలా చేసినట్లు తెలిసింది.రాష్ట్రంపై అపార,అభిమానం,సేవాదృక్పదం ఉన్న ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు రంగం లోకి దిగక తప్పడంలేదు

మేధావుల మౌనం ప్రజాస్వామ్యానికి ప్రమాదం

ప్రజల హక్కులను కాలరాస్తున్న మోడీ, కెసిఆర్‌లు: పిసిసి చీఫ్ ఉత్తమ్

హైదరాబాద్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: మేదావుల మౌనం ప్రజాస్వామ్యానికి ప్రమాదమని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం నగరంలోని ఓ హోటల్‌లో ప్రొఫెషనల్ కా ంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో కెసిఆర్ ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. మీడియాపై ఒత్తిడి ఉండడంతో నిజాలు రాయలేక, చూడలేక పోతున్నారని అన్నారు. మోడీ ప్రభుత్వం హిందుత్వ ఎజెండాతో ముందుకు సాగుతోందని, ఇది సెక్యూలర్ దేశానికి మంచిది కాదన్నారు. ఏం తినాలో ఏం వేసుకోవాలనో మోడీ సర్కార్ డిసైడ్ చేస్తోందని, ఇలా ప్రజల ప్రాథమిక హక్కులు కాలరాస్తున్నారని ఆరోపించారు. పెళ్లి, సినిమా, తిండిపై వ్యతిగత స్వేచ్ఛను హరిస్తున్నారని విమర్శించారు. మాంసం తింటే చంపుతారని మోడీ ప్రభుత్వాన్ని ప్రజలు ముందు ఊహించలేదన్నారు. ఆర్ఎస్ఎస్‌ను బ్యాన్ చేసిన ఘనత సర్ధార్ పటేల్‌దేనని స్పష్టం చేశారు. నెహ్రూ పటేల్ మధ్య విభేదాలున్నట్లు ప్రచారం చేస్తున్నారని విమిర్శంచారు. పార్లమెంట్ సాక్షిగా చరిత్రను వక్రీకరిస్తోందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను ధ్వంసం చేయడంలో కెసిఆర్ చరిత్ర సృష్టించారని అన్నారు. నేడు రాష్ట్రంలో చెప్పుదోగ్గ ప్రాజెక్టులన్నీ నెహ్రూ, ఇందిర హయాంలోనే పూర్తయ్యాయని తెలిపారు. కెసిఆర్ హుస్సేన్‌సాగర్‌లో కొబ్బరినీళ్లు చూస్తారని ఎద్దేవా చేశారు.మేదావులు ఎవరెలా ఉంటే మనకేంటన్నట్లు వ్యవహరిస్తున్నారని, ఈ భావన నుంచి మారాల్సిన అవసరం ఉందన్నారు. నేటి రాజకీయాలు చూస్తుంటే రాజకీయాలు నడపడం కంటే యుద్ధ విమానం నడపడం తేలిక అని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రొఫెషనల్స్‌కు అండగా ఉంటు సెక్యులర్ ప్రజల హక్కును కాపాడుతుందన్నారు. ప్రభుత్వ వ్యతిరేకత, ప్రొఫెషనల్స్ ప్రతిపక్షాలు అపోహలు నాటినందునే 2014లో కాంగ్రెస్ అధికారం కోల్పోయిందన్నారు. ఇప్పటికే 400 మంది ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ పార్టీలో చేరారని, మరింత మంది ముందుకు రావాలన్నారు. జానారెడ్డి మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య కోసం ప్రాణాలను ఫణంగా పెట్టి పోరాటాలు చేసింది. ఉద్యమాలకు నాయకత్వం వహించింది ప్రొఫెషనల్సేనని అన్నారు. తొలితరం ప్రభుత్వాలు నడిపింది కూడా ప్రొఫెషనల్స్ అని గుర్తు చేవారు. దేశ భద్రత, అభివృద్ధిలో ప్రొఫెషనల్స్ బాధ్యత కీలకమన్నారు. దేశ అవసరాలకు అనుగుణంగా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ పని చేయాలన్నారు. ప్రస్తుత రాజకీయాలకు దూరంగా ఉండడం సరికాదని, అందుకే రాహుల్‌గాంధీ ప్రొఫెషనల్ కాంగ్రెస్ ఏర్పాటు చేశారని తెలిపారు. తాను కూడా ఉపాధ్యాయ వృత్తి నుంచే వచ్చానని, అనేక ఒడిదొడుకులు ఎదురైనా ధర్మాన్ని నిలబెట్టేందుకే పని చేశానని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా, సంతోషంగా పని చేసేందుకు ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ వేదిక కాగలదన్నారు.

ఈ సందర్భంగా దాసోజు శ్రవణ్ తెలంగాణ ప్రొఫెషనల్ కా ంగ్రెస్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రొఫెషనల్స్ మహాత్మాగాంధీ లాంటి నెహ్రూ, సుభాష్ చంద్రబోస్ లాంటి నేతలు పాల్గొన్నారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్‌లాంటి వారు ప్రజలను చైతన్య పరిచారని తెలిపారు. ప్రొఫెషనల్ కాంగ్రెస్ సౌత్ ఇండియా కోఆర్డానేటర్ కో ఆర్డినేటర్ గీతారెడ్డి మాట్లాడుతూ ప్రొఫెషనల్స్ రాజకీయాల్లోకి వస్తే రాజకీయాలను మార్చొచ్చనే ఆలోచనతో రాహుల్‌గాంధీ శశిధరూర్ నేతృత్వంలో ప్రొఫెషనల్ కాంగ్రెస్ ఏర్పాటుచేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

వీధి వర్తకుల పథకంపై శాసనసభ సబార్డినేట్ సమావేశంలో సమీక్ష

హైదరాబాద్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: శాసనసభ సబార్డినేట్ లేజిస్లేషన్ కమిటీ సమావేశం చెన్నమనేని రమేష్ అధ్యక్షతన శాసనసభ కమిటీ హాల్లో శనివారం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్సీలు కె. యాదవరెడ్డి, ఎన్. రామచంద్రరావు, పట్నం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు దాసరి మనోహర్‌రెడ్డి, కె. విద్యాసాగర్‌రావు వి. సతీష్‌కుమర్, మాగంటి గోపినాథ్, శాసనసభ సచివాలయ కార్యదర్శి డా. వి. నరసింహాచార్యులు, జీహెచ్ఎంసి కమిషనర్ డా. బి. జనార్ధన్‌రెడ్డి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ డా. శ్రీదేవి తదితరులు హాజరయ్యారు. ఈ కమిటీ సమావేశంలో వీధి వర్తకుల పథకం కింద చిన్న వ్యాపారస్థులకు కల్పిస్తున్న అవకాశాలకు సంబంధించిన జిఓఎంఎస్ నెం. 11 ప్రకారం ఆస్థిపన్నుతోపాటు అక్రమ కట్టడాలపై పెనాల్టి విధింపుకి సంబంధించి డిసెంబర్ 20న మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ జారీ చేసిన జిఓఎంఎస్ నెం. 299పై పూర్థిస్థాయిలో సమీక్ష నిర్వహించింది.

తెలంగాణ ఆడబిడ్డలు మోటారు బైకులపై

సాహసయాత్ర చేయడం అభినందనీయం: మంత్రి చందులాల్



శనివారం మహిళల సాహస యాత్రలో పాల్గొన్న మంత్రి చందులాల్

17వేల కి.మీ వరకు కొనసాగనున్న యాత్ర

హైదరాబాద్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: తెలంగాణ పర్యాటక రంగాన్ని ప్రపంచానికి తెలియజేయడానికి నలుగురు తెలంగాణ ఆడబిడ్డలు మోటారు బైకులపై సాహసయాత్ర చేయడం అభినందనీయమని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి అజ్మీరాచందులాల్ అన్నారు. శనివారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 11న ఉదయం 7గంటలకు పర్యాటక భవనం నుంచి సాహసయాత్ర ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ నలుగురు మహిళలు మోటార్‌బైక్‌లపై ఏడు దేశాలను రహదారి మార్గం సాహసయాత్ర నిర్వహజంచడం జరుగుతుందన్నారు. ఈ సాహసయాత్ర కొనసాగే ప్రాంతాలలో భారతదేశం, తెలంగాణ పర్యాటక రంగం విశేషాలను ప్రచారం చేస్తూ సుమారు 17వేల కిలోమీటరు భారతదేశంలోని వివిధ రా ష్ట్రాలతో పాటు తూరు ఆసియా దేశాలలో ప్రయాణించనున్నారు. ఈ బైక్ సాహసయాత్రంలో జై భారతి నాయకత్వం వహిస్తారని, ఆమెతో పాటు ప్రియ, శాంతి, శిల్ప ఉంటారన్నారు. ఈ సాహస యాత్రలో భాగంగా వారు ఇండియా, బంగ్లాదేశ్, మయన్మార్, థాయ్‌లాండ్, లావోస్, కంబోడియా, వియత్నం దేశాలలో పర్యటించి తెలంగాణ పర్యాటక రంగాన్ని చాటి చెప్పడం జరుగుతుందన్నారు. ఈ యాత్ర న్వహిస్తున్న సమయంలో వీరు 19 యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్లు, 35 యునెస్కో సైట్లను సందర్శిస్తారన్నారు. పర్యాటక, సాంస్కృతిక శాఖ కార్యదర్శి బుర్రావెంకటేశం మాట్లాడుతూ నలుగురు మహిళలు 50 రోజులలో ఏడు దేశాలలో దాదాపు 17వేల కిలోమీటర్లు పర్యటించి వస్తారన్నారు. వీరికి 400 సిసి బైకులను బజాజ్ ఆటో కంపెనీ వారు సహకారం చేశారన్నారు. మహిళలు సురక్షితంగా పర్యటనలు నిర్వహించడానికి ఈ యాత్ర దోహపడుతుందన్నారు. వీటి పర్యటించే రాష్ట్రాలు, దేశాలు అధికారులతో సంప్రదించి వీరికి అవసరమైన సౌకర్యాలు కల్పించే విధంగా రాష్ట్ర పర్యటక శాఖ చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రయాణ మార్గంలో గుర్తించిన ప్రాంతాలలో తెలంగాణ పరా ్యటక శాఖకు సంబంధించి వీడియోలను ప్రదర్శిస్తారు. తెలంగాణ పర్యాటక రంగాన్ని ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తీసుకురావడమే కాకుండా ఈ యాత్ర ముఖ్యఉద్దేశమన్నారు. మోటారు బైక్ సాహసయాత్ర బృందానికి నాయకత్వం వహించే జైభారతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత షీ టీంలను ఏర్పాటు చేసి మహిళలకు భరోసా కల్పించడం వల్ల మహిళలు రాష్ట్రంలో క్షేమంగా తిరగగలుగు తున్నారని, దీన్ని ఆదర్శంగా తీసుకుని తెలంగాణ ఆడబిడ్డలు సాహసయాత్రలో పాలొ ్గంటారన్నారు.

నగరంలో కొత్త బస్టాపుల నిర్మాణాలపై మంత్రి కెటిఆర్ సమీక్ష



హైదరాబాద్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: హైదరాబాద్ మహానగరంలో కొత్త బస్టాపుల ఏర్పాటుపై పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు సమీక్షా సమావేశం నిర్వహించారు. బేగంపేట క్యాంపు కార్యాల యంలో జరిగిన ఈ సమీక్షా సమావేశంలో జిహెచ్ఎంసి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి, అదనపు కమిషనర్ అద్వైత్‌కుమార్ సింగ్, వర్కింగ్ ఏజెన్సీలున్నాయి. ప్రస్తుతం ఉన్న బస్టాపులకు కంటే అత్యుత్తమ డిజైన్లు, సౌకర్యాలతో కూడిన వాటిని ఏర్పాటు చేసేందుకు జిహెచ్ఎంసి ఇప్పటికే టెండర్లు పూర్తి చేసిందని మంత్రి తెలిపారు. సుమారు 800కు పైగా నూతనంగా బస్టాపుల నగరంలో ఏర్పడనున్నాయని అధికారులు మంత్రికి తెలిపారు. వాటిలో ఉన్న సౌకర్యాల ప్రకారం ఏబిసి గ్రేడ్లుగా విభజించి నిర్మాణాలు చేస్తున్నట్లు తెలిపారు. అయితే అన్ని సౌకర్యాలున్న ఏ గ్రేడ్ బస్టాపులు సంఖ్యను మరింత పెంచాలని మంత్రి జిహెచ్ఎంసి కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఉన్న సంఖ్యను రెట్టింపు చేయాలని, ఈ మేరకు వర్కింగ్ ఏజెన్సీలకు బస్టాపుల నిర్మాణానికి స్థలాలను అందజేయాల న్నారు. బస్టాపుల నిర్మాణంలో ఉన్న క్షేత్రస్థాయి సమస్యలను పరిష్కారించేందుకు అదనపు కమిషనర్ అద్వైత్‌కుమార్ క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశాలు జారీ చేశారు. ఎట్టి పరిస్థితుల్లో మార్చి మాసాంతానికి బస్టాపుల నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. రోడ్డును ఆనుకుని ఉన్న ప్రభుత్వ సంసథలు, కార్యాలయాలతో చర్చించి ఆయా ప్రాంతాల్లో బస్సు బేలను ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకోసం ఆయా ప్రభుత్వం శాఖల కార్యదర్శులతో వచ్చే వారం ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసా ్తమని తెలిపారు. మెట్రో కారిడార్లలో బస్టాపుల ఏరా ్పటు కోసం మెట్రో రైలు ఎండితో సమన్వయం చేసుకోవాలని మంత్రి జిహెచ్ఎంసి అధికారులకు తెలిపారు. గడువులోగా పనులు పూర్తిచేయాలని లేకుంటే కాంట్రాక్టు రద్దు చేసేందుకు వెనకాడబోమని మంత్రి వర్కింగ్ ఏజెన్సీలకు తెలిపారు.

ఘనంగా యువజనోత్సవ కార్యక్రమాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో యువజనోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. యువజన సర్వీసు సంచాలకులు మహమ్మద్ అజీద్ ఆధ్యక్షతన గత మూడు రోజులుగా జరుగుతున్నాయి. కర్ణాటక సంగీతం, హిందుస్థానీ సంగీతం, కూచిపూడి, భరతనాట్యం, కథక్, మణిపురి, వీణ, సీతార్, తబలా, మృదంగం, గిటార్, హార్మోనియం ఫ్లూటు, వకృత్వ మొదలైన 15 విభాగాలను రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ కమిషనర్ కార్యాలయంలో జరిగాయి. ఈ పోటీల్లో 31 జిల్లాల నుంచి ప్రథమ బహుమతి పొందిన వారు 187 మంది ఉన్నారు. మూడవ రోజు జరిగిన పోటీలలో 40 మంది యువకళాకారులు హిందుస్తానీ సంగీతం, భరతనాట్యం, తబలా, వీణా విభాగాలలో తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శించారు.

పోలవరానికి రూ.4 వేల కోట్లు



హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: విభజన చట్టంలో ఇచ్చిన హామీల్లో 85 శాతాన్ని కేంద్రం అమలు చేసింది. కేంద్రం, ఆంధ్రప్రదేశ్‌కు మధ్య ఏర్పడిన వివాదాల నేపథ్యంలో శనివారం కేంద్రం ఏపీకి ఏం చేశామనేదానిపై 27 పేజీల నోట్‌ను పాత్రికేయులకు విడుదల చేసింది. రాజధాని నిర్మాణం నిమిత్తం 3,500 కోట్ల రూపాయలు, రోడ్లకు లక్ష కోట్ల రూపాయలు, రెవెన్యూ లోటు కింద రూ.4,000 కోట్లు, తిరుపతి ఐటిఐకి 90.93 కోట్ల రూపాయలు విడుదల చేయగా, విద్యుత్ కొరతతో అల్లాడుతున్న రాష్ట్రానికి 24 గంటల విద్యుత్‌ను సరఫరా చేసినట్లు ఆ నోట్‌లో వెల్ల డించింది. ఇంకా పోలవరం నిర్మాణం బాధ్యత కేంద్రానిదేనని, ఇప్పటి వరకూ 4,662.28 కోట్ల రూపాయలు విడుదల చేసినట్లు అందులో పేర్కొంది., విజయవాడ, విశాఖపట్నం మెట్రో రైలు పరిశీలనలో ఉంది. పెట్రో కాంప్లెక్స్‌పై సాధ్యాసాధ్యాలపై అధ్యయనం జరుగుతోంది. షిప్పింగ్ మరియు వాటర్ వెస్లో కూడా చట్టంలో లేని ప్రాజెక్టు మంజూరు, రైల్వే జోన్ అంశం త్వరలో ప్రకటనవస్తుందని, పోర్టు నిర్మాణం చేపటట్ట నున్నట్లు తెలిపింది. అంతేకాకుండా కడప స్టీల్ ప్లాంట్ విషయంలో త్వరలో నిర్ణయం తీసుకోనుంది. విభజన చట్టం ప్రకారం కేవలం 5 సంస్థలు మాత్రమే పెండింగ్‌లో ఉన్నట్లు ఆ నోట్‌లో వెల్లడించింది.

ఏ రాష్ట్రానికి చేయనిది చేశాం: అధికార ప్రతినిధి నరశింహారావు

ఏ రాష్ట్రానికి చేయని సాయం ఆంధ్రప్రదేశ్‌కు చేసినట్లు బిజెపి అధికారప్రతినిధి జివిఎల్ నరశింహారావు తెలిపారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఏపీకి అన్ని విధాలుగాను సహకారాన్ని అందించామన్నారు, మీడియాతో ఢిల్లీలో ఆయన మాట్లాడుతూ విభజన చట్టంలోని హామీల అమలుకు కేంద్రం కట్టుబడి ఉందన్నారు. తమ పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ వల్లే రాష్ట్రానికి అన్యాయం జరిగిందని చెప్పారు. రాజకీయ లబ్ధి కోసమే కేంద్రంపై దుష్ప్రచారం చేయడం సరికాదని అభ్యంతరం వ్యక్తం చేశారు.

కేంద్రం మాటలు నమ్మం చేతల్లో చూపాలి

విజయవాడ ఎంపి కేశినేని

అమరావతి (విజయవాడ సిటీ), ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: కేంద్రప్రభుత్వం మాటలను, హామీలను నమ్మేదే లేదని విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని నాని అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రానికి చేతల్లో నిధులు కేటాయించాలి కానీ హామీలను నమ్మబోమని స్పష్టం చేశారు. మాట తప్పితే మార్చి 5నుండి జరిగే రెండో విడత బడ్జెట్ సమావేశాల్లో ఉభయ సభలను స్థంభింప చేస్తామని హెచ్చరించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం మేరకు తాము ప్రత్యేక హోదాపై పోరాటానికి ప్రణాళికలు రచిస్తున్నామన్నారు. ఇప్పటికైనా ప్రధాని నరేంద్ర మోడి తెలుగుదేశం పార్టీతో పొత్తు కావాలంటే ఏపికి విభజనచట్టంలోని 19హామీలను నెరవేర్చా లని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఏపిని మోసం చేసిన వైఖరిని ఎన్‌డిఏ కూటమిలోని పలుమిత్రపక్షాలు తప్పు పడుతు న్నాయని ఆయన గుర్తుచేశారు.

భారత్ హృదయాలను గెలిచిన అఫ్రిది



న్యూఢిల్లీ: పాకిస్తానీనే అయినా...భారత జెండాపై చూపిన గౌరవంతో ఇండియన్స్ హృదయాలను గెలిచాడు ఆల్‌రౌండర్ అఫ్రిది. ఈ స్టార్ క్రికెటర్‌ను చూసిన ఆనందంతో భారత అభిమానులు తమ చేతుల్లోని జెండాను కూడా పట్టించుకోకుండా మైమరిచిపోతే...అఫ్రిది మాత్రం జెండాను సరిగా పట్టుకొమ్మని సూచించాడు. భారత జాతీయ జెండాపై గౌరవాన్ని చూపించాడు. ఈ సంఘటన స్విట్జర్లాండ్‌లో జరిగిన ఐస్ క్రికెట్ మ్యాచ్ సందర్భంగా చోటు చేసుకుంది. భారత మాజీ ఆటగాడు వీరేంద్ర సెహ్వాగ్ ఆధ్వర్యంలోని జట్టుకు, పాక్ మాజీ షాహిద్ అఫ్రిదీ ఆధ్వర్యంలోని జట్టుకు మధ్యన ఐస్ క్రికెట్ టీ20 సిరీస్ ఒకటి జరిగిన సంగతి తెలిసిందే. ఈ సిరీస్‌ను అఫ్రిది ఆధ్వర్యంలోని జట్టు గెలుచు కుంది.

అనుకుల్‌పై ఆరోపణలు

న్యూఢిల్లీ: అండర్ 19 ప్రపంచకప్ విజేత భారత జట్టులో సభ్యుడైన అనుకుల్ రాయ్‌పై ఆరోపణలు వినిపిస్తున్నాయి. క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ బీహార్ (సీఏబీ) కార్యదర్శి ఆదిత్య వర్మ అనుకుల్‌పై ఆరోపణలు చేశారు. అండర్ 19లో పాల్గొనేందుకు అనుకుల్ వయసు పరంగా మోసం చేశాడని అన్నారు. ఈ విషయం బిసిసిఐ ప్రస్తుత కార్యదర్శి అమితాబ్ చౌదరికి కూడా తెలుసునంటూ బాంబు పేల్చారు. ఆదిత్య వర్మ ఆరోపణలను అనుకుల్ ఖండించాడు. ఆదిత్య ఏం మాట్లాడుతున్నారో తనకు తెలియదని, అన్ని రకాల పరీక్షలు పూర్తైన తర్వాత తాను ప్రపంచకప్‌కు ఆడేందుకు వెళ్లినట్లు చెప్పాడు. స్పిన్నరైన అనుకుల్ ప్రస్తుతం విజయ్ హాజారే ట్రోఫీలో ఆడుతున్నాడు.

మూడు టీ20ల సిరీస్ కోసం సఫారీ పర్యటనకు సురేశ్ రైనా

న్యూఢిల్లీ: సుదీర్ఘ విరామం తర్వాత భారత జట్టులోకి సురేశ్ రైనా పునరాగమనం చేయనున్న సంగతి తెలిసిందే. దక్షిణాఫ్రికాతో టీ20 సిరీస్ కోసం ఎంపిక చేసిన తుది జట్టులో సురేశ్ రైనా చోటు దక్కించుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సురేశ్ రైనా ఆదివారం దక్షిణాఫ్రికాకు బయిల్దేరి వెళ్లనున్నాడు. భారత్ తరుపున చివరిసారిగా రైనా ఫిబ్రవరి 1, 2017న ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆడాడు. ఆ తర్వాత రైనాను ఫిట్‌నెస్ సమస్యలు వేధించడంతో పాటు జట్టులో ఎంపిక చేసేందుకు బిసిసిఐ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న యో-యో టెస్టు పాసవ్వకపోవడంతో ఏడాదిపాటు జట్టుకు దూరమయ్యాడు. గతేడాది చివర్లో యో-యో టెస్టు పాసైన రైనా దక్షిణాఫ్రికాతో జరిగే మూడు టీ20ల సిరీస్‌లో భారత్ జట్టులో చోటు దక్కించుకున్నాడు. ఆరు వన్డేల సిరీస్ అనంతరం ఫిబ్రవరి 18 నుంచి భారత్-దక్షిణాఫ్రికా జట్ల మధ్య మూడు టీ20ల సిరీస్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో సురేశ్ రైనా ఆదివారం దక్షిణాఫ్రికా బయిల్దేరి వెళ్లనున్నాడు.



నాలుగో వన్డేలో టీమిండియా పరాజయం

సౌతాఫ్రికా 5 వికెట్ల తేడాతో గెలుపు

ధావన్ సెంచరీ వృథా

కొంపముంచిన వరుణుడు


శిఖర్ ధావన్

జోహన్స్‌బర్గ్: దక్షిణాఫ్రికాతో తీవ్ర ఉత్కంఠభరితంగా జరిగిన నాలుగో వన్డేలో సౌతాఫ్రికా విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా అదరగొట్టింది. ఆరంభంలో భారత బ్యాట్స్‌మెన్ శిఖర్ ధావన్ (105 బంతుల్లో 11ఫోర్లు, రెండు సిక్సర్లతో 109 పరుగులు), విరాట్ కోహ్లి (83బంతుల్లో 7ఫోర్లు, ఒక సిక్సర్‌తో 75 పరుగులు) చెలరేగగా...ఆఖర్లో మహేంద్రసింగ్ ధోని (43బంతుల్లో 3ఫోర్లు, ఒక సిక్సర్‌తో 42 నాటౌట్) రాణించడంతో నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి భారత్ 289 పరుగులు చేసింది. ధావన్, విరాట్ మరోసారి 150 పరుగులకు పైగా భాగస్వామ్యం నెలకొల్పడంతో టీమిండియా భారీ స్కోరు చేయగలిగింది. మిడిలార్డర్‌లో రహానె (8), శ్రేయోస్ అయ్యర్ (18) విఫలమయ్యారు.

టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్‌కు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. జట్టు స్కోరు 20 పరుగుల వద్ద రోహిత్ శర్మ రూపంలో టీమిండియా తొలి వికెట్‌ను కోల్పోయింది. అయితే వికెట్ తీశామన్న ఆనందం దక్షిణాఫ్రికా జట్టులో ఎక్కువ సేపు నిలవలేదు. ఓపెనర్ శిఖర్ ధావన్, కెప్టెన్ విరాట్ కోహ్లీలు సఫారీ బౌలర్లను ధీటుగా ఎదుర్కొన్నారు. వికెట్ల మధ్య పరుగులు తీస్తూ జట్టు స్కోరును పరుగులెత్తించారు. రెండో వికెట్‌కు వీరిద్దరూ 158 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని జోడించారు. ఈ జోడీని విడదీయడానికి దక్షిణాఫ్రికా కెప్టెన్ మార్‌క్రమ్ చేసిన ప్రయోగం ఏదీ ఫలించలేదు. చివరకు 31.1 ఓవర్‌లో మోరిస్ వేసిన బంతిని ఆడిన కోహ్లి కవర్‌లో మిల్లర్‌కు దొరికిపోయాడు. దీంతో 158 పరుగుల భారీ భాగస్వామ్యానికి తెరపడింది. ఆ తర్వాత కొద్దిసేపటికే వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో అంపైర్లు మ్యాచ్‌ను తాత్కాలికంగా నిలిపివేశారు. మ్యాచ్ ఆరంభమైన కొద్దిసేపటికే భారత్ వరుసగా వికెట్లు చేజార్చుకుంది. స్వల్ప వ్యవధిలోనే భీకర ఫామ్‌లో ఉన్న శతక వీరుడు శిఖర్ ధావన్ వెనుదిరిగాడు. దక్షిణాఫ్రికా స్పీడ్‌స్టర్ మోర్నీ మోర్కెల్ బౌలింగ్‌లో డివిలియర్స్‌కు క్యాచ్ ఇచ్చి ధావన్ ఔటయ్యాడు.

లుంగిని ఎంగిడి వేసిన తర్వాత ఓవర్‌లో మరో కీలక ఆటగాడు రహానె కూడా ఔటవ్వడంతో భారత్ భారీ స్కోరు చేసే అవకాశాన్ని కోల్పోయింది. భారీ షాట్‌కు ప్రయత్నించిన రహానె బౌండరీ వద్ద రబాడకు చిక్కాడు. ఓ సమయంలో 178/1తో పటిష్ట స్థితిలో ఉన్న భారత్ తక్కువ సమయంలో 210/4చేరి ఒత్తిడిని పెంచుకుంది. లుంగిని వేసిన ఇన్నింగ్స్ 44వ ఓవర్‌లో భారీ షాట్‌కు ప్రయత్నించిన శ్రేయోస్ అయ్యర్ (18) లాంగ్‌ఆన్‌లో క్రిస్ మోరిస్‌కు చిక్కాడు. 44 ఓవర్లకు భారత్ స్కోరు 249/4. ఈ దశలో క్రీజులో ఉన్న ధోని జట్టుకు గౌరవప్రదమైన స్కోరు అందించేందుకు ఒంటరి పోరాటం చేశాడు.

మరో ఎండ్‌లో వికెట్లు పడుతున్నప్పటికీ సింగిల్స్, డబుల్స్ తీస్తూ స్కోరు బోర్డును పరుగులెత్తించాడు. ఆతిథ్య బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేస్తున్నప్పటికీ వీలుచిక్కినపు ్పడల్లా ధోని బౌండరీలు బాదుతూ 289 వరకు తీసుకొచ్చాడు. దక్షిణాఫ్రికా బౌలర్లలో రబాడ, లుంగిని ఎంగిడి చెరో రెండు వికెట్లు తీశారు. మోర్నీ మోర్కెల్, క్రిస్ మోరిస్ తలో వికెట్ దక్కించుకున్నారు.

290 పరుగుల లక్ష్యంతో తర్వాత బ్యాటింగ్ ప్రారంభించిన దక్షిణాఫ్రికా ఓపెనర్లు ఆమ్లా, మార్క్రమ్‌లు శుభారంభాన్ని అందించారు. ఒక్క వికెట్ నష్టపోకుండా 5 ఓవర్లు ముగిసే సమయానికి 37 పరుగులు చేశారు. ఈ దశలో తిరిగి ఆటకు అంతరాయం కలిగింది. ఈదశలో ఓవర్లను కుదించారు. సౌతాఫ్రికా 28 ఓవర్లలో 202 పరుగులు చేయాలని టార్గెట్‌గా నిర్ణయించారు. సౌతాఫ్రికా 25.3 ఓవర్లలో 5 వికెట్లుకోల్పోయి లక్ష్యాన్ని సాధించింది.

రోహిత్ వైఫల్యాల బాట



జోహన్స్‌బర్గ్: సఫారీ గడ్డ మీద రోహిత్ పేలవ ఆటతీరు కొనసాగుతోంది. వరుస మ్యాచుల్లో విఫలం అవుతోన్న రోహిత్...జోహెన్స్‌బర్గ్‌లో జరుగుతోన్న నాలుగో వన్డేలోనూ 5 పరుగులకే అవుటై నిరాశ పరిచాడు. టెస్టు సిరీస్‌లో రోహిత్ విఫలం కావడంతో భారత విజయావకాశాలపై ప్రభావం చూపింది. వన్డే సిరీస్‌లో కోహ్లీ, మణికట్టు బౌలర్లు రాణిస్తుండటంతో భారత్ గెలుపొందుతోంది. కానీ హిట్ మ్యాన్ మాత్రం వైఫల్యాల బాట వీడటం లేదు. తొలి వన్డేలో 20 పరుగులు చేసిన రోహిత్, రెండో మ్యాచ్‌లో 15 రన్స్ చేశాడు. మూడో వన్డేలో డకౌట్ అయ్యాడు. రోహిత్ శర్మ వరుసగా ఐదు మ్యాచుల్లో అర్ధ సెంచరీ చేయలేకపోయాడు. 2014 తర్వాత రోహిత్ ఇంత దారుణంగా విఫలం కావడం ఇదే తొలిసారి.

రోహిత్ యావరేజ్ 44.54 ఉండగా...సఫారీ గడ్డ మీద 11 మ్యాచుల్లో 12 సగటుతో 121 పరుగులు చేశాడు. ఏ దేశంలోనైనా కనీసం పది మ్యాచ్‌లు ఆడిన భారత క్రికెటర్లలో అతి తక్కువ యావ రేజీతో రోహిత్‌దే కావడం గమనార్హం. వరుసగా విఫలమవుతున్నప్పటికీ...అద్భుత శతకం ద్వారా హిట్ మ్యాచ్ ఫామ్‌లోని రావాలని అభిమానులు ఆశిస్తున్నారు.

భారత్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ 2021

పన్ను మినహాయింపు ఇస్తేనే అంటున్న ఐసిసి



దుబాయి: ప్రతిష్టాత్మక ఛాంపియన్స్ ట్రోఫీకి ఆతిథ్యం ఇచ్చేందుకు భారత్ సిద్ధమైంది. కానీ, ఇందుకు కొన్ని అడ్డంకులు ఉన్నాయి. ముఖ్యంగా పన్ను మినహాయింపు. 2021లో భారత్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహించాలంటే పన్ను మినహాయింపు ఇవ్వాలని కోరుతోంది ఐసిసి. 2016లో టీ20 ప్రపంచకప్‌నకు భారత్ ఆతిథ్యం ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం టోర్నీ నిర్వహణకు పన్ను మినహా యింపు ఇవ్వలేదట. దీంతో ఐసిసి నిర్వాహకులు భారత్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహించడానికి మాకు ఎలాంటి అభ్యంతరాలు లేవు. కాకపోతే మాకు పన్ను మినహాయింపు కావాలని కోరుతు న్నారట. ఎందుకంటే మాకు టోర్నీ నిర్వహించ డానికి చాలా పెద్ద మొత్తంలో ఖర్చవుతుంది. ఇలాంటి సమయంలో పన్ను మినహాయింపు మాకు కాస్త ఊరట ఇచ్చే అంశమని తెలిపారు. దీనిపై ఇప్పటికే బిసిసిఐ కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.

క్రీడలను జీవితంలో భాగం చేసుకోమని పిలుపునిచ్చిన ప్రభుత్వం ఏవిధంగా స్పందిస్తుందో చూడాలి మరి.

న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ బెవాన్ మృతి

ఆక్లాండ్: న్యూజిలాండ్ దిగ్గజ క్రికెటర్, మాజీ కెప్టెన్ బెవాన్ కంగ్‌డన్ మృతి చెందారు. గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన పరిస్థితి మరింత విషమించడంతో తుదిశ్వాస విడిచారు. 1965లో క్రికెట్‌లో ఆరంగేట్రం చేసిన బెవాన్ తన 13 ఏళ్ల కెరీర్‌లో మొత్తం 61 టెస్టులు ఆడారు. మూడో స్థానంలో బ్యాటింగ్‌కు దిగడాన్ని ఇష్టపడే బెవాన్ 32.22 సగటులో 3,448 పరుగులు చేశాడు. ఇందులో ఏడు సెంచరీలు ఉన్నాయి.

17 టెస్టులకు సారథ్య బాధ్యతలు వహించిన బెవాన్ ఆస్ట్రేలియాపై తొలి టెస్టు విజయాన్ని సాధించడంలో కీలకపాత్ర పోషించారు. పాకిస్తాన్‌తో న్యూజిలాండ్ ఆడిన తొలి అంతర్జా యతీ వన్డేకు బెవాన్ నాయకత్వం వహించారు. 11 వన్డేల్లో 56.33 సగటుతో ఐదు అర్ధసెం చరీలు, ఓ సెంచరీ నమోదు చేశాడు. న్యూజి లాండ్ తరుపున పది ఇన్నింగ్స్‌లలో ఇప్పటికీ ఇదే అత్యుత్తమ సగటు కావడం విశేషం.

హ్యాట్రిక్ విజయంతో ఫైనల్‌కు కంగారూలు



మెల్‌బోర్న్: న్యూజిలాండ్, ఇంగ్లాండ్‌తో జరుగుతున్న ముక్కోణపు టీ20 సిరీస్‌లో ఆస్ట్రేలియా జైత్రయాత్ర కొనసాగుతోంది. శనివారం ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆసీస్ ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. తద్వారా ఈ సిరీస్‌లో హ్యాట్రిక్ విజయాన్ని ఆసీస్ ఖాతాలో వేసుకుని ముందుగా ఫైనల్ బెర్తును ఖాయం చేసుకుంది. అంతకుముందు ఇంగ్లాండ్, న్యూజిలాండ్ మ్యాచుల్లో ఆసీస్ ఘన విజయాన్ని సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈరోజు మ్యాచులో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 137 పరుగులు చేసింది. ఇంగ్లాండ్ కెప్టెన్ జాస్ బట్లర్ (46), శ్యామ్ బిల్లింగ్స్ (29)లు మాత్రమే మోస్తారుగా రాణించగా మిగతావారు తీవ్రంగా నిరాశపరిచారు. ఆసీస్ బౌలర్లలో కేన్ రిచర్డ్‌సన్ మూడు వికెట్లు సాధించగా, స్టాన్‌లేక్ రెండు వికెట్లు తీయగా, టైకు వికెట్ దక్కింది. 138 పరుగుల లక్ష్యంతో తర్వాత బ్యాటింగ్ ప్రారంభించిన ఆసీస్ 14.3 ఓవర్లలో మూడు వికెట్లు మాత్రమే కోల్పోయి విజయాన్ని సాధించింది. ఆసీస్ కెప్టెన్ డేవిడ్ వార్నర్ (2) నిరాశపరిచినప్పటికీ, ఆర్‌సి షాట్ (36), క్రిస్‌లిన్ (31), మ్యాక్స్‌వెల్ (39), ఆరోన్ ఫించ్ (20 నాటౌట్)లు సమయోచితంగా ఆడటంతో ఆసీస్ సునాయాసంగా గెలుపొందింది.

మూడో వన్డేలో భారత్‌పై దక్షిణాఫ్రికా విజయం

సిరీస్‌ను 2-1తో కైవసం చేసుకున్న భారత్ మహిళా జట్టు



పోచెఫ్‌స్ట్రూమ్: మొదటి వన్డేలో అదరగొట్టారు... రెండో వన్డేలో చితక్కొట్టి సిరీస్‌ను సొంతం చేసుకున్నారు....మరి మూడో వన్డేతో వైట్‌వాష్ చేస్తారు అనుకున్నారు. కానీ... మూడో వన్డేలో భారత్‌ఖు నిరాశే ఎదురైంది. చివరి వన్డేలో దక్షిణాఫ్రికా మహిళలుఅద్భుత ప్రదర్శన చేశారు. భారత్-దక్షిణాఫ్రికా మహిళల మధ్య జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా జరిగిన మూడో వన్డేలో దక్షిణాఫ్రికా 7 వికెట్ల తేడాతో టీమిండి యాపై విజయం సాధించింది. దీంతో మూడు వన్డేల సిరీస్‌ను భారత్ 2-1తో చేజిక్కిం చుకుంది. మూడో వన్డేలో టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన మిథాలీసేన ఆతిథ్య సఫారీ జట్టుకు 241 పరుగుల లక్ష్యాన్ని నిర్ధేశించింది. ఆరంభంలో కాస్త తడబడినా...ఓపెనర్ దీప్తి శర్మ ఒంటరిపోరాటానికి వేద కృష్ణమూర్తి తోడవడంతో జట్టు నిలదొక్కు కుంది. నిర్ణీత 50 ఓవర్లలో మిథాలీ జట్టు 240 పరుగులకు ఆలౌటయ్యింది. గత రెండు వన్డేల్లో మంచి స్కోరు సాధించి ఫామ్ మీదున్న ఓపెనర్ స్మృతి మంధాన ఈ వన్డేలో నిరాశపరిచింది. తొలి ఓవర్ మూడో బంతికే స్మృతి (0) అవుట్ అవడంతో భారత జట్టు ఖాతా తెరవకుండానే తొలి వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత వచ్చిన కెప్టెన్ మిథాలీరాజ్ (4) కూడా ఆశించిన స్థాయిలో ఆడలేదు. దీంతో తొలి ఓవర్లలోనే రెండు కీలక వికెట్లు పోగొట్టుకుని జట్టు ఒత్తిడికి గురైంది. ఆతర్వాత బ్యాటింగ్‌కు దిగిన హర్మన్‌ప్రీత్ కౌర్...ఓపెనర్ దీప్తి శర్మతో కలిసి జట్టు స్కోరు బోర్డును కదిలించింది. అయితే 17.3ఓవర్ వద్ద షాట్‌కు ప్రయత్నించిన హర్మన్ ప్రీత్ (25) క్యాచ్ ఇచ్చి పెవిలియన్‌కు చేరింది. వరుసగా వికెట్లు పోతున్నా దీప్తి ఒత్తిడికి లోనవకుండా మ్యాచ్‌ను కొనసాగించింది. దీప్తి పోరాటానికి వేదా కృష్ణ మూర్తి తోడవడంతో స్కోరు పరుగులు పెట్టింది. ఈ ఇద్దరు చెరో అర్ధశతకాన్ని తమ ఖాతాలో వేసుకున్నారు. ఆరంభం నుంఇచ నిలకడగా ఆడిన దీప్తి శర్మ 112బంతుల్లో 8ఫోర్లతో 79 పరుగులు చేసింది.వేదా కృష్ణమూర్తి 64బంతుల్లో 8ఫోర్లతో 56 పరుగులు సాధించింది. ఆతర్వాత బ్యాటింగ్ ప్రారంభించిన దక్షిణాఫ్రికా మహిళలు మిగనాన్ డు ప్రీజ్ (111 బంతుల్లో 7ఫోర్లతో 90 పరుగులు నాటౌట్), లారాఓల్వర్ దత్ (88బంతుల్లో 4ఫోర్లతో 59 పరుగులు), డానెవన్ నికార్క్ (30బంతుల్లో 5ఫోర్లతో 41 పరుగులు నాటౌట్), ఆంద్రీస్టెయిన్ (53బంతుల్లో5ఫోర్లతో 30పరు గులు) రాణించడంతో దక్షిణాఫ్రికా 5బంతులు మిగిలుండగానే 3వికెట్లు కోల్పోయి 241 పరుగుల లక్ష్యాన్ని ఛేధించి.

సిద్దిపేటలో హోరా హోరీగా టి.టి 20 లీగ్ మ్యాచ్‌లు

హైదారాబాద్‌పై పోరాడి ఓడిన నల్లగొండ

నిజామాబాద్‌పై రంగారెడ్డి విజయం


తలపడుతున్న హైదరాబాద్ నల్గొండ జట్లు

సిద్దిపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త ప్రతినిధి : సిద్దిపేట మినీ స్టేడియంలో బిసిసిఐ అమోదంతో హెచ్‌సిఎ ఆధ్వర్యంలో కొనసాగుతున్న టి.టి 20 క్రికెట్ లీగ్ మ్యాచ్‌లు హోరా హోరీగా సాగుతున్నాయి. రెండో రోజు శనివారం హైదారాబాద్ థండర్ వర్సెస్ నల్గొండ లయన్స్, రంగారెడ్డి వర్సెస్ నిజామాబాద్ జట్లు తలపడ్డాయి. ఉదయం జరిగిన మ్యాచ్‌లో నల్గొండ లయన్స్ జట్టు టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకోగా, హైదారాబాద్ జట్టు బ్యాటింగ్ చేసింది. హైదారాబాద్ జట్టు 20 ఓవర్లకుగానూ 140పరుగుల లక్ష్యాన్ని చేరుకుంది. అనంతరం బ్యాటింగ్ ఎంచుకున్న నల్గొండ జిల్లా జట్టు 141 పరుగులు చేయాల్సి ఉండగా 137 పరుగులు చేసి కుప్పకూలింది. దీంతో నల్గొండపై హైదారాబాద్ 3 పరుగుల తేడాతో విజయం సాధించింది. హోరా హోరీగా సాగిన పోరులో హైదారాబాద్ జట్టుపై నల్గొండ సులభంగా గెలిచితీరుతుందని అందరు అంచనా వేసినప్పటికీ చివరి దాకా పోరాడి ఓటిమి చవి చూసింది.

రసవత్తర పోరులో నిజామాబాద్‌పై రంగారెడ్డి గెలుపు

మధ్యాహ్నం జరిగిన మ్యాచ్‌లో రంగారెడ్డి, నిజామాబాద్ జట్లు తలపడ్డాయి. నిజామాబాద్ జట్టు టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకోగా రంగారెడ్డి జిల్లా బ్యాటింగ్ చేసింది. రంగారెడ్డి జిల్లా జట్టుకు సినీ హీరో అక్కినేని అఖిల్ సారథ్యం వహించి ఓపెనర్‌గా బరిలోకి దిగారు. మొదటి ఓవర్‌లోనే అఖిల్ నాలుగు బంతుల్లో ఒక్క పరుగుకే ఇంటి దారి పట్టారు. 20 ఓవర్లకు గానూ 7 వికెట్ల నష్టానికి రంగారెడ్డి జట్టు 163 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన నిజామాబాద్ జట్టు 20 ఓవర్లకు గానూ 9 వికెట్ల నష్టానికి 150 పరుగులు చేసి ఓటమి చవి చూసింది.

స్పోర్ట్స్ స్కూల్లో అటకెక్కిన ఆటలు

'వార్త' క్రీడాప్రతినిధి-తిరుపతి: ప్రభుత్వ అలసత్వం, రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ (శాప్) నిర్లక్ష్య వైఖరితో కడప స్పోర్ట్స్ స్కూల్ పురిటి నొప్పులు అధికమించలేక ఆపసోపాలు పడుతోంది. స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేసి పుష్కర కాలం గడిచినా ఇంకా సమస్యలతో సతమతమవుతోంది. ఆలన పాలన కొరవడంతో ఇక్కడి క్రీడాకారులు తీవ్ర ఇబ్బందులెదుర్కొంటున్నారు. ప్రతిభావంతులకు ఏమాత్రం కొదవలేక పోయినప్పటికీ వసతులు వెక్కిరస్తూ క్రీడాకారులను నిరాశకు గురి చేస్తు న్నాయి. ఇటీవల ఢిల్లీలో జరిగిన ఖేలో ఇండియా జాతీయ స్కూల్‌గేమ్స్‌లో రెండు పతకాలను పాఠశాల క్రీడాకారులు దక్కించుకుని ఉనికిని చాటారు. తమకు జాతీయ స్థాయిలో రాణించి పతకాలు సాధించగల సత్తా ఉందనే ధీమా ఇక్కడి క్రీడాకారుల్లో ఉండడం గమనార్హం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా 2006లో ప్రాంతీయ స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేశారు. అయితే ఇప్పటి వరకు రెగ్యులర్ అధికారిని నియమించడంలో 'శాప్' ఘోరంగా విఫలమైంది. డిప్యుటేషన్లపై వచ్చే వారు సొంతలాభం చూసుకోవడం మినహా స్పోర్ట్స్ స్కూల్ గురించి పట్టించుకున్న పాపాన పోలేదు. ఒకాయన ఏకంగా ఎనిమిదేళ్ల పాటు ఒఎస్‌డి హోదాలో ఊరేగారు. జాతీయ, అంతర్జా తీయ యవనికిలో ఫలితం మాత్రం శూన్యం. మరొకాయన ఏడాది పాటు కుర్చీలో కూర్చుని దులతీ రిందని వెళ్లి పోయాడు. ఇక్కొకరు ఇష్టం వున్నా లేకపోయిన తప్పని సరి శాప్ ఆదేశాలను పాటింక తప్పలేదు. ఇలా 12 ఏళ్లలో ఆరుగురు అధికారులు మారినా ఇక్కడి ఆటగాళ్ల తలరాత మారలేదు. ప్రస్తుతం స్విమ్మింగ్ కోచ్ ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. స్కూల్ నిర్వహణ పట్ల 'శాప్' అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా వెల్లడవుతోంది. 2011లో సొంతభవనంలోకి అడుగుపెట్టిన స్పోర్ట్స్ స్కూల్ ఆ మరుసటి ఏడాది నుంచి స్వయం ప్రతిపత్తిని సాధించి పదో తరగతి నుంచి ఇంటర్‌కు అప్‌గ్రేడ్ పొందింది. దాదాపు 250 విద్యార్థులతో స్పోర్ట్స్ స్కూల్ కళకళ లాడుతోంది. రాష్ట్రం విడిపోవడంతో ప్రధాన స్పోర్ట్స్ స్కూల్‌గా అవతరించింది. స్పోర్ట్స్ స్కూల్ నిర్వహణ కోసం బడ్జెట్‌ను 30 కోట్లకు పెంచారు. గాడితప్పిన పాఠశాలనుభాగుచేయాలనే ధ్యేయంతో రెండేళ్ల కిందట సీనియర్ కోచ్‌ను స్పెషల్ ఆఫీసర్‌గా నియమించింది.

అయితే అనుకున్నది ఒకటైతే జరిగింది మరొకటి. ఆయన పర్యవేక్షణలో స్పోర్ట్స్ స్కూల్‌ను అసంఘీక కార్యక్రమాలకు నిలయంగా మార్చే శాడు. సాక్షాత్తు జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలో బయట పడడంతో బదిలీ వేటు పడింది. ప్రభుత్వ ఉదాసీన వైఖరి వల్లే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నా యనే ఆరోపణలు తొలి నుంచి వస్తున్నా పట్టించు కోలేదు. పైగా శాప్ అధికారుల కంటే ఇతరశాఖల ఆదిపత్యం ఎక్కువ కావడంతో విమర్శలు వెల్లువెత్తాయి. ఆరునెలలుగా ఇన్‌చార్జి కోచ్‌తో స్పోర్ట్స్ స్కూల్ నిర్వహణను నెట్టుకు వస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.